ECO.(P)-C3

BRAOU

BRAOU

# అర్ధశాస్త్రం

## రాజకీయ అర్ధశాస్త్ర దృక్పథం - అభివృద్ధి

**ఖండాలు : 4-5**

BRAOU

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
1995

# రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య డి.నరసింహారెడ్డి

సహాయ సంపాదకులు

ఆచార్య పి.రామయ్య

డా. బి.సుందర్‌రావు

శ్రీ కె.సతీష్‌రెడ్డి

రచయితలు

ఆచార్య సి. శివరామకృష్ణారావు

ఆచార్య ఎం. అచ్చిరెడ్డి

ఆచార్య ఎన్. లింగమూర్తి

డా. సి.వి.సుబ్బారావు

ఆచార్య సంజయ్ భారో

ఆచార్య కె.ఎస్.చలం

ఆచార్య ఎన్.విజయ

డా. బి.రాములు

మూల్యాంకనం

ఆచార్య వి.వి.రెడ్డి

శ్రీ చంద్రా

కవర్ డిజైన్

శ్రీ రమేష్

BRAOU

డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
ప్రథమ ముద్రణ: 1995

1994 డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలో ఏ భాగం అయినా ఉపయోగించదలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. ఈ పుస్తకం సార్వత్రిక విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులో ఒక భాగం.

ఇతర వివరాలు: డైరెక్టర్ (అకడమిక్), డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
రోడ్ నంబర్: 46, జూబిలీ హిల్స్, హైదరాబాదు - 500 033.

ముద్రణ : BAP OFFSET PRINTERS PVT. LTD
Moula-Ali, Hyderabad - 500 040. Phone: 621726

# పరిచయం

ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనం ఎంతో విస్తృత ప్రాధాన్యత కల్గివున్నది. నేటి శతాబ్దంలో రోజారోజుకు మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా జాతీయ, అంతర్జాతీయ రాజకీయ ఆర్థిక వ్యవస్థలలో ఎన్నో మార్పులు సిద్ధాంతాలు ఆవిర్భవిస్తున్నవి. ఈ నేపథ్యంలో రాజకీయ, అర్థశాస్త్రపు ప్రాముఖ్యతను గురించిన పరిశీలననే అర్థశాస్త్రంలో విశేష ప్రాముఖ్యత సంతరించుకొన్నది. అర్థశాస్త్రంలో వివిధ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన రాజకీయ అర్థశాస్త్ర అధ్యయమునకు ప్రత్యేక స్థానమున్నది. 15వ శతాబ్దం కాలం ఆవిర్భవించిన వాణిజ్య వాదంతోనే రాజకీయ అర్థశాస్త్ర అధ్యయమునకు అంకురార్పణ జరిగింది. ఆ తరువాత కాలం అభివృద్ధి ప్రక్రియలో పెట్టుబడిదారీ వ్యవస్థ వృద్ధిచెందడంతో, రాజకీయ అర్థశాస్త్ర అధ్యయమునకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాయి. నేటి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలలో వచ్చే వివిధ మార్పులు ఈ శాస్త్ర అధ్యయమునకు మరింత చేయూతనిచ్చాయి.

నేడు మన దేశంలో అనేక విశ్వవిద్యాలయాలలో అర్థశాస్త్రం బోధించబడుతుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం చదివే పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఈ కోర్సును రూపొందించాం. రాజకీయ అర్థశాస్త్రానికి సంబంధించిన సంప్రదాయ రాజకీయ అర్థశాస్త్రపు పూర్వరంగం, సంప్రదాయ అర్థశాస్త్రవేత్తల విలువ, పంపిణీ, వృద్ధి సిద్ధాంతాలు, అభివృద్ధి ప్రక్రియలో మార్క్స్ గతితార్కిక చారిత్రక భౌతిక వాదం చర్చించడమే కాక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఉత్పన్నమయ్యే మార్పులలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, సామ్రాజ్యవాద సిద్ధాంతాలు, భారతదేశ అనుభవాన్ని ఈ పాఠ్యాంశంలో చేర్చాం. దీనితో రాజకీయ ఆర్థిక సిద్ధాంతాలను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుందని భావిస్తున్నాం.

ఈ కోర్సులో మొత్తం ఐదు ఖండాలు, ఇరవైనాల్గు భాగాలున్నాయి. పఠన సౌలభ్యం కోసం దీనిని రెండు పుస్తకాలుగా ముద్రిస్తున్నాం. మొదటి పుస్తకంలో మూడు ఖండాలలో పదునాల్గు భాగాలు చేర్చాం. ఈ భాగంలో సంప్రదాయవాదులు పూర్వరంగం, వారి విలువ పంపిణీ, వృద్ధి సిద్ధాంతాలు. యూరప్ దేశాలలో భూస్వామ్య వ్యవస్థ మార్క్స్ చర్చలో భౌతికవాదం, భూస్వామ్య వ్యవస్థ నుంచి పెట్టుబడి ద్వారా వ్యవస్థ పరివర్తనం మొదలగు భాగాలను చేర్చాం. ఈ విషయాలన్నీ చదివితే మీరు రాజకీయ అర్థశాస్త్ర పుట్టుక స్వభావం, పరిధి, వివిధ సిద్ధాంతాల ద్వారా రాజకీయ అర్థశాస్త్రాన్ని అర్థం చేసుకోగలరని భావిస్తున్నాం.

రెండవ పుస్తకంలో చివరిలో రెండు ఖండాలలో పది భాగాలు చేర్చాం. దీనిలో పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం, రాజ్యం ఏకస్వామ్య పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద సిద్ధాంతాలు, నవ్య మార్క్సిస్టుల పంథా, భారతదేశ ఆర్థిక విచారణ, ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం మొదలగు అంశాలు వివరంగా చర్చించబడినవి.

విశేష ప్రాధాన్యతను సంతరించుకున్న రాజకీయ అర్థశాస్త్రం ద్వారా పూర్వకాలం నుంచి నేటివరకు వచ్చిన వివిధ ఆర్థిక భావనలు, విచారణలను అర్థం చేసుకొనడానికి ఈ పాఠ్యాంశాలు తోడ్పడగలవని విశ్వవిద్యాలయం ఆశిస్తుంది.

BRAOU

BRAOU

# విషయసూచిక


| | పేజి నం. |
|---|---|
| **ఖండం-IV - అల్పార్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్ర దృక్పథం - II** | 1 |
| భాగం-15: పెట్టుబడిదారీ అభివృద్ధి - మూడు దశలు. | 2 |
| భాగం-16: పెట్టుబడిదారీ అభివృద్ధి చలన సూత్రాలు - మార్క్స్ | 25 |
| భాగం-17: రాజ్యం - గుత్తపెట్టుబడిదారీ విధానం - హిల్ఫర్డింగ్, ఆస్కార్‌లాంజ్, పాల్ స్వీజీ. | 41 |
| భాగం-18: సామ్రాజ్యవాద సిద్ధాంతాలు - బుఖారిన్, రోజాలక్జెంబర్గ్ - లెనిన్, కట్‌స్కీ. | 57 |
| భాగం-19: పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి - షుంపిటర్, మాక్స్ వెబర్. | 67 |
| **ఖండం-V - అల్పార్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్ర దృక్పథం - III** | 83 |
| భాగం-20: నవ్య మార్క్సిస్టు దృక్పథం - బారన్, ఫ్రాంక్. | 84 |
| భాగం-21: ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం. | 98 |
| భాగం-22: భారతదేశ జాతీయార్థిక చింతన. | 116 |
| భాగం-23: వలస కాలంలో భారతదేశపు అల్పార్థికాభివృద్ధి | 129 |
| భాగం-24: వలస కాలం అనంతరం భారతదేశంలో అల్పార్థికాభివృద్ధి | 142 |
| పాఠ్య ప్రణాళిక | 159 |
| మాదిరి పరీక్షా పత్రం | 161 |


BRAOU

BRAOU

## ఖండం-IV - అల్పార్థికాభివృద్ధి-రాజకీయ అర్థశాస్త్ర దృక్పథం - II

రాజకీయ అర్థశాస్త్ర దృక్పథంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు నేటి ఆధునిక కాలమందు ప్రపంచంలో అన్ని దేశాలలో బహుళ ప్రాచుర్యం పొందింది. ఈ విధానమందు వివిధ సమాజాలలో సాంకేతిక, రాజకీయ, నాగరికతలలో అనేక మార్పులు చోటుచేసుకొని, ఉన్నత శిఖరాలనంటినవి. ఈ వ్యవస్థ ప్రారంభం వ్యాపార విధానం వుండి, కాలగమనంలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, వివిధ రంగాల ఆర్థికాభివృద్ధి సాధించింది. మార్క్స్ దృష్టి ఏ వ్యవస్థయిన చలన దశలలో పయనిస్తుందని, అభివృద్ధి క్రమంలో గుత్త పెట్టుబడిదారీ విధానం మారుతుంది. ఈ సందర్భంలో పెట్టుబడిదారీ విధానం గుత్తపెట్టుబడిదారీగా ఎలా మారింది. ఆ తర్వాత దీని పర్యవసానంగా వివిధ సామ్రాజ్యవాద సిద్ధాంతాలు ప్రముఖ రాజకీయ, ఆర్థిక శాస్త్రవేత్తలు రూపొందించినారు. ఈ నేపథ్యంలో వీటిని అవగాహన చేసుకోవలసిన అవసరం వున్నది.

**ఈ ఖండమందు మొత్తం 5 భాగాలను పొందుపర్చాం.**

భాగం-15: పెట్టుబడిదారీ అభివృద్ధి - మూడు దశలు.

భాగం-16: పెట్టుబడిదారీ అభివృద్ధి చలన సూత్రాలు - మార్క్స్.

భాగం-17: రాజ్యం - గుత్తపెట్టుబడిదారీ విధానం - హిల్ఫర్డింగ్, అస్కార్‌లాంజ్, పాల్ స్వీజీ.

భాగం-18: సామ్రాజ్యవాద సిద్ధాంతాలు - బుఖారిన్, రోజాలక్సెంబర్గ్, లెనిన్, కట్‌స్కీ.

భాగం-19: పెట్టుబడిదారీ అభివృద్ధి - షుంపీటర్, మాక్స్‌వెబర్.

B R A O U

BRAOU

సామాజిక మిలుగు ఓడలు, గిడ్డంగులు, ముడిసరుకులు తయారీ వస్తువులు, సంపదను పెంచేసాధనాలపై వినియోగించారు. ఆవిధంగా సామాజిక మిగులు ఉత్పాదక శక్తిని విస్తరింపజేసింది.'' ఈ ఉల్లేఖన ప్రకారం సామాజిక మిగులు ఆర్భాట అనుత్పాదక వినియోగం నుంచి ఉత్పాదకత వైపు మళ్ళడం వలన ఆవిష్కరింపబడిన సామాజిక వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ.

పెట్టుబడి శీర్షికతో ఉత్కృష్టమైన గ్రంథాన్ని రచించిన మార్క్స్ మాటల్లో 'పెట్టుబడి ఒక వస్తువు కాదు, ఒక నిర్దిష్ట సామాజిక ఉత్పత్తి సంబంధం. ఒక నిర్దిష్ట చారిత్రక దశలో మొలకెత్తిన సమాజం. ఇది ఒక వస్తువులో ప్రదర్శితమవుతుంది, ఈ వస్తువు ఒక ప్రత్యేక సామాజిక లక్షణానికి ప్రతీకగా, మార్గంగా నిలుస్తుంది''గా వర్ణించిన మార్క్స్ పెట్టుబడిని కేవలం ''ఉత్పత్తి సాధనాల కూడిక'గా చెప్పే బూర్జువా వ్యక్తీకరణను అబద్ధమని నిరూపించాడు. వేల్స్ 'శ్రమను కొల్లగొట్టే స్వీయ విస్తరణ విలువగా పిలువబడేదే 'పెట్టుబడి' అని నిర్ధారణ చేశాడు.

ఈవిధంగా పెట్టుబడి విధానమంటే వ్యక్తి స్వేచ్ఛలపై ఆధారపడ్డ సామాజిక వ్యవస్థ, నిరంతర సాంకేతిక మార్పులతో పురోగమించే ఆర్థిక వ్యవస్థగా నిర్వచించినవారు ఒకవైపు ఇది కేవలం నిర్దిష్ట చారిత్రక దశలోని నిర్దిష్ట సామాజిక వ్యవస్థ, ఇది శ్రమశక్తిని కొల్లగొట్టడంలో పోటీపడి విస్తరింపబడే ఆర్థిక వ్యవస్థగా ఇంకొకవైపు అర్థాలను, అవగాహనలను, నిర్వచనాలను అందించారు.

ఈ రెండు కోణాలు ఒక నిర్దిష్ట సామాజిక వ్యవస్థ పట్ల వెలువరించే రెండు దృక్పథాలు. ఈ దృక్పథాల ఘర్షణ జోలికి వెళ్ళకుండా పెట్టుబడి ఎలా మొలకెత్తి ఎలా ప్రయాణం చేస్తున్నదనే ప్రశ్నకు పరిమితమై జవాబును వెదుక్కుందాం.

భూస్వామ్య విచ్ఛిన్నం నుంచి మొలకెత్తిన సామాజిక వ్యవస్థను నేటి సామాజిక వ్యవస్థను పెట్టుబడిదారీ వ్యవస్థగానే పిలిచినా ఇవి రూపంలో, గుణంలో పరిమాణంలో ఒకటికావు. అందుకే మనం పెట్టుబడి అభివృద్ధి ఏ ఏ దశలగుండా జరిగిందో చూడాలి.

రాజకీయ అర్థికవేత్తలు, పెట్టుబడి అభివృద్ధిని పరిశీలించడానికి, దీని ఉద్భవ కాలం నుంచి ఇప్పటివరకూ దీని స్వభావం, పరిమాణం, రూపంలలో గల వ్యత్యాసాలను బట్టి వ్యాపార పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి, ఏకస్వామ్య లేదా ఫైనాన్స్ పెట్టుబడిగా విభజించి ఇది ఈ మూడు దశలగుండా ప్రయాణించినదని చెబుతారు.

## 15.1.1 ప్రారంభ పెట్టుబడి: (వ్యాపార పెట్టుబడి)

నిరంతర సాంకేతిక మార్పు పెట్టుబడిదారీ విధాన ముఖ్య లక్షణంగా చెప్పేవారు, మరియు మానవ సమాజాలు వివిధ నిర్దిష్ట సామాజిక వ్యవస్థల గుండా ప్రయాణం చేస్తుందని చెప్పేవారు ఇద్దరూ అంగీకరించే అంశం సమాజం నిరంతం మార్పుకు గురవుతుందని. అయితే ఈ మార్పుకు సాంకేతికంగా మానవుడు సాధించే విజయాలే కారణంగా చెప్పడం. అంటే మానవ ప్రగతికి సాంకేతిక మార్పు అవశ్యము అని అంగీకరించడమవుతుంది. అదికాదు మానవ ఉత్పత్తి సంబంధాలు మానవుడే మార్చుకుంటాడు. కాకపోతే సాంకేతిక ప్రగతి దానికి దోహదకారి అని చెప్పడమూ వేరు. అయితే ఈ రెండు దృక్పథాలు ఉత్పాదక శక్తి అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం దోహదకారి అనే దానిని సారాంశంలో అంగీకరిస్తున్నట్లే.

ఒక దృక్పథం పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత సామాజిక వ్యవస్థగా భావిస్తే, రెండవ దృక్పథం కలిగిన వారు దీనిని నిర్దిష్ట సామాజిక వ్యవస్థగా, దీనికి ముందు ఉన్నత మానవీయ సంబంధాలు కలిగిన వ్యవస్థ ఉందని విశ్వసిస్తారు. అయితే వీళ్ళిద్దరూ కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ తాను ఒక 'వ్యవస్థ'గా నిలదొక్కుకోడానికి మూడు దశలగుండా ప్రయాణించిందని ఒప్పుకుంటారు. కాకుంటే వివరించడానికి ఉపయోగించే 'భావనలు' పదబంధాలు వేరువేరుగా ఉంటాయి.

పెట్టుబడి పూర్వ ఆర్థిక వ్యవస్థలు పరుగున ప్రయాణం చేసినవి కావు. తీరుబడిగా మజిలీలు చేస్తూ నడక ప్రయాణం చేసినవి మాత్రమే. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థిక ఎదుగుదలలతో పోల్చినప్పుడు సాపేక్ష స్తబ్ధతకు లేదా నిలకడగా ఉన్న వ్యవస్థలుగా కనిపిస్తవి. వాస్తవానికి మానవ నాగరికత మార్పుకు నిరంతరాయంగా వేగవంతం చేసిన సాంకేతిక పరిజ్ఞానము - దాని ద్వారా శక్తిని పెంచుకొనక మానవ ఉత్పాదకశక్తి కారణమూ ఫలితమూ కూడా.

దీనినే మార్క్స్ 'ఏ సమాజమైనా తన ఉత్పత్తిలో కొద్ది భాగం ఉత్పత్తి సాధనాల కొఱకు లేదా కొత్త ఉత్పత్తి మూలకాల కొరకు మళ్ళిస్తుంది.' ఇలా చేయకుంటే ఆ సమాజం వట్టిపోతుంది అని అన్నాడు. పెట్టుబడిదారీ సమాజాలలో 'పెట్టుబడి స్వీయ విస్తరణ'గా ఉంటుంది. ఈ పెట్టుబడి స్వీయ విస్తరణకు దోహదపడే వేగవంతమూ, ద్విగుణీకృతము చేసేదే సాంకేతిక పరిజ్ఞానము. కావున సాంకేతిక పరిజ్ఞానం భౌతిక పెట్టుబడిలో నిపుణ శ్రమలో కనిపిస్తుంది. ఈ క్రమం జరగాలంటే మొట్టమొదటి నిబంధన - మిగులు పోగుపడటం - జరగాలి. మిగులు పోగుపడడానికి కావలసిన ఆర్థిక పరిస్థితులు ఏర్పడి ఉండాలి. ఇది సాంకేతిక, విజ్ఞాన పరిస్థితులలో మార్పు చోటుచేసుకోకముందే ఏర్పడి ఉండాలి. ఇప్పుడు మనం మిగులు ఎలా పోగుపడుతుందనే ప్రశ్న వేసుకోవాలి - జవాబు చెప్పుకోవాలి. ఈ ప్రశ్నకు జవాబుగా, సమాజ పరిణామ క్రమంలో నిర్దిష్ట చారిత్రక పరిస్థితులలో పెట్టుబడీకరణ జరగడానికి దోహదపడే వివిధ వర్గాలు లేదా సమూహాలు ఏర్పడాలి. ప్రతి సమాజంలో సంపద కలిగిన వాళ్ళు, లేనివాళ్ళు ఉన్నారు. ఆ సంపద వారి భోగ వినియోగానికి, యుద్ధాలకు, కట్టడాలకు ఖర్చుచేశారు. కాబట్టే ఆ సమాజాలలో మిగుళ్ళు ఉన్నా సమాజం సాపేక్షికంగా స్తబ్ధతకు గురైనది. ఈ స్థితి విచ్ఛిన్నం కావాలంటే సమాజాల్లో వ్యాపారం జరగాలి తద్వారా లాభాలు ఏర్పడాలి. ఈ లాభాలను పునరుత్పత్తి కోసం వెచ్చించాలి. కొంతమంది నూతన ఆవిష్కరణలు చేయవలసి ఉంటుంది, కొత్త కొత్త అవకాశాల కోసం సందర్భాల కోసం లాభాల దృష్టితో చేయవలసి ఉంటుంది. ఎవరో కొందరు పెద్ద సంఖ్యలో శ్రమను వెచ్చించడానికి సిద్ధపడాల. కొందరు రవాణాలో, కర్మాగారాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఇవన్నీ జరగాలంటే ఇప్పటివరకున్న సమాజం విచ్ఛిన్నం వైపు ప్రయాణించాలి. అంటే భూస్వాములు, రైతులు, రాజులు, మతాధికారులు, సైనికులు, భూస్వామ్యానికి గుర్తులుగా ఉన్న వీరందరూ ఓ కొత్త దృశ్యావరణంగా మారాలి. పెద్ద పెద్ద వ్యాపారస్తులు, స్థానిక వ్యాపారులుగా, బ్యాంకర్లుగా, తయారీదారులుగా, యజమానులుగా, కిరాణా వర్తకులుగా, ఒక స్వీయ - స్పృహగలవారుగా ఆవిష్కరింపబడాలి. వీళ్ళు ద్రవ్యాన్ని అప్పుగా తెచ్చుకోవడమూ, మూలధనంగా మార్చడం, లాభాలు సంపాదించి తిరిగి దానిని మూలధనంగా వెచ్చించాలి. ఇది వారి ప్రత్యేక పద్ధతిగా, లాభాలు పునర్ పెట్టుబడిగా మారడం లాభాలు సృష్టించే ఓ ప్రత్యేక సమాజిక సమూహంగా ఆవిర్భవించాలి.

వ్యవస్థ ఈ రూపం తీసుకోవాలంటే మార్కెటు వ్యవస్థ ప్రధానమైన సంబంధాల పద్ధతిగా ఆవిర్భవించాలి. ద్రవ్యం పాత్ర పెరగాలి. వివిధ ప్రాంతాలను ద్రవ్య విలువలతో బంధించబడాలి. రోమ్‌లో రాజుకు, లేదా మతాధికారికో లేదా భూస్వాములకో అణగిమణిగి ఉండటంకాదు. లేదా సైనిక నియంతలకు లొంగి ఉండటం కాదు. ఇది ఒక ధరల సంబంధం. లాభనష్టాలతో కూడుకొనిన మార్కెటు బంధం. ఇదంతా కూడా ఒక ప్రాంతం, ఒక పట్టణం, ఒక దేశం పెట్టుబడి సంబంధంలోకి వెళ్ళిందనేదానికి గుర్తు.

ఈ వ్యవస్థయొక్క ఇంకొక ముఖ్యలక్షణం తప్పనిసరి ఫలితంగా ఆవిర్భవించేది శ్రమబాహుళ్యం. మిగతా అన్ని విభాగాల కంటె కూడా సంఖ్యరీత్యా పెద్దదీ, వ్యక్తిగత ఆస్తులు లేని వర్గము, వారి మనుగడ కోసం వారి వేతనం మీదనే ఆధారపడ్డవాళ్ళు - పూర్వ వ్యవస్థల్లో భూమికి బంధింపబడిన శ్రమశక్తి వేతన శ్రమశక్తిగా ఆవిర్భవించడం. ఈ శ్రమకు ఇతరకట్టుబాట్లు **(Obligations)** లేకకేవలం శ్రమించి - వేతనం సంపాదించుకోవడమనేది జీవన క్రమంగా మారుతుంది. దీనినే మార్క్స్ 'కార్మిక వర్గం'గా పేర్కొన్నాడు. ఈ కార్మిక వర్గమే బూర్జువా రాజ్యాన్ని కూల్చివేసి కార్మిక రాజ్యాన్ని స్థాపిస్తుందని విశ్వసించాడు. మార్క్స్ ఈ వాఖ్య చేసిన కాలంలో 'బూర్జువా రాజ్యం' ఒక 'రెఫ్రీ' (మధ్యవర్తిగా)గా మాత్రమే ఉండేది. కాని ప్రస్తుతం సర్వశక్తులూ సంపాదించుకున్నది. తనను తాను బంధించుకున్న వస్త్రాలను వదిలివేసి

BRAOU

లాభాల వేటలో పడిపోయింది. వ్యాపార యుద్ధాలు చేసింది, పోటీపడ్డది. వలసవాద యుద్ధాలు చేసింది. పెట్టుబడి రాజ్యము పెట్టుబడిదారీ విధానానికే ఒక ముఖ్య లక్షణంగా మిగిలిపోయింది.

## 15.1.2. ఎప్పుడు మొదలైంది?

పెట్టుబడి బహుకోణీయాలు కలిగి బహురూపధారిణిగా ఉంది. కావున దీని ఆరంభం అన్ని ప్రాంతాల్లో ఒకేసారి జరగలేదు. 1880 నుంచి విశ్వవ్యాపితమైంది. ప్రారంభంలో యూరోపులో మరియు ఉత్తర అమెరికాలోని తూర్పు భాగములు 1820ల లోనే గొప్పగా వర్ధిల్లింది. యూరోపులో ముఖ్యంగా బ్రిటన్‌లో విస్తృత ఆమోదాన్ని 1770లలో సంపాదించుకున్నది.

యూరోపులో 14, 15 శతాబ్దాలలో విజ్ఞానం పట్ల పెరిగిన ఆసక్తి తర్వాతి కాలంలో విజ్ఞానం (Science) అభివృద్ధికి దోహదపడ్డది. గ్రీకుల జ్ఞాన సంపదను అరబ్బు భాషను నేర్చుకోవడం ఈ కాలంలోనే విస్తరించింది. గలీలియో, కోపర్నికస్, న్యూటన్‌లు ప్రారంభించిన శాస్త్రీయ ఆలోచనా పద్ధతి క్రమక్రమంగా బలవత్తరమైనది (అవాంతరాలు వచ్చినా) ఈ క్రమం 19వ శతాబ్దపు గొప్ప విజ్ఞానవేత్తలైన డార్విన్ (కెమిస్ట్రీ) మరియు హక్స్‌లె (భౌతికశాస్త్రం)ల కాలం నాటికి తిరుగులేని విజ్ఞానంగా అభివృద్ధి చెందింది.

నిరంతరాయంగా ఆవిష్కరింపబడుతున్న సాంకేతిక నవకల్పనలను తేదీలవారిగా వివరించడం కష్టమైనా ఈ కాలమందే ముఖ్యకారణంగా ముందుకొచ్చింది. ఫ్రెంచ్, చైనీయులు కనుగొనిన ముఖ్యమైన నవకల్పనలు గ్రీకు, రోమనుల సివిల్, ఇంజనీరింగులతో మిళితం చేసి అభివృద్ధి పర్చారు. పారిశ్రామిక విప్లవానికి సివిల్ ఇంజనీరింగు ఎంతో కలగలసిపోయింది. ఆవిరి యంత్రాన్ని కనుగొనడం, పట్టాలపై రైలును నడిపించడమనేది ఊహించనిది. నమ్మశక్యంకానిది. పారిశ్రామిక విప్లవం ముఖ్యంగా శక్తిరంగంలో, రవాణా రంగంలో అది ఆవిష్కరించిన కల్పనలు శాస్త్రీయ సూత్రాలను అనుసంధానింపబడినవి. ఇది మెకానికల్, సివిల్ ఇంజనీరింగుల ద్వారా మానవ జీవనానికి వివిధాలుగా వేగవంతం చేసే క్రమాన్ని ఏర్పర్చినవి.

పెట్టుబడి సాంకేతిక పరిజ్ఞానం కంటే ముందే పెట్టుబడిదారుల ఎదుగుదల ఉంది. రికార్డు చేయబడిన అన్ని కాలాలయందు వ్యాపారముంది. పెద్ద పెద్ద వ్యాపారులు చిన్న వర్తకులు ఉన్నారు. వీళ్ళు సముద్రమార్గాల ద్వారా వ్యాపారం చేయడంలో ఎంతో సమర్థవంతులు. 17వ శతాబ్దంలో హాలాండ్ మరియు ఇంగ్లాండ్‌లను పాక్షికంగా వ్యాపారులే పరిపాలించారు.

వ్యవసాయ మిగుళ్ళను వ్యాపారానికి మళ్ళించడం తయారీ రంగ మిగుళ్ళను వ్యవసాయానికి తరలించి ధృగ్గోచరంశం 18వ శతాబ్ది ఇంగ్లాండ్‌లో సర్వసాధారణం. పారిశ్రామిక రంగంలో ప్రధాన పాత్ర వహించే మధ్య ఉత్పత్తిదారులు వారి లాభాలలో కొంత భాగాన్ని వ్యవసాయంలో మదుపు చేసేవారు. మరియు పెద్ద పెద్ద వ్యవసాయదారులు తమ లాభాల్లో కొంత భాగాన్ని మద్యం తయారీ మదుపు చేసేవారు. ఈవిధమైన క్రమం - దేశీయ బ్యాంకుల ద్వారా మిగుళ్ళను పరిశ్రమలకు అప్పులుగా వాడుకునే విధం ఆనాటి పెట్టుబడీకరణ యొక్క ఒక ముఖ్యలక్షణము. 18వ శతాబ్దం సగం దాటేనాటికి పశ్చిమ యూరోపులో బ్యాంకింగు వ్యవస్థ స్పష్టంగా అభివృద్ధి చెంది ఉంది. ఇంజనీరింగు పరిజ్ఞానం కలిగిన ఉద్యమిత్వకారుల సంప్రదాయం ఆవిర్భవించింది. వీళ్ళు ఆర్థిక వ్యవస్థ మార్పుకు దోహదపడ్డారు. సంప్రదాయ వృత్తుల ఉత్పత్తులకు నూతన పద్ధతులను అన్వయించడం వలన వాటి మార్కెట్లు దేశవ్యాపితంగా విస్తరించబడినవి.

మార్క్స్ - ఎంగెల్స్‌లు ఈకాలమందే కార్మిక వర్గం ఆవిర్భవించినదానిని తమ రచనల ద్వారా స్పష్టపర్చారు. భూమి కోల్పోయిన రైతులు, భూమిలేని కూలీలు మరియు వ్యవసాయ రంగంలో చోటుచేసుకొనిన పెట్టుబడీకరణ పద్ధతుల వలన ఉద్యోగి తాను కోల్పోయిన శ్రమ పట్టణాలలో కేంద్రీకరింపబడిందని వీళ్ళందరూ వేతనం కోసం శ్రమించే శ్రమశక్తిగా రూపుదిద్దుకొన్నారు.

BRAOU

భూస్వామ్య నియంత్రణలో సాగే వ్యాపారాన్ని రద్దుచేయడం, స్వేచ్ఛా వ్యాపారాన్ని ఆచరణలోకి తీసుకురావడమనేదానిని బూర్జువా రాజ్య లక్షణంగా పరిగణించవచ్చు. ఈ పరిణామం ఇంగ్లాండ్‌లో 1846లో, ఫ్రాన్స్‌ల 1860లో బానిసత్వాన్ని అమెరికాలో 1861 లో అర్ధ బానిస సమాజాన్ని రష్యాలో 1861 లో మార్పులు చోటుచేసుకున్నవి. ఈ పరిస్థితులలోనే ఆవిర్భవించిన చిన్న ఉద్యోగస్వామ్యం పాక్షికంగానో పూర్తిగానో వ్యాపారులతో పార్లమెంటులను ఎన్నుకొని ఏర్పాటు చేయడంలో భాగస్వామ్యం వహించారు.

ఇంజనీరింగు పెట్టుబడిదారుల పుట్టుక, కార్మికవర్గం ఆవిర్భావం మరియు రాజ్యపరిణామము 19వ శతాబ్ది ఆరంభ కాలానికి చెందిన పరిస్థితులు 'పెట్టుబడివాదం' ఆవిర్భవించిందనడానికి నిదర్శనాలు.

## 15.2 తొలకరి వ్యాపారవాదం The Rise of Trade

ఎన్నో మధ్యయుగాల పట్టణాలు ప్రధానంగా వ్యాపారంమీద ఆధారపడ్డవి. ఈ వ్యాపార సంబంధాలు అల్లుకొని వృద్ధిచెందిన మరియు సుదూర ప్రాంతాలకు విస్తరించినది. పెరిగిన పట్టణ ఆదాయాలు మరియు వాటి తీర ప్రాంతాలు ఎన్నో రెట్లు సిల్కు, సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర విలువగలిగిన వస్తుసముదాయాలను, ప్రాథమిక వస్తువులయిన ఉన్ని, కలప, ఉప్పు, ధాన్యాలు, మద్యం, తోళ్ళు ఎన్నోరెట్లు ఎక్కువగా డిమాండు చేశారు. ఓడల నిర్మాణంలో సాంకేతికంగా అభివృద్ధిని సాధించారు. తద్వారా నౌకాయానం మెరుగైంది. దీనితో కొత్త ప్రాంతాలు కనుగొనే సాహస నిర్ణయాలు తీసుకొని ఆఫ్రికా, ఇండియాల ఓడరేవులు మరియు అట్లాంటిక్‌ను దాటి అమెరికాలను కనుగొన్నారు. వాస్కోడిగామా, కాబాట్, క్రిస్టోఫర్ కొలంబస్, సర్ ఫ్రాన్సిస్ డ్రాకెలు కొత్తగా సముద్ర మార్గాన వ్యాపార దారులను కనుగొనడానికి లేదా పునఃప్రదర్శితం చేయడానికి బయలుదేరిన సముద్ర సాహస బృందాలకు నాయకత్వం వహించిన వారిలో విశిష్టులు. ఇది మధ్యయుగాల ప్రపంచానికి తెలియని నాగరికత. వ్యాపారము ఇండియా మరియు ఆసియాలోని ఎక్కువ ప్రాంతాలకు పెద్దఎత్తున విస్తరించింది. దక్షిణ మరియు మధ్య అమెరికాలోని అజటెక్ **(Aztecs)** మరియు ఇంకాస్ **(Incas)**ల నాగరికతను కొల్లగొట్టారు. దీని ఫలితం పశ్చిమ యూరోపు సంపద వరదతో మునిగిపోయింది. మొదట్లో ఈ సంపదలో కొద్దిభాగమే రాజులు, యువరాజుల పోషణకు అభివృద్ధికి ఉపయోగపడిననూ స్పెయిన్, పోర్చుగల్‌తో మాదిరిగా దీనిలోని ఎక్కువ భాగం మహాపట్టణాలైన ఇటలీ, ఉత్తర యూరోపు పట్టణాల వ్యాపారులను సుసంపన్నం చేసింది.

BRAOU

సరిగ్గా ఈ కాలమందే భూస్వామ్యం విచ్ఛిత్తికి గురైంది. స్థానిక వ్యాపారం విస్తరించడం వలన వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకంగా మారింది. ముఖ్యంగా ధాన్య ఉత్పత్తులు. చెల్లింపులన్నీ ద్రవ్యరూపంలోకి వేగంగా మారినవి. భూస్వాములు, పాలకులు డబ్బు మనుషులుగా మారారు. కొన్ని దేశాల్లోనైతే ఈ పాలకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇంగ్లాండులోనైతే వారి అధికారాన్ని వాళ్ళే ధ్వంసం చేసుకున్నారు. ఫ్రాన్స్‌లో రాజును బలోపేతం చేసుకున్నారు. ఏదేశాల్లోనైతే వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారానికి అనుమతింపబడినారో లేదా స్థానిక రాజకీయ అధికారంతో సంబంధం పెట్టుకున్నాలో భూస్వాములు వ్యాపారంలోకి దుమకారు. వ్యాపారానికి మారిన ఈ ప్రాముఖ్యత వలన జాతీయ ఆదాయాలు పెరిగినవి. ఇది రాజకీయ, మత భావనలలో మార్పును కూడా చూపింది.

అట్లాంటిక్, హిందు మహాసముద్రాలగుండా యూరోపుమొత్తానికిగొప్ప వ్యాపార మార్గాలు విస్తరించినవి. మొట్టమొదటి వ్యాపారస్తులలో ఆగస్‌బర్గ్‌లకు చెందిన ఫగ్గర్స్ **(Fuggers)** మరియు ఫ్లోరెన్స్‌లకు చెందిన మెడిసిస్‌లు బ్యాంకర్లుగా మారారు. వ్యాపార అభివృద్ధికి జంటపద్దులు. **(Double-entry Book-keeping)** విధానం ప్రవేశపెట్టడంతో భారీ వ్యాపారానికి, భారీ తరహా ఉత్పత్తుల మారకానికి విత్త సరఫరాకు దోహదపడింది. తొట్టతొలి పారిశ్రామిక విప్లవం వస్త్ర

తయారీలో జరిగింది. ఇది 'వాటర్ మిల్'ను అభివృద్ధి పర్చడం వలన సాధ్యమైంది. మొట్టమొదటి భారీ ఉత్పత్తి వస్త్ర తయారీలోనే సాధ్యమైంది. ఇది భారీ వ్యాపారానికి దారితీసింది. మొదటగా ఫ్లాండర్స్ తర్వాత ఫ్లారెన్స్ చివరికి ఇంగ్లాండ్. 16వ శతాబ్ద వస్త్ర వ్యాపార విస్తరణకు పునాదులుగా మారినవి. ఇది మధ్యయుగాల వ్యవసాయ ఉత్పత్తి పద్ధతిని మార్పుకు గురిచేసింది. ఉన్ని, ధాన్యం మిగుళ్ళను పెంచింది. కలప వ్యాపారం పెరిగింది.

16వ శతాబ్ది ఉత్తరార్ధములో ఉత్తర ఇటలీ, ఫ్రాన్స్‌లోని కొన్ని భాగాలు, దక్షిణ జర్మనీ, ఫ్లాండర్స్ మరియు ఇంగ్లాండులో గొప్ప వ్యాపార కేంద్రాలుగా అనుసంధానింపబడినవి. బహుళ క్లిష్టమైన వ్యాపార క్రమ సరళిని అభివృద్ధి పర్చినవి. ఈ వ్యాపారం కొన్ని దేశాల్లో రాజకీయ అనిశ్చితను కలిగించినను చాలా దేశాలు వ్యాపార అభివృద్ధిని సాధించినవి.

వ్యాపారం మతానికి, రాజకీయాలకు కొత్త పద్ధతులను అలవర్చింది. మధ్యయుగాల చివరి కాలములో తలెత్తిన శాస్త్రీయ సమాలోచన, నూతన పద్ధతుల అధ్యయనం వ్యాపార అభివృద్ధి, సార్వజనీన చర్చి ఆధిక్యత పడిపోవడం మరియు జాతి రాజ్యాలుగా ఆవిర్భవించిన రాజ్యాలలో పెద్ద పట్టణాలలో వ్యాపార వర్గాలకు గౌరవ మన్ననలు పెరగడము, ఉత్పత్తి పెరగడము ఫలితంగా మిగులు పెరిగింది. ఈ మిగులు ఉత్పాదకతవైపుకు మళ్ళించే చేతుల్లో పడి స్థానీయ, దూర వ్యాపారం ద్విగుణీకృతం కావడమనే పరిణామం ప్రస్ఫుటమైంది. స్వయం సమృద్ధి మానవుడు పూర్వపక్షమైనాడు. ప్రత్యేకీకరణలతో శ్రమ విభజన ప్రధాన లక్షణంగా ఉత్పత్తి మొదలైంది. అందుబాటులో ఉన్న పెట్టుబడి, పెరుగుతున్న మార్కెట్లు, సాంకేతిక పరిజ్ఞానం విస్తరించే అవకాశాలు భూమి బంధాలను ఛేదించుకుంటున్న వ్యవసాయ శ్రమ 'పెట్టుబడి' ఉద్భవానికి అనుకూల పరిస్థితులు. కావుననే 17వ, 18వ శతాబ్ది కాలము వ్యాపారంలో అపూర్వ వృద్ధిని అసాధ్యమనుకున్న పరిమాణంలో ఉత్పత్తిని తీసుకొచ్చింది. ఇది పశ్చిమ యూరోపు వ్యాపార, రాజకీయ సరిహద్దులను నిరంతరంగా విస్తరింపజేసింది.

## 15.3. వ్యాపార సామ్రాజ్యాల విస్తరణ

పశ్చిమ యూరోపు 1700 లలో సంతరించుకొనిన పరిస్థితులే 1900 లలో ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీవాద పరిస్థితులకు కారణం. యూరోపు వ్యాపార రాజ్యాల విస్తరణ పెట్టుబడి వాదాన్ని విస్తరింపజేసింది. (భారతదేశంలో బౌద్ధం వెంబడి వ్యాపారము వెళ్ళినట్లు) వారి నియంత్రణలోనే విస్తరించుకుంటూ పోయింది. ఇది పెట్టుబడి వాద విజయానికి అనివార్య పరిణామం. వ్యాపార అభివృద్ధితోనే అధికార జండా వెళ్ళే పరిణామం సహజం కాని యూరోపు పరిణామం కాస్త భిన్నంగా జరిగింది. వ్యాపారం, జండా కలిసి ప్రయాణం చేసి ప్రపంచ రాజ్యాలను, వ్యాపారాన్ని విస్తరించుకుంటూ పోయినవి. స్పెయిన్, పోర్చుగీసు దేశాల క్షీణించే లేదా అసమర్థ పెట్టుబడైతే వీటితో వలసలుగా మార్చుకున్న దేశాలలోని పెట్టుబడి కూడా ఇదే లక్షణాలను సంతరించుకుంది.

వ్యాపారం, కొల్లగొట్టిన సంపద యూరోపు ప్రపంచాన్ని అధిరోహించడానికి దోహదపడ్డది. పోర్చుగీసులు, స్పానిషియన్లు, ఫ్రెంచివాళ్ళు, బ్రిటీష్ వాళ్ళు చైనా నుంచి పెరూ వరకు, కేప్ నుంచి న్యూఫౌండ్‌లాండ్ వరకు వ్యాపార స్థావరాలను ఏర్పర్చుకున్నారు. ఈ స్థావరాలు స్థానీయ ఉత్పత్తులను సేకరించి యూరోపుకు వస్తుమార్పిడి చేసుకొనే కేంద్రాలుగా ఉపయోగపడినవి. సొంత సముద్ర తీరాలు ప్రపంచ వ్యాపితంగా వ్యాపారం ద్వారా వచ్చిన సరుకుల కోసం గిడ్డంగులుగా మారినవి. కొన్ని సందర్భాలలో వ్యాపార స్థావరాలు వలస వచ్చిన జనంకు కేంద్రాలుగా మారినవి. దీనికి ఉదాహరణ ఉత్తర అమెరికాలోని పశ్చిమ తీర ప్రాంతం, దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, కేప్ ఆఫ్ గుడ్‌హోప్‌లు. అమెరికాలోని కొన్ని ఉత్తర, దక్షిణ ప్రాంతాలలోని స్థానిక ప్రజల్ని చంపివేశారు, కొందరిని తమలో కలుపుకున్నారు. మిగతావారిని ఉత్తర అమెరికాలో పర్వత గొలుసుల్లోకి పంపించారు. పశ్చిమ ఆఫ్రికా జనాభా బానిస వ్యాపారంతో క్షీణింపజేసారు. ఇది ఇలా ఉన్నా ఇండియా, చైనా, జపాను శాశ్వత ఒప్పందాలు జరుపుకోలేకపోయింది.

ఈ వ్యాపారము నుంచి రెండు ముఖ్యమైన అంశాలు గమనించాలి. సాహసిక వ్యాపార కంపెనీలైన ఈస్టిండియా కంపెనీ లేదా హడ్‌సన్ బే కంపెనీలు ప్రపంచ వ్యాపార మార్గాల విజేతలు. వీళ్ళ వ్యాపార లాభాలు రాజుల సైన్యాల చేతుల్లోకి వెళ్ళకుండా వ్యాపారుల చేతుల్లోకి వెళ్ళినవి. కాని స్పెయిన్, పోర్చుగల్‌ల వ్యాపార లాభాలు రాజుల చేతుల్లోకి వెళ్ళినవి. వ్యాపారుల లాభాలు తిరిగి వ్యాపారానికి వెచ్చించబడి లాభాలు పెంచుకొంటే, రాజుల చేతుల్లోకి వెళ్ళిన లాభాలు వారి భోగభాగ్యాల కోసం భగవంతుని కోసం ఖర్చుచేశారు.

రెండవది, వ్యాపారం ఉనికిలో ఉన్న నాగరికతను ధ్వంసం చేసింది. యూరోపులోని క్రిష్టియన్ నాగరికతను, ముస్లిమ్, హిందూ, చైనా, జపానుల సుసంపన్నమైన నాగరికతలను విచ్ఛిత్తికి గురిచేసింది. దక్షిణ అమెరికాలో వ్యాపారమంటే లూటీయే. అజటెక్, ఇంకాల నాగరికతల్ని బలవంతంగా ధ్వంసం చేశారు. ఒక చిన్న వ్యాపార సమూహము అపార జనసంపద కలిగిన విశాల దేశాన్ని లోబర్చుకోవడము ప్రపంచ చరిత్రలో విశిష్ట పరిణామం. భారతదేశ సంపద - బంగారం, సిల్కు, సుగంధ ద్రవ్యాలు, బియ్యం, ప్రత్తి తరలించుకుపోయారు. ఈ దేశం పెట్టుబడిదారీ వాద పోలానికి కట్టివేయబడ్డ ఆవుగా మార్చారు తప్ప ఈ దేశం పెట్టుబడిదారీ దేశంగా మారలేదు.

## 15.4. పెట్టుబడి సమీకరణ

ఆసియా, ఆఫ్రికా, అమెరికాలలో జరిపిన వ్యాపారము పెట్టుబడికి ఒక మూలాదారమైంది. ఇది ఖండాంతర వ్యాపారుల చేతుల్లో (యూరోపు) పోగుపడ్డది. వీళ్ళు దీనిని లాభాలు పండించే దానికి మదుపు పెట్టారు. యూరోపులో ఉత్పత్తులు చేయడానికి వాటిని బయట దేశాల్లో వ్యాపారం చేయడానికి కావలసిన విత్తముగా ఉపయోగపడ్డది. ఈ లాభాలు ఈస్టిండీస్ మరియు బానిస వ్యాపారములో అపారంగా ఉండేది. ఈ వ్యాపారంలో సంబంధమున్న కొందరు బయటి వ్యక్తులు సంపన్న వర్గీయులుగా మారారు. వీళ్ళు ఇంగ్లాండులని ఉన్నత వర్గీయులతో వివాహ సంబంధాలు ఏర్పర్చుకొని రాజకీయ అధికారాన్ని అందుకున్నారు. ఈవిధంగా సమాజిక సంబంధాలు పెట్టుకున్న వాళ్ళు తర్వాత వ్యాపార పెట్టుబడి ఇంకా కొద్ది కాలం సిరులు పండే విధంగా దోహదపడ్డారు.

కొంతమంది వ్యాపారులు బ్యాంకర్లుగా మారడంతో పెట్టుబడీకరణకు దోహదపడ్డారు. వీళ్ళు ఉత్పత్తికి, వ్యాపారానికి పరపతి కల్పించినారు. (ఇదె తర్వాతి కాలంలో ఫైనాన్స్ పెట్టుబడిగా ముందుకొచ్చింది) ఇది ఇటలీ మరియు దక్షిణ జర్మనీలో చిన్నగా మొదలైంది. కాని 1800వ శతాబ్దిలో ఇంగ్లాండులో గుణాత్మకంగా ముందుకొచ్చింది. లండన్ కేంద్రంగా స్థానిక బ్యాంకుల మధ్య (వల) సంబంధాలుండేవి. ఇవి వ్యాపారస్థులకు స్వల్పకాలిక పరపతిని సమకూర్చేవి. ఇవి కాకుండా విదేశీ వ్యాపారానికే పరపతినందించే ఫైనాన్స్ సంస్థలు పట్టణాల్లో ఉండేవి.

యూరోపులో సంపద పోగుపడడానికి 16, 17వ శతాబ్దిలోని 'ధర'లలో వచ్చిన సమూల మార్పులు దోహదపడ్డవి. బంగారం, వెండి లాటిన్ అమెరికా నుంచి యూరోపుకు తరలిపోయింది. ఈ ధరల విప్లవం గతంలో బహుశా మున్నెన్నడూ లేనివిధంగా ద్రవ్య ఆధారం విస్తరించింది. ఇది విలువైన లోహాల దిగుమతి ద్వారా జరిగింది. దీని ఫలితంగా చాలా ముఖ్యమైన ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, సాంఘిక పరిణామాల క్రమం సంభవించింది. ఎంతోమంది భూస్వాములను దివాలాతీయించినవి. వారు వాళ్ళ భూముల్ని అమ్మకోడానికి ప్రేరేపించినవి. ఆవిధంగా వ్యవసాయంలో పెట్టుబడీకరణకు దోహదపడింది. స్థిరవేతనాల ఆధారంగా జీవించే రంగాల వారి నిజ ఆదాయాన్ని కోల్పోయారు. ఈవిధంగా భూస్వాములు, శ్రామికులు నష్టపోయిన కారణంగా సాపేక్షికంగా వ్యాపారులు లాభాలుగడించారు. ధరల ప్రభావంగా ధనికులుగా మారిన క్రింది తరగతి ప్రజలు పెట్టుబడిదారులుగా మారడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

సముద్ర వ్యాపారం, దేశీయ వ్యాపారం, మరియు లాభాల రేటులో పెరుగుదల పెట్టుబడి పోగుపడడానికి ఆధారాలను విస్తరింపచేసినవి. అదేవిధంగా పెట్టుబడిని లాభదాయకంగా ఉపయోగించుకునే అవకాశాలు కూడా దోహదపడ్డవి. ఈ

BRAOU

పెట్టుబడి మొట్టమొదటగా వ్యాపారంలో తర్వాత రవాణాతో సంబంధమున్న వ్యాపారంతో సంబంధం పొంది లాభాలు గడించారు. వ్యవసాయ రంగానికి పెట్టుబడిని ఉపయోగించడం పెరిగింది. తయారీ రంగానికి, గనులకు పెట్టుబడి విస్తరించింది. పరిశ్రమలోని వివిధ శాఖలలో జరిగిన చిన్న చిన్న మార్పులు సామూహిక ప్రభావాలను కలిగించింది. వ్యవసాయంలో వచ్చిన మార్పులు వస్త్ర తయారీ క్రమక్రమంగా చౌకగా మారింది. ఉత్పత్తి ఖర్చులు పడిపోవడం వలన లాభాల రేటు పెరిగింది. ఈవిధంగా పోగుపడిన పెట్టుబడి వ్యాపార పెట్టుబడి ఫలితము. ఇది పారిశ్రామిక పెట్టుబడికి పునాదిని సిద్ధం చేసింది. పెట్టుబడి అభివృద్ధికి తన మొదటి దశను ఇలా పూర్తిచేసుకుంది.

## 15.5. పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి

మొదటిదశ పెట్టుబడిదారులు వ్యాపారవాదులె. వీరిలో కొందరు రాజకీయాధికారాన్ని అందుకున్నవారున్నారు. కొందరు చిన్న చిన్న రాజ్యాలను నియంత్రించేస్థాయిలో ఉండేవారు. బలంగా ప్రభావాన్ని కలిగించేవారిలో ముఖ్యంగా ఇంగ్లాండులో సర్ జోసయ్య ఒకరు. ఒక్కమాటలో చెప్పాలంటే 17వ శతాబ్దిలోని అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు కలిగి ఉన్న చాలా పట్టణాలు వ్యాపారవాదులచే పాలించబడినవి. ఈ క్రమం చాలా వేగవంతంగా జాతి రాజ్యాలపై అధికారాన్ని చెలాయించే స్థాయికి ఎదిగింది. దీనికి ప్రస్ఫుటమైన ఉదాహరణ లండన్‌ను సర్ ఆలివర్ క్రామ్‌వెల కనుసన్నల్లో మెదిలింది. అంతేకాదు అతని అనుచరులదే తర్వాతి కాలంలో నియంత్రించారు. ఈవిధంగా పట్టణాలను అదుపాజ్ఞలలో ఉంచుకొనిన వ్యాపారస్తులే మొదటి పెట్టుబడిదారులు. వీళ్ళు ఒక వర్గంగా పారిశ్రామిక విప్లవాన్ని పాదిగిన పెట్టుబడిదారుల్లో భాగం. వీళ్ళలో కొందరు సంప్రదాయ రాజవంశ కుటుంబాలతో సంబంధాలున్న భూస్వాముల కుటుంబాలతో వైవాహిక సంబంధాలు ఏర్పర్చుకోగలిగార. అలా వీరి ఆర్థిక ఆలోచనలు వారిని కూడా ప్రభావితం చేసి ఉద్యమిత్వాన్ని ప్రదర్శించినారు. ఈ వ్యాపార కుటుంబాల ద్రవ్యం వ్యవసాయాన్ని పెట్టుబడీకరించడానికి దోహదపడ్డది.

ఈ పెట్టుబడిదారీ వర్గంలో కలిసిన వారిలో స్థానిక వ్యాపారులు, ధాన్య డీలర్లు, చర్మ వ్యాపారులు, క్రింది వర్గపు వ్యాపారులైనా క్రమంగా శక్తివంతమైన పెట్టుబడిదారులుగా ఆవిర్భవించారు. వీళ్ళు ధనిక రైతులతో సామాజిక సంబంధాలు, పరపతి సంబంధాలు కలిగి ఉండేవారు. ఈవిధంగా తొట్టతొలి పెట్టుబడీకరణకు బలమైన కుటుంబ సంబంధాలు ఎంతో తోడ్పడ్డవి. పరపతికి ఆధారం విశ్వాసము. విశ్వాసానికి గుర్తు కుటుంబం. కుటుంబం బలంగా ఉండటమే పెట్టుబడీకరణకు ఆలంబన. ఈవిధంగా చిన్న, పెద్ద కుటుంబాలు పెట్టుబడీకరణలో భాగమైనవి.

వీరికితోడుగా బ్యాంకర్లు, రైతులు, తొలి పారిశ్రామికవేత్తలు. తొలి పారిశ్రామికవేత్తలు **Putter out** - పారిశ్రామిక విప్లవానికి ఆద్యుడు అనుకునే 'ఉన్ని' పారిశ్రామికవేత్త ముడి ఉన్నిని, దర్జీ దగ్గరకు వెళ్ళేవరకు ఉన్న క్రమాన్నంతా నడిపించి వస్తువును పట్టుకునిపోయేవాడు. ఇతను ఒక సమన్వయకర్త, ఒక ఉద్యమిత్వత్వంగలవాడు. నైపుణ్యం కలిగినవాడు, పెట్టుబడి ( డబ్బు) కలిగినవాడు మరియు సరుకును మార్కెట్టు చేసుకోగలవాడు (విఫణియుడు) ఇలా ముడిసరుకు వివిధ దశలగుండా ప్రయాణించి వస్తువులను మార్కెట్టుకు ఈ తీసుకొనిపోయేవాడు తొట్టతొలి పారిశ్రామికవేత్త. ఈ వర్గంలోనే బొగ్గుగనుల యజమానులు చేరారు. పెట్టుబడీకరించిన రైతులూ కలిసారు. వీళ్ళంతా కూడా వినియోగ వస్తువులు ముఖ్యంగా వస్త్ర ఉత్పత్తి, పాత్రలు, మద్య ఉత్పత్తులతో గుర్తింపబడే భవిష్యత్ పారిశ్రామిక విప్లవానికి పెట్టుబడిదారులు.

ఈ పెట్టుబడిదారులు ద్రవ్యంతోపాటు ఉద్యమిత్వం, నిపుణత్వం, సమన్వయత్వం, విఫణిత్వం, పోటీతత్వం, ధీరత్వంలు కలగలసిన నాయకత్వ లక్షణాలు కలిగి ఉండవలసి ఉంది. పెట్టుబడి సమాజం ముందు సమాజాల లాంటిది కాదు. ఇది ప్రత్యేకీకరణాలతో నిర్మింపబడేది. 'మార్కెట్టు' ఈ శ్రమ విభజనను డిమాండు చేస్తుంది. వస్తువులు ఉత్పత్తిచేసి పోటీపడి నిలదొక్కుకుని లాభాలు పండించుకోవాలి. పోటీలో ముందుండాలంటే ఉత్పత్తుల్లో నిత్య నూతనత్వాన్ని కలిగించాలి. ఈవిధంగా పట్టణాలలో ఆధిపత్యం కలిగి ఉన్నవారు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవాళ్ళు, పైన

వివరించిన ఆరు లక్షణాలను పుణికిపుచ్చుకొని పెట్టుబడిని కలిగి ఉన్నవాళ్ళు - పెట్టుబడిదారులు. అంటే మార్క్స్ చెప్పినట్లుగా వ్యాపార పెట్టుబడి సరుకు - డబ్బు - సరుకు అనే తన కర్తవ్యాన్ని ఇకముందు డబ్బు - సరుకు - డబ్బుగా మారి పారిశ్రామిక పెట్టుబడి లేదా పోటీత్వ పెట్టుబడిగా ఆవిష్కరింపబడుతుంది.

భూస్వామ్యం నుంచి బూర్జువాస్వామ్యం అంటే భూమిపై ఆధిపత్యం కలిగిన వర్గ సమాజం నూతన యంత్రాలపై ఆధిపత్యం కలిగిన వర్గ సమాజంగా మారడానికి యూరోపు వ్యాపారస్వామ్య మజిలీని దాటవలసి వచ్చింది. ఈ మజిలీని మనము పెట్టుబడిదారి అభివృద్ధికి పునాది దశగా లేదా మొదటి దశగా పేర్కొన్నాము. ఈ వ్యాపారస్వామ్యం చివరి దశలో యూరోపులో 'పెట్టుబడి వర్గం'గా ఏర్పడడానికి, పెట్టుబడిదారి అభివృద్ధి కోసం తమ రెండవ దశను ప్రదర్శింపజేయడానికి సరుకుల స్వామ్యాన్ని సృష్టించవలసి ఉంది. ఉత్పత్తి 'గిల్డు' పద్ధతి నుంచి కర్మాగార పద్ధతి వైపు ప్రయాణించాలి. వ్యాపార స్వామ్యంలోనే కొద్దోగొప్పో పారిశ్రామిక ఉత్పత్తి కొనసాగింది. వ్యాపార స్వామ్యానికి బాంకింగు, రవాణా భూస్వామ్యం విచ్ఛిన్న క్రమంలో ఉండటం, నూతన సముద్ర మార్గాలు, పరిమితమైన సాంకేతిక అభివృద్ధి, వలస దేశాల సంపద ఎలా దోహదపడ్డదో అలాగే పారిశ్రామిక ఉత్పత్తిలో విప్లవం రావాలంటే సామాజిక ఆలోచనా, ఆచరణలో గుణాత్మకమైన మార్పు రావాలి. నూతన ఆలోచనా సరళి మనకు వ్యాపారవాదం చివరి రోజుల్లో కనిపిస్తుంది. ఇది వ్యాపారులు పెట్టుబడిదారులుగా వ్యాపార పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడిగా మారడానికి దోహదపడ్డది. దీనికి పెట్టుబడిదారీ వర్గంలో పెట్టుబడితోపాటు పోటీతత్వం, ఉద్యమిత్వం ( ధీరత్వము), నిపుణత్వం లక్షణాలకు సాంకేతిక, రవాణా, శక్తి రంగాలలో మార్పులు తోడై వేతన శ్రమతో సరుకుల స్వామ్యంగా, పారిశ్రామిక విప్లవంగా విశ్వరూపాన్ని ప్రదర్శించాలి.

యూరోపు ఆర్థిక వ్యవస్థలో జరుగుచున్న ఆర్థిక పరిణామాలను చాలా దగ్గరగా, తీక్షణంగా పరిశీలించిన మొట్టమొదటి ఆర్థికవేత్త ఆడమ్ స్మిత్. యూరోపు ఆర్థిక వృద్ధి క్రమాన్ని సమగ్ర విశ్లేషణ జరిపిన ఆర్థికవేత్త. ఈయన ప్రతిపాదనలు పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థిక కార్యక్రమానికి పునాదిగా భావించినారు. విచ్ఛిన్నమైన భూస్వామ్య వ్యవస్థ నుంచి దూసుకుపోతున్న వర్తక పెట్టుబడి ఇంకా అభివృద్ధి చెందాలంటే - అంటే వ్యవస్థ ఉత్పాదక శక్తి పెరగాలంటే శ్రమ విభజన తప్పనిసరిగా విస్తృతం కావాలన్నాడు. ఇది శ్రమ నైపుణ్యాన్ని, ఉత్పాదకతను వృద్ధి చేస్తుంది. నూతన వృత్తులు ఆవిష్కరింపబడుతుందని ఊహించాడు. ఈ శ్రమ విభజన విస్తృతి మార్కెటు ఆర్థిక వ్యవస్థ వృద్ధితో అనుకూల సంబంధం కలిగిన ఉంటుందని ప్రతిపాదించాడు. సాంకేతిక అభివృద్ధి ఎంత వేగంగా ఉంటుందో మార్కెటు విస్తృతి అంతే వేగమంటాడు. వేతన శ్రమ పెట్టుబడిదారీ వృత్తుల్లో మిగులు విలువను సృష్టిస్తుంది. ఈ మిగులు విలువ స్వీయ విస్తరణ లక్షణాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి పెట్టుబడి అభివృద్ధికి యంత్రశక్తిలా పనిచేస్తుంది. పెట్టుబడిదారులు మిగులు విలువతో శ్రమకు ఉద్యోగితను కల్పిస్తారు. నూతన యంత్రాలు, భవనాలు నిర్మించి అభివృద్ధిపర్చుతారంటాడు. దీనికంతా శ్రమే కారణమంటాడు. శ్రమ ఉత్పత్తి కనీస వేతనాలుగా, లాభాలుగా విభజించబడె నిర్మాణము కలిగిన వ్యవస్థ అత్యున్నత ఆర్థిక సంక్షేమాన్ని సాధిస్తుందని నమ్మాడు.

స్మిత్ వాదనలు చాలా ముఖ్యమైన విధాన నిర్ణయాలు తీసుకోడానికి ఆధారమైనవి. ఆయన వాదనల సారాంశం.

1. మార్కెటు విస్తరణను కుదించే అంశాలు సాంకేతిక వృద్ధిని నిరోధిస్తవి ( శ్రమ విభజన)

2. స్వేచ్ఛా వ్యాపారమే వాస్తవ ధరల్ని నిర్ణయిస్తవి.

3. భూస్వాములు పెట్టుబడిదారీ పద్ధతుల్ని అనుసరించకుంటె వ్యవస్థకు బరువుగా మారుతారు.

4. ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో చాలా పరిమిత జోక్యాన్ని కలిగి ఉండాలి. ఎందుకంటె పెట్టుబడిదారుని అనుపయోగమైన ప్రతి పైసా వ్యర్థమే.

BRAOU

స్మిత్ వాదనలు 18వ శతాబ్ది యూరోపు ప్రభుత్వాల నిర్ణయాలను ప్రభావితం చేసినవి. పారిశ్రామిక విప్లవానికి ఆధారభూతమైన స్థిర పెట్టుబడిని సృష్టించే ఉత్పాదకత మిగులును ముడి వనరుల నిల్వలకు, ఇతర ఆర్థిక అవసరాలకు ఉపయోగించబడుతుంది. సరిగ్గా ఈ కర్తవ్యాలను నెరవేర్చడానికి వ్యాపార పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడిగా ఎదిగింపజేయడానికి స్మిత్ బోధనలు ఎంతో దోహదపడ్డవి. ప్రభుత్వ అనుత్పాదక దృక్పథాన్ని, స్వేచ్ఛా వ్యాపారాన్ని, లాభాల ఆర్జన ఆవశ్యకతనీ గుర్తింపచేయడమే పెట్టుబడిదారీ సిద్ధాంత కేంద్రబిందువు. ఈ ప్రణాళికను అమలుచేయడానికి అప్పటివరకూ అంతర్జాతీయ వ్యాపారంలో కొనసాగుతున్న టారిఫ్‌లను కనీస స్థాయికి కుదించివేసినారు. పెట్టుబడి, శ్రమల నిర్నిరోధగమనశీలతలను అనుమతించడమేకాదు ప్రోత్సహించారు కూడా. పెట్టుబడి అభివృద్ధికి స్మిత్ చేసిన ఈ ప్రజ్ఞావాదనలను మాల్థస్ రికార్డోలు సమర్థించి కొనసాగించారు. రికార్డో పెట్టుబడి లాభాల రేటు మీద ఎక్కువగా వివేచన చేశారు. పెట్టుబడికి ఇంధనమూ, ఇంజనూ ఐన లాభాల రేటు సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్న పరిమితుల వలన దీర్ఘకాలములో పడిపోతుందని చెప్పాడు. ఈ ప్రతిపాదనే మార్క్స్ పెట్టుబడి మహా భయంకరమైనదని రుజువు పర్చడానికి చేసిన విశ్లేషణకు ఆధారమైంది. మార్క్స్ తన పూర్వసంప్రదాయవాదులు పెట్టుబడి ఎలా పనిచేస్తుందోనని చేసిన వర్ణనలను, విశ్లేషణలను ఒప్పుకున్నాడు. కాని పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఒక దశగానే చూశాడు. కావుననే భూస్వామ్య వ్యవస్థలో అంతిమ దశలో కొనసాగిన వ్యాపార వాదానికి బూర్జువా ప్రాతినిధ్యం వహించడమనేది అతని చారిత్రక కర్తవ్యంగా చెప్పాడు. ఉత్పత్తియొక్క పరిస్థితులను మార్చడానికి పెట్టుబడిని పోగుచేసే చరిత్రక బాధ్యత బూర్జువా పైనే ఉందని వాదించాడు. దీనికోసమే శ్రమచేసే చేతులు తప్ప ఇంక ఏమీ మిగలని కార్మిక వర్గాన్ని ఉపయోగించుకుంటాడని అన్నాడు. స్వయం విస్తరణగా పెట్టుబడి పనిచేస్తూందనీ, ఉత్పత్తి పెరగడం వలన లాభాల రేటు పడిపోతుందనీ ఆరకంగా పెట్టుబడిదారీ అభివృద్ధికి ఇంజనులా పనిచేసే లాభాల రేటును నిలబెట్టుకోవడమే పెట్టుబడిదారుల కర్తవ్యంగా మారడంతో కార్మిక శక్తిని దోచుకునే రేటు పెరిగి పెట్టుబడి స్వీయ వినాశనిగా మారుతుందని ఊహించాడు. లాభాల రేటును కాపాడుకొనుటకు పోగుపడే ఉత్పత్తికి మార్కెట్లను వెదకడానికి మిగతా ప్రపంచాన్ని ఆక్రమించుకొనుటకు బయలుదేరుతుందని ఇది పెట్టుబడిదారీ అభివృద్ధికి అంతిమ దశగా మారుతుందని ఊహించారు. ఈ సిద్ధాంతాల వాస్తవ రూపాన్ని అర్థం చేసుకోవడానికి రెండవ దశలో పెట్టుబడి అభివృద్ధికి దోహదపడ్డ పరిస్థితులను, కారకాలను పరిచయము చేసుకుందాం.

మానవ సమాజం ఒక నాగరికత నుంచి ఇంకొక నాగరికతకు ప్రయాణం చేయడానికి సాంకేతిక ఆవిష్కరణలా కారణము. నిప్పు మరియు చక్రము లాంటి ఆవిష్కరణలు నాగరికత అభివృద్ధికి ప్రాథమికమైనవిగా చెప్పవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే కొందరు పెట్టుబడిదారీ వాదాన్ని 'సాంకేతిక పురోగతి' పదబంధానికి ప్రత్యామ్నాయంగా వాడుతారు. ఎందుకంటే వెయ్యి సంవత్సరాలుగా మానవ నాగరికతకు సాంకేతిక ఆవిష్కరణలు దోహదపడుతున్ననూ 15, 16వ శతాబ్దిలో వేగవంతంగా, ఉధృతంగా జరిగిన ఆవిష్కరణల (Innovations) ఫలితమే పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావంగా చాలా మంది చెబుతారు. స్మిత్ రికార్డో, మార్క్స్‌ల ప్రకారమైతే పెట్టుబడిదారీ వ్యవస్థ అంటే పారిశ్రామిక భారీ యంత్రాల సృష్టిగానే చెప్పాం. ఇది ప్రధానంగా ఓడలు, రవాణా, శక్తి, వినియోగ వస్తు రంగాలలో జరిగిన ఆవిష్కరణల వాస్తవ కథనమే పెట్టుబడిదారీ విధానం.

ఓడల నిర్మాణాల్లో చోటుచేసుకొనిన అభివృద్ధి సముద్ర వ్యాపారాన్ని పెంచినట్లుగా చూశాం. ఇది రోడ్ల అభివృద్ధికి కారణమైంది. 12వ శతాబ్దం నుంచే గాలియంత్రం, నీటి యంత్రం ప్రపంచమంతటా ఉపయోగంలో ఉన్నవి. వందల ఏళ్ళుగా బొగ్గును ఇంటి అవసరాల కోసం వాడుతూనే ఉన్నారు. కాని ఇది 17వ శతాబ్దిలో పారిశ్రామిక 'నిప్పు'గా మారడంతో మార్పులు వేగవంతంగా చోటుచేసుకున్నవి. 1712లో మొట్టమొదటిసారిగా స్టీమ్ ఇంజన్‌ను సారవీ మరియు న్యూకామన్‌లు నీటిని తోడే యంత్రంగా ఆవిష్కరించార. వాట్ ఈ స్టీమ్ ఇంజన్‌ను ఇంకా అభివృద్ధిపర్చాడు.

ఇది క్రీ.శ. 1800లో వస్త్ర పరిశ్రమ మరియు మద్యం తయారీ పరిశ్రమలను వేగవంతంగా విస్తరింపజేసింది. 1850 వరకు 'ఆవిరి యుగం' వర్ధిల్లింది. ఈరకంగా బొగ్గు ఉత్పత్తిలో, ఆవిరి శక్తిని ఉపయోగించుకోవడంలో 18వ శతాబ్ది

చివరలో శీఘ్రంగా పెరిగింది. ఈ 'శక్తి' వినియోగంలో పెరిగిన అభివృద్ధి పారిశ్రామిక విప్లవ రహస్యం. కావున ఇదె పెట్టుబడి విధాన వాద స్వభావం కూడా. ఈరకంగా పెట్టుబడికి నిర్వచనాన్ని 'శక్తి వినియోగం'గా ఇచ్చినారు. దీనిని ప్రఖ్యాత అర్థిక చారిత్రకారుడు కార్లో సిపోల్లా (Carlocipolla) 'శక్తి' (Energy) వినియోగం యూరోపులో ఊహించని విధంగా పెరిగిందని, ఈ శక్తిని 19వ శతాబ్దం కంటే ముందు 85 శాతం శక్తిని మొక్కలు, జంతువులు, మానవుల నుంచి ఉత్పత్తిచేస్తే, 19వ శతాబ్దిలో ప్రధానంగా మినరల్స్ నుంచి ఉత్పత్తి చేస్తున్నారని, కావున ప్రతిరోజు 15 వేల కాలరీల తలసరి శక్తి వినియోగం జరుగుచున్నదని, ఇది అపూర్వమని కావున పెట్టుబడిదారీ విధానమంటే శక్తి వినియోగ వ్యవస్థగా వర్ణించారు. ఇలా శక్తిని ఎక్కువగా ఉపయోగించుకొని ఎక్కువ శ్రమశక్తికి ఉద్యోగతను కల్పించిన రంగం వస్త్ర పరిశ్రమ. అందుకే లాకెషైర్ వస్త్ర పరిశ్రమ పారిశ్రామిక విప్లవానికి దారివేసిందని చెబుతారు. ఎందుకంటే ఈ పరిశ్రమ ముందుగా యంత్రీకరించబడింది. ఆవిరిశక్తి విస్తృతంగా ఉపయోగించిన మొదటి పరిశ్రమ. ఎక్కువ శ్రమను ఉపయోగించిన మొదటి రంగం. కాబట్టి లాంకెషైర్ కథ అంటే పెట్టుబడి విప్లవీకరించబడిన పారిశ్రామిక విప్లవ కథగా చెబుతారు. వస్త్రరంగమే మొట్టమొదటగా విప్లవీకరించబడిన వినియోగవస్తురంగమే కాదు కాని త్రికోణీయ వస్త్ర వ్యాపారము అనగా ఉత్తర అమెరికా మరియు కరిబియన్‌ల నుంచి లాంక్‌షైర్‌కు ప్రత్తి దిగుమతవుతుంది. వస్త్రము బయటి దేశాలకు ఎగుమతి చేస్తుంది మరియు ఆఫ్రికా నుంచి అదే నావల్లో అమెరికాకు బానిసల్ని ఎగుమతి చేసింది. ఈరకంగా ఈ రంగం యంత్రాలు, శ్రమను, పెట్టుబడిని, రవాణాను విస్తృతంగా వాడుకొని కొత్తబాటలు వేసింది.

## 15.5.1 ఆవిరి యంత్రం

భారీ యంత్రాలకు ఆవిరి యంత్రం తప్పనిసరైన విడిభాగం. 1712లో సావరీ మరియు న్యూకామన్‌లు నీటిని తోడడానికి రూపొందించిన 'న్యూకామన్ ఇంజన్'ను రూపొందించారు. దీనిని అభివృద్ధిపరిచి ఆవిరి యంత్రంగా రూపొందించిన వాళ్ళు జేమ్స్‌వాట్, మాథ్యూ బౌల్టన్‌లు. యంత్రంలోని చాంబర్ నుంచి ఆవిరిగా మారే చాంబర్‌ను వేరుచేశారు. ఈ చాంబర్‌లోనే ఆవిరి ఉత్పత్తికాబడేది. దీనికి పిస్టన్‌ను ఉపయోగించి 'ఆవిరి యంత్రం'గా 1785లో అభివృద్ధి పర్చారు. ఇలా అభివృద్ధి పర్చబడిన ఆవిరి యంత్రాన్ని 1785-1800ల మధ్య 289లను ఉత్పత్తిచేసి వస్త్ర, మద్యం ఇతర పరిశ్రమల రంగాలకు అందజేసారు. దీనితో ఇనుము కేంద్రంగా సాంకేతిక ఆవిష్కరణలు అభివృద్ధి పర్చబడినవి. దీనితో యంత్ర స్థాపక శక్తిలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నవి.

## 15.5.2 ''శక్తి'' (Energy)లో విప్లవకీకరించబడిన యుక్తి

పెట్టుబడి విధానంలో భారీతరహాలో ప్రారంభించబడిందె ఇంగ్లీష్ కోల్ ఇండస్ట్రీ. యూరోపియన్లకు శక్తి వనరునందించిన మొట్టమొదటి ఏకైక నూతన వనరు. 'బొగ్గు' ఉత్పత్తికి మొదట గుత్తాలను ఉపయోగించారు. భూగర్భం నుంచి బొగ్గును తీయడం 1890ల నుంచి విరివిగా మానవ శ్రమను ఉపయోగించారు. 1842 వరకు మహిళా శ్రమను వినియోగించారు. గనుల్లోకి తాడుతో మనుషుల్ని పంపించి తవ్వి తీసెడివారు. ఈ శ్రమ పదుల నుంచి వందల సంఖ్యల వరకు ఉండేది. ఈ పరిశ్రమ యజమానులు సాధారణంగా పెద్దపెట్టుబడిదారులు మరియు బొగ్గునిల్వలు కలిగిన భూస్వాములు. పారిశ్రామిక శక్తికి బొగ్గు ఏకైక వనరుగా ఉండటం వలన పరిశ్రమ శీఘ్రంగా విస్తరించింది.

1800వ సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 10 మిలియన్ల టన్నులు జరిగింది. ఇది 1850 నాటికి 44 మిలియన్ల టన్నుల ఉత్పత్తికి చేరి, 1880 నాటికి 150 మిలలియన్ల టన్నులకు ఉత్పత్తి చేరింది. అంటే దీన్ని బట్ట పారిశ్రామికీకరణ విస్తరించిందనడానికి సూచిక. యంత్రాల ఉత్పాదక శక్తి అభివృద్ధిపర్చినమా బొగ్గు ఉపయోగం.పెరిగిందనేదిగమనించాలి. ఇంజనీరింగులో వచ్చిన నిపుణ పనిముట్లు రకరకాల యంత్రాల తయారీ సాధ్యమైంది. వివిధ ఉత్పత్తులకు ఆవిరి శక్తిని వినియోగించడం పెరిగింది. రవాణాలలో సమూలమైన మార్పులు వచ్చాయి. దీనితో 1850 లలో బెల్జియం, ఫ్రాన్స్,

జర్మనీ, అమెరికాల కంటే బ్రిటిష్ ఇంజనీరింగు పరిశ్రమ, బొగ్గు పరిశ్రమ ప్రపంచంలోనే ఆధిపత్యం వహించింది. అందుకే బ్రిటన్‌లో వచ్చిన పెట్టుబడీకరణ, పెట్టుబడిదారీ విధానానికే నమూనాగా రికార్డో, మార్క్స్‌లు వర్ణించగలిగారు.

## 15.5.3 రవాణా

శక్తి రంగంలో ఆవిరిశక్తి కలగలిపిన తర్వాత జరిగిన సమూలమైన మార్పులు తలసరి శక్తి వినియోగం అపూర్వస్థాయికి పెరిగింది. దీనిని 'పెట్టుబడి'కి పర్యాయపదంగా చెప్పినట్లుగానే రవాణా రంగంలో పెరిగిన వేగము, భద్రతా మరియు పరిమిత రహదారుల అనుసంధానము పర్యాయపదంగా మారింది. ఆవిరిశక్తి అనుసంధానించబడిన రైల్వేలు, ఓడలు పెట్టుబడిదారీ వాదన విస్తరణకు దోహదపడ్డవని చెప్పినిమా బ్రిటన్‌లో మాత్రం పెట్టుబడిదారీ వాద విస్తరణ (పారిశ్రామికీకరణ) రైల్వేలు, ఆవిరి ఓడల కంటే ముందె జరిగింది. రైల్వేలు ప్రధాన రవాణా మార్గంగా 1830లలో మారింది. మిగతా యూరోపు, అమెరికాలలో ఆ తర్వాతనె మొదలైంది. రహదారుల ద్వారా పెట్టుబడివాదం విస్తరణ మొదలయ్యేముందు నీటి మార్గాలే 'పెట్టుబడి'ని విస్తరింపజేసినవి.

దేశంలో వస్తువులను చేర్చడానికి కాలువలు మరియు నదులు 1800ల వరకు ప్రధానంగా ఉపయోగపడినవి. నదుల్ని కాలువలుగా మలచడం మధ్యయుగాలలో మొదలైనమా 17వ శతాబ్దిలో మాత్రమే కోల్‌బర్ట్ త్రవ్వించిన లాంగ్వెడాన్ కాలువతో మొదలైంది. ఫ్రెంచ్‌లో 4వ హెన్రీ రక్షణ విధానము కోసం వేయించిన రోడ్లు మొదటవైతే బ్రిటన్‌లో పూర్తిగా వ్యాపారము కోసం రహదారులు వేయించడం 18వ శతాబ్ది కాలంలోనే మొదలైంది. సముద్రంతో చుట్టివేయబడి, నౌకాయానంనకు అనుకూలంగా ఉపనదులు దూరప్రాంతాలను వ్యాపారంనకు అనుకూలంగా మార్చింది ఊహించని పరిమాణంలో రవాణా జరిపి దానినే రుజువు చేసింది. 18వ శతాబ్దంలో నదులతో, కాలువలతో మిగతా ప్రాంతాలను అనుసంధానించడం జరిగింది. ఈ కాలంలోనే మాంచెస్టర్‌కు వార్స్‌లె(Worsloy) లోని తన బొగ్గుగనులకు కలిపే విధంగా కాలువ మార్గాన్ని జేమ్స్ బ్రిండ్లె (James Brindey) ఓ సివిల్ ఇంజనీర్‌తో కట్టించాడు. ఈ కాలువే తర్వాత పాత్రల తయారీ కేంద్రాలైన స్టాఫోర్డ్‌షైర్ (Staffordshire) నుంచి మెర్సె (Mersey) ట్రెంట్ (Trent) హంబర్‌లను జోషయ్య వెడ్జ్‌వుడ్ ప్రాజెక్టుతో అనుసంధానించబడింది. ఈ సమగ్ర కాలువే బ్రిటన్‌లో ముఖ్యమైన కాలువ వ్యవస్థ. ఇది బొగ్గు, ఉప్పు, పాత్రలు చాలా చౌకగా, సులభంగా లండన్ మొదలుకొని ఇతర ప్రాంతాలకు చేరవేయడానికి దోహదపడిన కాల్వ. తర్వాత ఇంకొక రెండు కాల్వల నిర్మాణం జరిగింది. అవి సావెరిన - బ్రిస్టల్ మరియు కావెంట్రి, ఆక్స్‌ఫర్డ్‌ల గుండా థేమ్స్ 1790లలో పూర్తయింది. దీనితో ఇంగ్లాండులోని ముఖ్యమైన సరుకుల ఉత్పత్తి పట్టణాలతో కాలువలు, నదులతో రవాణా పూర్తిగా అభివృద్ధి కాబడింది. ఈ కాలమే కాలువల నిర్మాణ 'పిచ్చి'గా జరిగింది. ఈ పిచ్చి 1830 వరకూ కొనసాగింది. కాలెడోనియన్ కాలువ ఐర్లాండ్‌ను కలిపింది.

ఈవిధంగా ఓడరేవులు, నదులతో, కాలువలతో అనుసంధింపబడిన బ్రిటన్ ఇతర దేశాలు ఉన్ని, కలప, బంకమన్ను, ఇనుము, తయారీ వస్తువులు, రాళ్ళు చాలా తక్కువ వ్యవధిలో, చౌకగా, సులభంగా రవాణా జరిగేవి. ఈ రవాణా సాధనాలు వస్తువుల్ని, ప్రజల్ని, భావాల్ని శీఘ్రగతిని మోసుకెళ్ళడానికి సాధనాలైనవని గమనించాలి. దీనితో నిర్మాణాల రంగం, మార్కెట్లు విస్తరించినవి, అభివృద్ధి చెందినవి. ఈ కాలువలు కంపెనీల స్వాధీనంలో ఉండేవి. ఇవి విత్త సంస్థల్ని విస్తరింపజేయడానికి 'గుజ్జువు నాడాలా' దోహదపడ్డవని చెప్పవచ్చు. కాల్వల కంపెనీలు 'బదిలీ వాటా' విధానాన్ని అమలు చేయడం వలన లాభాలు పెరిగినవి. ఈ అనుభవము శాశ్వత కంపెనీ స్థాపనకు, తరాల పర్యంతము నడిపే విధానంను అభివృద్ధి పర్చుకున్నారు. వెంటనే ఒకేవ్యక్తి కుటుంబ మరియు భాగస్వామ్యం ప్రాతిపదికగా అభివృద్ధి జరిగింది. ఈ రూపం నిర్మాణం ప్రత్యేకతరహా పెట్టుబడి ఉద్యమిత్వం.

కాలువల నిర్మాణముతోనే రహదారుల నిర్మాణం విస్తరించింది. యూరోపులో 17వ శతాబ్ది ప్రారంభంలో ఉన్న అరకొర రోడ్ల పరిస్థితి, రోమన్ల పాలనకంటే కూడా హీనంగా ఉండేది. గతంలో సైన్యం కోసం వేసిన దారులే ముఖ్యమైనవి.



BRAOU

మొట్టమొదటగా టర్న్‌పైన ట్రస్టుల్ని బ్రిటీష్ వాళ్ళు నెలకొల్పారు. ఇవి రోడ్లను సాంకేతికంగా అభివృద్ధి పర్చారు. రోడ్లను నిర్వహించడానికి స్థానిక కమిటీలను ఉపయోగించుకున్నవారి నుంచి టోల్ పన్నును వసూలు చేసెడివారు. ఇలా రహదారులు బ్రిడ్జీల కోసం వివేచన చేసి నిర్మించిన వారిలో జాన్ మెట్ కాఫ్, థామస్ టెల్ ఫోర్డు, జామ్ మెక్ ఆడమ్‌లు ముఖ్యులు. టర్న్‌పైనే ట్రస్టుల చేతుల్లోకి రోడ్ల నియంత్రణ వచ్చినాక ప్రయాణపు వేగం పెరిగింది. ఒక నిర్దిష్ట దూరాన్ని చేరడానికి పూర్వము పట్టేకాలం కంటే 1 / 3 వంత కాలములోనే చేరడం వలన ప్రయాణపు కాలం, ఖర్చు తగ్గిపోయింది. ఇది ఉత్పాదకత పెరగడానికి, ప్రజల్ని సురక్షితంగా చేర్చడానికి, ప్రయాణ కాలం తగ్గడానికి కారణమైంది. 1830 లలో ఉన్న ఈ పరిస్థితులు (కాల్వలు, రోడ్ల నిర్మాణాలు) కాల్వలు, నదుల సముద్ర మార్గాలు పరిమాణంలో చాలా ఎక్కువగాను, రోడ్లపై చాలా తొందరగాను ఒకచోట నుంచి ఇంకొక చోటికి వస్తు, వనరులను చేరవేయడమనేది రవాణా రంగంలో గొప్ప మార్పు. ఇది పెట్టుబడీకరణతో పోల్చి చెప్పడంలో అప్పటి పరిస్థితులకు తూగేది. ఈరకంగా ఆవిరి యంత్రం ప్రపంచాన్ని విప్లవీకరించడానికి దోహదపడ్డది.

## 15.5.4 రైల్వేలు

యూరోపు పరిణామాలకు తలసరి శక్తి వినియోగము ఒక సూచికగా మనం చూశాం. ఆ శక్తికి ప్రధాన వనరు బొగ్గు. ఆ బొగ్గును గనుల నుంచి రవాణా చేయడమనేది బొగ్గు ఉత్పత్తిదారులకు ప్రధాన సమస్య. గనుల దగ్గర నుంచి బొగ్గును గుఱ్ఱపు బండ్ల ద్వారా సరఫరా చేసెడివారు. బొగ్గు రవాణాకు ఖర్చును తగ్గించుకోడానికి ఇనుమును సాధనంగా వాడుకున్నారు. ట్రాకులు వేసి గుఱ్ఱపు బండ్ల ద్వారా లాగించెవారు. ఈ పద్ధతి కొంత వ్యయాన్ని, సమయాన్ని ఆదా చేసింది. ఆవిరి యంత్రం ద్వారా రవాణా చేయడం మొదట్లో యంత్ర బరువు వలన రోడ్లు ధ్వంసం అయినవి. రైలు పట్టాలపై లాగించే పద్ధతి బ్రిటన్‌లో 1820 వరకు కొద్ది వందల మైళ్ళ దూరం ఉండేది. ఫ్రాన్స్, అమెరికాలలో పదుల మైళ్ళ దూరం నిర్మించారు. రైలు ఇంజన్‌లను ఆవిరి ద్వారా నడిపే ప్రక్రియను జార్జ్ స్టెఫెన్‌సన్ విజయవంతంగా రూపొందించిన తర్వాత రైల్వేలలో సమూలమైన మార్పులు చోటుచేసుకున్నవి. 18 అక్టోబర్ 1829లో న్యూలివర్‌పూల్ నుంచి మాంచెస్టర్ వరకు గల పట్టాలపై జరిగిన పోటీలో గెలవడంతో కాల్వల కంటే, రోడ్లకంటే సమయమూ, ఖర్చును ఎన్నోరెట్లు తగ్గించిన రవాణా సాధనం ఆవిష్కరించబడింది.

రైల్వేల నిర్మాణం పెద్దఎత్తున ఖర్చుతో కూడినట్టిది. అయినప్పటికినీ 1830ల వరకు ఇంగ్లాండుకు చెందిన మొట్టమొదటి ట్రంక్ మార్గ నిర్మాణం జరిగింది. బ్రిటిష్ పార్లమెంటు 1860 వరకు వంద మైళ్ళ పైగా రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. 1825-1850ల మధ్య కాలంలో, 25 సంవత్సరాలలో 800లకు పైగా రైల్వే చట్టాలను పార్లమెంటు చేసింది. మొట్టమొదటి రైలు మార్గం ద్వారా సరకులు, ప్రజల రవాణా అంకగణిత శ్రేణిలో పెరిగింది. 1850 వరకు 6,625 మైళ్ళుగా వివిధ మార్గాలలో విస్తరించింది. ముఖ్యమైన బ్రిటీష్ పట్టణాలను ఈ మార్గాలు కలిపినవి. రైల్వేల నిర్మాణానికి కావలసిన పొదుపును వాటాధనం ద్వారా సేకరించారు. బ్రిటిష్‌మధ్యతరగతి ఈ వాటాల పట్ల పిచ్చిమోజుతో కొనుగోలు చేశారు.

రైల్వేల ఆగమనం ఆర్థిక ప్రభావాలను గురించి విపరీతమైన వివరాలున్నవి. రైల్వేల నిర్మాణ వ్యయం చాలా ఎక్కువ. వేల సంఖ్యలో ఆ నిపుణ శ్రమ వినియోగింపబడింది. గొప్ప సివిల్ ఇంజనీర్లు పాల్గొన్నారు. బ్రూనల్‌నాయకత్వంలో పిటో, బ్రాస్సె (Brassey) లాక్ (Locke) మరియు ఇతరుల సహకారంతో వందల సంఖ్యలో, హెచ్చు జీతాలతో నిపుణ శ్రమ పాల్గొన్నది. మార్గానికి కావలసిన ముడిపదార్థాలు భారీఎత్తున ప్రవాహంగా వచ్చిపడ్డది. ఈ నిర్మాణం, ఈ పద్ధతి ఉనికిలో ఉన్నా సామాజిక పద్ధతుల్ని విచ్ఛిత్తి చేసింది. ఉద్యోగితను పెంచింది. క్లర్కులు, డ్రైవర్లు, కూలీలు, ఇంజనీర్లు ఇలా వివిధ రూపాలలో 1851 వరకు ఒక్క బ్రిటన్‌లోనే 65 వేల మందికి ఉద్యోగాలను కల్పించింది. స్విన్డన్ (Swindon) లాంటి పట్టణాన్ని రైల్వేలే, రైల్వేల కోసమే నిర్మించినారు. ఇలా ఎన్నో కొత్త పట్టణాలు పుట్టినవి, విస్తరించినవి.

BRAOU

రైల్వేలు ఇనుమును, బొగ్గునూ విపరీతంగా వినియోగించడంతో ఈ గనుల్లో ఉత్పత్తి, ఉద్యోగిత పెరిగింది. వాటి రవాణా ఖర్చు తగ్గింది. రైల్వే అవసర సాధనాల నిర్మాణాలకు సివిల్ ఇంజనీరింగ్ ఎంతో విస్తరించింది. ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ రావడంతో ఇంజనీరింగ్ విస్తరించింది. ప్రతి స్టేషన్ల మధ్యన సంబంధాలను పెట్టుకొనుటకు ఇవి దోహదపడి రైల్వేల అభివృద్ధిని వేగపర్చినవి. రైల్వే కంపెనీలు నిర్మాణాలు, రిపేర్లు సొంతంగా ప్రారంభించినవి.

ఇంకొక ప్రత్యేక ప్రయాణ కాలాన్ని, ఖర్చును ఇతర రవాణా మార్గాల కంటే ఎన్నో రెట్లు తగ్గించినవి. ప్రజల ప్రయాణ కాలము టర్న్‌పైక్ రోడ్లతో పోల్చుకుంటే మొదట 1/3 వంతు తగ్గింది. తర్వాత 1/5కు చేరింది. వస్తువులు, వనరులు రవాణా కాలము కాల్వలతో పోల్చుకుంటే ఊహించని విధంగా తగ్గింది. దీనితో సరుకుల ధరలు పడిపోయినవి. అవి సామాన్యుడు కూడా రవాణా సాధనాన్ని వాడుకునే స్థాయి ఎదిగింది. ఆవిధంగా బ్రిటన్‌లో పెట్టుబడిదారీ విధానం విస్తరించింది. ఇది ప్రపంచంలో మిగతా దేశాల్లో కూడా సంభవించడానికి రైల్వేలు చేయవలసిందంతా చేసింది.

19వ శతాబ్ది చివరి వరకు బ్రిటన్ కన్నా బెల్జియం, ఫ్రాన్స్ మరియు జర్మనీలలో రైలు మార్గ పొడవు తక్కువగా ఉన్నామా మిగతా అంశాలు పరిగణనలోకి తీసుకున్నపుడు చాలా తొందరగా విస్తరించిందనే చెప్పవచ్చు. అమెరికాలో బ్రిటన్‌కన్నా ఆలస్యంగా నిర్మాణాలు ప్రారంభించినా 1865 వరకు బ్రిటన్‌కన్నా మూడు రెట్లు అధికంగా నిర్మించారు. ఇది బ్రిటన్‌కన్నా ఎక్కువగా అమెరికాను ప్రభావితం చేసింది. దూరప్రాంతాలను, మార్కెట్లుగా సంబంధాలు కలిపింది. బ్రిటన్ కన్నా యూరోపులో రైల్వే నిర్మాణాలు లేకపూర్వపు పెట్టుబడీకరణ చాలా తక్కువ స్థాయిలో ఉండేది. రైల్వేలు యూరోపులో ఒంటరిగా ఉన్న మార్కెట్లను కలిపివేసి జాతి ఆర్థిక వ్యవస్థలుగా ఎదగడానికి సహాయపడినవి. అలాగే జర్మనీ, రష్యాలలో కూడా మార్కెట్లు ఒంటరితనాన్ని దూరంచేసి జాతీయ ఆర్థిక వ్యవస్థలుగా మలచబడినవి.

అమెరికాలో జరిగిన రైలు మార్గాల నిర్మాణాలు ప్రపంచ వ్యాపార స్వభావాలనే మార్చివేసింది. ఐర్లాండ్, జర్మనీ, ఇంగ్లాండ్‌ల నుంచి ఖండాలు దాటి జనం తరలడానికి దారితీసింది. కొత్త భూములు, కొత్త వనరులు ఉత్పత్తి ప్రక్రియలోకి తేబడి ఉత్పత్తి పరిమాణాన్ని విపరీతమైన స్థాయిలో పెంచింది. ఈ పరిణామం పరిశ్రమల అభివృద్ధికి దారితీసింది. రైల్వేలు రవాణా ఖర్చును, దూరాన్ని తగ్గించివేసింది. బ్రిటన్‌కు సరుకుల ప్రవాహం పెరిగింది. ఇది బ్రిటన్ వ్యవసాయ రంగాన్ని మార్చింది. పరిశ్రమల తీరును మార్చింది. బ్రిటన్‌లో చేతివృత్తులు మాయమైనవి. ఉత్పత్తి ఖర్చు తగ్గింది. నూతన వస్తువు నాణ్యతతో ఉత్పత్తి జరిగినవి. పాత సమాజాన్ని పూర్తిగా నాశనం చేసింది. ఈవిధంగా రైల్వేల నిర్మాణం 'పెట్టుబడి' నిరాఘాటంగా ప్రయాణించడానికి 'మార్గము' (ట్రాక్)గా పనిచేసినవి.

## 15.5.5 వస్త్ర వినియోగ వస్తు రంగంలో మార్పులు

ప్రపంచాన్ని మూలధన వస్తుమయం చేయడమే పెట్టుబడి యొక్క చారిత్రక కర్తవ్యంగా మార్క్స్ పేర్కొన్నాడు. ఈ కర్తవ్యాన్ని పూర్తిచేయాలంటే పెట్టుబడి శ్రమ నుంచి మిగులును లాక్కొని యంత్రాలలో నిక్షిప్తం చేయాలి. ఈ యంత్రాలు భారీతరహాలో వస్తు ప్రపంచాన్ని ఉత్పత్తి చేస్తవి. ఈ భారీ మూలధన వస్తువులు ఉత్పత్తిచేసిన వస్తువులు కార్మికులు కొనుగోలు చేయునంతగా ఉత్పత్తి చేస్తవి. మార్క్స్ వర్ణించిన ఈ పారిశ్రామిక దృశ్యము 19వ శతాబ్దపు మొదటి భాగంలోనే యూరోపులోని (North-west) భాగం, నార్త్‌వెస్టు అమెరికాలో, మూలధన సాధనాలైన రైలుమార్గాలు, కర్మాగారాలు, ఇంజనీర్లు గీసిన బొమ్మలలో కనిపిస్తాయి.

పారిశ్రామికీకరణ మొట్టమొదటి లాంకాషైర్ ప్రత్తి పరిశ్రమను నష్టపర్చింది. అమెరికా, వెస్ట్ఇండీస్‌ల నుంచి చౌకగా ప్రత్తి లాంకాషైర్‌కు దిగుమతి జరిగింది. లాంకాషైర్‌లో చౌకగా శ్రమ, నీటిశక్తి, పెట్టుబడిదారులు మరియు సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉన్నారు. దీనికి ఇంగ్లాండులో, యూరోపులో, ఆఫ్రికా, ఆసియాలలో మార్కెట్లున్నవి. నూలు వస్త్రములు మొట్టమొదట భారీగా ఉత్పత్తి చేసిన వినియోగవస్తువు. ఇది ప్రపంచ దేశాల ప్రజల వస్త్ర

BRAOU

అలవాట్లను మార్చివేసింది. మిగతా వస్తువులు కూడా నూలు వినియోగ వస్త్రముల ననుసరించినవి. కాని వస్త్ర ఉత్పత్తి రంగం పెట్టుబడి క్రమాన్ని మార్చివేసింది. జరిగిన పెట్టుబడీకరణ క్రమానికి ఇది ఓ నమూనా. లాంకాషైర్‌లో 19వ శతాబ్దంలోని మొదటి 60 సంవత్సరాలు నూలు ఉత్పత్తులు 20 రెట్లు పెరిగినవి. బ్రిటీష్ ఎగుమతుల్లో, 1850లో, 3/5 వంతులు నూలు ఉత్పత్తులే. 1850 తర్వాత లాంకాషైర్ నూలు ఉత్పత్తులు మరియు యార్క్‌షైర్ ఉన్ని ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లో ఆధిక్యతా స్థానాన్ని పొందినవి.

ఉన్ని వస్త్ర రంగం పారిశ్రామికీకరణలో అభివృద్ధి చెందిననూ నూలు ఉత్పత్తులదే పైచేయి. అమెరికా, ఆస్ట్రేలియాలలో దీని విస్తృతి ఎక్కువ.

పారిశ్రామికీకరణలో కొత్త, పాత సాంకేతిక జ్ఞానం కొద్ది కాలం సహజీవనం సాగించినవి. యంత్ర ఉత్పత్తి సమక్షంలో ఏతి ఉత్పత్తులు క్రమంగా క్షీణించినవి. 1860లలో తోలు ఉత్పత్తులైన బూట్లు, చెప్పులు ప్రధానంగా యంత్రాల ద్వారా ఉన్ననూ సంప్రదాయ తయారీదారులు గట్టి పోటీనే ఇచ్చారు. అయిననూ కొందరు రిపేరు చేయువారుగా, కొందరు ఉన్నతవర్గ బూట్లు తయారు చేయువారుగా మిగిలిపోయారు. ఈ పరిణామము కుట్టుమిషనును యంత్రీకరించడము వలన జరిగింది. ఇదేవిధమైన పరిణామం వస్త్ర ఉత్పత్తిలో కూడా సంభవించింది. ఇలా తయారీ వస్తువుల రంగంలో చేతి ఉత్పత్తులలో పెట్టుబడీకరణ క్రమాన్ని సంతరించుకున్న వాటిలో వస్త్రతయారీ రంగం ఓ ఉదాహరణ.

పాత్రల తయారీ రంగం పారిశ్రామికీకరణ పొందిన వాటిలో ఇంకొక ఉదాహరణ. చాలా వస్తువులు యంత్రముతో తయారీ కావడం అనేది 19వ శతాబ్దిలో ప్రధాన దృగ్గోచరము (కొట్టొచ్చే అంశం) 1870లలో యంత్రోత్పత్తులైన రొట్టె, ఇతర ఆహార వస్తువులు సర్వసాధారణమైనవి. ఈవిధంగా వస్త్ర మరియు తయారీ వస్తువుల రంగం ప్రజల వినియోగ స్థాయులను పెంచినవి. ప్రజల దినవారి అవసరాలు యంత్రోత్పత్తులతో తీర్చడమనేదీ పెట్టుబడీకరణ ప్రధాన లక్షణంగా 19వ శతాబ్దిలో ముందుకొచ్చిన అంశం.

## 15.5.6 వ్యవసాయం

శ్రమించే చేతుల్ని భూమి నుంచి వేరుచేసిన చరిత్ర నుండే పెట్టుబడి రైతు (ధనిక రైతు) జన్మించాడు. వ్యవసాయక ప్రజలు మొట్టమొదట భూమి నుండి, ఇంటి నుండి గెంటివేయబడ్డారు. తిరుగుబోతులుగా మలచబడ్డారు. తర్వాత 'నిరోధింప' బడినారు, కదలకుండా చేసినారు వివిధ రకాల చట్టాలతో నేరస్తులుగా, బిచ్చగాళ్ళుగా ముద్ర వేయబడ్డారు, హింసింపబడ్డారు. ఇదంతా వేతన వ్యవస్థకు తప్పనిసరిగ కావలసిన వేతన శ్రమను సృష్టించడానికేనని మార్క్స్ అన్నాడు. ఈ క్రమమే ఇంకొకవైపున పెట్టుబడి రైతును సృష్టించింది. దీనినే మార్క్స్ ''వ్యవసాయ ప్రజల్ని భూమి నుండి బేదఖల్ చేసిన క్రమమే సూటిగా అపూర్వ భూ యజమానులను సృష్టించింది. ఈ విధమైన క్రమం శతాబ్దాలుగా కొనసాగిన తర్వాతనే పెట్టుబడి రైతు జన్మించాడు. ఇంగ్లాండులో వివిధ భూయాజమాన్య పద్ధతుల క్రింద బానిస (Serf)లు అలాగే చిన్న చిన్న భూకమతదారులు ఉండేవారు. మొట్టమొదటి భూమిని కలిగిన వ్యవసాయదారుడు (రైతు) తానే **(bailiff)**గా అంటే భూస్వామి ఏజెంటుగా ఉన్నాడు. ఇతనే బానిస **(Serf)** కూడా. 14వ శతాబ్ది రెండవ అర్ధభాగంలో ఈ స్థానమే రైతుగా మారింది. ఇప్పుడు భూస్వామి విత్తనాలను, పశువుల్ని, సాధనాలను సమకూర్చుతాడు. ఇతని పరిస్థితి రైతు **(Peasant)** పరిస్థితికి భిన్నంగా ఏమీ లేదు. కాకుంటే ఇతను ఎక్కువ వేతన శ్రమను దోచుకుంటాడు. అ తర్వాత ఇతనే అర్ధ రైతు. ఈ పద్ధతిలో ఉత్పత్తిని చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండుగా పంచుకుంటారు. ఈ పద్ధతి కొద్దికాలమే మనగలిగింది. ఇది రైతు ఆవిర్భావానికి దారినిచ్చింది. ఇప్పుడు ఇతను వేతన శ్రమతో తన సొంత పెట్టుబడిని సృష్టించుకుని ఉత్పత్తి చేస్తాడు. ఉత్పత్తి మిగులులో కొంత భాగాన్ని ధాన్యం రూపంలోనో, నగదు రూపంలోనో భూస్వామికి బాడుకగా చెల్లిస్తాడు.' 15వ శతాబ్దిలో స్వతంత్ర రైతుగా, వ్యవసాయ కూలీగా తమ సొంత శ్రమచే వేతన శ్రామికునిగా జీవించినంత కాలము పరిస్థితులు అంతం మాత్రమే. ఈ స్థితి 16వ శతాబ్దిలోనే మార్పులకు గురైనదని

BRAOU

'హారిసన్' అన్నాడు. సమిష్టి భూముల్ని వ్యవసాయీకరించినప్పటి నుండి పరిస్థితులు మారినవి. పశుసంపదను, ఇతర సాధనాలను, ఎరువులను పెంచింది. ఈ కాలంలోనే భూస్వామికి, కౌలుదారునికి ఒప్పందం దీర్ఘకాలం ఉండే విధంగా మార్చబడింది. ఆర్థిక వ్యవస్థలో విలువగలిగిన లోహాల ధరలు క్రమక్రమంగ పడిపోవడం పెరిగింది. ఇది రైతులకు బంగారు పంట నిచ్చింది. ఈ పరిస్థితి వేతనాలను తగ్గించింది. దీనితో మిగులులోకొంత భాగం పొలానికి చేరింది. పంటల ధరలు స్థిరంగా పెరగడం, పూర్వ ధరలలో భాటకాన్ని లెక్కగట్టి యివ్వడము వలన నిజ విలువలో భాటక విలువ పడిపోయి రైతుకు లాభించింది. ఈ విధంగా రైతులు వారి శ్రామికుల, వారి భూస్వాముల త్యాగం **(expense)** తో వృద్ధి చెందారు. ఈ రకంగా 16వ శతాబ్ది చివరలో పెట్టుబడి రైతును బ్రిటన్ కలిగి ఉండటం ఆశ్చర్యము కాదని మార్క్స్ అన్నాడు. ఫ్రాన్స్‌లో నెపోలియన్ ప్రభావం వలన భూమి పంపిణీ జరిగి చిన్న చిన్న రైతులుగా ఆవిర్భవించారు. రష్యాలో, ప్రష్యాలో, హంగరీలలో భూయజమానులు వారి వారి సొంత పద్ధతిలో పడావు భూముల్ని విస్తరణ వ్యవసాయంలోకి తీసుకొచ్చారు. అమెరికాలోనైతే సారవంతమైన విశాల భూముల్ని స్వేచ్ఛా రైతులు విస్తరణ వ్యవసాయం క్రిందకు తెచ్చారు. దీనిని ఎలాంటి భూయాజమాన్య పద్ధతి నిరోధించలేదు.

పారిశ్రామిక వాదం విస్తరించిన మేరకు ఆహార వస్తువులకు, ముడిసరుకులకు మార్కెటు విస్తరించింది. బ్రిటన్ ఆహార వస్తువులను దిగుమతి చేసుకొనే దేశంగా మారింది. అమెరికా పరిస్థితి భిన్నంగా ఉంది. ఇంగ్లండులో కొత్త వ్యవసాయ పద్ధతుల్ని కనుగొనడం- భూమిని వృద్ధిపర్చడం, రక్షించడం, ప్రత్యేక తరహాలో విత్తనాలను, పశుసంపదను పెంచడం, నాగలిని యాంత్రీకరించడము నాట, కలుపు, కోత, కట్టు కట్టడం, ధాన్యంగా మార్చడం లాంటి పనుల్లో నూతన పద్ధతులను ప్రవేశపెట్టారు. ఇది వ్యవసాయ రంగంలో పెట్టుబడీకరణను తెలుపుతుంది.

అపారమైన సారవంతమైన భూముల్ని కలిగివున్న అమెరికా పరిస్థితి వ్యవసాయాన్ని యాంత్రీకరించడం ద్వారా బ్రిటన్ కన్నా పైచేయిగా మారింది. రవాణా రంగంలో వచ్చిన మార్పులు అమెరికా వ్యవసాయ రంగాన్ని వేగవంతంగా మార్చింది. పెద్ద పెద్ద కమతాల్ని తక్కువ శ్రమతో ఉత్పత్తి చేసే యాంత్రిక పద్ధతుల్ని ప్రవేశపెట్టారు. 1860 వరకు అమెరికా వ్యవసాయ పనిముట్ల పరిశ్రమనే నెలకొల్పుకోగలిగింది. ఇది ప్రధానంగా ఎగుమతి పరిశ్రమ. ఈ పద్ధతులన్నీ పెట్టుబడి రైతు ఉద్ధరించి బలపడటానికి బాటలు వేసింది. ఇంకొక ప్రక్కన భూమినుండి వేరు చేయబడిన రైతులు, మిగులు శ్రామికులు పరిశ్రమల వైపు ''పారిశ్రామిక కార్మిక సైన్యం''లో కలిశారు. పెట్టుబడిదారి అభివృద్ధి వలయాన్ని పూర్తి చేశారు.

## 15.5.7 లాభాలు, వాటి విస్తరణ

పారిశ్రామిక విస్తరణ వలెనె లాభార్జన వర్గము యొక్క పరిమాణము ప్రాముఖ్యత విస్తరించింది. వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలే భూస్వాముల కంటే ఎక్కువగా సామాజిక పొదుపును సరఫరా చేయగ వర్గముగా ఆవిర్భవించింది. ఈ పరిణామం రెండు ముఖ్య లక్షణాలను కలిగి ఉంది. మొదటిది, పరిశ్రమలు స్థిరమైన, పెరుగుచుండే లాభాలను అందించినవి. వ్యవసాయం నష్ట భయముతో (కొన్ని సందర్భాలలో వరుసగా) కూడినదైనను 1840కు ముందు భూములను కలిగి ఉండడమే రక్షణగా భావించెడివారు. కాని రైల్వేలు రావడంతో రైల్వేలలో పొదుపును మదుపు చేయడం హోదాగా మారింది. ఇది 19వ శతాబ్ది యొక్క వివిధ దేశాలలో ఉన్న ప్రధాన లక్షణం. లండన్, పారిస్, అమెరికాలలోని స్టాక్ ఎక్స్చేంజ్‌లు పెట్టుబడి ప్రవాహానికి రక్షణ స్థావరంగా మారినవి. 'జాయింట్ స్టాక్'లు పెరగడానికి కారణం పెట్టుబడికి నమ్మకంగా లాభము (డివిడెండు) లు చెల్లించడం. ఇదే వ్యాపారాన్ని, పారిశ్రామికీకరణకు కావలసిన పెట్టుబడులను రాబట్టుకోగలిగింది. ఈ స్థితే అంతర్జాతీయ ద్రవ్యమార్కెటు ఏర్పడడానికి దారితీసింది. లండన్ కేంద్రంగా సముద్రాంతరాలకు ప్రవేశించిన బ్రిటన్ పెట్టుబడి పరిమాణంలో మిగతా దేశాల కంటే ఎక్కువే. అమెరికా, యూరోపు ఆస్ట్రేలియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికాలలో జరిగిన అభివృద్ధికి బ్రిటన్ పెట్టుబడి మొదట ఎంతో దోహదం చేసింది.

B R A O U

లాభాం అభివృద్ధిలో ఉన్న రెండవ లక్షణం, ఈ వర్గము యొక్క ప్రతీ కార్యకలాపము, ప్రక్రియలేవైనా దానిలో లాభార్జనే అంతిమ లక్ష్యంగా ఉండేది. సొంత వ్యాపారము, భాగస్వామ్య వ్యాపారము లేదా సంస్థ రూపమేదైనా లాభాలార్జనకు మార్కెట్ల అన్వేషణ, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి లాభాలు పెంచుకోవడమే లక్ష్యము. ఈ లక్షణమే లాభాలార్జనకు ఇది పెట్టుబడీకరణకు నిలిచింది. ఈ ఆలోచనా పద్ధతి సామాజిక వర్గాలలో కదలికల్ని కలిగించింది. భూస్వాములు పెట్టుబడిదారులుగా మారారు. పెట్టుబడిదారులు భూస్వాములుగా రైతులుగా మారారు. మధ్య తరగతి వర్గానికి సౌకర్యమైన జీవితము అందుబాటులోకి వచ్చింది. ఈ విధమైన పరిణామాలలో వ్యాపార చక్రాలున్నమా వ్యయాల స్థాయిలో పెరిగినమా స్థిరమైన, పెరిగే పొదుపు, పెట్టుబడిగా మారింది. ఈ వ్యయార్థ మిగులె లాభాలను మరింతగా పెంచేందుకు కారణమైంది.

## 15.5.8. ద్రవ్యం – బ్యాంకింగు

19వ శతాబ్దం ఎన్నో నూతన ఆవిష్కరణలకు సాక్షీభూతమైంది. ఐనమా బ్యాంకుల ఆవిష్కరణ, అంతర్జాతీయ బంగారు ప్రమాణాన్ని నెలకొల్పడము వాటన్నింటితో పాటు ముఖ్యమైనవి. ఈ వ్యవస్థే పెట్టుబడి రథచక్రాలకు చమురువందించింది. బాంకుల వ్యవస్థ ఆవిర్భావానికి ఇటలీ కంసాలులు ప్రారంభించిన పరపతి విధానము కారణమనీ (మొదటి భాగములో చూశాము) ఇదే బాంకింగు వ్యవస్థగా ఆవిర్భవించిందని మనకు తెలుసు. ఇంగ్లాండులో స్థానీయ బ్యాంకులు స్థానిక వ్యాపారస్తులకు అప్పులివ్వడం, విత్తాన్ని సమకూర్చడంలో వ్యవస్థ రూపాన్ని సంతరించుకున్నది. బ్యాంకర్లు, క్రమక్రమంగా వారి వారి వ్యాపారములలో బ్యాంకింగు నిర్వహణను వేరు చేశారు. ఎందుకంటే ఈ వ్యాపారం ఒకరి దివాళా మీదనే ఆధారపడ్డవి. జాతీయ ఋణాన్ని నిర్వహణకు ఏర్పాటుచేసిన బ్యాంకు కేంద్ర బ్యాంకుగా మార్చబడింది. బ్యాంకు చార్టరు చట్టము 1844లో కల్పించిన అధికారాలు పెట్టుబడిదారీ ప్రపంచములో విత్త స్థిరత్వాన్ని కలిపించడానికేననేది గుర్తు చేసుకుంటే బ్యాంకింగు వ్యవస్థ పెట్టుబడిదారీ అభివృద్ధిలో దాని కీలక పాత్రను అంచనా వేసుకోవచ్చు బ్యాంకులు నోట్ల జారీ నుండి బంగారు ప్రమాణాన్ని ఏర్పర్చుకున్నవి. పరపతి పరిమితుల్ని పెంచడమూ తగ్గించడమూ బ్యాంకింగు వ్యవస్థలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండుకు నియంత్రణా బాధ్యతగా మిగిలిపోయింది. ఈ బంగారు ప్రమాణం బ్యాంకులోని బంగారు నిల్వల కనుగుణ్యంగా ఉంటుంది. ఈ పద్ధతిని ఎకానమిస్టు పత్రికా సంపాదకులైనట్టే వాల్టర్ బౌహాట్(Walter Bagehot) పెట్టారు(ఆచరించారు). ఇది 19వ శతాబ్దంలో ఆచరించబడినట్టేది. ఈ పద్ధతిని ఆచరించిన బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, ప్రపంచ వ్యాపారానికి కేంద్రమయిన లండన్ పట్టణము ప్రపంచ వ్యాపారానికి కేంద్రమయిన లండన్ పట్టణము ప్రపంచ వ్యాపారసరళిని శాసించినది. కాని తర్వాతి కాలంలో కాలిఫోర్నియా, రష్యా, ఆస్ట్రేలియాలోను దక్షిణ ఆఫ్రికాలలో బంగారు నిల్వలు కనుగొని గనులు తవ్విన తర్వాత బ్రిటన్‌కు బంగారు నిల్వలు పెరిగినవి. ఇది బ్రిటన్ నుండి పెట్టుబడి ఎగుమతికి దారి చూపింది. దీనికి అనుగుణ్యంగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు తన ఆర్థిక నియంత్రణను మలచుకుంది. ఈ పరిస్థితి 1920లలో తరచూ ఆర్థిక మాంద్యాలకు దారితీసింది.

ఈ కాలం బ్యాంకులు దివాళా తీసిన కాలంగా కూడా గణతికెక్కింది. అమెరికా 1866లో బ్యాంకింగు వ్యవస్థలకు మహావిపత్తను చవిచూసింది. యూరోపుకు ఉన్నంతగా బ్యాంకింగు వ్యవస్థలో మిగతా ప్రపంచానికి అనుభవం లేకపోవడమూ, అవినీతి రాజ్యమేలడము సర్వసాధారణమైంది. యూరోపులో బ్యాంకింగు వ్యవస్థ దీర్ఘకాలిక పెట్టుబడుల కల్పనను అభివృద్ధిపర్చింది. ఇది 'రాజ్య' అదుపాజ్ఞలలో ఫ్రాన్సులో అమలుచేశారు. ఈ మిశ్రమ బ్యాంకింగు వ్యవస్థను జర్మనులు విజయవంతంగా అమలు చేసుకున్నారు. ఇదంతా కూడా జాతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడినవి. ఈ విధంగా బాంకింగు వ్యవస్థ పెట్టుబడిదారీ అభివృద్ధికి వాటి పాత్రను అది పోషించింది.

## 15.6 ఏకస్వామ్యం లేక సామ్రాజ్యవాదం మూడవ దశ

పశ్చిమంలోనే పారిశ్రామిక విప్లవం జరగడానికి ఎన్నో కారణాలు చూపవచ్చు. మూడువందల సంవత్సరాలుగా 'పశ్చిమం'లో పోగు చేయబడిన ద్రవ్య పెట్టుబడి, బంగారము, విప్లవానికి 'ఆవిరిశక్తి'ని అందించినవి. పశ్చిమేతర ప్రపంచాన్ని



BRAOU

వలసలుగా మార్చుకుని ఊడ్చుకుపోయిన సంపద, వలస వ్యాపారం, బానిస వ్యాపారములను సజావుగా సాగించుకోవటకు దోహదపడిన రవాణామార్గాలు ఆవిరి శక్తి రైలు మార్గాలు ఇతర సాంకేతిక ఆవిష్కరణలు యథాశక్తిగా తోడ్పడినవి. ఈ పరిస్థితి ప్రపంచ సంపద కొన్ని పశ్చిమ రాజ్యాలలో, ఉత్తర అమెరికాలో పోగుపడటానికి దారితీసింది. ఇది ఈ దేశాలలో ఉత్పాదక శక్తిని పెంచింది. బ్రిటీష్ ఏకస్వామ్య పారిశ్రామిక ఉత్పాదక శక్తి అత్యున్నత స్థాయిని సంతరించుకోవడం వలన ఇతర దేశాలు కాలం రీత్యా, ఉత్పాదన రీత్యా వ్యత్యాసాలతో, పరిమితులతో పారిశ్రామికీకరణను సాధించుకున్నవి.

1850 వరకు నివాసయోగ్యం కాని, నిర్జీవ ప్రాంతాలు 'కాలిఫోర్నియా' బంగారు నిల్వలు బయల్పడడంతో 1910 వరకు బహియా మరియు పశ్చిమ తీరము ప్రజలతో కిటకిటలాడి 'సరిహద్దుల్ని' చెరిపివేసినవి. నూతన వ్యవసాయ పద్ధతితో, నూతన పద్ధతిలో లోహ గమల్ని సంపాదించుకోడానికి కెనడా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌ల లాంటి 'నిర్జీవ' ప్రాంతాలు జీవం పోసుకున్నాయి. ఇంగ్లాండు, పశ్చిమ యూరోపులోని కొంత భాగము పారిశ్రామికీకరణ సాధించడం వలన ఉత్తర అమెరికా ధాన్యానికి, మాంసానికి, ఉన్నికి, పాల ఉత్పత్తులకు మార్కెట్లుగా మారినవి. అలాగే లోహసంపద యూరోపేతర ప్రాంతాల నుండి తరలిపోయింది.

1860ల నుండి ఆఫ్రికా వలసీకరణ పొందింది. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు తరాత ఇండియా బ్రిటీష్ ఇండియా రాజ్యంలో భాగమైంది. అలాగే ఆసియాలో ఫ్రెంచ్, డచ్‌లు కూడా వలసల్ని గెలు... న్నవి. 19వ శతాబ్ది చివరి వరకు చైనాలోని చాలా భాగం యూరోపు ఆధీనంలోకి వెళ్ళింది. ఆఫ్రికాను బ్రిట..., ఫ్రాన్స్, జర్మన్‌లు పంచుకున్నారు. రష్యా ఆసియాలో ఖాళీగా ఉన్న జపానువైపు ప్రయాణించింది. ఇలా నూతన ప్రపంచ దృశ్యమావిర్భవించింది. ఇవి పారిశ్రామిక దేశాలకు 'కొత్త భూములు' **(New lands)**

ఈవిధమైన ప్రపంచ ఆధిపత్యములో అన్ని పెట్టుబడిదారీ దేశాలు భాగమైనవి. క్యూబా, ఫిలిప్పైన్‌లో అమెరికా, ఉత్తర ఆఫ్రికా, ఇథియోపియాలలో ఇటలీ, ఆసియా, ఆఫ్రికాలలో బ్రిటన్ మరియు ఫ్రాన్సులు మరియు జర్మనీ ఆఫ్రికా, పసిఫిక్‌లలో పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదాన్ని నెలకొల్పినవి. ఇదే పెట్టుబడి అభివృద్ధిల మూడవ దశ.

వ్యాపారస్తులు, మత ప్రచారకులు, జీవనం కోసం వలసపోయిన వాళ్ళు, సాహస యాత్రికులు నూతన ప్రాంతాలను ఆవిష్కరించినమా పెట్టుబడి రాజ్యాలు చాలా సమర్థవంతంగా ఈ ప్రాంతాలను స్వాధీనం చేసుకుని ఎల్లలను ఏర్పర్చుకున్నవి. ఈ క్రమమే 1880ల తర్వాత యూరోపు రాజ్యాల మధ్యన పోటీ పెరిగి యుద్ధాలు జరిగినవి. 17వ శతాబ్ది నుండి ఈ రాజ్యాల మధ్యయున్న యుద్ధవాతావరణం నూతన భూభాగాల కోసం కూడా సహజంగానే కొనసాగింది. పారిశ్రామికీకరణలో వచ్చిన ఫలితాలను నిలుపుకోవాలంటే ఆయా దేశాలు తమ వలసల్ని నిలుపుకోవడం, విస్తరించడం తప్పని పరిస్థితిగా భావించి యుద్ధాలు చేసినవి. ఈ దృక్పథమే మొదటి ప్రపంచ యుద్ధానికి దారి వేసింది. ఈ యుద్ధాలు 'స్వేచ్ఛా పోటీ' పారిశ్రామిక పెట్టుబడి దశకు చరమగీతం పాడినవి.

సామ్రాజ్యవాదానికి ఆధారాన్ని తెల్లవాళ్ళు ప్రపంచ వ్యాపితంగా విస్తరించి అమెరికా, ఆస్ట్రేలియాలలో లాగా స్థిరపడడమో లేక ఇండియాలో లాగా ఉష్ణమండల దేశాలను కేవలం పరిపాలించడమోనని మరియు సముద్ర వ్యాపారంలో ఊహించని లాభాలుండటం, అమెరికాలో లాగా భౌతిక సంపదలో అనుకూలతలు ఉండటం వలన ఉత్పత్తిలో అనూహ్య ఎదుగుదల, ఉష్ణమండల దేశాలలో లోహసంపద, మరియు వ్యవసాయ ఉత్పత్తులు అనుకూలంగా వుండటం కారణంగా చెబుతారు. దీనిని మార్క్సిస్టులు వ్యతిరేకిస్తారు. పెట్టుబడిదారీ దేశాలలో లాభాల రేటు పడిపోవడం ఉష్ణ మండల దేశాలలో దోపిడీకి ఎక్కువ అనుకూలతలుండడం సామ్రాజ్యవాదానికి ఆధారమూ కారణము అని వారంటారు.

## 15.6.1 విస్తరించిన వ్యాపారం

సూయజ్ పనామా కాల్వల తవ్వించము వలన పసిఫిక్, హిందూ మహాసముద్రాల గుండా ప్రయాణకాలము చాలా

తగ్గించబడటం వలన వలసలకు, మహానగరాలకు మధ్యన వ్యాపారం పెరిగింది, విస్తరించింది. రవాణాల్లో సాంకేతిక మార్పులు చోటు చేసుకోవడమూ, ఆహార వస్తువులను నిల్వ ఉంచుకునే పరిజ్ఞానము పెరగడం వలన బ్రిటన్ దాదాపు సగం కంటే ఎక్కువ ఆహార వస్తువులను దిగుమతి చేసుకునేది. దీనితోపాటు వలసలకు, సామ్రాజ్యాధిపతులకు మధ్యన జరిగిన వ్యాపారము వస్తు, లోహసంపద మరియు ఉత్పత్తుల పరస్పరం మార్పు చేసుకోవడమనేది ఈ దశలోని వ్యాపారంలోని లక్షణం. దీనితో పారిశ్రామిక కేంద్రాలు వ్యాపార అనుకూల కేంద్రాలుగా మారినవి. వ్యాపారం బహు విధాలుగా విస్తరించింది. ఈ వ్యాపారానికి బ్రిటన్ ఫైనాన్స్ కేంద్రంగా మారింది. అంతర్జాతీయ కేంద్రాలుగా లండన్ వివిధ వ్యాపారాలకు ప్రాంతాన్ని సమకూర్చింది.

ఈ పరిణామాన్ని సంప్రదాయ అర్థికవేత్తలు ఊహించ లేదని జాన్‌వేజ్ అంటాడు. స్వేచ్ఛా పోటీలో ఇరు పక్షాల లాభపడ్తాయని అన్నారే కాని వ్యాపారానికి సంక్లిష్ట అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు తోడుగా బ్యాంకుల, విత్తసరఫరాదారుల పాత్ర పెరిగి వ్యాపారంలో నూతన పంథా ఆవిర్భవిస్తుందనే పరిస్థితిని సంప్రదాయవాదుల ఊహలకు తప్పిన పరిస్థితి. వలస దేశాల్లోని భౌతిక సంపద తరలిపోయి తయారీ వస్తువులు మార్కెట్ల కోసం పోటీపడ్డాయి. క్రమంగా వ్యాపార పోటీ వలసలను కాపాడుకొనే రాజకీయ ఆధిపత్య పోటీకి దారితీసింది. ఇది ఆయా రాజ్యాల పెట్టుబడి పాలకవర్గాల లాభాల రేట్లన నిలుపుకునే లక్ష్యం కోసం జరిగిందనేది మార్క్సిస్టుల అభిప్రాయం. కావుననే స్వేచ్ఛా పోటీ అంతరించి 'రక్షిత' వాదం ముందుకొచ్చిందని ఇది వ్యాపారంలో జరిగిన మౌలిక మార్పుగా వాళ్ళు చెబుతారు. వీళ్ళ విశ్లేషణలో పెట్టుబడిదారులు లాభాల రేట్లను నిలుపుకోవడం, పెంచుకోవడం కోసం ఉత్పత్తులు చేస్తారు. ఈ లాభాల రేట్లు 'మిగులు లాభాల'పై ఆధారపడి ఉంటుంది. ఈ మిగులు లాభాలు వారు పారిశ్రామిక విప్లవం తర్వాత ప్రధానంగా సాంకేతిక అభివృద్ధి మరియు శ్రమ ఉత్పాదనలో పెరుగుదలలపై ఆధారపడ్డారు. తర్వాత చౌక శ్రమను కనుగొనిన తర్వాత దానిని పెట్టుబడీకరణ క్రమంలోకి తేవడం, చౌక ముడిపదార్థాల లభ్యత మిగులు లాభాల లక్ష్యాలను అందించినవి. ఈ చౌక శ్రమశక్తి పూర్తి శ్రమ విభజన జరగకముందే శ్రమ శక్తిని పునరుత్పత్తికి కావలసిన భౌతిక వ్యయాన్ని తగ్గించడం ద్వారా ఆ మిగులు లాభాలను నిలుపుకోవడమనె లక్షణం పెట్టుబడిదారులకు ముందుకొచ్చింది.. ఇది సార్థక డిమాండు విస్తరణను నిరోధించింది. ఇది ఆయా దేశాలలో మార్కెట్ల విస్తరణను నిరోధించింది. ఇలా నిరోధించబడిన మార్కెట్లు మిగులు లాభాల రేట్ల పెరుగుదలను అడ్డుకున్నది. పడిపోతున్న లాభాల రేట్ల కోసం 'పెట్టుబడి' నూతన మార్కెట్ల అన్వేషణ కోసం జరిపిన పోరాటమే యుద్ధాలు మరియు పెట్టుబడి పెరగడం వలన తనపై తాను విధించుకొనిన (శ్రమశక్తిని చౌకగా పొందవచ్చునె) పరిమితులు తన ఉత్పత్తుల మార్కెట్లను నిరోధించింది. ఇది వ్యాపార చక్రాలకు దారితీసింది. ఈ రెండింటి కారణంగా 'పోటీ పెట్టుబడి', ఏకస్వామ్య పెట్టుబడిగా రూపాంతరం చెందింది. ఇది గుణంలో కూడా దానికి భిన్నమైనది.

19వ శతాబ్ది మూత్తం వైయక్తిక పెట్టుబడి ఉద్యమంలో వ్యాపారం ప్రధానమైన రూపము. కాని రైల్వేలు జాయింటు స్టాక్ విధానమునకు నమూనాలుగా నిలిచినవి. మొట్టమొదట అనగా పెట్టుబడిదారీ విధానం రెండవ దశలో వ్యక్తుల ఆధిపత్యంలోని జాయింట్ స్టాక్ కంపెనీలే ప్రధానం. ఇవి కొన్ని సందర్భాలలో కుటుంబాల ఆధిపత్యంలో ఉండేవి. వీరి ఆధీనంలోనే ఎక్కువ వాటాలుండేవి. ఈ సంస్థల వ్యక్తులు, కుటుంబాలే మొదట వ్యాపార ఏకస్వామ్యాలను స్థాపించారు. ఇతర పారిశ్రామికవేత్తలతో కలిసి సంస్థలుగా మరియు కార్టెల్సుగా ఏర్పడినారు. వీళ్ళు రాజకీయాధికారంలో ప్రధానమైనారు.

ఈ ఏకస్వామ్యాలు మరియు కార్టెల్సులు మొట్టమొదట కుత్తుకలు కోసుకునె పోటీ నుండి ఆవిర్భవించినవి. వండెర్ బిల్ట్ (Vandelbilt) జాయ్‌గౌడ్ (Jay Gould) మరియు జిమ్‌ఫిస్క్ (Jim Fisk)లు చికాగో మరియు న్యూయార్క్‌ల మధ్యన రైల్వే సామ్రాట్టులు. వీళ్ళు ప్రయాణ ఖర్చు తగ్గించడానికి తీవ్రంగా పోటీపడ్డారు. 1877లో వీళ్ళు కలిసిపోయి కార్టెల్సుగా ఏర్పడి ధరలు పెంచి లాభాలు పెంచుకున్నారు. ఈవిధంగా గొంతులు కోసుకునే పోటీనుండి వినియోగదారుల గొంతుల్లో కలిసి కత్తులు దూయడానికి ఏర్పడినవే. కార్టెల్సులు, ట్రస్టులు, సిండికేట్లు, విద్యుచ్ఛక్తి వస్తువులు, మాంస ఉత్పత్తులు, పొగాకులతో కార్టెల్సులు ఏర్పడితే, కార్టెల్సు విచ్ఛిన్నమైనాక ట్రస్టుల రూపంలో నూనెఉత్పత్తులు ఏర్పడినవి.

BRAOU

దీనికి రాక్‌ఫెల్లర్ కుటుంబం స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ పేరుమీద అపూర్వంగా విస్తరించింది. ట్రస్టుల లాభాలు విపరీత స్థాయిలో పెరిగినందుకు ట్రస్టులు ఏర్పడడాన్ని అమెరికాలో నిషేధిస్తూ చట్టాలు తీసుకొచ్చారు. ఐనను ట్రస్టులు ఏర్పడడాన్ని, వాటి లాభాలు పొంగుపడటాన్ని నిరోధించలేకపోయారు. వివిధ ట్రస్టులు ఒకటిగా ఏర్పడి విస్తృత స్థాయిలో, భారీ తరహా పరిశ్రమలకు కావలసిన భారీ పెట్టుబడులను సమకూర్చినవి ఆవిధంగా పెద్ద పెద్ద పరిశ్రమలు వ్యయాలను తగ్గించుకుంటూ ఉత్పత్తులు సాగించి లాభాలను ద్విగుణీకృతం చేసుకున్నవి. వివిధ ట్రస్టులు కలిసి సాగించె ఉత్పత్తులకు పెద్ద పెద్ద ఫైనాన్స్ సంస్థలు వాటికి కావలసిన విత్త సహాయాన్ని అందించినవి. ఈ స్థితి 1904లో అమెరికాలో తయారీ పరిశ్రమలలో దాదాపు 40 శాతము పెట్టుబడిని ట్రస్టుల నియంత్రణలో ఉండెను. జర్మనీలో బొగ్గు పరిశ్రమ కార్టెల్సుల నుండి సిండికేటులుగా 1893లో ఏర్పడి ధరలని, ఉత్పత్తులను నియంత్రించినవి. బ్రిటన్ ఇంకా స్వేచ్ఛా పోటీ సిద్ధాంతాన్ని ఆచరించిననూ ఏకస్వామ్య రూపాలను ఏర్పరుచుకోవడంల వెనుకబడి ఉన్నది. సబ్బులు, ఉప్పు, రైల్వేలలో దాదాపు ఏకస్వామ్య సంస్థలదే ఆధిపత్యం. వివిధ ఉత్పత్తులలో వివిధ సంస్థలు ఏకస్వామ్యాన్ని సాధించినవి. పోటీని నివారించి ధరల్ని, ఉత్పత్తులను నియంత్రించినవి. వివిధ దేశాలలోని గొప్ప గొప్ప సంస్థలు నవకల్పనలను ఆవిష్కరించినవి. అపార పెట్టుబడితో, వేలకొద్దీ శ్రామికులతో నూతన సాంకేతిక విజ్ఞానంతో కూడిన భారీ యంత్రాల సహాయమున సాగిన ఉత్పత్తుల్ని నియంత్రించడంలో ఎన్నో సమస్యలు ఉద్భవించినవి. ఐనను క్రుప్, రాక్‌ఫెల్లర్, లెవర్, వండర్‌బిల్ట్ నభూతో నభవిష్యతి అన్నట్లుగా పెట్టుబడిదారులు ప్రఖ్యాతి గాంచారు. ఒక్కొక్కరు ఒక్కో ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ సాధించి ప్రపంచ మార్కెట్లను నియంత్రించారు. ఇది అనివార్యంగా సామ్రాజ్యవాద లక్షణాలను బలోపేతం చేసింది. ఈ దశలో వస్తువుల ఎగుమతే కాకుండా పెట్టుబడే ఎగుమతి సరుకవుతుంది. ఇది 1880లలో మొదలైంది.

1901 వ సంవత్సరంలో ఒకటే ఏకసామ్య సంస్థ అమెరికాలో వుండేది. ఇది 1976వ సంవత్సరం వరకు 460 ఏకసామ్య సంస్థలుగా పెరిగి పోయాయి.

ఈవిధంగా పెట్టుబడి మూడవ దశలో అనివార్య సామ్రాజ్యవాద దశను లెనిన్ పెట్టుబడిదారీ అత్యున్నత స్థితి, సామ్రాజ్యవాదంగా వర్ణించారు. ఇది వివిధ పరిశ్రమలలో పోటీ పడే స్థితి నుండి, కలిసిపోయి, రాజీపడి, ఒప్పందాలు చేసుకుని ఉత్పత్తులు చేసే స్థితికి ఆవిధంగా ఉత్పత్తులలో ఏకస్వామ్యాలను ఏర్పరుచుకున్నవి. ఇవి వివిధ రూపాలుగా - కార్టెల్సు, ట్రస్టులు, కార్పొరేషన్లు, సిండికేటులు, ఏకస్వామ్య సంస్థలుగా చూడవచ్చు. ఈ రూపాలన్నీ కూడా ముఖ్యంగా ఏకస్వామ్య పెట్టుబడిని లాభాల రేటు పడిపోతుండగా కాపాడుకునేందుకు వ్యాపార కుమ్మక్కుగా, వలసల్ని, కార్మికుల్ని అణచి ఉంచి దోచుకోడానికి ఏర్పడినవని లెనిన్ అన్నాడు. ఇది ప్రస్తుత పెట్టుబడికి అనివార్య లక్షణంగా పేర్కొన్నాడు. వివిధ సంస్థలు ఒకటిగా ఏర్పడి వివిధ ఉత్పత్తులలో ప్రధాన భాగాన్ని ఉత్పత్తి చేయడమూ మరియు మార్కెట్లపై వ్యాపార నిబంధనలను అజమాయిషీ చేస్తూ నియంత్రించే స్థితిని కలిగి ఉంటుంది.

అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకునే వీలుంది. నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా ఉత్పత్తులను సాగించడానికి స్థిరపెట్టుబడిని పెంచుకుంటవి. శ్రమ సాధనాలలో జరిగే వృద్ధి వలన శ్రమ ఉత్పాదకత పెరుగుతుంది. దీనితో చిన్న చిన్న సంస్థలు నష్టపోయి మూసివేయబడుతవి. విజ్ఞానము ఉత్పాదకత శక్తిని పెంచే దిశనే ఎన్నుకోవడంతో చిన్న చిన్న సంస్థలకు పోటీపడి నిలదొక్కుకునే పరిశోధనా అనుభవము, అవస్థాపనలను కలుగజేసుకోవడము చాలా కష్టము. కావున పెద్ద సంస్థలే అనివార్యంగా నిలిచిపోయే సాధారణ లక్షణము ఈ శతాబ్ది పెట్టుబడి లక్షణము.

ఇది ఎన్నో వ్యాపార చక్రాలను ఎదుర్కొంది. యుద్ధాలను అనివార్య చేసింది. 1929లలోని మహామాంద్య పరిస్థితులు రెండు ప్రపంచ యుద్ధాలు ఏకస్వామ్య పెట్టుబడి జనితాలె. ప్రస్తుతం భారీ పరిశ్రమలలోనే ఏకస్వామ్యమని కాకుండా, తేలిక పరిశ్రమలలో, రవాణాలో టెలికమ్యూనికేషన్‌లలో, సేవలలో, వ్యాపారంలో, సాంకేతిక విజ్ఞానంలో, యుద్ధ

BRAOU

ఉత్పత్తులలో ఏకస్వామ్యాలను కలిగి ఉన్నవి. పెట్టుబడి సాంద్రత సాంకేతిక పరిజ్ఞానంతో సాగించే నేటి పెట్టుబడి దేశీయ లక్షణంతో దేశీయ దోపిడీతో తృప్తిపొందదు. అంతర్జాతీయ లక్షణంతో అంతర్జాతీయంగా శ్రమ విలువల్ని లాక్కుపోవడమే ప్రధాన లక్షణం.

ప్రస్తుత పెట్టుబడి వినియోవాదాన్ని విధ్వంసవాదాన్ని విస్తరించి బతకాలనుకుంటున్నది. అత్యవసర వస్తువుల ఉత్పత్తుల నుండి సౌఖ్యాన్ని, హోదాని, వినోదాన్ని ముమ్మగడ చేస్తున్నది. పర్యావరణాన్ని, సామాజిక వ్యవస్థల్ని, మానవీయ విలువల్ని విధ్వంసం చేస్తూ ఉన్న దశ ఇది దాని మిగులు లాభాల రేటును నిలుపుకోవడంలో భాగమేనని మార్క్సిస్టుల వాదన.

మూడవ దశ పెట్టుబడి అభివృద్ధిలో సరుకుల ఉత్పత్తిలో ఏకస్వామ్య పరిస్థితులు, వస్తు వైవిధ్యత వినియోగవాదం, విధ్వంసవాదం బలోపేతం కావడం, సాంకేతిక ఆవిష్కరణలకై పోటీ, సాంకేతిక పరిజ్ఞానంపై ఆధిపత్య పోటీ, ఫైనాన్స్ పెట్టుబడి ఎగుమతి ప్రధాన లక్షణాలు. ఈ పెట్టుబడి ప్రపంచాన్ని, దేశాలను, ప్రజలను రెండు పరస్పర విభిన్న శిబిరాలుగా చీల్చివేసింది. సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యక్షంగా వలసల్ని ఏర్పర్చుకోవడం ద్వారా మొదలైన ఈ దశ ఫైనాన్స్ పెట్టుబడిని ఎగుమతి చేయడం ద్వారా ప్రపంచ దేశాలను నియంత్రించుచున్నది.

యూరోపులో మొలకెత్తిన వ్యాపార వాదం బలపడటానికి కావలసిన వ్యాపార మిగుళ్ళను పెంచుకునే క్రమమే నూతన ప్రపంచ ఆవిష్కరణ. దీనితో వలసల నుండి ముడి వనరులు, సంపద, బానిస శ్రమను తీసుకెళ్ళి, తయారీ వస్తువును ఎగుమతి చేసి పారిశ్రామిక విప్లవానికి దోహదపడ్డది. ఇక ముడిసరుకుల్ని తీసుకెళ్ళి తయారీ వస్తువును వ్యాపారానికి వాడుకోవడం కంటే ఇతర దేశాల్లోనే ఉన్న సహజవనరుల్ని, శ్రమను తన సాంకేతిక విజ్ఞానంతో జోడించి పరిశ్రమలు నిర్మించి ప్రపంచాన్ని సరుకు సామాజిక వ్యవస్థగా మార్చి మిగులును వెంటబెట్టుకపోవడము ముందుకొచ్చింది. ఇదీ లాభాల రేటును నిలపడంలో విపరీతంగా యిబ్బందులకు గురికావడంతో ద్రవ్య పెట్టుబడే ఎగుమతిగా మారి కష్టపడకుండా మిగులును మింగే ఏకస్వామ్య లేదా ఫైనాన్స్ రూపమే నేటి పెట్టుబడి రూపము, సారము.

## 15.7. సారాంశం

పెట్టుబడి అభివృద్ధికి గల మూడు దశలను పరిశీలన చేశాం. పెట్టుబడి అంటే నిర్దిష్ట సామాజిక సంబంధంగా ఒప్పుకుంటే రెండు వందల సంవత్సరాలుగా పెట్టుబడి తన సామాజిక సంబంధాలను ఎలాంటి పరిణామానికి గురిచేసిందోనని ప్రశ్నించుకుని సమాధానాన్ని వెదుక్కోవాలి. దృక్పథాల రీత్యా సమాధానాలు ఎన్ని ఉన్నా వాస్తవ పరిస్థితి మాత్రం అందరికీ ఒకటే.

భూమి సంబంధాల బంధాలలో చిక్కిన శ్రమ ప్రభు వర్గాలకు భోజనంగా, భాగ్య వస్తువుగా, యుద్ధాల ఓటమి విజయాలుగా చారిత్రక కర్తవ్యాన్ని నిర్వర్తించింది.

పెరిగిన సమాజ ఆకలిని, ఎదగని ఉత్పాదకశక్తి తీర్చనప్పుడు భూమికి దూరంగా పరుగుతీసి ఉత్పత్తి శ్రేణులలో చేరిన శ్రమ నూతన శ్రమశక్తిగా ఆవిష్కరించబడ్డది.

సమాజం తన విజ్ఞానాన్ని పెంచుకుని తనను తాను ఆకళింపు చేసుకొనే పరిస్థితులలో ఎన్నో ఉత్పాదక ఆవిష్కరణలను చేబూని తన ఉనికిని విస్తరించుకోడానికి ఉద్యుక్తమైంది పెట్టుబడి.

మానవుడు తానేమిటి? అనే ప్రశ్నతో మొదలైన అన్వేషణ విజ్ఞానాన్ని పెంచింది. పెరిగిన విజ్ఞానానికి మెరుగులు దిద్దుకొని ప్రకృతి శక్తులపై నిరంతరం యుద్ధం చేశాడు. తాను ప్రకృతిని అవగాహన చేసుకొనే క్రమమే ప్రకృతి తన కోసమేనని భావించి తన అవసరాలను పెంచుకున్నాడు. ఉత్పాదనావసరాలను అభివృద్ధిపర్చుకున్నాడు. ఇలా ఎదిగిన

ఉత్పాదకశక్తులు భూమి బంధాల నుండి పారిపోయిన శ్రమను తన కోసం యిముడ్చుకున్నది.

ప్రకృతి వనరులపై, శ్రమపై ఆధిపత్యం సంపాదించుకున్న సామాజిక నిర్మాణమే మొట్టమొదటి పెట్టుబడి దశగా దానిని వ్యాపారవాద దశగా మనం చెప్పుకున్నాము. ఒక ప్రాంతంలో వ్యక్తుల మధ్య జరిగే వ్యాపారం విశ్వరూపమెత్తి విశ్వవ్యాపితమైంది. దీనితో ప్రకృతి సంపద, మానవ సంపద వ్యాపార సామ్రాజ్యాలకు దా... ...ెంది.

ఈ వ్యాపార సామ్రాజ్యాలు 'స్వేచ్ఛా పోటీ' పడటానికి కావలసిన భౌతిక పరిస్థితులను సామాజిక విజ్ఞానము, నూతన ఆవిష్కరణలు కల్పించినవి.

నూతన ఆవిష్కరణలు శ్రమకు తోడించి సమాజాన్ని సరుకులమయం చేశారు. రవాణా మార్గాలు (సముద్రాలు, రోడ్లు, రైళ్లు) ఆవిష్కరింపబడటం, భూమి పొరలలో దాగి ఉన్న సంపదను వెలికి తీయడంతో పెట్టుబడి ఎదిగిరేదు. అపారమానవసంపదలను కలిగి వున్న శ్రమశక్తిని దోచుకోవడము ద్వారా ద్రవ్యాన్ని కలిగి ఉన్నవాళ్ళు పెట్టుబడిదారులైనారు.

ఈ పెట్టుబడికి స్వీయ విస్తరణ విలువ కలిగి వుండవీ ఇది తిరిగి మదుపు చెయ్యడం ద్వారా ఎదుగుతుందీ, విస్తరింపుతుందీయని మనం చూశాము.

ప్రకృతి వనరుల్ని తరలించుకొనిపోయి, బానిస శ్రమను శ్రమింప జేయడం ద్వారా విస్తరించిన పెట్టుబడి తానేఎగుమతి సరుకుగా మారడం తన మూడవ దశగా చెప్పుకున్నాము. ఈ దశలో తానే ప్రపంచమై ప్రపంచం మొత్తం తానై శ్రమను విడగొట్టి దోచుకుపోతూ విస్తరించుకుంటున్నది. ఈ మూడు దశలు తన 'మిగులు విలువరేటు'ను కాపాడుకోడానికేనని మార్క్స్ మొదలుకొని కడపటి మార్క్సిస్టు వరకు చెప్పే మాటను విశ్వసించడమూ మానడమూ అనేది మార్క్స్ మాటకు గల విశ్వసనీయతపై ఆధారపడి ఉంది.

## 15.8. నమూనా పరీక్ష ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. పెట్టుబడిదారీ అభివృద్ధి దశలలో మొదటి దశను గూర్చి వ్రాయండి.
2. పెట్టుబడిదారీ వ్యవస్థలో సామ్రాజ్యవాద దశను వర్ణించండి.
3. పెట్టుబడిదారీ వ్యవస్థలో భాగమైన ద్రవ్య బ్యాంకింగ్ రంగాల అభివృద్ధిని చర్చించండి.

## 15.9 ఉపయుక్త గ్రంథాలు


1. John Vaizey - Revolutions of Our time Capitalism.
2. AYN Rani - Capitalism
3. Marx "Das Capital Vol-I"
4. Emest Mandel "Late Capitalism"
5. Paul M. Sweezy "The Theory of Capitalist Development"
6. A.G. Fank - Development of Under development-



రచయిత

డా॥ బుర్ర రాములు


BRAOU

రిజర్వు సైన్యాన్ని ఏర్పరుస్తుంది. ఇది వేతనాలను తగ్గించడానికి కారణమవుతుంది. ఈ విధంగా ఒకవైపు అవిశ్రాంత లాభాల వేట. శ్రామిక రిజర్వు సైన్యం భిన్న వర్గాలుగా తమ వైషమ్య స్థాయిని పరాకాష్ఠకు చేర్చుకుంటవి. ఇదే అంతిమంగా ఉత్పత్తి పద్ధతిని మారుస్తుందని మార్క్స్ విశ్లేషిస్తారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు అనివార్య రుగ్మత వ్యాపార చక్రాలు. ఉత్పత్తి శక్తుల ఉత్పత్తి సంబంధాలు సహజ వైషమ్యాల్ని కలిగి ఉండడానికి పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క విశృంఖల స్వభావమే కారణం. పెట్టుబడి సమీకరణ లాభాల రేటును క్షీణింపజేస్తుంది. ఇది ఒక స్థాయిలో సమీకరణను స్తంభింపజేస్తుంది. కాబట్టే పెట్టుబడి క్షీణత వ్యాపార చక్రాలకు మార్గం. పెట్టుబడి సాంద్రత కలిగిన పెట్టుబడీకరణ జరగడం వలన ఉత్పాదక శక్తిలో పెరుగుదల ఉంటుంది. కాని ఇదే నిరుద్యోగిత పెరగడానికి కారణమవుతుంది. కాబట్టే అల్ప వినియోగానికి దారి తీస్తుంది. ఇది ఇంకొక సంక్షోభ (Crisis). ఈ పరిస్థితులు ఈ వ్యవస్థ యొక్క సహజ అంతర్గత వైరుధ్యాల ఫలితమే. ఈ అంతర్గత వైరుధ్యమే వీటిని పరిష్కరిస్తుంది.

## 16.2 చలన సూత్రాలు ఏమిటి?

ఈ విధంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధికి మరియు అంతిమంగా దానిని మార్చడానికి పెట్టుబడి చలన సూత్రాలే కారణమంటాడు మార్క్స్. ఈ చలన సూత్రాలు ముఖ్యంగా రెండు. వీటికి అనుబంధంగా ఇంకొకరెండు సూత్రాలను చేరవచ్చు. ఆ నాలుగు ఇవి-

1. క్రమక్షీణ లాభాల రేటు (Tendency of the Rate of Profit Fall)
2. దయనీయ శ్రామిక స్థితి (The Immisensation of Labour)
3. పెట్టుబడి ఏకోన్ముఖ, కేంద్రీకరణ (The Concentration and Centralisation of Capital)

### 16.2.1 క్రమక్షీణ లాభాల రేటు (Tendency of the Rate of profit fall)

పెట్టుబడి చలన సూత్రాలకు క్రమ క్షీణ లాభాల రేటు సూత్రాన్ని చర్చించడం ద్వారా మార్క్స్ తాను పెట్టుబడిదారీ వ్యవస్థ చలన సూత్రాలలో ముఖ్యమైన మూలకాన్ని కనుగొన్నట్లుగా విశ్వసిస్తాడు. అర్థిక చింతనలో ఈ సూత్రం చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. సంప్రదాయ అర్థికవేత్తలు సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులేని స్థితిలో క్రమంగా పతనమయ్యే లాభాల రేటు వ్యవసాయ రంగంలో 'విరామ స్థితి'కి దారి తీస్తుందని వాదిస్తారు. దీనికి భిన్నంగా మార్క్స్ క్రమక్షీణ లాభాల స్థితిని చలన అర్థిక వ్యవస్థలో ఉంటుందని బుజావు చేశాడు. అంతే సాంకేతిక మార్పు ఉత్పాదకతలో పెరుగుదల కలిగించే పరిస్థితిలో ఈ సూత్రాన్ని వివరిస్తాడు. పెరిగి పెట్టుబడి సమీకరణ పెట్టుబడి - ఉత్పత్తి నిష్పత్తిని పెంచుతుంది - ఇదే లాభాల రేటు పడిపోవుటకు కారణం. ఈ స్థితిని నిరోధించడానికి పెట్టుబడిదారులు పెట్టుబడిని పెంచుటకు మరియు నవకల్పనలను ఏర్పర్చుకొనుటకు దారితీస్తుంది. ఇదే స్థితి పెట్టుబడి పోగుపడి కేంద్రీకరింపబడుతుంది. ఈ విధంగా ఈ సూత్రాన్ని అర్థం చేసుకోవాలంటే వ్యవస్థలో భిన్న ప్రయోజనాల శక్తులు వైరుధ్యంలో ఉన్నాయని తెలుసుకోవాలి. ఈ వైరుధ్యం పరిష్కారానికే ఈ శక్తులు అంతర్గతంగా చలనాన్ని సృష్టిస్తవి. ఈ విభిన్న ప్రయోజనశక్తులు ఈ సూత్రాన్ని ఒక 'పరిస్థితి' (Tendency)గా మార్చినవి. కావున ఇక్కడ మనం ఒక అంశాన్ని గుర్తుంచుకోవాలి- ఈ విభిన్న శక్తులు కాకతాళీయంగా ఉద్భవించినవి కావు. గతి తార్కిక క్రమంలో అంతర్గత భాగమైనన్ని జ్ఞాపకముంచుకోవాలంటారు మార్క్స్. దీనినే మార్క్స్ చెప్పిన మాటల్లో...

పెట్టుబడి(దాచే) మిగులు విలువ రేటు లేదా శ్రమను దోచుకునే సాంద్రత స్థిరంగా ఉన్నంతకాలము చల పెట్టుబడితో పోల్చినప్పుడు స్థిర పెట్టుబడి క్రమంగా పెరుగుతుంటుంది- ఇది అనివార్యంగా సాధారణ లాభాల రేటు క్రమంగా క్షీణించే ధోరణిని కల్పిస్తుంది.

BRAOU

**...The gradual growth of constant Capital in relation to variable capital must necessarily lead to a gradual fall of the general rate of profit, so long s the rate of surplus value, or the intensity of exploitation of labour by Capital, remain the same.**

అంటే ఈ సూత్రం దోపిడీ రేటు స్థిరంగా ఉంటుందని **(Constant)** చెబుతుంది. దీనిని వివరించడానికి మార్క్స్ స్వయంగా ఈవిధంగా ఉదహరించాడు. (పౌండ్లకు బదులు రూ॥లుగా తీసుకుంటున్నాం).

## ఉదాహరణను ఇక్కడ పరిశీలిద్దాం

100 మంది కార్మికులు 100 రూ.లు వరానికి వేతనంగా ఊహించుకొందాం. అంటే 100 రూ.లు చల పెట్టుబడిగా ఈ కార్మికులు వారు తిరిగి ఉత్పత్తిలో పాల్గొనడానికి కావలసిన శక్తిని పొందడానికి సమానమైన తప్పనిసరియైన శ్రమను మరియు మిగులు శ్రమను అందిస్తారు. మిగులు శ్రమ పెట్టుబడిదారుల కోసమన్నమాట. దీనినే మిగులు విలువగా చెపుతాడు. అప్పుడు వాళ్ళు మొత్తం 200 రూ.ల విలువ సమానమైన ఉత్పత్తిని చేస్తారని అనుకుంటే ఈ ఉదాహరణలో 100 రూ.ల కార్మికులకు వేతనంగా 100 రూ.లు మిగులు విలువను ఉత్పత్తి చేసినట్టు. అయితే మిగులు విలువ రేటు **S/V = 100%** కాని ఈ మిగులు విలువ రేటు వివిధ లాభాల రేటుల నందించె వివిధ పెట్టుబడి- ఉత్పత్తి నిష్పత్తులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు దానికది ఏమీ వివరించదు.

అప్పుడు లాభ రేటు = S/C = P1 = S/c+v
c = స్థిరపెట్టుబడి
C = మొత్తం పెట్టుబడి
S = మిగులు విలువ          ఈ ఉదాహరణలు మిగులు విలువ రేటు 100%గా గుర్తుంచుకోవాలి.
V = చల పెట్టుబడి
P1 = లాభరేటు

ఒకవేళ C = 50, V = 100 అయితే P1 = **100/150 = 66 2/3%**

ఒకవేళ C = 100, V = 100 అయితే **P1 = 100/200 = 50%**

ఒకవేళ C = 200, V = 100 అయితే P1 = 100/300 = 33 1/3%

ఒకవేళ C = 300, V = 100 అయితే **P1 = 100/400 = 25%**

ఒకవేళ C = 400, V = 100 అయితే **P1 = 100/500 = 20%**

పై ఉదాహరణ ఒకే మిగులు విలువ రేటు తకు తాను ఒకే (స్థిర) శ్రమదోపిడీ రేటును **క్షీణ లాభ రేటులో** ఎలా కలిగి ఉందో వివరించుచున్నది. కావున ఒకే నిష్పత్తిలో **లేకున్ననూ**, స్థిర పెట్టుబడి యొక్క **భౌతిక పెరుగుదల అభివ్యక్తి**వని మార్క్స్ అంటాడు.

ఈ పరిస్థితి ఒంటరి ఉత్పత్తి పరిధుల్లోనే కాకుండా దాదాపు అన్ని ఉత్పత్తి రంగాల**లో కనీసం ముఖ్య ఉత్పత్తి** రంగాలలో c,vల మధ్య నిష్పత్తులలో మార్పులు జరుగుతుండేవి **కావున సమాజంలోని మొత్తం పెట్టుబడి (c+v)లోని** స్థిర పెట్టుబడి పెరుగుదల చల పెట్టుబడి**తో పోల్చినపుడు అధికంగా ఉంటుంది. కావున** సగటున సమాజగర్భస్థ **అనుషంగిక** పెట్టుబడి **(Organic composition of the total capital)లో** మార్పులు జరుగుతుంటవి కాబట్టి సాధారణ **లాభ** రేటు క్రమ పతన ధోరణిలో ప్రయాణం చేస్తుందని **ఈ మూర్తక** పరిమాణం కూడా పెట్టుబడిచే మిగులు విలువ **తీదా** దోపిడీ రేటులు **ఒకే విధంగా (Constant) పోల్చినంతో కాలం** ఉంటుందని మార్క్స్ భావిస్తాడు.

BRAOU

ఈ సూత్రం స్థిర పెట్టుబడితో పోల్చినపుడు చల పెట్టుబడిలో సాపేక్ష తగ్గుదల ఉన్న పరిస్థితులలో మరియు మొత్తం పెట్టుబడి చలనంలో ఉండే పరిస్థితులలో ఉన్న పెట్టుబడిదారీ ఉత్పత్తిలో గమనించాలి. అంటే ఇంకొక విధంగా చెప్పాలంటే ఉనికిలో ఉన్న కార్మికులతోనే క్రమంగా స్థిర పెట్టుబడి పెరిగిన వైనాన్ని పరిశీలించడమే. ఈ స్థితి ఆర్థిక వ్యవస్థలలో ఎల్లప్పుడూ కొనసాగుతుంది. అంటే సాపేక్షికంగా చల పెట్టుబడిలో తగ్గుదల, లేదా స్థిర పెట్టుబడి పెరుగుదలకు సమానంగా సమాజ సగటు పెట్టుబడిలో కూడా ఈ పరిస్థితి కొనసాగుతుంది. అంటే ఇంకొక విధంగా చెప్పాలంటే సమాజ ఉత్పాదక శక్తి పెరుగుతున్న పరిస్థితులలో ఉండటానికి సమాజ గర్భస్థ పెట్టుబడిలో కలిగే సాపేక్ష మార్పులేనని కావున అదే కాలంలో అదే శ్రమశక్తితో ఎక్కువ పెట్టుబడితో ఉత్పాదక శక్తిలో మార్పు ఉంటుందని చెప్పడమే. ఈ పరిస్థితి అంటే సాపేక్షికంగా సగటున సమాజ స్థిర పెట్టుబడి పెరుగుదల లాభాల పతన ధోరణికి కారణభూతమవుతుంది. కావున పైన చూపిన ఊహాత్మక ఉత్పత్తి పద్ధతి పెట్టుబడిదారి ఉత్పత్తిలో వాస్తవ పరిస్థితి.

ఈ పరిస్థితి కేవలం మిగులు విలువ రేటు లేదా దోపిడీ రేటు స్థిరంగా ఉన్న పరిస్థితులలోనే కాకుండా పెరుగుతున్న దోపిడీ రేటు పరిస్థితులలో కూడా ఈ సూత్రం (క్షీణ లాభ రేటు) పనిచేస్తుందని మార్క్స్ అంటాడు.

ఈ పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిలో స్థిర పెట్టుబడితో పోల్చి నప్పుడు చల పెట్టుబడి సాపేక్షికంగా పెగి రేటులో తగ్గుతుంటుంది. కావుననే మొత్తం గర్భస్థ పెట్టుబడి అవిచ్ఛిన్నంగా పెరుగుతుంటుంది. దీని తక్షణ ఫలితమే దోపిడీ రేటు స్థిరంగా లేదా పెరుగుతున్న రేటులో ఉన్ననూ అవిచ్ఛిన్న క్రమక్షీణ సాధారణ లాభ రేటును కలిగి ఉంటుంది. క్రమ క్షీణ లాభాల రేటు నిరపేక్షికంగా కాకుండా సాపేక్షికంగానే ఉండటమనేది పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతి యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ. శ్రమయొక్క సామాజిక ఉత్పాదకతలో ప్రగతిశీల అభివృద్ధి ఫలితము. అంటే దీనర్థం లాభ రేటు పతనానికి ఇతర కారణాలు లేవని చెప్పడం కాదని మార్క్స్ అభిప్రాయం.

మనము ముందుగా చూసిన ఉదాహరణ ప్రకారం గర్భస్థ పెట్టుబడి సమ్మేళనము (C:V) 50:100 ఇక్కడ శ్రమ తన శ్రమశక్తిలో సగం మిగులు రూపంలో పెట్టుబడికి కట్టబెట్టడం వలన మిగులు విలువ రేటు 100% కాగా లాభ రేటు 66 2/3%గా ఉంది. మరియు దానికన్నా ఉన్నత శ్రేణిలో గర్భస్థ పెట్టుబడి సమ్మేళనమున్నప్పుడు- 400:100 అదే మిగులు విలువ రేటు 20% లాభరేటు ద్వారా వ్యక్తీకరింపబడింది. అంటే దీనిని బట్టి ఒక వ్యవస్థలో వివిధ క్రమానుగత దశలలో ఏ పరిస్థితులైతే ఉండగలవో అవే పరిస్థితు వివిధ ఆర్థిక వ్యవస్థలలో ఒకేసారి మిళితమై ఉన్న వివిధ అనుషంగిక పెట్టుబడుల ఫలితాలుంటాయని చెబుతాడు.

కొన్ని సందర్భాలలో స్థిర మిగులు విలువ ఉండకపోవచ్చునని కూడా మార్క్స్ అంటాడు. ఒక నిర్దిష్ట దోపిడీ రేటులో మొత్తం మిగులు విలువ మరియు మొత్తం లాభాలు శ్రమను అధికం **(More Workers)**గా నియుక్తం చేయడం ద్వారా పెరగవచ్చునంటాడు. ఈ పరిస్థితి తప్పనిసరిగా ఉండదు అంటాడు.

**క్షీణ** లాభ రేటు స్థితి పెట్టుబడిదారీ వ్యవస్థలోని పోటీ ఫలితమని మార్క్స్ నమ్మాడు. ఒక పెట్టుబడిదారుడు తాను **ఉనికిలో** ఉన్న సాధారణ సాంకేతిక పద్ధతిలో కాకుండా ఎదిగిన ఉత్పత్తి పద్ధతిలో ఉత్పత్తి చేసి 'మార్కెట్ ధర' కన్నా **తక్కు**వకు అమ్మిననూ వైయక్తిక ఉత్పత్తి వ్యయం కన్నా ఎక్కువ ధరకే అమ్ముతాడు. ఇతని లాభ రేటు పోటీ లేనంతకాలం పెరుగుతుంది. ఈ పోటీ కాలంలో ఈ పెట్టుబడిదారుడు కొత్త పెట్టుబడిని విస్తరింపజేస్తాడు. దీనిఫలితంగా గతంలో ఉత్పాదక శక్తి పెరగడం వలన ప్రక్కకు నెట్టబడిన శ్రమను తిరిగి ఉత్పత్తి ప్రక్రియలోకి తీసుకునిపోయి లాభ రేటును సాధించుకోడానికి ప్రయత్నిస్తాడు.

కావున ఏ పెట్టుబడిదారుడు స్వచ్ఛందంగా నూతన ఉత్పత్తి పద్ధతులను పరిచయం చేయడు (పాటించడు). తన లాభరేటు పడిపోనంతకాలం ఆ ఉత్పత్తి పద్ధతి ఎంత ఉత్పత్తి చేస్తున్నది. ఎంత మిగులు విలువనిస్తుందనే దానితో

BRAOU

సంబంధం ఉండదు. ప్రతి కొత్త ఉత్పత్తి పద్ధతి వస్తువు ధరను చౌకగా చేస్తుంది. కావున ప్రతి ఉత్పత్తిదారుడు తన వస్తువు ఉత్పత్తి ధరకన్నా ఎక్కువ ధరకే బహుశా వాటి విలువకన్నా ఎక్కువకే అమ్ముతాడు. కావున ఈ పెట్టుబడిదారుడు ఇదే వస్తువును మార్కెటు ధరకన్నా ఎక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసేవాడితో పోల్చినప్పుడు దాని ధరకు - తన ఉత్పత్తి వ్యయం కన్నా ఎక్కువ ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్నంతా తన జేబులో వేసుకుంటాడు. ఎందుకంటే ఇతని ఉత్పత్తి పద్ధతి సగటు సామాజిక ఉత్పత్తి పద్ధతికన్నా మెరుగైనది. కాని 'పోటీ' ఈ పరిస్థితిని మార్చి సాధారణీకరిస్తుంది. క్రమ క్షీణ లాభ రేటు ప్రత్యక్షమవుతుంది. కావున ఈ వివరణ ద్వారా మార్క్స్ పోటీ ఫలితంగా లాభ రేటు క్రమ పతన ధోరణిని సంతరించుకుంటుందని చెప్పదలచాడు. ప్రతి పెట్టుబడిదారుడు తన లాభాల్ని గరిష్టం చేసుకోడానికి ప్రయత్నించడం ఫలితంగా సమిష్టిగా తమ కిష్టం కాని క్రమక్షీణ లాభరేటును అందుకోక తప్పదని అంటాడు మార్క్స్. ఈ సూత్రాన్ని నిరోధించే శక్తులను గురించి కూడా మార్క్స్ క్రింది విధంగా చెప్పాడు.

'సాధారణ క్రమక్షీణ లాభ రేటు' సూత్రాన్ని అభివృద్ధిపర్చడంలో మార్క్స్ విశేష విశ్లేషణ చేసిననూ దానిని ఒక **'ధోరణి' (Tendency)**గా మాత్రమే చూపాడు. 'ధోరణి'గానే ఈ సూత్రం ఎందుకు పరిమితులకు లోనైందో కూడా మార్క్స్ వివరిస్తాడు. ఆయన స్వగతంలో కొన్ని ప్రశ్నల్ని కూడా లేవదీస్తాడు. ''మనం ఈ ముప్పై సంవత్సరాలను గతంతో పోల్చినప్పుడు సామాజిక శ్రమ ఉత్పాదక శక్తులతో అపార అభివృద్ధిని సాధించినామని ఒప్పుకుంటే, ప్రత్యేకంగా స్థిర పెట్టుబడితో అపార ఎదుగుదల, యంత్రాలు మాత్రమే కాకుండా సామాజిక ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే మొత్తాన్ని ఒప్పుకుంటే అర్థశాస్త్రవేత్తలకు నిజమైన సమస్య ఉత్పన్నమవుతుంది- క్రమక్షీణ లాభాల రేటును వివరించడం యిబ్బందిగా మారుతుంది. అంతేకాదు ఈ పతన రేటు శీఘ్రంగా మరియు అధికంగా ఎందుకుండదని ప్రశ్నిస్తే యిబ్బందేనని దీనికి కారణంగా 'ప్రతిచర్య కారకాల' ప్రభావాల ఫలితమని వివరిస్తాడు. వాటిలో మొదటి దోపిడీ సాంద్రతను పెంచడం. రెండవది శ్రమశక్తి విలువకంటే వేతనాన్ని తక్కువగా చేయడం. మూడవది స్థిర పెట్టుబడి మూలకాలను చౌకగా పొందడం. నాల్గవది సాపేక్ష అధిక జనాభా. ఐదవది విదేశీ వ్యాపారంగా గుర్తిస్తాడు.

## 16.3.1 దోపిడీ సాంద్రత పెరగడం

పెట్టుబడి కేంద్రీకరింపబడె ప్రక్రియ యంత్రీకరణను, శ్రమ విభజనను పెంచుతుంది. పెట్టుబడిదారులు పడిపోయే లాభ రేట్లను నిలుపుకోవడానికి 'దోపిడీ' సాంద్రతను పెంచే ప్రత్యామ్నాయాలను వెదుక్కుంటారు. శ్రమను దోచే స్థాయి, మిగులు-శ్రమ మరియు మిగులు విలువను పెంచుకోవడానికి పనిదినాన్ని పెంచడము మరియు శ్రమశక్తిని అధికం చేయడం అనే పద్ధతులను అవలంబిస్తారు. పనిదినాన్ని పెంచడము అంటే ప్రస్తుతమున్న 8 గంటల పనిదినాన్ని 10 గం. లేదా ఇంకా అధికం చేయడం అనేది మిగులు శ్రమను పొడిగించిన పతన లాభ రేటు వేగాన్ని నియంత్రిస్తుంది. దీనికి కారణం 'శ్రామిక రిజర్వు సైన్యం' పెరగడం కావచ్చు. యాంత్రీకరణ, శ్రమవిభజన ఫలితంగా పని దినం స్థిరంగా ఉన్నా శ్రమ సాంద్రత పెంచడానికి సులువైంది. కార్మికులు అజమాయిషీ చేసే యంత్రాల సంఖ్యను పెంచడము, యంత్ర వేగాన్ని పెంచడము, యంత్ర స్థాపక శక్తిని అధికం చేయడం పెట్టుబడి మిగులు విలువను అధికం చేసుకోడానికి పాటుపడుతుంది. మరియు స్త్రీలను, బాలల్ని ఉపయోగించడం ద్వారా కూడా మిగులు విలువను పెంచుకోడానికి ప్రయత్నిస్తుంది పెట్టుబడి. అంతే శ్రమశక్తిని అధికం చేసుకోవడం మరియు శ్రామికుల్ని పరిమితం చేసుకుని మిగులు విలువను పెంచుకోడమనే ప్రయత్నాల ద్వారా లాభరేటు పతనం కాకుండా పెట్టుబడి కుయుక్తులు పన్నుతుంది. అంటే ఉనికిలో ఉన్న పెట్టుబడి స్థితికి లోబడి మిగులు విలువ పరిమాణం పెరగకుండా లేదా పడిపోకుండా లాభరేటు పెరగదు- తగ్గదు అని మార్క్స్ అంటాడు.

## 16.3.2 శ్రమశక్తి కన్నా వేతనాన్ని తక్కువ చేయడం

లాభ రేటు పతనం కాకుండా నిరోధించడానికి పెట్టుబడి పన్నే కుయుక్తుల్లో చాలా ప్రాముఖ్యమైనదిగా దీనిని మార్క్స్

BRAOU

వర్ణించాడు. పోటీ పరిస్థితులలో పారిశ్రామిక రిజర్వు సైన్యం పెరగడం వేతనాన్ని తగ్గించడానికి పెట్టుబడికి సులువైన పరిస్థితి.

## 16.3.3 స్థిర పెట్టుబడి మూలకాలు చౌకగా మారడం

అభివృద్ధికి కారణం శ్రమ ఉత్పాదక శక్తి పెరగడం. శ్రమోత్పాదక శక్తి తనను తాను అధికంగా సృష్టించుకుంటుంది. దీని ఫలితమే స్థిర పెట్టుబడి చౌకగా మారడం. చర పెట్టుబడితో పోల్చుకున్నప్పుడు స్థిర పెట్టుబడి పెరగడానికి కారణం ఇదే. ఇది క్షీణ లాభ రేటుని నిరోధించడానికి ఎప్పటికప్పుడు దోహదపడుతుంది.

## 16.3.4 సాపేక్షిక అధిక జనాభా

పెట్టుబడీకరణ పెరిగిన కొలదీ సాపేక్ష అధిక జనాభా దృగ్గోచరాంశంగా ముందుకొస్తుంది. దీనికి ఒకరకంగా శ్రమ పెట్టుబడీకరణ పెరిగిన కొలదీ సాపేక్ష అధిక జనాభా దృగ్గోచరాంశంగా ముందుకొస్తుంది. దీనికి ఒకరకంగా శ్రమ ఉత్పాదక శక్తి పెరగడమే కారణం. స్థిర పెట్టుబడి- చర పెట్టుబడిని తగ్గించడం వలన సాపేక్షికంగా శ్రమ పరిమాణం పెరిగిపోతుంది. ఇది సాపేక్షికంగా తక్కువ ఆనుషంగిక పెట్టుబడీకరణకు దారితీసి పతన లాభరేటును నిరోధించుకోడానికి దోహదకారిగా మారుతుందని మార్క్స్ భావన.

## 16.3.5 విదేశీ వ్యాపారం

విదేశీ వ్యాపారం స్థిర పెట్టుబడి మూలకాలను చౌకగా లభించడానికి దోహదపడుతుంది మరియు చర పెట్టుబడి వినియోగించే అత్యావసర వస్తువుల లభ్యతావకాశాలను పెంచుటకు కూడా కారణమవుతుంది. ఈ రూపంలో స్థిర పెట్టుబడి విలువను తగ్గించడం ద్వారా మరియు మిగులు విలువను పెంచుకోవడం ద్వారా లాభరేటును పెంచుకోవడానికి దోహదపడుతుంది. ఈ మార్గంలో విదేశీ వ్యాపారం ఉత్పత్తిలో రహోను విస్తరించుకోడానికి ఉపయోపడుతుంది. ఈరకంగా ఇది ఒకవైపు పెట్టుబడి పోగుపడడాన్ని తొందరచేస్తూనే చర పెట్టుబడి కుచించుకపోవడానికి కారణమవుతుంది. ఈరకంగా ఇది లాభరేటు క్షీణించిపోవడాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. ఈరకంగా పెట్టుబడి ఉత్పత్తి పద్ధతి విస్తరణకు మొదట్లో విదేశీ వ్యాపారము దోహదకారిగా ఉన్నను తర్వాతి కాలంలో పెట్టుబడి జనితముగా విదేశీ వ్యాపారము మారినది. పెట్టుబడికి ఎప్పుడూ విస్తరింపబడే మార్కెట్ల అవసరం దృష్ట్యా విదేశీ వ్యాపారం అనివార్యమవుతుంది ఇది క్షీణ లాభరేట్లను నిరోధించడానికి నిలుస్తుందని మార్క్స్ అంటాడు.

B R A O U

ఈవిధంగా పెట్టుబడి పోగుపడడం వలన లాభరేటు పతనం చెందుతుంది. అయినప్పటికినీ పెట్టుబడి పోగుపడటం వలన క్రమక్షీణ లాభ రేటు సూత్రాన్ని ఒక 'ధోరణి'గా కుదించివేసే ప్రతి చర్య శక్తులు జనిస్తాయి. ఈవిధంగా మార్క్స్ పెరుగుతున్న ఉత్పాదక శక్తి దృష్ట్యా క్షీణ లాభ రేటు సూత్రాన్ని వివరించారు. ఈ విధంగా పతనం లాభ రేటును ప్రభావితం చేసే అంశాలను చూశాం. 'క్షీణ లాభ రేటు'ను నియంత్రించే అంశాలను ప్రతికూల అంశాలుగా పరిశీలించాం. అవి లాభరేటును వేగవంతంగా క్షీణింపకుండా మందగింపజేస్తుందని చూశాం. అంటే సాధారణ పతనంగా కాక సాపేక్ష పతనంగానే ఈ ప్రతికూల అంశాలు సూత్రాన్ని పరిమితం చేయడం ద్వారా ఇదొక ధోరణిగా మారుతుందని మార్క్స్ అంటారు. ఈ స్థితి కేవలం కొన్ని పరిస్థితులకు లోబడి దీర్ఘకాలంలో ప్రస్ఫుటమయ్యే విధంగానే భావించాలని కూడా మార్క్స్ భావన.

పెరిగే మిగులు విలువ ధోరణికి కట్టుబడే క్షీణ లాభ రేటు ధోరణి ఉంటుంది. కాబట్టి శ్రమ దోపిడీ రేటును పెంచే ధోరణికి లోబడి ఉంటుంది. శ్రమ వేతనాన్ని పెంచడం ద్వారా 'పతన లాభరేటు ధోరణి' ఉందని కూడా స్పష్టపర్చాడు. దీనినే శ్రమ తక్కువ ఉత్పాదకత వలన క్షీణ లాభ రేటు ఉండదు. ఇది శ్రమ ఉత్పాదకత పెరిగినప్పుడే సాధ్యం. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పాదక శక్తి పెరగడాన్ని మిగులు విలువ రేటు పెరగడంతోనూ ఆరితేరా(?) లాభరేటు పతనం చెందడంతోనూ వీక్షించవచ్చునని మార్క్స్ విస్పష్టంగా ప్రకటించారు.

19వ శతాబ్దపు చివరి దశలో పెట్టుబడులు కేంద్రీకృతం కావడం మొదలయింది. తరవాతి కాలంలో ఇటువంటి కేంద్రీకరణ మరింత అభివృద్ధి చెంది ఇది గుత్త పెట్టుబడిదారీ విధానంగా రూపొందింది. పాల్ బారన్, పాల్ స్వీజీ అనే ఆర్థికవేత్తల దృష్ట్యా, బృహత్ కార్పోరేషన్లు (Gaint Corporations) ఎక్కువ పాత్ర ఉన్న వ్యవస్థే గుత్త పెట్టుబడిదారీ విధానం. లఘు పరిశ్రమలున్నప్పటికీ, బడా వ్యాపారాన్ని అజమాయిషీ చేసే బృహత్ కార్పోరేషన్లు ఆ వ్యవస్థ నిర్ణేతలుగా ఉండి, ఎక్కువ ఆధిక్యం కలిగి ఉంటాయి. ఈ సంస్థలు లాభాలను గరిష్ఠీకరించడమే కాక పెట్టుబడి సంచయనానికి కూడా ప్రధాన హేతువు అవుతాయి. ఈ యాజమాన్యానికున్న శక్తి వ్యవస్థను నడిపించడమేకాక, ఆర్థిక వ్యవస్థ గమనానికి చోదక శక్తిగా ఉంటుంది.

ఈ సంస్థలు అవలంబించే విధానాలు వ్యవస్థ పురోగమనానికి ఆటంకాలు కల్పించడమే కాక, వ్యవస్థను సంక్షోభాలలో చిక్కుకొనేటట్లు చేస్తాయి. బడా వ్యాపారపు ఒత్తిడులకు, లఘు వ్యాపారం తట్టుకోనందువల్ల ఎప్పుడూ వాటికి నష్టాలు వాటిల్లే ప్రమాదముంది. ఈ సంస్థలు చిన్న తరహా పరిశ్రమలను వాటికి అనుగుణంగా ఉండే విధంగా మలుచుకోవడమేగాక, వాటిని నిర్వీర్యం చేసి తమ శక్తిముందు అవి వీగిపోయే లాగా వాటిని మార్చివేస్తాయి. వాటికి గల వ్యక్తిత్వాన్ని కోల్పోయేటట్లు చేస్తాయి. గుత్త పెట్టుబడిదారీ విధానం దృష్ట్యా ఈ చిన్న తరహా పరిశ్రమను పెద్ద పెద్ద సంస్థల పరిధిలో ఉండే రంగంగా భావించాలి.

పెట్టుబడిదారీ విధానం ఏవిధంగా ఈ గుత్త పెట్టుబడిదారీ విధానం లక్షణాలను సంతరించుకుంటుందో తెలుసుకోవడానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న పెట్టుబడి విధానం ఒక ప్రతీక. 20వ శతాబ్దం మధ్యకాలం నాటికి అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఒక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ విధానంగా మారింది. ఈ మార్పు రావడానికి మూడు దశలలో జరిగిన అంశాలు తోడ్పడ్డాయి. అవి: 20వ శతాబ్దం ప్రారంభ దశ, 1920 దశాబ్దంలో జరిగిన మార్పులు, రెండో ప్రపంచ యుద్ధానంతరం జరిగిన మార్పులు, 1962 నాటికి ఉత్పత్తి తయారీ పరిశ్రమలో ఉన్న భూమి, కట్టడాలు, యంత్రసామాగ్రిలో 58 శాతం వంద పెద్ద సంస్థల ఆధీనంలో ఉంది. వాల్టర్ ఎఫ్. కౌథర్ అనే ఆర్థిక శాస్త్రవేత్త ప్రకారం అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఉత్పత్తి అయ్యే 1807 అతి సామాన్య వస్తువులలో, 1937 నాటికి సగం వస్తువులు పెద్ద పెద్ద సంస్థ పరిధిలోనే ఉత్పత్తి అయ్యేవి. ఒక్కొక్క వస్తూత్పత్తిలో నాలుగు ఉత్పత్తి సంస్థల భాగం 75 శాతం కన్నా మిన్నగా ఉండేది. అదేవిధంగా 1935 నాటికి బ్రిటన్‌లో కూడా 27 ముఖ్య వస్తూత్పత్తులలో ఎక్కువ శాతం మూడు కానీ అంతకన్నా తక్కువైన సంఖ్య ఉత్పత్తి సంస్థల గుత్తాధిపత్యంలో కేంద్రీకృతమైనవి. పశ్చిమ జర్మనీలో జింక్, సీసం పరిశ్రమలలో చాలా హెచ్చుశాతం మూడు ట్రస్టులలోనే కేంద్రీకృతమైనవి. అదేవిధంగా పొటాష్ గని తవ్వకాల పరిశ్రమలో కూడా మూడు ఉత్పత్తి సంస్థలకే ఎక్కువ శాతం పరిమితమైనవి. ఇందులో ముఖ్యమైన వింటర్‌షెల్ ఉత్పత్తి సంస్థ ముడి పెట్రోలియం పరిశ్రమలో కూడా 50 శాతం ఉత్పత్తిని దాని ఆధీనంలో ఉంచుకొంది. పరిశ్రమలకు కావలసిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆర్. డబ్ల్యు. ఇ. అనే ఉత్పత్తి సంస్థ మూడింట రెండు వంతులు తయారు చేయడమేకాక, లిగ్నైట్ ఉత్పత్తిలో నాలుగింట మూడు వంతులు కూడా ఉత్పత్తి చేస్తున్నది. యూనిలీవర్ అనే ఉత్పత్తి సంస్థ 50 శాతం మార్గరిన్ ఉత్పత్తిని, చేపల పరిశ్రమను తన ఆధీనంలో ఉంచుకొంది. నెస్లే అనే ఉత్పత్తి సంస్థకు, స్వీడన్‌లో పాల తయారీలు, చాక్‌లెట్, సూప్‌ల తయారీలో హెచ్చుశాతం ఉండేది. 1952 నాటికి ఫ్రాన్స్‌లో 5 ఉత్పత్తి సంస్థల గ్రూపులు ముడి ఇనుము తయారీలో 55 శాతం ఉత్పత్తిని తమ ఆధీనంలో ఉత్పత్తి చేశాయి. 1953లో అదే దేశంలో ఉక్కు ఉత్పత్తిలో 62 శాతంపై 5 గ్రూపులవే. మోటారు కార్ల ఉత్పత్తిలో 98 శాతం నాలుగు గ్రూపుల నుంచి మాత్రమే. అదేవిధంగా 1953లో ట్రాక్టర్ల ఉత్పత్తిలో 61 శాతం మూడు కంపెనీలు ఆధీనంలోనే. జపాన్‌లో ఉన్న పెట్రోల్, ఇనుము, సెల్యులాయిడ్, కాగితం పరిశ్రమలలో 1943లోనే మిట్సుయి ట్రస్ట్ 90 శాతం కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తూ ఉండేది. ఈ వస్తువులు కాక బంగారం, బొగ్గు, యుద్ధ సామాగ్రి, మత్తుపానీయాలు, సిమెంట్, ఉన్ని, పట్టు పరిశ్రమల ఉత్పత్తిలో కూడా ఈ ట్రస్టుకు గణనీయమైన స్థానముండేది. ఇంకొక ట్రస్టు, మిట్సుబిషి ఇతర వస్తువులయిన రాగిరం, గాజు పరికరాలు, ఓడల నిర్మాణం, మత్తుపానీయాలు, వకీలీ ఊలు పరిశ్రమలలో 50 శాతం

దేశాలు ఇతర దేశాల మీద ఆధిపత్యం వహించడమే కాక, వాటిని పీడించే దేశాలుగా మార్తా, మరొకవైపు ఎక్కువ సంఖ్యలో దేశాలు పీడనకు గురి అవడమేకాక, కొన్ని దేశాల ఆధీనంలోకి బదలాయింపు కావడమనే అంశం ప్రస్తుత కాలంలో ప్రస్ఫుటమవుతున్నది. ఈ విభిన్న అంశాల ఒకదానికొకటి మిళితమవడమే కాకుండా విడివిడిగా చూడలేని అంశాలుగా రూపొందాయి. ఆధిపత్యం గల దేశాలలో జరిగే విషయాలుగాని, ఆధీనతలో ఉన్న దేశాలలో జరిగే విషయాలు గాని విడివిడిగా చూసే పక్షంలో అని అర్థమయ్యే అవకాశముండదు. అందువల్ల ప్రతి విషయాన్ని విడివిడిగా చూడకుండా, కలిసిచూసే క్రమంలోనే కొన్ని విషయాలు ఎందుకు ఒకే తీరులో జరుగుతాయనే అంశం విశదమవుతుంది. ఉదాహరణకు, కొన్ని దేశాలు ఎందుకు యుద్ధాలు చేస్తారనే విషయాన్ని ఆ రెండు దేశాల మధ్య వచ్చిన వైరుధ్యంగా భావిస్తే ఆ విశ్లేషణ సరైన జవాబును సూచించదు. అగ్రరాజ్యాలలో ఆయుధ సంపత్తిని ఉత్పత్తి చేసే సంస్థల దృక్కోణాల నుంచి ఆలోచిస్తే తప్ప ఈ విషయన్నా మనం కూలంకషంగా అర్థం చేసుకోలేం. ఈ యుద్ధాలలో పాల్గొంటున్న దేశాలు, అగ్రరాజ్యాల ఆయుధ ఉత్పత్తిదారులకు పాల్గొంటున్న దేశాలు, అగ్రరాజ్యాల ఆయుధ ఉత్పత్తిదారులకు డిమాండ్ కల్పిస్తాయి కాబట్టి, ఈ దేశాలకు ఉత్పత్తిదారులకు అవినాభవ సంబంధముంటుందనే విషయాన్ని పరిశీలిస్తే తప్ప ఈ విషయం బోధపడదు. పెట్టుబడిదారీ విధానంలో గల వైరుధ్యాలు పారిశ్రామిక విప్లవం రాకముందున్న వర్తక విధానంలో ఉన్న ప్రధానాంశమేగాక, ఆధునిక పెట్టుబడిదారీ విధానం, అంటే ప్రపంచ వ్యాప్తి చెందిన వ్యవస్థకు కూడా ప్రధానాంశమవుతుంది.

## 17.2 గుత్త పెట్టుబడిదారీ విధానపు స్వరూప స్వభావం

ప్రపంచ వ్యాప్తి చెందిన పెట్టుబడిదారీ విధానానికి కేంద్రీకృతమైన చలన శక్తి అభివృద్ధి చెందిన దేశాలలో జరిగే పెట్టుబడి సంచయనమే. ఇది మార్క్స్ చెప్పిన విధంగా ప్రాథమిక పెట్టుబడి సంచయనంతో మొదలయింది. దీనిలో ఉన్న రెండు ప్రధాన అంశాలేవంటే 1. వేతన శ్రామికులను సృష్టించడం 2. చలనాత్మక స్వభావమున్న పెట్టుబడిని పోగుచేయడం వంటివి. రైతాంగం వారి ఆస్తులను కోల్పోయిన క్రమంలో వేతన శ్రామికుల సృష్టించబడతారు. అణచివేతకు గురైన దేశాల ప్రజల నుంచి దోపిడీ చేసిన సొమ్ము లాభాలు పొందే క్రమంలో చలనాత్మక స్వభావమున్న పెట్టుబడి ఉత్పన్నమవుతుంది. ఈ దశ తరువాత సామాన్య పెట్టుబడి సంచయన ప్రక్రియ మొదలవుతుంది. వేతన కార్మికుల శ్రమశక్తిని సొంతం చేసుకోవడం వల్ల పెట్టుబడిదారులకు మిగులు విలువ జన్మించడం, ఈ మిగులు విలువను అదనపు పెట్టుబడిగా మార్చి ఉత్పత్తి తిరిగి ఉత్పత్తి ప్రక్రియలో ఎక్కువ లాభాలను గడించేందుకు వాడడం అనే విషయాలు ఈ ప్రక్రియలో భాగమే. స్వభావ రీత్యా ఈ ప్రక్రియ పెట్టుబడిని విస్తరింపజేసేదిగా ఉంటుంది. అందువల్ల వేతన కార్మిక శక్తిని, ముడిసరుకులను, ఉత్పత్తులను అమ్మేందుకు మార్కెట్లను వినూత్నంగా ఉపయోగించడానికి పెట్టుబడి అన్వేషిస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలున్న రాజ్యాలు కూడా ఈ విస్తృతమైన సంచయన క్రమానికి దోహదపడే పరిస్థితులను కల్పించడమేకాక, అవరోధాలను కూడా తొలగించడమనే ప్రధాన లక్ష్యంతో పని చేస్తాయి.

ఈ సంచయన ప్రక్రియా క్రమంలో పెట్టుబడి సాంకేతిక, యాజమాన్య మార్పులకు లోనయింది. పారిశ్రామిక విప్లవానంతరం, ఉత్పత్తి విధానం యంత్ర పరిశ్రమకన్నా ముందంజ వేసింది. పరిశ్రమ రవాణా, కమ్యూనికేషన్ల రంగాలలో యంత్రాల అభివృద్ధేకాక, ఇతర అధునాతన, సాంకేతిక మార్పులు ఉత్పత్తి సంస్థల పరిణామ విస్తృతికి, తద్వారా పెట్టుబడిదారీ విధానాభివృద్ధికి తోడ్పడ్డాయి. ఈ ఉత్పత్తి సంస్థల పరిణామ విస్తృతికి యాజమాన్యపు వ్యవస్థలలో వచ్చిన మార్పులు దోహదపడ్డాయి. ఒకే ఒక యజమాని నుంచి, భాగస్వామ్యానికి మారి, యాజమాన్యపు వ్యవస్థ కార్పొరేషన్లకు, బహుళజాతి సంస్థలకు దారితీసింది. ఈ సంస్థలు స్వరూపం పెట్టుబడిన విస్తృతం చేయడమేకాక కేంద్రీకృతమవడానికి దోహదపడింది. పెట్టుబడి కొన్ని కార్పొరేషన్ల మేరకే కేంద్రీకృతం కావడానికి బ్యాంకులు, సెక్యూరిటీ మార్కెట్లు, హోల్డింగ్ కంపెనీలు కూడా ప్రోత్సాహకాలుగా పనిచేశాయి.

BRAOU

# భాగం - 17 రాజ్యం - గుత్త పెట్టుబడిదారీ విధానం


17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 గుత్త పెట్టుబడిదారీ విధానపు, స్వరూపం, లక్షణాలు

17.3 బ్యాంకులు కేంద్రీకరణ, విత్త పెట్టుబడి

17.4 గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాలు

17.4.1 అసాంప్రదాయక బూర్జువా సిద్ధాంతం

17.4.2 సాంప్రదాయక బూర్జువా సిద్ధాంతం

17.4.3 నవ్య మార్క్సిస్టు సిద్ధాంతం

17.5 సారాంశం

17.6 నమూనా పరీక్ష ప్రశ్నలు.

17.7 పదకోశం

17.8 ఉపయుక్త గ్రంథాలు


## 17.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన ఈ క్రింది విషయాలు అర్థం చేసుకుంటారు.

- అభివృద్ధి క్రమంలో పెట్టుబడిదారీ విధానం ఎలా గుత్త పెట్టుబడిదారీ విధానంగా మారిందో, దాని స్వరూప స్వభావం.
- గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాలు.

## 17.1 పరిచయం

యూరోపియన్‌లు దూర తీరాల నౌకా ప్రయాణపు చాతుర్యంలో ప్రావీణ్యత గడించిన 15వ శతాబ్దపు అంతిమ దశ, 16వ శతాబ్దపు ప్రథమ దశలలోనే పెట్టుబడిదారీ విధానం ఒక ప్రపంచ వ్యాప్తి చెందిన వ్యవస్థగా పరిణమించింది. ఈ తరుణంలో యూరోపియన్లు ఏడు సముద్రాల మీద ఆధిపత్యం పొందడమేకాక, ప్రపంచమంతా వారి స్థావరాలు నెలకొల్పుకొని, ఆయా ప్రదేశాలను జయించడానికి, కొల్లగొట్టడానికి, వ్యాపారం చేయడానికి స్ఫూర్తి ఈ పెట్టుబడిదారీ విధానమే. ఆ కాలం నుండి పెట్టుబడిదారీ విధానం రెండు విభిన్న ప్రవృత్తులుగల వ్యవస్థగా రూపొందింది ఒకవైపు కొన్ని

దిశలో లాభాల రేటు ప్రయాణం చేసే వర్గ వైషమ్యాలను పెంచడం. చివరకు పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలనే ఛేధించడానికి కావలసిన పరిస్థితులను కల్పించడంలో ఈ సూత్రాలు వ్యవస్థలో సహజంగా అంతర్గతంగా నిర్మితమై ఉన్నవని మార్క్స్ భావనగా చూశాం.

## 16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I ఈ క్రింది వానికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి?**

1. మార్క్స్ పెట్టుబడి చలన సూత్రాలను గురించి తెలుసుకున్నది ఏమిటి?
2. పతన లాభరేటు సూత్రమును విమర్శపూర్వకంగా వివరింపుము.
3. పతన లాభరేటు మరియు కార్మిక దయనీయ అంశాలను మార్క్స్ ఎలా సూత్రబద్ధం చేశాడు మరియు వాటిలో ఉన్న వైరుధ్యాలు ఏమిటి?
4. పెట్టుబడీకరణకు, వర్గ వైరుధ్య అనివార్యతకు ఈ సూత్రాలు యిచ్చే వివరణను ఒప్పుకోవచ్చు.
5. పెట్టుబడి అభివృద్ధి 'పెట్టుబడి'ని నిర్మూలించే అంతర్గత వైరుధ్యాలను కలిగి వుందని చలన సూత్రాలు చెబుతవి- పరిశీలించుము.

**II ఈ క్రింది వానికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి?**

1. పెట్టుబడి చలన సూత్రాల విశ్లేషణకు మార్క్స్ అనుసరించిన పద్ధతి ఏమిటి?
2. పెట్టుబడి చలన సూత్రాలు ఎన్ని-ఏమిటి?
3. సంక్షోభాలు **(Crisis)** ఈ అభివృద్ధికి అనివార్యమా?

## 16.9 ఉపయుక్త గ్రంథాలు


1. మార్క్స్ ''కాపిటల్ - <u>Volume III</u>
2. **Ernest Mandel "Late Capitalism"**
3. **Ernesto Screpanti Stefano Zamagni "An Outline of the History of Economics. Throught"**
4. **Junankar "Marx's Economics"**
5. **John Veige "Revolutions of Our time"**
6. **Paul M. Sweezy "The Theory of Capitalist Development". <u>Monthly Review Press.</u>**



రచయిత

డా॥ బుర్ర రాములు


BRAOU

విశ్లేషణ ఈవిధంగానే సాగిందని చెబుతాడు కూడా. కాబట్టిపతన లాభ రేటు కానీయండీ ఇతర సూత్రాలు కానీయండి మార్క్స్ ఏ పద్ధతిలో చెప్పాడో గుర్తుంచుకోవాలంటడు. సరుకుల పద్ధతిలో సరుకులన్నీ కూడ ఏక జాతీయ భావనకు మళ్ళించుకోవాలని, ఆర్థిక సంబంధాలన్నీ విలువ పద్ధతిలో చూడాలని, మార్కెటు సంబంధాలన్నీ 'ధర'లకు కుదించి చూడాలని మార్క్స్ పద్ధతిగా అర్థం చేసుకోవాలని జనాన్‌కర్ అంటాడు. మార్క్స్ విమర్శకులు ఈ పద్ధతులను ప్రక్కన పెట్టి వ్యతిరేకతతో చేసిన విమర్శలే మిగిలాయని ఆయన మార్క్స్‌ను సమర్థిస్తాడు.

పరిశ్ ఛటోపాధ్యాయ 'సోషలిజం అంతరించిందా' అనే ప్రశ్నకు సమాధానంగా 'మార్క్స్ ఉత్పత్తి పద్ధతి విశ్లేషణ'ను ఆధారం చేసుకుని సమాజాలకు అన్వయించినప్పుడు ఉనికిలో ఉన్న ఉత్పత్తి పద్ధులు ఎలాంటివో దానిని బట్టి 'నిర్దిష్ట వ్యవస్థ'ను గుర్తించాలే తప్ప మార్క్స్ పేరు మీద జరిగిన ప్రయోగాలను చూపి కొన్ని దేశాలలో సోషలిస్టు వ్యవస్థ వచ్చిందీ అని అది తర్వాత మరణించిందీ అని నిర్ధారించడం సరికాదని, కాబట్టి యిప్పటివరకు సోషలిస్టు వ్యవస్థ అంటూ పుట్టలేదనీ కావున దానికి మరణం సంభవించిందని తీర్మానించడం అవివేకమని అన్నాడు. కావున పెట్టుబడిదారీ వ్యవస్థనైనా దాని పూర్వ వ్యవస్థలనైనా గుర్తించడానికి దాని నడకను అర్థం చేసుకోడానికి ఆ వ్యవస్థ చలన సూత్రాలను అర్థం చేసుకోవడము మీదనే ఉంటుందని కావున చలన సూత్రాలు చెప్పే దానిని బట్టి దానిని ఒక ధోరణిగా గుర్తించినా కార్మికులు స్వీయ విముక్తి కావడానికి కావలసిన విధంగా పెట్టుబడి కేంద్రీకరణగా మారి సంక్షోభాల వైపు ప్రయాణించడానికి ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడి పతన రేట్లను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని భావించాలి.

## 16.7 సారాంశం

'మార్క్స్ పెట్టుబడి'ని విశ్లేషించడానికి గతి తార్కిక భౌతికవాదాన్ని పునాదిగా చేసుకున్నాడు. ప్రతి వ్యవస్థ దాని అభివృద్ధి దాని నిర్దిష్ట చలన సూత్రాల మీదనే ఆధారపడి ఉంది. ప్రతీ వ్యవస్థలో పరస్పర విరుద్ధ శక్తుల జత ఉంటుంది. వీటికి భిన్న ప్రయోజనాలుంటావి.

పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికులు, పెట్టుబడిదారులు అనే భిన్న వర్గాలుంటావి. వీరి ప్రయోజనాలను అర్థం చేసుకోడానికి శ్రమ విలువ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవాలి. సాంకేతిక ప్రగతి పెట్టుబడి సమీకరణగా, కేంద్రీకరణగా మారడానికి దోహదం చేస్తుంది. పెట్టుబడిదారుడు మిగులు విలువను పెంచుకోవడానికి నిరంతరం శ్రమిస్తాడు. పెట్టుబడి పోగుపడడం వలన మిగులు విలువ రేటు స్థిరంగా ఉంటుంది. కావున లాభ రేటు పతన దిశవైపు ప్రయాణం చేస్తుంది. ఇది అనివార్య సంక్షోభాలను సృష్టిస్తుంది. పారిశ్రామిక రిజర్వు సైన్యాన్ని విస్తరింపజేస్తుంది.

BRAOU

పెట్టుబడిదారీ అభివృద్ధిని నిర్దేశించేవి దాని చలన సూత్రాలు. అవి నాలుగు. వాటిలో పతన లాభరేట్లు, శ్రామిక దైన్యస్థితి పెట్టుబడి కేంద్రీకరణ ముఖ్యమైనవి. మార్కెట్లు నిర్మిత, సంస్థల పరిమాణం వ్యుత్పన్న సూత్రాలు.

పతన లాభ రేటు 'సూత్రం'ను వ్యవస్థలోని ఒక ధోరణిగా మార్క్స్ చూపాడు. స్థిర పెట్టుబడి పెరిగి చలపెట్టుబడి క్రమంగా తగ్గి, శ్రమ ఉత్పాదక శక్తి పెరిగిననూ లాభాల రేటు పతనం చెందుతూ ఉంటుందని ఇది సామాజిక సగటుగా భావించాలంటాడు. మిగులు విలువ రేటు ( దోపిడీ రేటు) స్థిరంగా (Constant) ఉండే పరిస్థితులలోనే పతన లాభరేటు ఉనికిలో ఉంటుంది. ఈ వైపరీత్యాన్ని పెట్టుబడి దాని ప్రతి చర్యల ప్రభావంతో బయటపడాలని చూస్తుంది. దానికోసం లో చెప్పినట్టుగా దారులను వెదుక్కుంటుది. కావున ఈ సూత్రం అంతర్గత వైరుధ్యం కలిగినట్టిది.

నవ కల్పనకు శ్రమ ఉద్యోగ కల్పనకు ఋణ సంబంధముంది. లాభాల మటుకు వేతనాల రేటుకు శత్రు సంబంధముంది. శ్రామిక రిజర్వు సైన్యం దీనిని పెంచుతుంది. పెట్టుబడిదారుల శత్రుత్వ పోటీ గర్భస్థ పెట్టుబడిని పెంచుతుంది. ఇది క్రమంగా పెట్టుబడి ఏకోన్ముఖం, కేంద్రీకరణ ఆవైపు ప్రయాణం చేసి ఏకస్వామ్యాలు ఏర్పడటానికి దారి తీస్తుంది. ఇది ఆర్థిక సంక్షోభాలకు దారి తీస్తుంది. కావున పెట్టుబడి అభివృద్ధి అంటే శ్రామికులు తమను తాము విముక్తం చేసుకునే

పాత రేఖ ప్రకారం W0 వేతనం ఉండే r0 లాభ రేటు. ఒకవేళ సాంకేతిక మార్పు జరిగినట్లయి వేతన వాటాలో కోత లేకుండానే లాభ రేట్లు పడిపోయాయి. కావున ఈ పరిస్థితి ఏ పెట్టుబడిదారుడూ ఊహించిన్నూ పాత సాంకేతిక ఉత్పత్తినే ఎన్నుకుంటాడు. అంటే మార్క్స్ వాదన తప్పు అని వీరి వివరణ.

## 15.5.4 దోపిడీ రేటు స్థిరత్వమా అనే ప్రమేయం

మార్క్స్ దోపిడీ రేటు స్థిరత్వ ప్రమేయం చేశాడు. తనే ఇంకొక అధ్యాయంలో ప్రతి చర్యల ప్రభావ ఫలితంగా దోపిడీ రేటు పెరుగుతుందనే ఊహనను కూడా చేశాడు. ఏది ఏమైనా సాంకేతిక మార్పు జరిగినప్పుడు జరిగే పెట్టుబడి సమీకరత్వ ఫలితంగా ఉత్పాదక శక్తి పెరుగుతుందనీ ఈ పెరుగుదల వినియోగ వస్తు రంగంలో జరిగినట్లయితే దానర్థం శ్రమ శక్తి విలువలో క్షీణతగా మరియు దోపిడీ రేటు పెరగనట్లుగా భావించాలని మార్క్స్ వివరణ. ఆ విధంగా పెరిగే దోపిడీ రేటు ప్రతి చర్యల ప్రభావ ఫలితమని భావించడం సరి అయింది కాదని విమర్శకుల భావన. అది పెట్టుబడి సమీకరత్వ క్రమంలో కలిగే ఫలితం. అయినప్పటికీ దోపిడీ స్థిరత్వాన్ని ఆయన ఊహనను చేయడానికి కారణం కార్మికుల నిజ వేతనం పెరగవచ్చు. కాని శ్రమశక్తి విలువ స్థిరంగా ఉంటుంది కాని ఈ వాదన అసంబంధం, అసమగ్రమైనది ఎందుకంటే మార్క్స్ నమూనాకు గల ఇంకొక భాగంలో పారిశ్రామిక రిజర్వు సైన్య ఫలితమే కనీస వేతనం స్థిరత్వంగా వుంటుందని చెప్తుతాడు. కాబట్టి మార్క్స్ స్వీయ వైరుధ్యత్వంలో కూరుకుపోయాడని విమర్శకులకు ఆనందం.

## 16.5.5 డిమాండు కారకాలను విస్మరించాడు

మార్క్స్ పతన లాభ రేటు సూత్రాన్ని కేవలం ఉత్పత్తి రూపంలోనే పరిశీలించాడని అది పంపిణీ క్రమంలో స్వతంత్ర చలాంకంగా చూశాడు. కావుననే కీన్స్ ఎప్పిన స్వల్పకాలిక సార్థక డిమాండు సమస్యలను మరియు వేతనాలపై, లాభాలపై దాని ప్రభావాలను విస్మరించాడని వీరి వాదన.

## 16.5.6 సమాజ సూత్రమే కాక పెట్టుబడిదారీ చలన సూత్రాన్ని రూపొందించకపోవడం

మార్క్స్ చలన సూత్రాలలో మిగతా వాటిలో ముఖ్యంగా 'కార్మికుల దయనీయ స్థితి'పై ఆధారపడి రూపొందించిన సూత్రాన్ని కూడా స్వల్పకాలిక వేతన మార్పులను దృష్టిలో పెట్టుకున్నందున మార్క్స్ దీర్ఘకాలంలో తప్పుగా తేలాడని 'సంపన్న కార్మిక' సమూహాలను చూపి విమర్శకులు సంబరపడుతుంటారు.

BRAOU


మార్క్స్ సమాజ చలన సూత్రాలను వెలికితీశాడే తప్ప కేవలం పెట్టుబడిదారీ చలన సూత్రాలనే ప్రతిపాదించలేదు. సాధారణ చలన సూత్రాలనీ నిర్దిష్ట పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎలా పనిచేస్తాయో మార్క్స్ విశ్లేషించాడు. కావున మార్క్స్ విశ్లేషణ చారిత్రక భౌతికవాదం పునాదిగా అక్కడక్కడ హెగెలియన్ వాసనలు కలిగి ఉంటుందని మార్క్స్ అనుచరుల సమర్థన.

మార్క్స్ కేవలం ఊహించి సూత్ర రూపకల్పన చేశాడనేది కేవల విమర్శలు తప్ప వేరు కాదు. ఎందుకంటే ఆయన విశ్లేషణ మొత్తం యూరోపులో జరిగిన 'పెట్టుబడీకరణ' ఆధారాలతో చేసినదే. ఆయన విశ్లేషణకు పునాది చారిత్రక భౌతికవాదమంటేనే ఆధారిత విశ్లేషణ మరియు ఇది చలన (Dynamic) పరిస్థితులలో ఉండే ఫలితాలను నిర్దిష్టత్వం చేసి చూపినాడు. దీనినే ఎర్నెస్ట్ మెండల్ 'ఊహ నుండి ఆచరణ'ను సూత్రాన్ని.ముందుకు తీసుకుపోయాడని అంటాడు. ఈ 'సూత్రం' కేవలం 'ధోరణు' లనుగురించేచెప్పింది. కాబట్టి నిర్దిష్ట చారిత్రక పరిస్థితుల సూత్రాన్ని అన్వయించినట్లయితే మార్క్స్‌లో వైరుధ్యం కనిపించిందని మెండెల్ అభిప్రాయం.

మార్క్స్ 'మిగులు విలువ' సిద్ధాంతాన్ని మనం మూడు పద్ధతులుగా అర్థం చేసుకోకుంటే గందరగోళానికి గురవుతామని జునాన్‌కర్ అంటాడు. ఈయన 1. విలువ పద్ధతి 2. సరుకు పద్ధతి 3. ధర పద్ధతులుగా విభజించాడు. నిజానికి మార్క్స్

## 16.5.3 సాంకేతిక మార్పు లాభ రేటు పెంచుతుందనే భావన


సాంకేతి మార్పు లాభ రేట్లను పెంచుతుందని నవ్య రికార్డోవాదులు వాదిస్తారు ఈ వాదన కోసం స్థిర నిజ వేతనాన్ని ''ఊహన'' చేస్తారు. ఒకిషో (OKISHO) వాదన ప్రకారం ఉనికిలో వున్న నిజ వేతనం కొనసాగుతూ సాంకేతిక మార్పు జరగడం వలన యూనిటు ఉత్పత్తి ఖర్చు తగ్గిపోతుందని, లాభ రేటు స్థిరంగా ఉండటమైనా లేదా పెరగడమైనా జరుగుతుంది. ఒకవేళ సాంకేతిక మార్పు విలాస వస్తురంగంలో జరిగితే లాభ రేటు స్థిరంగా ఉంటుందని, లేదా వేతన వస్తు రంగంలో జరిగినట్లయితే లాభ రేటు పెరుగుతుందని వాదిస్తారు. సాంకేతిక మార్పు లాభ రేట్లను తగ్గిస్తే పెట్టుబడిదారుడు దానివి తిరస్కరిస్తాడని కూడా అంటాడు. అంతేకాదు లాభ రేట్లనే ఆశించే పెట్టుబడిదారుడు సాంకేతిక మార్పు వలన అవి పడిపోవడాన్ని గమనించినట్లయితే తిరిగి పాత సాంకేతికాన్నే ఎన్నుకుని ఉత్పత్తి చేస్తాడని కూడా అంటాడు. షేఫోల్డ్ (SCHEFOLD) 'శ్రమ గుణకమును తగ్గించి స్థిర పెట్టుబడి గుణకమును పెంచే సాంకేతిక మార్పు జరిగినట్లయితే ఆయా ఉత్పత్తి రంగాలలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించివేస్తుంది కాని సాధించగలిగేంతగా లాభ రేట్లను సాధించలేవని మరియు నిజ వేతన రేట్లు తప్పకుండా గరిష్టమవుతాయని' చెబుతాడు. దీనినే ఈ క్రింది రేఖా చిత్రాలు చూస్తారు.



16.1
లాభం రేటు

BRAOU

పై కారక-ధర సాధ్యత రేఖను బట్టి నిజ వేతనములో జరిగే మార్పుకు విలోమంగా లాభ రేట్లు ఉంటున్నాయని చెబుతున్నది. ఒకవేళ సాంకేతిక మార్పు జరిగినట్లయితే క్రింది రేఖా పటం దాని ఫలితాలను వివరిస్తుంది.




16.2

**AB, CD**లు రెండు విధములైన సాంకేతిక స్థాయిలలో ఉండే కారక-ధర సరిహద్దు రేఖలు. దానిలో **AB** పాతది, **CD** కొత్తది.

అమ్మకం వ్యయాలను పెంచడానికి సహకరించును. పై నిర్ణయాలన్నీ కూడా పెట్టుబడి ఏకోన్ముఖంగా, కేంద్రీకరణ దిశగా ప్రయాణించడం వలన కలిగిన ఫలితాలుగా గుర్తుంచుకుంటే పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభానికి వీటికి కార్యకారణ సంబంధం ఉందని గమనించగలం.

ఈ మూడు సూత్రాలు కలిసికట్టుగా 'పెట్టుబడి అభివృద్ధికి దోహదపడుతూనే పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిని నిర్మూలించడానికి పరిస్థితులను కల్పిస్తవి. పెట్టుబడి సంచయశక్తిని పతన లాభ రేట్లు మరియు సంక్షోభాలు సన్నగిల్లజేస్తవి. మరియు కార్మికుల దయనీయ పరిస్థితి కార్మికుల్ని రాజీలేని వర్గ పోరాటాల వైపుకు నెట్టి తనను తాను విముక్తం చేసుకోడానికి దోహదపడుతుంది. పెట్టుబడి సమీకరణ, పోగుపడటం, కేంద్రీకరణ వైపుకు కదలడం వలన పెట్టుబడి ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధ ఆర్థిక వ్యవస్థ వైపు కదలడానికి దారి తీస్తుంది. కావున పెట్టుబడి అభివృద్ధి చలన సూత్రాలు పెట్టుబడిని అభివృద్ధిపర్చడమంటే శ్రమను విముక్తం వైపు ప్రయాణింపజేయడమనే దానిని బోధిస్తవి.

## 16.6 విమర్శ

పెట్టుబడి అభివృద్ధి చలన సూత్రాలలో పతన లాభ రేటు చాలా ప్రాముఖ్యమైనదిగా వర్ణిస్తారు. చలన సూత్రాలపై ఉన్న విమర్శ ప్రధానంగా పతన లాభ రేటు మీద చేసినది. ఈ సూత్రం సిద్ధాంత రీత్యా, ఆధారపరంగా విమర్శకు గురైనది. సిద్ధాంత రీత్యా మూడు విధములైన విమర్శలకు గురైనది. మొదటిదిగా మార్క్స్ అభివృద్ధి నమూనా పతన లాభ రేటు సూత్ర హేతుబద్ధతను కలిగి లేదు. రెండవదిగా ఒకవేళ ఆ విధమైన అర్థాన్ని ఏమైనా ఇచ్చినట్లయితే అది మార్క్స్ నమూనాకు గల ఇతర కారణాల రీత్యా అసమగ్రత్వాన్ని కలిగి ఉంది. మూడవది సమిష్టి డిమాండు సమస్యను పట్టించుకోలేదు

వ్యవస్థలోని పెట్టుబడి ఆధారాలు ఏవీ కూడా గర్భస్థ పెట్టుబడి పెరగడము వలన పతన లాభ రేటు ఉనికికి వస్తుందనే వాదనను బలపర్చడం లేదని వారి వాదన.

### 16.6.1 క్రమ క్షీణ లాభ రేటు భావన వివరణ లేకపోవడం.

మార్క్స్ నమూనా పతన లాభ రేటు భావనను వివరించలేకపోయారు. మార్క్స్ విమర్శకులు పై వాదనను రెండు విధాలుగా చూపుతారు. **a)** వ్యవస్థలో గర్భస్థ పెట్టుబడి పెరగడానికి తప్పనిసరియైన పరిస్థితి ఏమీలేదు. **b)** పెట్టుబడిదారుల ప్రవర్తనలో హేతుబద్ధత ఉంటుంది అని నమ్మినట్లయితే సాంకేతిక ప్రగతి లాభ రేటును అధికం చేస్తుంది.

### 16.6.2 సాంకేతిక మార్పు శ్రమను పొదుపు చేస్తుందనే ఆధారం లేకపోవడం

పెట్టుబడి అభివృద్ధి చెందే కాలంలో పెట్టుబడి సమీకరణ ఉంటుంది. మార్క్స్ భావనలో సాంకేతిక మార్పు అంటే శ్రమను పొదుపు చేస్తుందని అర్థం. ఇది ఇలాగే ఎందుకు జరుగుతుందనడానికి ఆధారాలు ఏమీ లేవు. పెట్టుబడిదారుల దృష్టిలో సాంకేతిక ప్రగతి శ్రమను ఆదా చేస్తుందని నమ్మితే, అది లాభ రేటును అధికం చేస్తుందని ఊహిస్తారు, కాబట్టి దీనిని అమలుపర్చుకుంటారు. పెట్టుబడిదారులు శ్రమపై నియంత్రణను సాధించడానికి కార్మికుల తలపై వేటువేసే కత్తి వేలాడదీయడానికి సాంకేతికత్వాన్ని, నవకల్పనలను సాధించడానికి ముందుంటారని అందుకే శ్రమను ఆదా చేసే సాంకేతికత్వాన్ని ప్రోత్సహిస్తారని వాదించవచ్చు. అయిననూ గర్భస్థ పెట్టుబడి పెరగడమూ అంటే 'పెట్టుబడి విలువ' పెరగడం కాదు- అలా వీలుండదని విమర్శకుల వాదన. మార్క్స్ అభిప్రాయం ప్రకారం సాంకేతిక ప్రగతిని వేతన వస్తురంగంలోనే అమలు చేస్తారని దాని వలన శ్రమ శక్తి విలువను తగ్గించుకుని లాభ రేట్లను పెంచుకోచూస్తారు. గర్భస్థ పెట్టుబడి పెరిగి లాభరేట్లను పతనం చేస్తుందనే వాదనకు సమర్థంగా పెట్టుబడికి తప్పనిసరి అయిన పరిస్థితులుంటాయనే దానికి ఆధారాలు ఏమీ లేవని మార్క్స్‌ను విమర్శించే వారి భావన.



BRAOU

పరపతి మార్గం ద్వారా కేంద్రీకరణ అంటే 'చిన్న చేపను పెద్ద చేప మింగివేయడం' అనే అర్థంలో కాకుండా అప్పటికే ఉనికిలో ఉన్న పెట్టుబడిదారులు స్టాక్ కంపెనీల ద్వారా ఒకటిగా రూపొందడం, కలిసిపోవడం. ఈ పద్ధతి ఉత్పత్తి తరహాలో వేగవంతమైన మార్పుల్ని తీసుకొస్తుంది. ఈరకమైన కేంద్రీకరణ ఏ పరిశ్రమలోనైనా ఒకే 'సంస్థ' మిగిలే వరకు కొనసాగవచ్చు. సమాజంలో ఒక వ్యక్తిచేతిలోనో లేదా ఒక కార్పొరేషన్ పరిధిలోనో మొత్తం సామాజిక పెట్టుబడి కేంద్రీకరణ జరిగేంత వరకూ 'కేంద్రీకరణ' హద్దులు చేరినట్లు కాదు' అని మార్క్స్ అన్నాడు. ఇలా పెట్టుబడి కేంద్రీకరణకు కార్పొరేషన్లు, ట్రస్టులు, సిండికేట్లు, బ్యాంకులు సాధనాలుగా ఉపయోగపడతవి.

## 16.5.3 కేంద్రీకరణ వల్ల ఫలితాలు

ఈ కేంద్రీకరణ వలన ముఖ్యంగా మూడు ఫలితాలు కలుగును.

1. పెట్టుబడిదారీ పరిధిలోనే శ్రమ ప్రక్రియ సామాజికీకరణ మరియు హేతుబద్ధీకరణ **(Rationalization)**కు గురువుతుంది. ఈ సందర్భంగా మార్క్స్ వైయక్తికంగా, వేరు వేయబడిన విధంగా అభివృద్ధి జరిగిన ఉత్పత్తి ప్రక్రియ సామాజికంగా ఒకటిగా చేసిన, శాస్త్రీయ నిర్వహణలో జరిగే ఉత్పత్తి ప్రక్రియగా పరిణామం చెందుతుంది.

2. 'కేంద్రీకరణ' పెరిగేగర్భిష్ఠ పెట్టుబడికి, సాంకేతిక మార్పుకు జనించినదైనప్పటికినీ ఈ కారకాలను వేగవంతంగా మార్చివేస్తుంది. ఈవిధంగా కేంద్రీకరణ సంచయన పరిస్థితులను వేగవంతం; తీవ్రతరం చేస్తుంది. ఇదే సమయంలో పెట్టుబడిలోని సాంకేతిక భాగస్థులను సమూలమైన మార్పులకు గురి చేస్తుంది. అంటే చల పెట్టుబడిని తగ్గించడము ద్వారా స్థిర పెట్టుబడి పరిమాణాన్ని పెంచుతుంది. ఇది సాపేక్షికంగా శ్రమ డిమాండును తగ్గించడానికి దోహదపడుతుంది.

3. కేంద్రీకరణ వలన మార్కెటు నుండి చిన్న చిన్న పెట్టుబడిదారులు వైదొలగిపోతారు. ఈ స్థితి పెరిగే రేటులో ఉంటుంది. దానితో మొత్తం మార్కెట్టును కొద్ది మంది మాత్రమే నియంత్రించే పరిస్థితి ఏర్పడుతుంది.

## 16.5.4 కేంద్రీకరణ నిర్ణయాలకు దోహదకారిని

పై మూడు అంశాలు కొన్ని నిర్ణయాలు చేయడానికి అవకాశం కల్పిస్తాయి. పెట్టుబడిదారుడు లాభాలను ఎక్కువ చేసుకునే పరిస్థితులున్ననూ నూతన పెట్టుబడులన తన పరిశ్రమ అవల పెట్టడానికి ఆలోచిస్తాడు. ఆ పెట్టుబడులపై లాభాల రేటు ప్రస్తుతం కన్నా తక్కువగా ఉన్నా! ఇది ఒక వీపరీత పరిస్థితి ఎందుకంటే ఏకస్వామి ఉపాంత లాభ రేటును కోరుకుంటాడు. కాబట్టి ఈ విధంగా పారిశ్రామిక రిజర్వు సైన్యాన్ని పెంచుతుంది.

ఏకస్వామ్య వస్తువుల ధరలు పెరుగడానిక దోహదకారి అవుతుంది. సమత్వ లాభ రేటున్న పోటీ పెట్టుబడిదారీ విధానం లాభాల రేటులు క్రమానుగత ఆధిపత్యం గల ఏకస్వాములుగా మారతవి. ఎక్కువ ఏకస్వామ్యం గల వాటికి గరిష్ట లాభాలు సంపూర్ణ పోటీ ఉన్న పరిశ్రమలకు కనిష్ట లాభాలు జనించే పరిస్థితి ఏర్పడుతుంది.

చిన్న చిన్న 'లాభ విలువ' భాగాలు కనుమరుగవుతవి. పెద్దవి ఆవిర్భవిస్తవి. ఈ పరిస్థితి పెట్టుబడి సంచయనాన్ని పెంచుతుంది. ఈ పరిణామం సగటు లాభాల రేటును తగ్గింపజేస్తుంది. అల్ప వినియోగ పరిస్థితిని కల్పిస్తుంది.

పెట్టుబడి ఒక దగ్గర సంచయనం కావడం వలన లాభాల రేటుకు అనుకూలంగా ఉన్న చోట పెట్టుబడులుండవు. ఇది పతన లాభ రేటును, అల్ప వినియోగానికి హేతువవుతుంది.

సృష్టిస్తుందని కావున గర్భిస్త పెట్టుబడి పెరగడమంటే ఏకస్వామ్య పెట్టుబడిని గర్భం దాల్చడమని అర్థం చేసుకోవలసి ఉంది. ఈ విషయాన్ని మనం పెట్టుబడి ఏకోన్ముఖము కావడం, పెట్టుబడి కేంద్రీకరణ కావడమనే భావనను అర్థం చేసుకునే ప్రయత్నంలో అవగాహన చేసుకుందాం.

## 16.5.1 పెట్టుబడి ఏకోన్ముఖ ప్రయాణం (Concentration of Capital)

ఆర్థిక వ్యవస్థలో ఉన్న వైయక్తిక పెట్టుబడిదారులు పెట్టుబడిని సంచయనం ఎవరికి వారు చేసినట్లయితే పెట్టుబడి వైయక్తిక నియంత్రణలో పెరిగినట్లుగా భావించవలసి ఉంటుంది. ఇలా పెరిగిన పెట్టుబడి ఉత్పత్తి తరహాను విస్తృతపరుస్తుంది. ఈ పరిస్థితినే 'పెట్టుబడి ఏకోన్ముఖ ప్రయాణం'గా మార్క్స్ పిలిచాడు. పోటీ పరిస్థితులలో 'మత్స్య న్యాయం' అమలులో ఉన్న పరిస్థితులలోనే పెట్టుబడి సంచయనము ఏకోన్ముఖమునకు దోహదకారికి ఉంటుంది. అంటే సంచయనము లేకుండా పెట్టుబడి ఏకోన్ముఖ దిశగా ప్రయాణించదని కూడా చెప్పవచ్చు. ఈ మార్గంలో ఎన్ని ప్రతిబంధకాలున్నమా స్థిర ఉత్పత్తి తరహా పెరగడానికి నిరభ్యంతరంగా పెట్టుబడి ఏకోన్ముఖం కావలసిందే. 'పోటీ'ని పరిమితం చేయడానికి ఇదీ దారితీస్తుంది. ఈ పెట్టుబడి ఏకోన్ముఖ పరిస్థితితోనే 'పెట్టుబడి కేంద్రీకరణ' క్రమమూ కూడా సహచర ప్రయాణం చేస్తుందని మార్క్స్ అంటారు.

## 16.5.2 పెట్టుబడి కేంద్రీకరణ (Centralisation of Capital)

కేంద్రీకరణ, ఏకోన్ముఖం ఒకటి కాదు. ఆర్థిక వ్యవస్థలో ఇవి 'రెండుగా' వేరువేరుగా సహజీవనం సాగిస్తాయి.

పెట్టుబడి కేంద్రీకరణ ప్రక్రియ (Process) ఏకోన్ముఖ ప్రక్రియను విభేదిస్తుంది. ఈ భావన వ్యక్తుల దగ్గర (పెట్టుబడిదారుల) అప్పటికే ఉన్న పెట్టుబడి పంపిణీలో మార్పును ఊహిస్తుంది. కావున కేంద్రీకరణ అంటే నిరపేక్ష సంచయనం ద్వారా నిరపేక్ష సంపద పెరగాలనే దానితో దాని హద్దులు లేవు. ఒక చోట ఒక వ్యక్తి దగ్గర పెట్టుబడి పెద్ద పరిమాణంలో పెరగవచ్చు. ఎందుకంటే ఇంకొక చోట ఎందరో దానిని కోల్పోవడం జరుగుతుంది. కావున ఈ అర్థంతో జరిగే కేంద్రీకరణ, సంచయనం మరియు ఏకోన్ముఖంలతో నిర్దిష్ట అర్థంలో విభేదిస్తుందని మార్క్స్ 'పెట్టుబడి'లో పేర్కొన్నాడు.

మనం భారీతరహా ఉత్పత్తిలో ఉండే అదాలలో పెట్టుబడి కేంద్రీకరణ అవకాశాలను గమనించవచ్చు. పెట్టుబడిదారుల మధ్యన జరిగే యుద్ధం సరుకులు చౌకగా మారడానికి దారితీస్తుంది. సరుకులు చౌకగా దొరకడమనేది శ్రమ ఉత్పాదకతపై ఆధారపడి ఉంటుంది. ఇది తిరిగి ఉత్పత్తి తరహాపై ఆధారపడి వుంది. కావున పెద్ద పెట్టుబడిదారులు చిన్న పెట్టుబడిదారుల్ని మింగేస్తారు. ఈ యుద్ధంలో చిన్న పెట్టుబడిదారులు కనుమరుగౌతారు, కొందరు 'సమర్థత' కలిగిన వాళ్ళతో చేరిపోతారు. ఇది సంస్థల పరిమాణాన్ని పెంచుతుంది. ఈ విధంగా పోటీపూర్వక పోరాటం కేంద్రీకరణకు దోహదకారి (agent)గా పనిచేస్తుంది.

ఈ 'కేంద్రీకరణ' 'పరపతి' వ్యవస్థ ద్వారా కూడా జరుగుతుందని మార్క్స్ అంటాడు. ఈ పరిస్థితి వ్యవస్థలో కేవలం బ్యాంకులనే కాకుండా ఇతర ద్రవ్య యంత్రాంగాలన్నింటిని కలిపి చూడాలని మార్క్స్ అభిప్రాయము. (పెట్టుబడి గృహాలు, సెక్యూరిటీ మార్కెట్లు తదితర).

మొదట పెట్టుబడి సంచయానికి పరపతి వ్యవస్థ సహాయకారిగా పనిచేస్తుంది. ఆర్థిక (సామాజిక) వ్యవస్థలో విస్తరింపబడిన వనరులను కనిపించని మార్గాలగుండా వైయక్తిక పెట్టుబడిదారులలో సంచయనం కావడానికి దోహదపడుతుంది. ఇలా పోగుబడి పెట్టుబడి పోటీలో రాటుదేలి 'కేంద్రీకరణ' జరగడానికి ఒక సాధనంగా మారుతుంది.

BRAOU

ఫలితంగా శ్రమ ఉత్పాదకత పెరుగుతుంది. ఇది నిజ వేతనంలో పెరుగుదల కంటే శ్రమ ఉత్పాదకతలో పెరుగుదల ధోరణి ఎక్కువగా ఉంటుందని మార్క్స్ నమ్మాడు.

ఈ పరిస్థితులే 'శ్రమ దయనీయ పరిస్థితుల పెరుగుదల' సూత్రంగా మార్క్స్ ప్రతిపాదన. ఇది పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క చలనసూత్రాలలో చాలా ముఖ్యమైనది. నిజ వేతనంలో పెరుగుదలను బట్టి కార్మికులు తమ వినియోగ స్థాయిలను పెంచుకుంటారు. అయినప్పటికీ 'వేతన వాటా' తగ్గిన దానిని బట్టి పెట్టుబడిదారులతో పోల్చినప్పుడు కార్మికుల స్థితి అధ్వాన్నంగా మారుతుంది. ఇంకనూ, పెట్టుబడి వృద్ధి జరిగిన దానిని బట్టి వారి ఆదాయాలు వారిని సంతృప్తి పర్చలేవు. మరియు దినదినం యంత్రాలకు లోబడి మానవ స్పృహను కోల్పోయి జీవితాన్ని గడపవలసి వస్తుంది. ఇదే సమయంలో పెట్టుబడికి లోబడే స్వభావం పెరుగుతుంది. చివరకు రిజర్వు శ్రమ సైన్యం పెరిగిన కొలదీ జనాభాలో శ్రమిం సంఖ్యతో పోల్చినప్పుడు ఉద్యోగిత తగ్గిపోతుంది. దీనర్థం శ్రామికుల దయనీయ పరిస్థితి సాపేక్షకంగా చూసినప్పుడు పెరిగి పెట్టుబడి చలన వేగాన్ని పెంచుతుందని మార్క్స్ నమ్మాడు.

## 16.5 పెట్టుబడి ఏకోన్ముఖ, కేంద్రీకరణం

మార్క్స్ ప్రతిపాదించిన పెట్టుబడి చలన సూత్రాలు మూడవ దానిని 'పతన లాభ రేటు' సూత్రం ఆధారంగా ప్రతిపాదించినదే. వ్యవస్థలో వ్యాపార చక్రాలు ఒక ధోరణిగా క్రమానుగతంగా పెరిగి సంక్షోభాల్ని సృష్టిస్తవి. కావున సంక్షోభాలనుం బయటపడటానికి పెట్టుబడి చాలా వేగంగా నవ కల్పనలు చేసుకుని రక్షింపబడాలి. ఇది ఉత్పత్తి-పెట్టుబడి నిష్పత్తిని తగ్గించేదిలా ఉంటుంది. సంక్షోభాన్ని దాటడానికి వేతనాలు పెంచినట్లయితే లాభ రేటు పడిపోతుంది. ఇది సంక్షోభాన్ని మరింత పెంచుతుంది. ఈ భయంతో నవకల్పనల పెరుగుదల రేటు పెరిగి ఉత్పాదకత శక్తిని పెంచుకుని పెట్టుబడి బతకాలని చూస్తుంది.

'పతన లాభ రేటు' పరిస్థితిని దాటడానికి పెట్టుబడి లాభ రేటు స్థాయిలను పెంచుకోడానికి ప్రయత్నిస్తుంది. దీనర్థం పెట్టుబడి కేంద్రీకరణ' వైపుగా ప్రయాణిస్తుంటుంది. ఈ పరిణామం ఒకవైపు సంస్థ పరిమాణాన్ని పెంచుతుంది. మరియు ఇంకొకవైపున పెట్టుబడిదారుల్లోని అసమత్వం వలన లాభరేటుల అసమత్వం ఏర్పడుతుంది. ఈ లాభ రేట్ల అసమపతనం పెద్ద చేప చిన్న చేపను మింగి వేసినట్లుగా పెద్ద సంస్థలు చిన్న సంస్థల్ని తినివేస్తవి. మార్క్స్ అభిప్రాయం ప్రకారం పెట్టుబడిదారులకు కార్మికులకు ఉన్న వర్గ శతృత్వ స్థాయిలో పెట్టుబడిదారుల మధ్యన శతృత్వ పోటీ ఉంటుంది. ఈ పోటీ చివరకు పెట్టుబడి అనుకూలతగా మారి పెట్టుబడి ఉత్పత్తి పద్ధతులలో ఉండే అరాచక పద్ధతులు తగ్గిపోవాలంటారు. ఈవిధంగా పెట్టుబడి లాభ రేటును పడిపోకుండా నిలుపుకోడానికి ప్రయత్నిస్తుంది. కావున పెట్టుబడి అభివృద్ధికి ఇది ఒక సూత్రంగా పని చేస్తుందని మార్క్స్ భావన. **(Concentration & Centralisation of Capital)** దీనినే పెట్టుబడి ఏకోన్ముఖముగా, కేంద్రీకరణ దిశగా ప్రయాణించడముగా మార్క్స్ ఒక సూత్రంగా ప్రతిపాదించారు.

B R A O U

పతన లాభ రేట్ల నుండి పెట్టుబడి బయటపడటానికి గర్భస్థ పెట్టుబడిని పెంచుకుంది. ఇది పెట్టుబడిదారుల మధ్యన పోటీ పెంచుతుంది. పెరిగే పోటీలో 'మత్స్య న్యాయం' ప్రకారం స్వేచ్ఛా పోటీ నుండి దూరంగా ప్రయాణం చేస్తూ ఏకస్వామ్యాల వైపుకు పరుగుతీస్తారు. ఈ పరిస్థితిని మనం రెండు కోణాలను దృష్టిలో ఉంచుకుని పరిశీలించవచ్చు. ఇందులో మొదటిగా అస్థిర పెట్టుబడితో పోల్చినపుడు స్థిర పెట్టుబడి పెరగడము.

రెండవది స్థిర పెట్టుబడిలో **(Fixed)** పెట్టుబడి పెరగడము. ( భవనాలు, యంత్రాలు తదితరాలు). ఈ రెండూ సగటు ఉత్పాదక యూనిట్‌ను పెంచుతవి. ఈ పరిస్థితి ఏర్పడటానికి రెండు మార్గాలు కారణమని మార్క్స్ అవులాడు. వానినే పెట్టుబడి ఏకోన్ముఖ కేంద్రీకరణ దిశగా ప్రయాణించడమని చెబుతాడు. ఇలా ప్రయాణం చేసే పెట్టుబడి సంక్షోభాలను

### 16.3.6 ఈ 'సూత్ర' అంతర్గత వైరుధ్యాలు

ఈసూత్రానికిగలవైరుధ్యాలలో ముఖ్యమైనది ఏమిటంటే ''పెట్టుబడి పోగుపడటం పతన లాభరేటుకు దారితీస్తున్నది, మరియు పతన లాభ రేటు ఉండటం వలన పెట్టుబడి పోగుపడడానికి, కేంద్రీకరింపబడటానికి దారి వేస్తున్నది. ఇది ఉత్పత్తికి, మిగులు విలువ పొందడానికి మధ్య వైరుధ్యంగా నిలిచి సంక్షోభాలకు దారి తీస్తున్నది'' అయినప్పటికినీ పెట్టుబడిదారులు లాభాలను గరిష్టం చేసుకోవడానికి శ్రమపడ్తాడులూరు. పెట్టుబడిదారీ ఉత్పత్తికి లాభ రేటు ఉద్దీపం కలిగించే కర్ర లాంటిదని మార్క్స్ అంటాడు. ఆవిధంగా 'పతన లాభ రేటు' పెట్టుబడిదారులకు భయపెట్టే దృశ్యాన్నందిస్తుంది. 'పతన లాభ రేటు' పెట్టుబడిదారీ వ్యవస్థనే కుదిపి వేస్తుందని మార్క్స్ స్పష్టీకరించారు.

## 16.4 కార్మికుల దయనీయ స్థితి

పెట్టుబడిదారీ అభివృద్ధి చలన సూత్రాలలో 'కార్మిక దయనీయ స్థితి' కూడా ముఖ్యమైనది. కార్మికుల దయనీయ స్థితి పెరగడానికి పెట్టుబడిదారీ వ్యవస్థలో సహజమైన వ్యాపార చక్రాలకు సంబంధమున్నది. ఈ పెట్టుబడి సంక్షోభాల గురించి మనము ( 1.4) దగ్గర సంక్షిప్తంగా పరిచయం చేసుకున్నాం. ఈ వ్యాపార సంక్షోభాలు 'పారిశ్రామిక రిజర్వు సైన్యం'ను సృష్టిస్తవి. ఈ సంక్షోభాలు రెండు ప్రధాన 'ఊహనల' మీద మార్క్స్ ప్రతిపాదించాడు. అవి

1. పెట్టుబడి లాభ రేటు పెరిగే ప్రమేయ సంబంధాన్ని కలిగి ఉంటుంది. **(Investment is an increasing function of the rate of profit)**
2. లాభ రేటు-వేతనము క్షీణ ప్రమేయ సంబంధాన్ని కలిగి ఉంటుంది. **(The rate of profit is a decreasing function of wages)**

ఒకవేళ కార్మికుల వేతనం పెరిగినట్లయితే పెట్టుబడి నిరుత్సాహానికి గురౌతుంది. ఇది సమిష్టి డిమాండును తగ్గిస్తూ మరియు సంక్షోభ కారకమవుతుంది. ఉత్పత్తితో పాటు మార్కెటు ధర పడిపోతూ సగటు లాభ రేటును పతనానికి నెడుతుంది. ఈ విధంగా సంక్షోభం తీవ్రమవుతుంది. ఈవిధంగా పెట్టుబడి తగ్గిపోవడం వలన శ్రమకు గల డిమాండు పడిపోయి పారిశ్రామిక రిజర్వు సైన్యాన్ని అనగా నిరుద్యోగితను పెంచుతుంది. ఇది వేతనంలో వెంటనే లేదా కొద్దికాలం తర్వాత తగ్గుదలకు కారణమవుతుంది. ఈ సంక్షోభం అసమర్థ ఉత్పత్తి సంస్థల్ని కాలం చెల్లిన యంత్రాలను మార్కెటు గెంటివేస్తుంది. ఈరకంగా సంక్షోభం ఉత్పాదక శక్తిని పెంచడానికి దోహదపడుతుంది. కావున సగటు లాభ రేటు పెరగడానికి దారి తీస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థను తిరిగి ఉత్సాహ పరుస్తుంది. తిరిగి ఎప్పుడైతే ఉద్యోగిత స్థాయి, వేతన స్థా, పెరగడము మొదలవుతుందో మళ్ళీ ఇంకొక సంక్షోభానికి శ్రీకారం చుట్టినట్టుగా భావించాలి. ఈ పరిస్థితులలో శ్రమ కార్మికుడు ఒకవైపు పెట్టుబడిదారుడు ఇంకొకవైపు వారి వారి ప్రయోజనాలను కాపాడుకొనుటకు పాటుపడతారు. శ్రమ సరఫరాను నియంత్రించడానికి కార్మిక సంఘాలు, సమిష్టి డిమాండును కాపాడుకోడానికి పెట్టుబడి నిర్ణయాలను సానుకూలంగా తీసుకోడానికి ప్రయత్నిస్తారు. పెట్టుబడిదారులు ఇంకొకవైపున నవ కల్పనలను ప్రవేశపెట్టడం ద్వారా ఉత్పాదకశక్తిని పెంచుకోడానికి ప్రయత్నిస్తారు. ఈ పరిస్థితులలో శ్రమ శక్తిమంతంగా వ్యవహరించకుంటే తాము ఇంకా వేతనాల కోతకు గురికావలసి వస్తుంది. మార్క్స్ ఉద్దేశంలో కార్మిక సంఘటిత శక్తి కేవలం సాంకేతి ప్రభావం వలన వేతనాలపై కలిగే ప్రభావాలను ఎదుర్కోగలుగుతున్నదని, కాని వేతన వాటాలో కోతను నిరోధించడంలో సమర్థతను కనబర్చ లేదని మార్క్స్ భావన. కార్మికుల దారిద్ర్యం దయనీయ పరిస్థితి పెరగడానికి సాంకేతిక ప్రగతి రెండు విధాలుగా పనిచేస్తుందంటాడు. వేతనాలను రెండు వైపుల నుండి ప్రభావితం చేస్తుంది.

పెట్టుబడి సమీకరణ రేటు ఒకవైపు శ్రమ డిమాండును తగ్గించి శ్రమిక రిజర్వు సైన్యం పెరగడానికి దోహదం చేస్తుంది. పెరిగిన 'రిజర్వు శ్రమ సైన్యం' వేతన రేటు పెరుగుదలను మందగింప చేస్తుంది. ఇంకొక వైపున సాంకేతిక ప్రగతి

BRAOU

కంటే మించి ఉత్పత్తిని మార్కెట్లకు సప్లయ్ చేస్తుంది. ఈ సంస్థకు కూడా ఇతర వస్తువులయిన విమానాల తయారీ, ఆయుధ సామాగ్రి, మత్తుపానీయమైన బీర్, చక్కెర, గోధుమ వ్యాపారాలలో కొంతమేరకు ఆధిపత్యం ఉంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం జపాన్‌లో ఈ కార్టెల్స్ అంటే గుత్తాధిపత్య ఉత్పత్తి సంస్థలను విచ్ఛిన్నం చేసినప్పటికీ గుత్తాధిపత్యాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 1966లో ప్రచురించిన దత్తాంశం ప్రకారం 20 వస్తువుల తయారీలో మూడు సంస్థలు 66 లేదా ఇంకా ఎక్కువ శాతం ఉత్పత్తిని తమ ఆధీనంలో ఉంచుకొన్నాయి. ఇటలీలో కూడా కార్లు, బొగ్గు, రేయాన్, అల్యూమినియం, మెర్క్యురీ, ఓడల తయారీ, సింథటిక్ అమ్మోనియా, అగ్గిపెట్టెల తయారీ, బాల్‌బేరింగ్ లాంటి పరిశ్రమలలో రెండు లేదా మూడు ఉత్పత్తి సంస్థలు 70 శాతం అంతకన్నా ఎక్కువ శాతం ఉత్పత్తి చేస్తున్నాయి.

గుత్తాధిపత్యాలు అవి ఏయే రంగాలలో ఉత్పత్తి చేస్తున్నాయో వాటిని తమ ఆధీనంలో ఉంచుకోవడమే కాకుండా మార్కెట్ మొత్తాన్ని తమ అజమాయిషీలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఈ రంగాలలో ఋణాలిస్తూ కొన్ని విత్త సంస్థలు బ్యాంకులను కూడా తమ పరిధిలోకి తెచ్చుకొంటాయి. భీమా కంపెనీలు, పారిశ్రామిక వాణిజ్య, రవాణా కంపెనీలు ఇతర పేర్లతో వ్యవహరిస్తూ, వాటి మధ్య ఎటువంటి సంబంధం లేనట్లు కనిపించినప్పటికీ ఇవి అన్ని గుత్తాదిపత్యం ఉన్న సంస్థల ఆధీనంలోనే ఉంటాయి. ప్రతి అభివృద్ధి చెందిన దేశంలో ఒక నిశిత పరిశీలన చేసినట్లయితే, ఎక్కువ శాతం పారిశ్రామిక, విత్త వ్యవహారాల్లో కొన్ని విత్త సంస్థలు మాత్రమే ఉండటం గమనించవచ్చు. ఆ దేశపు సామాజికపై అంతస్తులలో 60 లేదా 125 కుటుంబాల ఆధీనంలో ఎక్కువ శాతం ఆస్తులు ఉండటమే కాకుండా ఆర్థిక శక్తి కూడా కేంద్రీకృతమై ఉంటుంది. ఈ కుటుంబంలోని వారు ఒక్కొక్క సమయంలో వ్యక్తులుగా గాని, సంయమన దృష్టిగల సమష్టి గ్రూపుగా కాని తమ ఆర్థిక శక్తి ప్రదర్శిస్తుంటారు.

ఈ బృహత్ కార్పొరేషన్లు అభివృద్ధి చెందేకాలం నాటికి పెట్టుబడిదారీ విధానం పోటీ దశ నుంచి గుత్తాధిపత్య దశకు చేరుకొంది. పోటీ దశలో ఉత్పత్తి సంస్థలు ఉత్పత్తి వ్యయాలను తగ్గించడానికి ప్రయత్నిస్తాయి. అదేవిధంగా ఎక్కువ లాభాలు పొందడం, ఆ పొందిన లాభాలను తిరిగి ఉత్పాదక శక్తిని పెంచడానికి వినియోగించడం ఉత్పత్తి సంస్థల ధ్యేయాలవుతాయి. వీరు తయారుచేసే ఉత్పత్తులు కూడా ఒకే మూసలో పోసినట్లు ఉంటాయి. ఈ వస్తువులను మార్కెట్లో ఆ వస్తువుకున్న ధరకుగాని, స్వల్పంగా తక్కువ ధరకు గాని అమ్మవచ్చు. కానీ ఎప్పుడైతే కొన్ని ఉత్పత్తి సంస్థలు లాభాలు ఎక్కువ గడించి వృద్ధి చెందుతాయో, ఇతర సంస్థలు వెనకబడి పోటీనుంచి విరమించుకొంటాయి. ఈ దశలో సగటు స్థాయి ఉన్న ఉత్పత్తి సంస్థ కూడా చాలా పెద్దదిగా ఉండి మార్కెట్ ధర మీద దాని ఉత్పత్తి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ఈ దశలో ఆ ఉత్పత్తి సంస్థ ఒక గుత్తాధిపత్యం గల సంస్థగా వ్యవహరిస్తుంది. ఈ గుత్తాధిపత్యం గల సంస్థ అవిరామంగా పెరగడానికి ప్రయత్నిస్తుంది. గుత్తాధిపత్యం లాభాలు ఉత్పత్తి సంస్థలు ఎక్కువ ఒరవడిలో వృద్ధి కావడానికి దోహదపడినప్పటికీ గుత్తాధిపత్యం ధరలను యథాతథంగా ఉంచవలసిన ఆవశ్యకత, ఉత్పాదక శక్తి పెరుగుదలను నియంత్రిస్తుంది. గుత్తాధిపత్య సంస్థల ఉత్పత్తి కొన్ని హద్దులలో ఉంటుంది కాబట్టి చారిత్రకంగా దానికున్న క్షేత్రాలనుంచి వైదొలగి గుత్తాధిపత్య సంస్థలు కొత్త పరిశ్రమలను, కొత్త మార్కెట్లను అన్వేషిస్తాయి. ఈ కారణాల దృష్ట్యా ఈ ఉత్పత్తి సంస్థ బృహత్ కార్పొరేషన్ల లాగ అభివృద్ధి చెంది ఎన్నో పరిశ్రమలలో ఆధిపత్యం నెలకొల్పుకొంటూ, ఇతర దేశాలలో కూడా బహుళజాతీయ సంస్థల లాగ అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తుంది.

ఈ బృహత్ కార్పొరేషన్లు ఎన్నో విధాలుగా ఏర్పడవచ్చు. E.A.G. రాబిన్‌సన్ అనే ఆర్థిక శాస్త్రవేత్త 13 పద్ధతులను తెలిపారు. వీటిని స్థూలంగా 7 పద్ధతులుగా వర్గీకరించవచ్చు.

1. పెద్దమనుషుల ఒప్పందాలు లేదా స్వచ్ఛంద ఒప్పందాలు - ఉత్పత్తిదారులు వారి ఉత్పత్తులకు కనీస ధరలను నిర్ణయించి, అంతకన్నా తక్కువ ధరకు కొన్ని ప్రదేశాలలో అమ్మకుండా ఒప్పందం చేసుకోవడం. ఇటువంటి ఒప్పందం 1901లో బ్రిటీష్ సబ్బు ఉత్పత్తిదారుల మధ్య కుదిరింది.

BRAOU

2. ధరను నియంత్రించే సంఘాలు - ఇవి పెద్దమనుషుల ఒప్పందాలకన్నా మెరుగైనవి, అంటే ఇవి వ్యవహారికంగా ఉండటమే కాక పనికి వచ్చేవిగా ఉంటాయి. ఒడల తయారీ సంస్థల సమావేశాలు ఈరకమైన ధర నియంత్రణ సంఘాలుగా చెప్పవచ్చు.

3. కూటమి - స్థిరకమైన ధర నియంత్రణ ఒప్పందాలు మార్కెట్లను ఒక నిర్దిష్ట పద్ధతిలో ఉత్పత్తిదారులు పంచుకోనిదే ఫలితాలివ్వవు. ఈ కూటములనేవి అటువంటి మార్కెట్ల పంపకానికి దోహదపడతాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఇటువంటి కూటాలు ఉక్కు పరిశ్రమలో ఎక్కువగా పనిచేస్తాయి. అదేవిధంగా మాంసాహారాన్ని ప్యాక్ చేసే సంస్థల కూటమి అమెరికన్ మార్కెట్‌ను గత రెండు దశాబ్దాలుగా పంచుకొంది.

4. కార్టెల్స్ - ఇవి కొనుగోలు లేదా అమ్మకపు సిండికేట్లు, అమ్మకపు ఆఫీసులు - ఈరకమైన పద్ధతి పైనచెప్పిన పద్ధతులకన్నా ఎక్కువ కాలం ఉండగల ఒప్పందం. ఈ ఒప్పందం మరింత పటిష్టమైనప్పుడు వాటి అస్తిత్వాన్ని కోల్పోకపోయినప్పటికీ, అవి ఎక్కువకాలం కొనసాగే ఒప్పందాలకు కట్టుబడతాయి. అవి ఈ ఒప్పందాలను విచ్ఛిన్నం చేసే పక్షంలో ఎక్కువ శిక్ష రుసుం చెల్లించి, ఆ ఒడంబడికల నుంచి బయటపడాల్సి ఉంటుంది.

5. ట్రస్టులు - గతంలో ఒకదానికొకటి పోటీపడ్డ ఉత్పత్తి సంస్థలు కలిసినపుడు ట్రస్టు ఏర్పడుతుంది. ఈ ట్రస్టు ఏర్పడినపుడు వాటి షేర్లను ఈ ట్రస్టుకు బదిలీచేసి, పోటీలో ఉన్న సంస్థలు వాటి షేర్లు ఉన్నంతమేరకు ఆ ట్రస్టులో కలసి పనిచేస్తాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో స్టాండర్డ్ ఆయిల్ ఒక ట్రస్టుగా ఏర్పడినప్పటికీ, 1890లో చట్టరీత్యా ఇది చెల్లనేరదనే తీర్పు ఇచ్చారు. ఇప్పుడు ఒక సంస్థలో ఇంకొక సంస్థ విలీనమయినపుడు దానిని ట్రస్టు అని పిలుస్తారు.

6. హోల్డింగ్ కంపెనీ లేదా కొంజెరన్ - కొన్ని వ్యాపార సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నప్పటికి వాటి విత్త వ్యవహారాలను పర్యవేక్షించేందుకు హోల్డింగ్ కంపెనీ లాంటివి ఆవిర్భవిస్తాయి. యు.ఎస్.ఎ., బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్ లాంటి దేశాల్లో గుత్తాధిపత్య సామ్రాజ్యాలను తెచ్చేందుకు ఇటువంటి హోల్డింగ్ కంపెనీలను సంఘటితం చేయడం జరిగింది. తక్కువ పెట్టుబడితో షేర్ల ద్వారా ఎక్కువ నియంత్రణ చేయడమనేది ఈ హోల్డింగ్ కంపెనీల ద్వారా సాధ్యమవుతుంది.

BRAOU

7. విలీనాలు - ఈ విలీనాల ద్వారా కంపెనీలు ఏర్పడినపుడు, విలీనమయ్యే కంపెనీలు వాటి విత్తపరమైన లేదా చట్టపరమైన ప్రతిపత్తిని కోల్పోతాయి. ఈ విలీనం పెట్టుబడి కేంద్రీకృతం కావడానికి దోహదపడుతుంది. ట్రస్టును రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. వైవిధ్యంగల ఉత్పత్తులను తయారుచేసే సంస్థలు విలీనమయినపుడు దానిని హారిజాంటల్ ట్రస్టు అని వ్యవహరిస్తున్నారు. ఉదా: సిగరెట్లు, కార్లు, విమానాలు మొదలయిన వస్తువులను తయారుచేసే సంస్థలు విలీనమయినపుడు అది హారిజాంటల్ ఇంటిగ్రేషన్. ముడిసరుకులను సప్లయ్ చేసే ఉత్పత్తి సంస్థలను విలీనం చేసినపుడు ఏర్పడే ట్రస్టు వర్టికల్ ట్రస్టు. ఇందులో రెండు తెగలు. కొన్ని వస్తువుల తయారీకి కావలసిన ముడిసరుకులన్నింటినీ ఒకచోటికి చేర్చే క్రమాన్ని డైవర్జంట్ ట్రస్టులంటారు. కన్వర్జెంట్ ట్రస్టులలో ఒకే వస్తువు తయారీకో (ఉదాహరణకు కారు తయారీకి) ఉపయోగపడే ముడిసరుకుల సంస్థలన్నింటిని విలీనం చేయడం జరుగుతుంది. హెట్రోజినస్ ట్రస్టులలో ఎటువంటి సంబంధం లేని వస్తూత్పత్తి సంస్థల విత్త వ్యవహారాల అజమాయిషీ మాత్రమే ఉంటుంది. ఉదా: లీవర్ సంస్థ 1920ల కాలంలో సబ్బుల తయారీ మాత్రమేకాక, మత్స్య పరిశ్రమలోని సంస్థలు, కాగితం తయారీ, ఇంజనీరింగ్ వర్క్స్ వంటి సంస్థలను తన ఆధీనంలో ఉంచుకుంది. 1897-1904 సంవత్సరాల మధ్య కాలంలో యు.ఎస్.ఎ. గుత్తాధిపత్య సంస్థలు ఎక్కువ సంఖ్యలో ఆవిర్భవించాయి. చాలా ట్రస్టులు విలీనాల ద్వారా ఏర్పాటయినవే. 1890లో 23 ట్రస్టులు మాత్రమే ఉంటే, 1896 నాటికి వీటి సంఖ్య 36కు

పెరిగింది. 1904లో వీటి సంఖ్య 257, ఈ విలీనాల ఫలితంగా గుత్తాధిపత్యం సంస్థల పెట్టుబడి 1890 పూర్వం ఎప్పుడూ 240 మిలియన్ల డాలర్లకు మించలేదు, 1898లో 710 మిలియన్ల డాలర్లకు చేరుకుంది. 1899లో 2244 మిలియన్ల డాలర్లయింది. ఈ కాలంలో జరిగిన 339 విలీనాల్లో 156 కేంద్రీకృతంగా ఉన్న విలీనాలుగా రూపొందాయి. 1900 తరువాత కాలంలో యు.ఎస్.ఎ. లాంటి అభివృద్ధి చెందిన దేశపారిశ్రామిక ఉత్పత్తిలో 32 శాతం, గుత్తాధిపత్యం ఆధీనంలో ఉండడమనేది గమనార్హం.

## 17.3. బ్యాంకుల కేంద్రీకరణ, విత్తం పెట్టుబడి

ఏ కారణాలైతే పారిశ్రామిక కేంద్రీకరణకు దోహదపడ్డాయో ఆ కారణాలే బ్యాంకుల కేంద్రీకరణకు కూడా తోడ్పడినవి. ఈ ట్రస్టుల మధ్య పోటీవల్ల, తక్కువ పెట్టుబడి ఉన్న బ్యాంకులు పెద్ద వాటితో విలీనం కాక తప్పలేదు. కీలకమైన ప్రతి సంక్షోభంలో కొన్ని చిన్నతరహా బ్యాంకులు తమ వ్యాపారాన్ని కోల్పోతున్నాయి. 1933 కాలం నాటి ఆర్థిక మాంద్యంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 2000 బ్యాంకులు మూతపడ్డాయి. ఎక్కువ బ్రాంచీలు స్థాపించాలంటే ఎక్కువ పెట్టుబడి కావల్సి ఉంటుంది. అందువల్ల ప్రతి దేశంలో బ్యాంకులలో పెట్టుబడి స్థాయి పెరగడమే కాక కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది. ఈవిధంగా బ్రాంచీల పెరుగుదల కేంద్రీకరణకు దారితీసిన దేశాలు యూరప్‌లో ఉన్నాయి. 1907-08 మధ్య కాలంలో ఒక మిలియన్ మార్క్కులు పెట్టుబడి గల బ్యాంకులు మొత్తం పెట్టుబడి 7000 మిలియన్ మార్క్కులు. 1912-13 నాటికి ఈ పెట్టుబడి 9800 మిలియన్ల మార్క్కులకు పెరిగింది. 5 సంవత్సరాలలో ఈ పెరుగుదల 25 శాతం, ఈ 2800 మిలియన్ల పెరుగుదలలో 2750 మిలియన్లు 57 బ్యాంకుల మధ్యనే కేంద్రీకృతమైంది. ఈ బ్యాంకులన్నింటికీ కనీస పెట్టుబడి 16 మిలియన్ల మార్క్కులు, 1910లో గ్రేట్‌బ్రిటన్, ఐర్లండ్‌లలో బ్యాంకుల బ్రాంచీలు 7151, ఇందులో 4 పెద్ద బ్యాంకులకు 200 బ్రాంచీలు, మరొక 11 బ్యాంకులు 100 బ్రాంచీలు. ఫ్రాన్స్‌లో 3 అతిపెద్ద బ్యాంకులు 1870లో 64 బ్రాంచీలతో 200 మిలియన్ల ఫ్రాంకుల పెట్టుబడులున్నవి. ఇరవయ్యో శతాబ్దం మొదటి దశాబ్ది నాటికి 1229 బ్రాంచీలలో 887 మిలియన్ల ఫ్రాంక్‌ల పెట్టుబడులుండే స్థాయికి ఎదిగినవి. ఈ డిపాజిట్లు 427 మిలియన్ల ఫ్రాంక్‌ల స్థాయి నుంచి 4,363 మిలియన్ల స్థాయికి పెరిగింది.

ఈ విత్త పెట్టుబడి కేంద్రీకరణలో ముఖ్యమైన విషయమేమంటే బ్యాంకులకు పెట్టుబడిదారీ వర్గానికి అవినాభావ సంబంధముంది. కొంతమంది పెట్టుబడిదారుల కరెంట్ ఖాతాలను అజమాయిషీ చేసే స్థాయి నుంచి, ఆ పెట్టుబడిదారులను తన గుప్పెట్లో ఉంచుకునే స్థాయికి బ్యాంకుల పాత్ర పెరిగింది. గుత్తాధిపత్య యాజమాన్యం ఈవిధంగా లభించిన ఆధిపత్యాన్ని ఉపయోగించుకొని ఇతర పెట్టుబడిదారులను తమ ఆధీనంలోకి ఉంచుకోవడమేకాక వారికి లభించే ఋణాలకు ప్రోత్సాహం ఇవ్వడం లేదా నియంత్రించడం లాంటి పనులు చేసినందువల్ల ఈ గుత్తాధిపత్యాలు స్టాక్ ఎక్స్ఛేంజిలు చేసే పనిని నిర్వహిస్తాయనేది ముఖ్యమైన అంశం.

ఈవిధంగా బ్యాంకుల పెట్టుబడి కేంద్రీకృతం కావడమనేది ఉత్పత్తి రంగంలో ఏర్పడ్డ గుత్తాధిపత్య సంస్థలగానే జరిగింది. ఈ రంగంలో కూడా బ్యాంకు ట్రస్టులు ఏర్పడ్డాయి. ట్రస్టులు హోల్డింగ్ కంపెనీల ద్వారా పెద్ద బ్యాంకులు, చిన్న బ్యాంకుల పెట్టుబడులను పర్యవేక్షించడం జరిగింది.

బ్యాంకుల డైరెక్టర్లు, పరిశ్రమల డైరెక్టర్లు కొన్ని సందర్భాలలో ఒకే కుటుంబానికి చెంది ఉండడమో లేదా కొంత మంది రెండు రంగాలలో డైరెక్టర్లుగా ఉన్నందువల్ల డైరెక్టర్ల బోర్డులు అటు పరిశ్రమను, ఇటు బ్యాంకు తమ ఆధీనంలో ఉంచుకోవడం జరిగింది. ఇది రెండు రంగాల మధ్య ఒక అవినాభావ సంబంధమేర్పడిచింది. ఈవిధమైన పరస్పర సంబంధం పరిశ్రమలో పోటీని మరింత కుదించివేసింది. ఎక్కువ లాభాలుగడించడం ధ్యేయంగా ఉన్న బ్యాంకులు ఈ ధ్యేయం గుత్తాధిపత్య సంస్థల ద్వారానే సఫలీకృతమవుతుందన్న ఆపోహలో గుత్తాధిపత్య సంస్థలకు విరివిగా ఋణాలు ఇవ్వడంగాని లేదా వాటికి తగిన ప్రోత్సాహం ఇవ్వడంగాని చేయడానికి సంసిద్ధమయ్యాయి. ఈవిధంగా చేయడం వల్ల

BRAOU

తమ పెట్టుబడులను తిరిగి పొందగలమని ధీమా, అదే క్రమంలో ఎక్కువగా గుత్తాధిపత్య సంస్థలకు మద్దతుగా నిలవడానికి తోడ్పడ్డాయి. ఈ క్రమంలో బ్యాంకులే గుత్తాధిపత్య సంస్థలలో ఉత్పత్తి కేంద్రీకృతం కావడానికి ఏజెంట్లుగా దోహదపడ్డాయి. ఎప్పుడైతే ఒక ఉత్పత్తి సంస్థ బ్యాంకుల మీద చర పెట్టుబడులకు ఆధారపడిందో అప్పుడే ఆ ఉత్పత్తి సంస్థమీద అధికారం చెలాయించడానికి బ్యాంకులకు అవకాశం లభించింది. ఏ ఉత్పత్తి సంస్థ అయినా అప్పులు తిరిగి చెల్లించలేని పక్షంలో ఉన్నప్పుడు ఆ ఉత్పత్తి సంస్థను బ్యాంకు తన ఆధీనంలో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ పద్ధతిలో విత్త పెట్టుబడి గుత్తాధిపత్యానికి సామీప్యం లభించి ఒకదానిలో ఒకటి చొచ్చుకుపోయాయి.

విత్త పెట్టుబడి అభివృద్ధిలో గుత్తాధిపత్య అభివృద్ధి కూడా మిళితమైంది. ఈ కారణంగానే పెట్టుబడిదారీ వ్యవస్థకున్న సామాన్య లక్షణమేదంటే పెట్టుబడి మీద ఆస్తి హక్కు ఉండటం, ఆ పెట్టుబడి అన్వయింపు - ఈ రెండూ వేరువేరుగా ఉండవని లెనిన్ అభివర్ణించాడు. పెట్టుబడిదారీ విధానానికి, గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానానికి ఇది ఒకేవిధంగా వర్తిస్తుంది. లెనిన్ ఈవిధంగా అభిప్రాయపడ్డాడు. ''ఇతర పెట్టుబడి రూపాల మీద విత్తపెట్టుబడి ఆధిపత్యానికి అర్థమేమిటంటే విత్తపరమైన శక్తివంతమైన అతి తక్కువ సంఖ్యలో ఉన్న దేశాలు అన్ని దేశాల మధ్య తలెత్తుకు ఉండడమే.'' బ్యాంకు, పారిశ్రామికగుత్తాధిపత్యాల విలీనం విత్తపరమైనగుత్తాధిపత్యానికి దారితీసి ఇతరపెట్టుబడిదారులను తమ కనుసన్నలలో ఉంచుతుంది. ప్రతి దేశంలో గుత్తాధిపత్యాలు అధిక లాభాల కోసం ఇతర బడుగు దేశాల మార్కెట్లను స్వాధీనం చేసుకోవడానికి పోటీపడతాయి. ఈ దశకన్నా ముందు దశలో వస్తువులను మాత్రమే ఎగుమతి చేసే పెట్టుబడిదారీ విధానం, ప్రస్తుత దశలో గుత్తాధిపత్యాలున్న పెట్టుబడిదారీ విధానంగా మారి విత్తాన్ని ఎగుమతి చేస్తాయి. ఈ విత్త సహాయంతో గుత్తాధిపత్యాలు బహుళ బృహత్ కార్పోరేషన్లుగా రూపొంది కొత్త మార్కెట్ల అన్వేషణకు తోడ్పడతాయి. దీనినే లెనిన్ సామ్రాజ్యవాదమని వర్ణించాడు. ఈ సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ అని కూడా అభిప్రాయపడ్డాడు.

## 17.4. గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాలు

ఈగుత్తాధిపత్యపు పెట్టుబడి స్వరూపాన్ని విశ్లేషించేకొన్ని సిద్ధాంతాలు కొంతమంది అర్థికశాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. ఆ సిద్ధాంతాలను ఇక్కడ మనం పరిశీలిద్దాం.

పాల్ స్వీజ్ గుత్తాధిపత్య పెట్టుబడి తాలూకు మూడు సిద్ధాంతాలు మూడు పేర్లతో వ్యవహరించవచ్చునన్నారు. మొదటి సిద్ధాంతాన్ని అసాంప్రదాయక బూర్జువా అనీ, రెండో సిద్ధాంతాన్ని సంప్రదాయ మార్క్సిస్ట్ అనీ, మూడో సిద్ధాంతాన్ని నవ్య మార్క్సిస్ట్ అనే పేర్లతో పిలవ వచ్చున్నారు.

### 17.4.1. అసాంప్రదాయక బూర్జువా సిద్ధాంతం

అసాంప్రదాయక బూర్జువా సంప్రదాయం చాలా కాలం నుంచి పెట్టుబడిదారీ విధానాన్ని ఒక విమర్శనాత్మక దృక్పథంలో పరిశీలించింది. ఉదాహరణకు, జె.ఎస్. మిల్, మార్షల్, పిగూలు ఈ కోవకు చెందినవారుగా భావించవచ్చు. వీరందరూ పెట్టుబడిదారీ విధానాన్ని ఒక విమర్శనాత్మక దృష్టితో పరిశీలించి సమాజ శ్రేయో అర్థిక శాస్త్రానికొక రూపాన్నిచ్చారు. కాని వీరి విమర్శలకు గురైన పెట్టుబడిదారీ విధానం 19వ శతాబ్దం నాటిది. 20వ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం వాస్తవాలు గురించి బూర్జువా అర్థిక శాస్త్రవేత్తలు స్వానుభవం ద్వారానే తెలుసుకొన్నారు. కార్పొరేషన్లు, కార్మిక సంఘాలభివృద్ధి, వస్తు మార్కెట్లలో, శ్రామిక మార్కెట్లలో గుత్తాధిపత్య స్వభావం ఉన్న అంశాలు, ఆర్థిక వ్యవహారాల్లో మారుతున్న ప్రభుత్వం పాత్ర - ఇవన్నీ సిద్ధాంత చర్చలేకుండా నమోదు చేయబడినవి. పెట్టుబడిదారీ వ్యవస్థ అనిశ్చిత స్థితి గురించి షుంపీటర్ వ్యాసంలో మొట్టమొదటిసారిగా బృహత్ కార్పొరేషన్ పెట్టుబడిదారీ వ్యవస్థకున్న ఒక లక్షణంగా వివరించారు. ఈ ఆర్థిక యూనిట్‌ను ఆధారంగా చేసుకొని కొన్ని సిద్ధాంతపరమైన ప్రతిపాదనలను షుంపీటర్ చేశాడు.

ఈ వ్యాసంలో షుంపీటర్ ఈ కార్పొరేషన్‌కు బృహత్ కార్పొరేషన్‌కు ఉన్న విధులలో నవకల్పనలను ప్రవేశపెట్టటమనే విధిని గురించి చర్చించారు. ఈ నవకల్పనలు కూడా నిర్ణీతమైన పనులలో ప్రజ్ఞత కలిగిన కొంత మంది నిపుణులకు సంబంధించిన మార్పులేని పనిస్థాయికి దిగజారుతుందనే అంశాన్ని షుంపీటర్ చెప్పారు.

గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాన్ని షుంపీటర్ సవిస్తార ప్రాతిపదికం సిద్ధాంతంగా రూపొందించటానికి ప్రయత్నించలేదు. ఈ పనిని జె.కె.గాల్‌బ్రైత్ నిర్వర్తించాడు. మొదట గాల్‌బ్రైత్ ''అమెరికన్ కాపిటలిజమ్'' అనే పుస్తకం వ్రాసి అందులో ఉన్న భావాలను ''ది అఫ్లుయెంట్ సొసైటీ'', ''ది న్యూ ఇండస్ట్రియల్ స్టేట్'' అనే రెండు పుస్తకాలలో మరింత విపులీకరించాడు. నవ్య సంప్రదాయ సిద్ధాంత ప్రమేయాలకున్న అవాస్తవికత గాల్‌బ్రైత్ గుర్తించాడు. ముఖ్యంగా ఈ నవ్య సంప్రదాయ సిద్ధాంతానికి అణుకణ్యాల్లాంటి ఉత్పత్తి సంస్థల మధ్య పోటీ, స్వనియంత్రణ గల మార్కెట్లు అనే ప్రమేయాలు ఆయువుపట్టులాంటివి. గాల్‌బ్రైత్ ఈ ప్రమేయాలకు ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ అవాస్తవికతను గుర్తించి, బృహత్ కార్పొరేషన్లు ఏవిధంగా ఆర్థిక వ్యవస్థను తమ చెప్పుచేతుల్లో ఉంచుకుంటాయో వర్ణించటానికి మొదటి ప్రయత్నం చేశాడు. గాల్‌బ్రైత్ సిద్ధాంతానికొక సంక్షిప్త వ్యాఖ్యానం ఈవిధంగా ఉంటుంది. బృహత్ కార్పోరేషన్ల ఎక్కువ దోహదపడేది అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఆ పరిజ్ఞానాన్ని వాడినందువల్ల కలిగే ప్రత్యేకీకరణ. ఆ పరిజ్ఞానంలో శిక్షణ పొందిన మానవ వనరులు - వీటన్నింటికీ కావలసిన హెచ్చు పెట్టుబడులు. ఒక కొత్త ప్రాజెక్టును పూర్తిచేయాలంటే ఎక్కువ కాలం తీసుకోవడమనేది ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో మనం గమనించే ఒక లక్షణం. అదేవిధంగా ఒక ప్రాజెక్టు నుంచి మరొక ప్రాజెక్టుకు మార్చాలనేది సులభసాధ్యంకాని పని. ఎక్కువ ప్రయాసలకు ఓర్చి చేయాల్సిన పని. నిర్ణయాలను తీసుకోవడమనేది సంక్లిష్ట కార్యం కావడమేకాక ఎక్కువ నష్టభయంతో కూడినది. అందువల్ల ప్రణాళికీకరణ చేయాల్సి ఉంటుంది. ఇతర విత్త సంస్థల సహాయం లేకుండా, స్వతంత్రంగా ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేయాల్సి ఉంటుంది. ఈ కారణాల దృష్ట్యా, పరిశోధనకు అభివృద్ధికి కావలసిన నిధులన్ని పెట్టుబడి పెట్టే విధంగా లాభాలు ఎప్పుడూ ఒక క్రమ ప్రవాహంలాగా కార్పొరేషన్లు సంపాయించుకోగలగాలి. ఈ విధమైన పరిస్థితులుండాలంటే వినియోగదార్ల ఆదాయాలు, వాటి వల్ల ఉత్పన్నమయ్యే డిమాండ్ ఎప్పుడూ ఒక క్రమంలో పెరుగుతూ ఉండాలి. ఈవిధంగా డిమాండ్ పెరుగుదలకు తోడ్పడే విధంగా ప్రభుత్వం పాత్ర ఉండాల్సి ఉంటుంది కాబట్టి, ప్రభుత్వాలు బృహత్ కార్పొరేషన్ల కవసరమవుతాయి. ప్రభుత్వం విపరీతంగా ఖర్చుచేసే పక్షంలో, బృహత్ ఉత్పత్తి చేసే వస్తువులకు ఎక్కువ గిరాకీ ఉంటుంది. అందువల్ల ప్రభుత్వం ఖర్చును ఎక్కువ మోతాదులో చేయాలి అనే నిర్ణయాన్ని అమలు పరచేటప్పుడు ఎక్కువగా మిలటరీకి సంబంధించిన యుద్ధ సామాగ్రికి గిరాకి పెరుగుతుంది. గాల్‌బ్రైత్ ''న్యూ ఇండస్ట్రియల్'' అనే పుస్తకంలో ఈ దృక్పథం గురించి ఈవిధంగా వ్రాశారు. ''వ్యక్తి ఆదాయం పన్నులు, కార్పొరేట్ పన్నుల మీద ఆధారపడిన అతి పెద్దదైన పబ్లిక్ రంగం, డిమాండ్ నియంత్రణకొక ఆధారమనుకొనేటట్లయితే, మిలటరీ వ్యయాలు ఆ ఆధారానికున్న కేంద్ర స్థానమవుతాయి. వ్యయానికి, లేదా నష్టభయానికి వెరసే ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ప్రవేశపెట్టడానికి భయపడే ఉత్పత్తి సంస్థలకు, ఈ మిలటరీ వ్యయాలు, ఆ వ్యయాలకు మద్దతునిచ్చే ప్రభుత్వరంగం ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ప్రవేశపెట్టడానికి దోహదపడటమే కాక పారిశ్రామిక ప్రణాళికీకరణకు ఒక రక్షణలాగా వ్యవహరిస్తాయి.''

గాల్‌బ్రైత్ దృష్ట్యా, గుత్తాధిపత్యపు పెట్టుబడిలో యాజమాన్యానికున్న కేంద్రీకృత స్థానం ''సాంకేతిక విజ్ఞానపు వ్యవస్థ (Techno - Structure)కు బదిలీ అవుతుంది. ఈ సాంకేతిక విజ్ఞానపు వ్యవస్థలో పర్యవేక్షకులు, ఉపపర్యవేక్షకలు, టెక్నీషియన్లు, ఇతర ప్రత్యేక పరిజ్ఞానం ఉన్నవారు నిర్ణయాలు తీసుకోవడంలో ప్రముఖపాత్ర వహిస్తారు. కార్పొరేషన్ ముఖ్యోద్దేశం అమ్మకాల అభివృద్ధిని గరిష్ఠీకరణ చేయడమే. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న ముఖ్యోద్దేశమైన లాభాల గరిష్ఠీకరణకు విపర్యంగా ఉంటుంది. పరిశోధనకు, ఇతోధిక పెట్టుబడికి తోడ్పడే విధంగా ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల నిధి, ఒక స్థాయిలో డివిడెండ్లు పంపిణీ చేయడానికి సరిపడే లాభాలను మాత్రమే గడించాలని బహుళజాతి సంస్థ కోరుకొంటుంది. కార్మిక సంఘాలతో వైరుధ్యం లేని వైఖరిని అవలంబించడమనేది అనివార్యమవుతుంది. ఈ కారణాల

BRAOU

దృష్ట్యా కార్మిక సంఘాలు, పారిశ్రామిక సాంకేతిక వ్యవస్థ, ప్రభుత్వ పాలనా యంత్రాంగం, తమ మనుగడే ధ్యేయంగల గ్రూపుగా విలీనం అయ్యే అవకాశం ఉంది. ఆర్థికాంశాల దృష్ట్యా పరిశీలించినపుడు, గాల్‌బ్రైత్ అభిప్రాయంలో ఈ వ్యవస్థ సమర్థంగా పనిచేయడమేకాక, అంతకు ముందు ఊహించని సంపదను, ఉత్పన్నం చేస్తుంది.

ఈ వ్యవస్థకు కొన్ని లోపాలున్నాయి. డిమాండ్‌ను అజమాయిషీ చేసేందుకు సాంకేతికాభివృద్ధి కోసం మిలటరీ వ్యయానికి ఎప్పుడైతే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందో, పరోక్ష యుద్ధాలకు, ప్రత్యక్ష యుద్ధాలకు ఇది దారితీస్తుంది. మిలటరీ వ్యయం మీద వ్యవస్థ ఆధారపడి ఉంటుందన్న అంశంతోపాటు, ఇంకొక ముఖ్య అంశమేమిటంటే ఈ వ్యవస్థ ప్రజోపయోగ సమష్టి వస్తువుల డిమాండ్‌ను తక్కువ అంచనా వేయడమేకాక, వీటిని తక్కువ మోతాదులో సప్లయ్ చేస్తుంది. ప్రయివేట్ సంపదను ఒకపక్క పెంచుతూనే ఈ వ్యవస్థ దారిద్ర్యాన్ని కూడా పెంచుతుంది. భౌతికాంశాలు కాని వాటితోకాని, వాణిజ్యపరంకాని అంశాలకు కాని ఈ వ్యవస్థలో స్థానంలేకపోవడమే కాకుండా, నీతి, కళాత్మక విలువలులేని వ్యవస్థగా రూపొందుతుంది. వైరుధ్యంలేని, స్వయం సమతౌల్యాన్ని చేరుకోగల ఊహాత్మక పోటీ వ్యవస్థ స్థానానికి బదులు సమతుల్యం లేని, వైరుధ్యాలున్న వ్యవస్థగా ఈ పారిశ్రామిక రాజ్యం రూపొందుతుంది.

ఈ విశ్లేషణలో కార్పొరేట్ వ్యవస్థలో ఉన్న వర్గ స్వరూపాన్ని గురించి గాల్‌బ్రైత్ పరిశీలించలేదని స్వీజ్ విమర్శించాడు. సాంకేతిక వ్యవస్థకే నిజమైన అధికారముందని, లాభాలగరిష్ఠీకరణ ధ్యేయముండే సొంత ఆస్తిదారులకు, వీరి ధ్యేయాలకు భిన్నత్వం ఉండే అవకాశముందనే గాల్‌బ్రైత్ వ్యక్తీకరణ లోపభూయిష్టమయినదని స్వీజ్ అభిప్రాయం. ఈ భావన ఒక భ్రమలాంటిది. పాల్‌శామ్యూల్‌సన్ అనే ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయంలో ఈ సాంకేతిక వ్యవస్థ అనేదాన్ని నియోగించడం లేదా కార్పొరేషను వదిలి పొమ్మనే అధికారం యాజమాన్యానిదే. ఎవరైతే ఒకరిని పనికి నియోగించగలరో లేదా తీసేయగలరో వారిదే అధికారం. ఈ అంశం దృష్ట్యా సాంకేతిక వ్యవస్థకు యాజమాన్యానికి మించిన అధికారం లేక ఒక స్వతంత్ర ఉంటుందనేది భ్రమ. ఈ భ్రమను తొలగిస్తే పెట్టుబడిదారీ విధానంలో ఉన్న ఆర్థిక మాంద్యం, నిరుద్యోగిత, జాతి వివక్ష, పట్టణ కాలుష్యం లాంటి నికృష్టాంశాలన్నింటికి గుత్తాధిపత్యపు పోటీలో గల లాభాల గరిష్ఠీకరణే కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ బూర్జువా దృక్పథంలో పెట్టుబడిదారీ విధానపు వాస్తవాల విశ్లేషణలో పటుత్వం లేకపోగా, వ్యవస్థనే సవాలుచేసే ధోరణిగాని, విమర్శించే దృష్టిగానీ కనబడదు.

## 17.4.2. సంప్రదాయ మార్క్సిస్టు సిద్ధాంతం

సంప్రదాయ మార్క్సిస్టు వాదానికి మూలం మార్క్స్ రచించిన 'కాపిటల్' గ్రంథంలో మార్క్స్ చేసిన పెట్టుబడిదారీ విధానపు విశ్లేషణ, అధునాతన పెట్టుబడిదారీ విధానానికి కూడా అన్వయించవచ్చు అనేది సంప్రదాయ మార్క్సిస్ట్‌ల వాదన. వీరి దృష్టిలో మార్క్స్, పెట్టుబడిదారీవిధానపు గుత్తాధిపత్యపు దశను ముందుగానే ఊహించాడు. గుత్తాధిపత్యపు దశలో ఉన్న నూతన అంశాలను సిద్ధాంతీకరించాలనే వాదనను వీరు అంతగా పట్టించుకోరు. కానీ లెనిన్ సామ్రాజ్యవాదాన్ని వీరు గుత్తాధిపత్యపు దశకు ప్రభుత్వ పాత్రకు అన్వయించడానికి అంగీకరించినా, స్వీజ్ అభిప్రాయంలో మార్క్స్ 'కాపిటల్' మూడు సంపుటాలలో ప్రతిపాదించిన ఆర్థిక సూత్రాలతో గుత్తాధిపత్యపు దశను సమన్వయించలేకపోయారు. వీరిలో హిల్ఫర్‌డింగ్, ఆస్కార్‌లాంగ్ అనే మార్క్స్ అనుయాయులు కొంతమేరకు సఫలీకృతులయ్యారు.

హిల్ఫర్ డింగ్ తన 'విత్తపెట్టుబడి' అనే గ్రంథంలో పెట్టుబడి కేంద్రీకరణతో వచ్చే మార్పుల గురించి విశ్లేషించాడు. ఎప్పుడైతే ఉత్పత్తి లాభాలను గడించటానికి ఉపయుక్తమవుతుందో అపుడు వినిమయమనేది సమానమయిన పనికి ఆదాయమనే సూత్రాన్ని విస్మరించి సమానమైన పెట్టుబడికి సమానమైన లాభమనే సూత్రానికి కట్టుబడుతుంది. అమ్మకాలనేవి విలువ ప్రకారం జరగకుండా, ఉత్పత్తి ధరల ప్రకారం జరుగుతాయి. ఉత్పత్తి ప్రక్రియలో లాభార్జన అనేది ప్రబలమైన అంశంగా పరిణమించినపుడు పెట్టుబడికేంద్రీకరణకు, సాంకేతిక ప్రగతికి దారితీస్తుంది. మొత్తం పెట్టుబడిలో నిశ్చలిన పెట్టుబడికి ఉన్న నిష్పత్తిని పెంచడానికి ఈ పెట్టుబడి కేంద్రీకరణ దోహదపడుతుంది. ఈ నిశ్చలిన పెట్టుబడిలో

BRAOU

కూడా స్థిరపెట్టుబడి, చర పెట్టుబడులలో స్థిర పెట్టుబడి ఎక్కువ త్వరితంగా పెరగడానికి అవకాశముంది. చర పెట్టుబడిని ఒక ఉత్పత్తి ప్రక్రియ నుంచి మరొక ఉత్పత్తి ప్రక్రియకు బదిలీ చేయవచ్చు. కానీ స్థిర పెట్టుబడిని అలా చేయడానికి అవకాశాలు తక్కువ. కాబట్టి స్థిర పెట్టుబడి పెరిగే పక్షంలో బదిలీ చేయడానికి లభించే చర పెట్టుబడ తక్కువగా ఉంటుంది. జాయింట్ స్టాక్ కంపెనీలు బ్యాంకుల లాగా పెట్టుబడిని అధిక స్థాయిలో కూడగట్టుకునే అవకాశం ఉంటుంది. జాయింట్ స్టాక్ కంపెనీల బ్యాంకులలాగా పెట్టుబడిని అధికస్థాయిలో కూడగట్టుకునే అవకాశం లేనపుడు, ఒక సగటు లాభాల రేటును గణించడమనేది సులభమైన విషయం కాదు. స్వతంత్ర ప్రతిపత్తిగల పెట్టుబడిదారుల ప్రయోజనాలకు, బ్యాంకు ప్రయోజనాలకు తేడా ఉంటుంది. కొన్ని ఉత్పత్తి సంస్థలకు పోటీలేకుండా చూడడమనేది బ్యాంకు ధ్యేయం. ఎందుకంటే ఇటువంటి పోటీలు లేని పక్షంలో బ్యాంకుకు అధిక లాభాలు ఒనగూడతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బ్యాంకే పారిశ్రామిక గుత్తాధిపత్యాలను సృష్టిస్తుంది.

పెట్టుబడి కేంద్రీకృతమైనందువల్ల బ్యాంకులు కూడా కేంద్రీకృతమవుతాయి. ఈ బ్యాంకుల కేంద్రీకరణ వల్ల ఎక్కువ పెట్టుబడి వాటి అధీనంలోకి మార్పిడి జరిగి, ఎక్కువ పారిశ్రామిక పెట్టుబడి కేంద్రీకరణకు దోహదపడతాయి. అందువల్ల వీటి మధ్య అవినాభావ సంబంధముంటుంది. పెట్టుబడిదార్ల రిజర్వు పెట్టుబడి బ్యాంకుల వద్ద సంచయనమనడమే కాక, ఇతర ఉత్పత్తి క్రమంలో పాల్గొనని వర్గాల నగదు సొమ్మును కూడా ఇవి ఆకర్షిస్తాయి. ఈ కారణంగా మొత్తం పారిశ్రామిక పెట్టుబడికన్నా ఎక్కువ పెట్టుబడిని సప్లయ్ చేయగల స్థితి బ్యాంకులకుంటుంది. ఇది పరిశ్రమకు లాభదాయకమయినా, బ్యాంకు పెట్టుబడి పరిశ్రమలో పెట్టుబడిగా మారడానికి అవకాశముందో, దానిని విత్తపెట్టుబడి అని హిల్ఫర్డింగ్ నిర్వచించారు.

పారిశ్రామిక రంగంలో గుత్తాధిపత్యాం అభివృద్ధి గురించిన చర్చలో, ఈ విత్త పెట్టుబడి చేరుకోలేని స్థాయి ఏదైనా ఉంటుందా అనే ప్రశ్నకు ఉండదు అన్న జవాబు హిల్ఫర్డింగ్ ఇచ్చాడు. ఉత్పత్తి ప్రక్రియలో ద్రవ్యానికున్న ప్రాముఖ్యం తగ్గి, మార్కెట్ల అరాజకత్వమనేది నశిస్తుంది. సమాజంలో వైరుధ్యాలున్న వర్గాలున్నప్పటికీ, ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవస్థగా రూపొందుతుంది.

విత్త పెట్టుబడి ఆధిపత్యమున్న దశలో రాజ్యానికున్న విధులలో మార్పురావడమేకాక బూర్జువా స్వేచ్ఛావాద భావజాలానికున్న ప్రాముఖ్యం తగ్గుతుంది. ఎందుకంటే విత్తపెట్టుబడి ఒక బలమైన రాజ్యం అండగా ఉండాలి. ఈ రాజ్యాధికార నీడలో ఇతర దేశాల పోటీ నుంచి రక్షణ పొందడమేకాక, మిలటరీ, రాజకీయ వ్యవహారాల సహాయంతో విత్తపెట్టుబడి ఇతర దేశాలకు పెట్టుబడిని కూడా ఎగుమతి చేస్తుంది. ఈ పెట్టుబడి కేంద్రీకరణ, లాభాల స్థాయిని పరిరక్షించుకోవడం సామ్రాజ్యవాదానికి దారితీస్తాయి. ఈ విత్తపెట్టుబడి ఆధిపత్యం నెరిపే కాలంలో వర్గ విభేదాలు మరింత తీవ్రతరమయ్యే అవకాశముంది. ఈ క్రమంలో వర్గ వ్యవస్థలో ఉన్న దళారీలను తొలగించి, గుత్త పెట్టుబడిదార్లను, శ్రామికులను రెండు విభిన్న వర్గాలుగా, ఒకరికొకరు అభిముఖంగా వైరుధ్యాన్ని కొనసాగించే వర్గాలుగా మార్చే అవకాశముందని హిల్ఫర్డింగ్ అభిప్రాయపడ్డారు. వర్గవైరుధ్యాలున్న సమాజాలలో ఎప్పుడైతే అధికారవర్గం తన శక్తులన్నింటిని హెచ్చుస్థాయిలో కేంద్రీకరించుకుంటుందో అప్పుడే ఆ సమాజంలో గొప్ప సామాజిక మార్పులు వస్తాయన్న చారిత్రక సత్యాన్ని హిల్ఫర్డింగ్ ప్రతిపాదించారు.

సోషలిస్టు దృక్పథంతో ఆర్థిక సిద్ధాంతాలను విశ్లేషించిన వారిలో ఆస్కార్ లాంగేకు, ఒక ముఖ్యమైన స్థానముంది. గుత్తాధిపత్యపు పోటీ పరిమిత స్వామ్యానికున్న అవలక్షణాలను ఆస్కార్ లాంగే విశ్లేషించారు. పోటీ ఉన్న మార్కెట్లలో ధరలు ప్రాముఖ్యం వహిస్తాయి. కాబట్టి, కొన్ని ఉత్పత్తి సంస్థలు కొత్తగా పరిశ్రమలో చేరడంగాని, కొన్ని వదిలివేయడం గాని ధరలమీద ఆధారపడి ఉంటుంది. ఈవిధంగా కొత్త ఉత్పత్తి సంస్థలు చేరినందువల్ల పాత ఉత్పత్తిదారుల పెట్టుబడి మూల్యహీనీకరణం కావడమే కాక, నష్టాలు కూడా వాటిల్లే ప్రమాదముంది. ఈ నష్టాలు రావడానికి ఒకవిధంగా నవకల్పనలు ఆరణహేతువవుతున్నాయి. అందువల్ల ఇతర ఉత్పత్తి సంస్థలకు నష్టాలు వచ్చే అవకాశమున్నప్పటికీ, వారి

BRAOU

ఉత్పత్తి సంస్థలలో నవకల్పనలను ప్రవేశపెట్టడానికి ఉత్సాహకత చూపించాల్సి ఉంటుంది. కానీ ఈ ఉత్పత్తి సంస్థలు ఎప్పుడైతే అతి పెద్దవిగా మారతాయో, అవి ఇతర ఉత్పత్తి సంస్థల చేరికను అరికట్టి, తాము నిర్ణయించిన ధరలకే మార్కెట్లలో ఉత్పత్తులను అమ్మచూపుతాయి. ఒక ఉత్పత్తి సంస్థ ఈ స్థాయికి ఎదిగినపుడు, అవి పెట్టుబడి మూల్యహీనకరణాన్ని తప్పించుకోగలవు. పోటీ ఉంటే తప్ప ఒక ప్రయివేట ఉత్పత్తి సంస్థ నవకల్పనలను ప్రవేశపెట్టడానికి ఉత్సాహం చూపదు. నవకల్పనను ప్రవేశపెట్టడానికి ఈ ఉత్పత్తి సంస్థ గత కాలపు పెట్టుబడిని తిరిగి సంపాదించి ఉండి ఉండాలి లేదా ఉత్పత్తి వ్యయాలు బాగా తగ్గి పెట్టుబడి మూల్యహీనకరణను అధిగమించగల అవకాశముండాలి.

ఈవిధమైన సాంకేతిక ప్రగతి సామాజికావసరాల దృష్టిలో జరగదు కాబట్టి, అది సామాజికావసరాలకు విరుద్ధంగా ఉంటుంది. పెట్టుబడి మీద స్వంత హక్కు, ఉద్యమిత్వమనే విధుల నుంచి విడివడడం అనేది ప్రస్తుత విత్త పెట్టుబడిదారీ ప్రధాన లక్షణం. కాబట్టి ఆ కాలంలోనున్న యంత్రసామాగ్రి విలువను యథాతథంగా ఉంచాలనే ధోరణి ప్రబలంగా ఉంటుంది.

పైవిధమైన ధోరణులున్న వ్యవస్థలో ఆర్థిక ప్రగతి ఆగిపోవడానికిగాని, లేదా తక్కువ రేటులో ఉండడానికి అవకాశముంది. ఇది వ్యవస్థలో బలీయంగా ఉండే విధానాలు ఆర్థిక వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం, వాటి నియంత్రణ, నవకల్పనలు ప్రవేశపెట్టాలన్న ఒత్తిడులు ఎక్కువైనప్పుడు, పాత పెట్టుబడుల కల్పిత విలువలు విచ్ఛిన్నమయి, దాని ఫలితంగా ఒక ఆర్థిక సంక్షోభం సంభవిస్తుంది. ఈవిధంగా సాంకేతిక ప్రగతిని అరికట్టినందువల్ల పెట్టుబడిదారీ వ్యవస్థకు కొత్త సమస్యలు ఎదురవడమేకాక, పెట్టుబడి సంచయనానికి కావలసిన లాభదాయకమైన అవకాశాలు మృగ్యం అయ్యే అవకాశముంది. జనాభా పెరుగుదల లేకపోయినా, కొత్త వనరులను కనుక్కోలేకపోయినా, సాంకేతిక ప్రగతి కుంటుపడినా ఫలితమొక్కటే అదేమంటే పెట్టుబడి నికర ఉపాంత ఉత్పాదకత చాలా తక్కువ స్థాయికి దిగజారిపోయి, పెట్టుబడి పెట్టాలనే వారి ద్రవ్యత్వాభిరుచికన్నా తక్కువగా ఉండడం. కొన్ని గుత్తాధిపత్యాలున్నప్పుడు ఈ సమస్య మరింత జటిలంగా తయారయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే పోటీ ఉన్న పరిశ్రమల్లోకి పెట్టుబడి పోకుండా, గుత్తాధిపత్యాలున్న పరిశ్రమల్లోకే పోతుంది ఇటువంటి పరిస్థితి ద్రవ్యోల్బణ ఒత్తిడులకు దారితీసి ఉత్పత్తి కారకాల సంతత నిరుద్యోగిత దీని పర్యవసానం అవుతుందని కీన్స్ అనే ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయపడ్డారు.

ఈవిధమైన నిరుద్యోగిత పరిస్థితిని మెరుగుపర్చడానికి ప్రభుత్వం హెచ్చుస్థాయిలో పెట్టుబడులను పట్టాల్సి ఉంటుంది. పెట్టుబడి సంచయనం సరైన క్రమంలో జరగని పక్షంలో, ప్రభుత్వమే ప్రయివేట్ పెట్టుబడిదారుల విధులను నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ కారణాల దృష్ట్యా, పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక విషమ పరిస్థితిలో ఇరుక్కోవడమేకాక, అందులో నుంచి బయటపడడానికి వీలులేనిస్థితిని కల్పించుకునే అవకాశముంది. సాంకేతిక ప్రగతిని అరికట్టే పక్షంలో లాభదాయకమైన అవకాశాలు తగ్గిపోయి నిరంతర నిరుద్యోగిత పరిస్థితి తటస్థపడవచ్చు. దీనికి తరుణోపాయం ఏదంటే హెచ్చుస్థాయిలో ఉండాల్సిన ప్రభుత్వ పెట్టుబడులు, సాంకేతిక ప్రగతిని కొనసాగించాలంటే వ్యవస్థ అనిశ్చిత స్థితిలో ఉండే అవకాశం ఉంది. ఈవిధంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు సాంకేతిక ప్రగతి ఒక ప్రతిబంధకంగా ఉన్నందువల్ల ఈ వ్యవస్థ గుత్తాధిపత్య పెట్టుబడి దశగా రూపొందుతుంది.

సంప్రదాయ మార్క్సిస్టుల గుత్తాధిపత్య పెట్టుబడిని విశ్లేషించిన తీరును స్వీజీ విమర్శించాడు. మార్క్స్ తన గ్రంథాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి ఎక్కువగా విశ్లేషించారు కాబట్టి, కొత్త సిద్ధాంతీకరణల అవసరం లేకపోవడమే కాకుండా, అటువంటి సిద్ధాంతీకరణలకు తిరోగామి తత్వముండే అవకాశముంది కాబట్టి, వాటి ఆవశ్యకత లేదని సంప్రదాయ మార్క్సిస్టుల వాదన.

### 17.4.3 నవ్య మార్క్సిస్టు సిద్ధాంతం

గుత్తాధిపత్య పెట్టుబడికునన మూడో దృక్పథం నవ్య మార్క్సిస్టులది. కలెస్కీ అనే ఆర్థిక శాస్త్రవేత్త పెట్టుబడి

సంచయన ప్రక్రియలో గుత్తాధిపత్యాల దశలను వర్గీకరించారు. వారి సిద్ధాంతీకరణలో గుత్తాధిపత్యాలు మిగులు విలువను కేంద్రీకరించడమేకాక, వేతనాలకు ప్రత్యామ్నాయంగా మిగులు విలువను పెంచుకొంటాయి. దీని అర్థం వేతనాలు తగ్గుతాయని కాదు. వేతనాలు పెరిగినా గుత్తాధిపత్యాలున్నందువల్ల అతి తక్కువ రేటులో పెరుగుతాయి. గుత్తాధిపత్యాలు పెరుగుతూ ఉండే క్రమంలో పెట్టుబడి సంచయనం అనే ప్రక్రియ శాశ్వతంగా అతి సంచయనానికి దారితీసి, స్తబ్దత వైపు మొగ్గు చూపుతుంది.

స్టైయిండల్ అనే ఆర్థిక శాస్త్రవేత్త అమెరికన్ పెట్టుబడిదారీ విధానంపై అంశాలు ఏవిధంగా ప్రతిఫలిస్తాయో వివరించాడు. గుత్తాధిపత్యాల పెరుగుదల ఏవిధంగా పెట్టుబడి కేంద్రీకృతమవ్వడానికి దోహదపడిందో, పెట్టుబడి సంచయన ప్రక్రియకు ఏవిధంగా అవరోధమైందో వారు వివరించారు.

గుత్తాధిపత్య పెట్టుబడిలో, ఉత్పత్తి సంస్థ ఒక విలక్షణమైన మార్పుకు లోనవుతుంది. సూక్ష్మ ఆర్థిక శాస్త్ర సూత్రాలననుసరించి, గుత్తాధిపత్యంలో ఉత్పత్తిదారు లాభాల గరిష్ఠీకరణ కోసం ధర ఎక్కడైనా ఉపాంత వ్యయానికి సమానవుతుందో ఆ బిందువు దాకా ఉత్పత్తి కొనసాగించాలి. కాని ఉపాంత వ్యయం ఎక్కడైన ఉపాంత ఆదాయానికి సమానమవుతుందో ఆ బిందువు వద్ద ఉత్పత్తి నిలిపివేయడం జరుగుతుంది. ఈ బిదువు వద్ద ఉత్పత్తి నిలిపివేత ఆ ఉత్పత్తిదారునికి ఎక్కువ చేయాలన్న ఉత్సాహకత లేక కాదు. ఆ గుత్తాధిపత్యం ఎక్కువగా జాగ్రత్తపడే అంశమేదంటే ఉత్పత్తిని పెంచే క్రమంలో ఆ ఉత్పత్తిదారుని మార్కెట్ చెడకుండా చూసుకోవాలి. ఇక్కడే ఒక వైరుధ్యం తలెత్తుతుంది. అదేమంటే ఉత్పత్తిని పెంచడానికి అవకాశముండి పెంచలేని పరిస్థితి.

గుత్తాధిపత్య పెట్టుబడిలో ఉన్న ఉత్పత్తి సంస్థ వడవడి ఈ వైరుధ్య పరిష్కారం మీద ఆధారపడుతుంది. ఉత్పత్తి సంస్థ స్వేచ్ఛగా దానికున్న శక్తుల మేరకు పెరుగుతూ చరిత్రను అధిగమించడమనేది ఇక్కడొక ప్రధాన సూత్రం. గుత్తాధిపత్యపు ఉత్పత్తి సంస్థ ఒక ప్రాంతంలో, ఒక వస్తువును ఉత్పత్తి చేస్తూ, దాని అమ్మకం చేసి తన ఉత్పత్తిని పెంచుకుంది. ఈ చరిత్రను గత పరిమితులను అధిగమించడానికి అది కొత్త మార్కెట్లను అన్వేషించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కొత్త ప్రదేశాలు, కొత్త వస్తువుల విషయంలో జరగాల్సి ఉంటుంది. కొత్త వస్తువుల విషయంలో అన్వేషణ గుత్తాధిపత్య ఉత్పత్తి సంస్థల మిశ్రమాలు ఏర్పడటానికి దోహదపడతాయి. కొత్త ప్రదేశాల అన్వేషణ బహుళ జాతీయ సంస్థల ఏర్పాటుకు దారితీస్తుంది.

ఈ దశలో గుత్తాధిపత్యపు ఉత్పత్తి సంస్థల విశ్లేషణకు కొన్ని సంక్లిష్ట విషయాలేర్పడతాయి. ఈ దశలో ఎంతోకాలంగా పటిష్ఠంగా నిలిచిన రెండు ఆర్థిక సూత్రాలు వీగిపోతాయి. వ్యవస్థకుండే సగటు లాభాల రేటుకు ఇతర ఉత్పత్తి సంస్థల లాభాల రేట్లు చేరుకునే అవకాశం ఉండదు. ఉత్పత్తుల మధ్య సమానత్వం కాని, ఉత్పత్తి సంస్థల మధ్య సమానత్వముండడానికి అవకాశం ఉంటుందనే సిద్ధాంతీకరణకు ప్రాతిపదిక లేదు. ఒకే ప్రమాణం గల వస్తువులు ఉత్పత్తి చేసే సంస్థలు ఈ గుత్తాధిపత్యపు, అంత మేరకు ఒక సగటు లాభాల రేటుకు అర్థం ఉండి, అది ఆ రంగానికి పరిమితమవుతుంది. కానీ మొత్తం వ్యవస్థకు సంబంధించిన సగటు లాభాల రేటు అనే భావనకొక అర్థముండదు. దీనికి కారణమేమిటంటే సగటు లాభాల రేటు అనే భావనకు పోటీ పరిస్థితులలోనే అర్థముంటుంది. ఎప్పుడైతే కొన్ని రంగాలలో పోటీ లేదో, సగటు లాభాల రేటు భావన, అది పెరగడం కాని, తగ్గడం కాని అనే అంశాలు కూడా అర్థరహితమవుతాయి.

ఉత్పత్తి సంస్థల సిద్ధాంతాలలో మరొక అంశం ఏమిటంటే ఎక్కువ లాభాల రేటు ఉన్న రంగాల నుంచి పెట్టుబడి తక్కువ లాభాల రేటు ఉన్న రంగాలకు బదిలీ కావడం, కానీ గుత్తాధిపత్య దశలో దీనికి విపర్యంగా ఉండడమనేది ఉత్పత్తి సంస్థల సిద్ధాంతానికొక సమస్యతో కూడిన అంశం. గుత్తాధిపత్య సంస్థల దృష్టిలో లాభం రేటు ప్రస్తుతం లభిస్తుందా లేదా అన్న ప్రశ్న ముఖ్యం కాదు. అదనంగా కొత్త ప్రదేశాలలో పెట్టే పెట్టుబడి ప్రస్తుత ఉత్పత్తి ప్రక్రియలో కన్నా ఎక్కువ లాభాల

రేటు ఇస్తుందా, లేదా అన్న ప్రశ్న ముఖ్యమవుతుంది. ఇందువల్ల బహుళజాతీయ సంస్థలు ఇతర దేశాలకు వస్తువులను ఎగుమతి చేయడం కంటే, ఎగుమతి చేయదల్చుకున్న దేశంలో ఉత్పత్తి చేయడానికి సంసిద్ధత చూపుతాయి. ఈ విధంగా గుత్తాధిపత్యాలు బృహత్ కార్పోరేషన్లుగా రూపొంది, ఇతర బృహత్ కార్పోరేషన్ల సహాయంతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, ఎక్కడైతే వీటి సంస్థలున్నాయో, ఆ దేశాలలో గల ప్రభుత్వాలను వాటి శక్తియుక్తులనుపయోగించి తమ ఆధీనంలో ఉండేటట్లు చేస్తాయి.

పాల్ స్వీజ్, పాల్ బారన్‌లు ప్రతిపాదించిన ఈ గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతానికి కొన్ని విమర్శలున్నాయి. మొదట గుత్తాధిపత్యాలు ధర నిర్ణయాలను చేసే పద్ధతిని గమనించాల్సి ఉంటుంది. పోటీ గల పెట్టుబడిదారీ విధానంలో ఉండే ఒక స్వతంత్ర ఉత్పత్తి సంస్థ మార్కెటు ధరలను యథాతథంగా స్వీకరిస్తుంది. గుత్తాధిపత్య పెట్టుబడిలో బృహత్ కార్పొరేషను ధరలను అదే నిర్ణయిస్తుంది. పోటీలో గల ఉత్పత్తి సంస్థ లాగే బృహత్ కార్పొరేషను కూడా వ్యయాలను తగ్గించడానికి శతవిధాలా ప్రయత్నిస్తుంది, నవ కల్పనలను ప్రవేశపెట్టడానికి కూడా తన శక్తి మేరకు ప్రయత్నిస్తుంది. ఈ వ్యయాల తగ్గింపు దాని లాభాలను పెంపొందింపచేసుకోడానికే గుత్తాధిపత్య వ్యవస్థలో కల మార్కెట్లు, పెరుగుతున్న ఉత్పాదకత వల్ల కలిగిన లాభాలలో ఎక్కువ శాతం కార్పొరేషనుకే చెందేటట్లు చేస్తాయి. ఇంకొక విధంగా చెప్పాలంటే వ్యయాల తగ్గింపు ఈ దశలో నిరంతరం పెరుగుతుండే లాభాల శాతానికి హేతువవుతుంది. నిరంతరం పెరుగుతున్న లాభాల శాతం మొత్తం లాభాలను నిరపేక్షంగా పెంచడమేకాక, జాతీయాదాయంలో దీని వాటా కూడా పెంచుతుంది. మొత్తం లాభాలను సమాజపు ఆర్థిక మిగులుతో సమానమనుకొంటే, గుత్తాధిపత్య పెట్టుబడిలోని సూత్రమేమిటంటే వ్యవస్థ అభివృద్ధి చెందేటప్పుడు మిగులు నిరపేక్షంగా, సాపేక్షంగా పెరగడానికి అవకాశముంది. మార్క్స్ తిరోగమన లాభాల రేటు సిద్ధాంతానికి విపర్యంగా బారన్, స్వీజ్ పెరిగే మిగులు సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఇది కూడా బారన్, స్వీజ్ రాజకీయ అర్థశాస్త్రపు సిద్ధాంతాన్ని నిరాకరించకుండానే పెరిగే మిగులు సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దృష్ట్యా వారు చెప్పదలచుకున్నదేమిటంటే వ్యవస్థీకృత రూపం మార్పుకు లోనయింది. ఈ మార్పు కారణంగా తిరోగమన లాభాల రేటుకు ప్రత్యామ్నాయంగా పెరిగే మిగులు సూత్రాన్ని వారు ప్రతిపాదించారు.

గుత్తాధిపత్యం పెట్టుబడిలో సాంకేతిక ప్రగతి రేటుకు, పెట్టుబడికి ఉన్న అవకాశాలను పోటీ వ్యవస్థలో సహసంబంధం ఉన్న విధంగా ఎటువంటి సహసంబంధం ఉండాల్సిన అవసరం లేదు. పెట్టుబడి ఏవిధమైన స్వరూపాన్ని తీసుకోవాల్సి ఉంటుంది అనే విషయాన్నే సాంకేతిక ప్రగతి నిర్ణయిస్తుంది. కానీ ఎంత మొత్తంలో ఈ పెట్టుబడి జరగాలి అనే విషయాన్ని నిర్ణయించదు. తక్కువ పెట్టుబడి సచ్ఛిడీకృతమైన యంత్రాల సహాయంతో నవ కల్పనలు ప్రవేశపెట్టినందువల్ల ఉత్పత్తి రేటు ఎక్కువయ్యే పక్షంలో, పోటీదారుగాని, గుత్తపెట్టుబడిదారుగానీ అటువంటి నవ కల్పనలను ఆహ్వానిస్తారు. వ్యవస్థ పరంగా చూసినపుడు ఇటువంటి నవ కల్పనలు ఎక్కువ పెట్టుబడిని ప్రోత్సహించవు. కాబట్టి వీటి వల్ల జరిగే మేలు వ్యవస్థకు ఎక్కువగా ఉండదు. వాటంతట అవే ఈ నవ కల్పనలు ఎక్కువ పెట్టుబడి ఇముడ్చుకోలేవు. ప్రస్తుతమున్న యంత్రాల ద్వారా ఉత్పత్తి స్థాయిని పెంచడానికి మాత్రమే ఈ నవకల్పనలు తోడ్పడతాయి కాబట్టి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా జరగాల్సిన కొత్త పెట్టుబడులను ( వీటి ద్వారా కొత్త యంత్రాలకు డిమాండ్ సృష్టించడం) ఈ పరిస్థితి ప్రోత్సహించదు. వ్యయాలను తగ్గించినందువల్ల లాభాలను ఎక్కువ చేయడమేకాక, మిగులును పెంచే పెట్టుబడుల పరిమాణాన్ని ఎక్కువ చేస్తుంది.

పై కారణాల దృష్ట్యా గుత్తాధిపత్య పెట్టుబడిలో పెరిగే మిగులును వ్యతిరిక్తంగా పెట్టుబడి రంగంలో నియంత్రించే ధోరణులు తలెత్తే అవకాశముంది. కువాన్ అనే ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయంలో మార్క్స్ విశ్లేషణలో పెట్టుబడిని నియంత్రించే ధోరణులు స్తబ్దతకు దారి తీస్తాయనే విషయం గమనించాల్సి ఉంటుంది.

బారన్ మిగులు అనే పదానికిచ్చిన నిర్వచనాన్ని పరిశీలిస్తే కొన్ని సమస్యలెదురవుతాయి. బారన్ మిగులు అనే పదానికిచ్చిన ఒక నిర్వచనం, సమాజంలో ఉన్న పొదుపుకు నిరపేక్షంగా పెరిగే ధోరణి ఉంటుందన్న విషయం ప్రస్ఫుటం కావటం

BRAOU

లేదు. ఒక నిర్వచనం మిగులును దీనిని సార్థక డిమాండ్ లాగా సార్థక మిగులు అన్నవచ్చు. పొదుపుకు సమానంగా ఉంటుందనేటట్లయితే ఇంకొక నిర్వచనం ప్రకారం మిగులును సమాజంలో నిబిడీకృతమైన మిగులు అని బారన్ స్పష్టం చేశాడు. ఈ నిబిడీకృతమైన మిగులులో చేర్చగల అంశాలేమంటే పై తరగతి ప్రజల వినియోగం, ప్రకటనలకయ్యే ఖర్చు, యుద్ధ సామాగ్రి, సమాజంలో ఉన్న ఉత్పాదక శక్తిని సరిగా వాడుకోలేకపోవడం, వీటిని సంకలనం చేయగా వచ్చిన మిగులును కృతమైన మిగులు అని నిర్వచించవచ్చు.

చారిత్రకంగా పరిశీలిస్తే అభివృద్ధి చెందిన దేశాలలో 1945 తరువాత నిరుద్యోగిత తగ్గింది కాబట్టి ఉత్పాదక శక్తిని మొత్తం వినియోగించుకోవడమనే అంశాన్ని గమనించవచ్చు. నిబిడీకృతమైన మిగులులోని ఇతర అంశాలలో ఏవైనా పెరిగినప్పుడు మిగులు తగ్గే అవకాశం ఉందన్న విషయాన్ని బారన్ స్పష్టం చేయలేదని కుహనే వాదన.

బారన్, స్వీజ్‌ల విశ్లేషణకున్న ఇంకొక విమర్శ, వీరు పరిమితస్వామ్య విశ్లేషణను పరిగణనలోకి తీసుకోలేదనే విషయం. వారు పరిమితస్వామ్యాలకు లాభాల గరిష్ఠీకరణ అనే ధ్యేయం ఉందనే చెప్పారు. ఈవిధంగా వారు భావించని పక్షంలో వారి పెరిగే మిగులు ప్రతిపాదన వీగిపోతుంది. బాడర్ తదితరులు ఈ పతిపాదనను విమర్శించారు. బారన్ దృష్టిలో గుత్తాధిపత్యాలున్నంత మాత్రాన మిగులు విలువ పెరుగుతుందన్న గ్యారంటీ లేదు. ఈ పెరుగుతున్న మిగులు విలువను గుత్తాధిపత్యాలు ఏని రంగాల నుంచి రాబట్టవచ్చు. ఈ విమర్శకులే అమెరికన్ పెట్టుబడిదారీ వ్యవస్థను ఉదాహరణగా తీసుకుని పై విషయాన్ని తెలిపారు అమెరికన్ వ్యవస్థలో లాభాల రేటు తక్కువగా ఉన్నప్పటికీ, అమెరికన్ పెట్టుబడులను ఇతర దేశాలకు తరలించడమైంది. అంటే గుత్తాధిపత్య పెట్టుబడి పెరిగే మిగులుకు దోహదపడలేదు. లెబోర్‌విజ్ కూడా బారన్, స్వీజ్‌ల విశ్లేషణను విమర్శనాత్మక పరిశీలన చేసే మార్క్సియన్ దృష్ట్యా పరిమితిస్వామ్యానికి ఒక నిర్దిష్ట విశ్లేషణ చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డాడు.

కొన్ని విమర్శలకు స్వీజత స్పందించి, జవాబులు ఇవ్వడానికి ప్రయత్నించాడు. మొట్టమొదటగా స్వీజ్ అభిప్రాయంలో స్తబ్దతకున్న కారణాలను మనం అతి సంచయనంలో వెతుక్కోవలసి ఉంటుంది. అతి సంచయనానికి, వినియోగం పెరుగుదల ఉన్న సంబంధాన్ని ముందు పరిశీలించాల్సి ఉంటుంది. సంచయనమనేది మిగులు విలువనుంచే జరుగుతుందనే ప్రమేయం, ఆ మిగులు ఏవిధంగా, ఏ స్థాయిలో వినియోగమవుతున్నదనే విషయం మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ సమస్యలు గురించి పరిశీలిస్తేగాని వినియోగంతో అతి సంచయనానికి ఉన్న సంబంధం స్పష్టం కాదు. మిగులు విలువను నిర్ణయించే అంశాలు నాలుగు. అవి: 1. శ్రమశక్తికన్న విలువ లేదా వాస్తవ వేతనాలు 2. శ్రామిక ఉత్పాదన 3. పెట్టుబడిదారుల వినియోగానికి, సంచయానికి మధ్య మిగులు విలువ విభజన 4. చర, స్థిర పెట్టుబడుల మధ్య సంచయన విభజన. ఈ నాలుగు అంశాలు కాక మార్క్స్ మిగులు విలువను ఉపయోగించే ఇతర పద్ధతులను తెలిపాడు. మొదట ప్రభుత్వం తన పరిపాలనా యంత్రాంగాన్ని సమర్థవంతగా నడపడాని చేసే ఖర్చు. వాస్తవ వేతనాలు స్థిరంగా ఉండి, ఇంకా తక్కువ స్థాయికి రాలేని పరిస్థితిలో, ప్రభుత్వం పన్నుల ఆదాయాన్ని మిగులు విలువలోంచే రాబట్టుకోవాలి. రెండో అంశమేమంటే ఉత్పత్తిక్రమానికి దోహదపడని శ్రామికులకు ఇచ్చే ఆదాయాలు. ఉదాహరణకు మార్క్స్ కాలంలో ఇంటి పనికి వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉండేవి. వీరందరూ ఉత్పత్తి క్రమానికి దోహదపడని శ్రామికులే. మూడో అంశం వ్యయాలు. ఇవి వస్తువుల విలువను రాబట్టుకోవడంచేసే వ్యయాలు. స్వీజీ అభిప్రాయంలో మార్క్సియన్ సిద్ధాంత విశ్లేషణలో అమ్మకపు వ్యయాల గురించి పైవిధంగా సిద్ధాంతీకరణ చేయడమయింది.

పై విశ్లేషణ ఆధారంగా రెండు విషయాలు స్పష్టమవుతాయి. గుత్తాధిపత్యం ఉన్న పరిస్థితుల్లో కొత్త పోటీ స్వరూపాలు, పాత ధరల పోటీ రూపాలకు పత్యామ్నాయంగా అమ్మకం చేయగల ప్రతిభకు ఎక్కువ పాత్రను కల్పిస్తాయి. ఈ అమ్మకానికి చేసే ప్రయత్నాలు ఆర్థిక ప్రక్రియ మీద దాన్ని ప్రభావాన్ని చూపి, ఒక సరికొత్త గుత్తాధిపత్య పెట్టుబడిదారీ సంస్కృతిని సృష్టిస్తుంది. రెండో అంశమేమంటే మిగులు విలువనుపయోగించే విధానాలు, వ్యవస్థ మీద వాటి ప్రభావం, మిగులు విలువను పెట్టుబడి సంచయానికి కాకుండా, ఇతర పద్ధతులలో ఉపయోగించే తీరు రాజ్యం



BRAOU

చేయగల కార్యాలను తమ అవసరాల మేరకు మలచుకోడానికి బృహత్ కార్పోరేషన్లు శతవిధాల ప్రయత్నిస్తాయి. కొంత మేరకు ఈ పద్ధతులు గాల్‌బ్రైత్ వర్ణించిన విధంగా ఉంటాయి. కానీ ఇంకా ముఖ్యంగా వ్యవస్థకు అపరిమిత దౌర్జన్యం ద్వారా నియంత్రించే పద్ధతి ఒకటే తెలుసు కాబట్టి, ఆ పద్ధతిని ఆశ్రయించి, ఆ వ్యవస్థతో వైరుధ్యం గల ఇతర సామాజిక వ్యవస్థలను గాని (ఉదాహరణకు, పెట్టుబడిదారీ వ్యవస్థలు సామ్యవాద వ్యవస్థలతో వైరుధ్యాలు కలిగి ఉండడం) స్వేచ్ఛాపూరిత విప్లవాత్మక పోరాటాలను గాని అణచివేయడానికి సన్నద్ధం అవుతుంది.

## 17.5 ముగింపు

గుత్తాధిపత్య పెట్టుబడిదారీ వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థకన్నా ఒక పై మెట్టు దశ కావడమే కాక, ప్రపంచంలో కల ఇతర బడుగు దేశాలను తన అధీనంలో ఉంచుకోవాలనే ప్రయత్నాలు ఎల్లప్పుడూ జరుపుతూ ఉంటాయి. ఈ వ్యవస్థ చేసే మేలుకన్నా, ఇది స్వదేశంలో కాని, ఇతర దేశాల్లో కాని చేస్తున్న, చేయగల్గే హాని ఎక్కువుంది. కాబట్టి, దీని విశ్లేషణ ఎంతైనా అవసరం.

## 17.6 నమూనా పరీక్ష ప్రశ్నలు

**I. ఈ క్రింది వానికి జవాబులు వ్రాయుము**

1. గుత్తాధిపత్య పెట్టుబడి స్వరూపాన్ని, లక్షణాలను వివరింపుము?
2. గుత్తాధిపత్యాలు ఎన్ని విధాలుగా ఏర్పడవచ్చు? సోదాహరణంగా వివరింపుము.
3. గుత్తాధిపత్య పెట్టుబడికి గల అసాంప్రదాయక బూర్జువా సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము
4. సాంప్రదాయ మార్క్సిస్టుల గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాన్ని విశదీకరింపుము.
5. నవ్య మార్క్సిస్టుల గుత్తాధిపత్య పెట్టుబడి సిద్ధాంతాన్ని పరిశీలన చేసి, దానికి గల విమర్శలను పేర్కొనుము.

BRAOU

## 17.7

| | | |
|---|---|---|
| Monopoly capital | : | గుత్తాధిపత్య పెట్టుబడి |
| Capital Formation | : | పెట్టుబడి సంచయనం |
| Manufacturing process | : | తయారీ విధానం |
| Centralization | : | కేంద్రీకరణ |
| Giant corporation | : | బృహత్ కార్పొరేషన్ |
| Optimisation | : | గరిష్ఠీకరణ |
| Finance capital | : | విత్త పెట్టుబడి |
| Pool | : | కూటమి |
| Merger | : | విలీనం |
| Fixed capital | : | స్థిర పెట్టుబడి |
| Working capital | : | చర పెట్టుబడి |

| | | |
|---|---|---|
| Heterodox Bourgoisie | : | అసాంప్రదాయికమైన బూర్జువా |
| Techno-Structure | : | సాంకేతిక విజ్ఞానపు వ్యవస్థ |
| State | : | రాజ్యం |
| Innovation | : | నవకల్పన |
| Devaluation | : | మూల్యహీనకరణం |
| Surplus Value | : | మిగులు విలువ |
| Economic surplus | : | ఆర్థిక మిగులు |
| Effective surplus | : | సార్థక మిగులు |
| Potential surplus | : | నిబిడీకృతమైన మిగులు |

## 17.8 ఉపయుక్త గ్రంథాలు


1. Karl Marx : Capital Vol II, Progress, Moscow, 1971
2. Paul, A Baran and Paul, M. Sweezy : Monopoly capital, penguin, 1968
3. Paul. M.Sweezy : Modern capitalism and other essays, Monthly review press, New york, 1972
4. Paul. A. Baran : The Political Economy of Growth, Penguin, 1973.
5. J.K. Galbraith : The New Industrial state, signet books, Newyork, 1967.
6. Oskar Lange : Political Economy, Vol I, Peragamon press, Oxford, 1963.
7. Oskar Lange and Taylor : An Introduction to socialism, Tata Mc Graw Hill, New Delhi, 1973
8. Mandel. E : Marxist Economic theory, Vol II, Monthly Review press New york, 1970.
9. Leszek Kolakowsli : Main currents of Marxism, Vol II, Oxford University press, Oxford, 1978
10. Karl Kuhne : Economics and Marxism, Vol I, Macmillan, London, 1979.
11. Dan Nabudere : The political Economy of imperialism, zed press ltd., London, 1977.
12. Jane Wheelock : Competition in the Marxist tradition, capital and class, Number 21, Winter 1983.


BRAOU

రచయిత : ఆచార్య సి. శివరామకృష్ణారావు

# భాగం - 18 : సామ్రాజ్యవాద సిద్ధాంతాలు

**18.0** లక్ష్యాలు

**18.1** పరిచయం

**18.2** సామ్రాజ్యవాదం - లెనిన్ విశ్లేషణ

**18.3** సామ్రాజ్యవాదం - రోజ లక్సెంబర్గ్ విశ్లేషణ

**18.3.1** సైనికవాదం, బయట మార్కెట్లు

**18.4** సామ్రాజ్యవాదం - బుకారిన్ విశ్లేషణ

**18.5** సారాంశం

**18.6** నమూనా పరీక్షా ప్రశ్నలు

**18.7** ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 18.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని మీరు చదివిన ఈ క్రింది అంశాలు అర్థం చేసుకొంటారు.

- సామ్రాజ్యవాద అర్థ వివరణ.
- పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, సామ్రాజ్యవాద సిద్ధాంతానికి ఉన్న సంబంధం.
- సామ్రాజ్యవాద సిద్ధాంతాలపై ప్రముఖ రాజకీయార్థిక శాస్త్రవేత్తలైన లెనిన్, రోజా లక్సెంబర్గ్, బుకారిన్‌ల విశ్లేషణాలను తెలుసుకోవడం.

## 18.1 పరిచయం

వలసవాదం - అంటే తమ సొంత ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాలను, భూభాగాలను రాజ్యాలను ఆక్రమించడమనేది ఇది. సామ్రాజ్యవాదానికంటే **(IMPERIALISM)** పురాతనమైంది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ తొలి దశలో వలస విధానానికి సంబంధం ఉండేది. ఈ దశలో వలస ఏర్పాటు చేసుకున్న దేశం చౌకగా ముడిసరుకులు, ఆహార ధాన్యాలు, బానిస శ్రామికులను సంపాదించడానికి వలస దేశాన్ని ఉపయోగించుకోగా, బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ విధానానికి సామ్రాజ్యవాదానికి సంబంధం ఉంది. అదే గుత్త పెట్టుబడిదారీ విధానం. ఇరవయ్యో శతాబ్దం

ఆరంభంలోనే ప్రపంచం రెండు వ్యతిరేక శిబిరాలుగా - సామ్రాజ్యవాద దేశాలు, వలస దేశాలు విభజితమైనవి. ఐరోపా ఖండంలోని చాలా భాగం, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జపాన్ దేశాలు సామ్రాజ్యవాద దేశాలు అవతరించాయి. లాటిన్ అమెరికాలో చాలా భాగం, ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ దీవులు వలస దేశాలుగా మిగిలాయి. పందొమ్మిదో శతాబ్దం చరిత్ర అంతా అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి సంబంధించిన చరిత్ర. ఈ విస్తరణ కార్యక్రమంలో పారిశ్రామిక పెట్టుబడిదారులకు అవసరమైన ముడిపదార్థాలు, శ్రామికులను సంపాదించడానికి, ఉత్పత్తి అయిన వస్తువులకు మార్కెట్లు సంపాదించడం, పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థల నుంచి పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలకు ఎగుమతి చేయడం కోసం కొత్త కొత్త భూభాగాలను ఆక్రమించుకోవడం జరిగింది. ఐరోపా దేశాలు అనుసరిస్తున్న వలస విధానం కొనసాగింపే ఈ విధానం. ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒక నూతన దశకు చేరుకుంది. ఇక్కడే మనం సామ్రాజ్యవాద ఫలితంగా వలస రాజ్యాలలో అభివృద్ధి ఎలా ఏర్పడిందో పరిశీలించడం జరుగుతుంది. ఈ భాగంలో ప్రధానంగా సామ్రాజ్యవాద చారిత్రక స్వభావాలను విశ్లేషించడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ వృద్ధికి దీని ప్రాముఖ్యమేమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించడం జరుగుతుంది.

## 18.2 సామ్రాజ్యవాదం – లెనిన్ విశ్లేషణ

ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి విషయంలో సామ్రాజ్యవాద విధానానికున్న ప్రాముఖ్యాన్ని వివరిస్తూ వెలువడిన పలు సిద్ధాంతాలలో వ్లాదిమిర్ లెనిన్ విశ్లేషణ ప్రముఖమైనది.

ప్రసిద్ధమైన తన రచనలో **"Imperialism: The Highest stage of Capitalism"**లో సామ్రాజ్యవాద లక్షణాలను ఈవిధంగా తెలిపాడు.

(1) ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహించే గుత్తాధిపత్యాన్ని సృష్టించే విధంగా ఉత్పత్తి, మూలధనాలు అత్యధికంగా కేంద్రీకృతం కావడం.

(2) బ్యాంకింగ్ మూలధనం, పారిశ్రామిక మూలధనంతో కలిసి ఫైనాన్స్ క్యాపిటల్‌ను, విత్త పరిమితస్వామ్యాన్ని **(Financial Oligrachy)** సృష్టించడం.

(3) సరుకుల ఎగుమతులకు బదులు మూలధనం ఎగుమతులకే అధిక ప్రాధాన్యం లభించడం.

(4) అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడిదారుల కూటాలు ఏర్పడటం. ఈ కూటాలు ప్రపంచాన్ని వివిధ వర్గాలుగా విభజించాయి.

(5) పెట్టుబడిదారీ శక్తుల మధ్య ప్రపంచ భాగాల విభజన పూర్తి అవుతుంది.

పై అంశాలను వివరంగా పరిశీలిద్దాం. పెట్టుబడిదారీ విధానం గుత్తాధిపత్య దశకు చేరుకున్నప్పుడు- అంటే ఉత్పత్తి అంతా కొన్ని సంస్థలలోనే కేంద్రీకృతమైనప్పుడు, స్వేచ్ఛా మార్కెట్‌లోని పోటీ మృగ్యమైనప్పుడు, ప్రాబల్యమున్న కొన్ని సంస్థలే ధరలు, మార్కెట్ వాటాను నిర్ణయిస్తున్నప్పుడు, ప్రాబల్యమున్న ఉత్పత్తి సంస్థలకు అపరిమితమైన అధికారాలుంటాయి. ఈవిధమైన కేంద్రీకరణ- అంటే ఉత్పత్తి సంస్థల పరిమాణం, తరహానుబట్టి ఉత్పత్తి పెరగడం, కొన్ని సంస్థలే మొత్తం పరిశ్రమను నియంత్రించగలగడం అనేవి రెండూ అటు పారిశ్రామిక రంగంలోను, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలలోను వికాసాలను ఏర్పరుస్తాయి. మొదటి పరిణామం ఉత్పత్తిలోను, పారిశ్రామిక మూలధనంలోను గుత్తాధిపత్యాన్ని కల్పిస్తుంది. రెండోది బ్యాంకింగ్ రంగం, బ్యాంకింగ్ మూలధన రంగాలలో గుత్తాధిపత్యానికి దారితీస్తుంది. ఈ రెండూ ఒకే వ్యక్తి చేతిలోగాని, వ్యక్తుల సమూహం చేతుల్లోగానీ ఉంటే అప్పుడు అవి పారిశ్రామిక, బ్యాంకింగ్ గుత్తాధిపత్య అధికారాన్ని అతని చేతిలో కేంద్రీకృతమై ఉంటాయి. అంటే పారిశ్రామిక, బ్యాంకింగ్ మూలధనాల సమ్మేళనం ఫైనాన్స్ క్యాపిటల్ సృష్టికి మూలమవుతుంది.

BRAOU

పైన వివరించినటువంటి ఉత్పత్తి, బ్యాంకింగ్ కార్యకలాపాల అత్యధిక కేంద్రీకరణ పెట్టుబడిదారీ విధానాభివృద్ధిలో ఒక దశగా గుర్తించబడుతుంది. ఈ దశలో తయారైన వస్తువులకు తగినట్లుగా దేశీయ మార్కెట్‌లను పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ విస్తృతపరచలేని స్థితిలో ఉంటుంది. సంపద, ఆస్తులు, ఆదాయాల కేంద్రీకరణ మరింత పెరుగుతూ ఉండటం, గుత్తాధిపత్య విధానం ఫలితంగా కలిగే ధరల పెరుగుదలలు దేశంలో తయారైన వస్తువుల మార్కెట్‌లను తమ మధ్య పంచుకోవడానికి దోహదం చేస్తాయి. దీనితోపాటు దేశంలో జరిగే పెట్టుబడులు క్రమంగా క్షీణించడం మొదలవుతుంది. దీనికి కారణం ఉత్పత్తి పెరిగిన రేటులో తయారైన వస్తువులకు డిమాండ్ పెరగకపోవడమే. వస్తూత్పత్తి, వస్తువులకున్న డిమాండ్‌ల మధ్య ఏర్పడే ఈ అంతరమే మార్కెట్‌ల అన్వేషణకు దారితీస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి విషయంలో గుత్తాధిపత్య దశలో అన్ని ఉత్పత్తి సంస్థలు కాకున్నా కొన్ని అయినా మార్కెట్‌ల విస్తరణకు, పెట్టుబడి అవకాశాలను పెంచడానికి ప్రభుత్వ మద్దతు సంపాదించగల స్థితిలో ఉంటాయి. ఈవిధంగా గుత్త పెట్టుబడికి సంపద, ఆదాయాల కేంద్రీకరణకు, పెట్టుబడిదారీ వ్యవస్థల బయట విస్తరణకు సంబంధం ఏర్పడుతుంది. ఆయా దేశాలలోని ప్రభుత్వాల మద్దతుతో ఈ అభివృద్ధి చెందిన పారిశ్రామిక ఆర్థికవ్యవస్థలు బయట దేశాలలో మార్కెట్‌లను అన్వేషించడం, పెట్టుబడికి అవకాశాలను వెతకడం ప్రారంభిస్తాయి. మరోవిధంగా చెప్పాలంటే ఉత్పత్తి అయిన వస్తువుల ఎగుమతికి, మూలధన ఎగుమతికి అనువైన మార్కెట్‌ల కోసం అన్వేషణ ప్రారంభమవుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ వ్యాప్తం కావడానికి, సామ్రాజ్యవాద విస్తరణకు ఇది తొలిమెట్టు అవుతుంది. ప్రస్తుతమున్న అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు ప్రపంచ భూభాగాన్ని తమ మధ్య పంచుకొని ఆయా ప్రాంతాలలో తమ ప్రాబల్యాన్ని స్థిరపరచుకొన్న తరువాత ఈ దేశాలు తమ ఉత్పత్తులను మూలధనాన్ని ఎగుమతి చేయడానికి కావలసిన మార్కెట్ల వేట ప్రారంభమవుతుంది. ఈవేట ప్రారంభం కావడంతో పోటీపడుతున్న పెట్టుబడిదారీ దేశాల మధ్య సంఘర్షణ మొదలవుతుంది. తగాదాపడుతున్న ప్రతి దేశం ఇతర పోటీదారుల నుంచి భూభాగాలను కైవసం చేసుకోడానికి ప్రయత్నిస్తుంది. దీనినే లెనిన్ అంతర్ సామ్రాజ్యవాద పోటీ (Inter-imperialist rivalry) అన్నాడు. ఈవిధమైన కుమ్ములాటలో పెట్టుబడిదారీ దేశాల మధ్య ప్రపంచం మరోమారు విభజనకు దారితీస్తుంది. ఈరకమైన సంఘర్షణే మొదటి ప్రపంచ సంగ్రామానికి హేతువని లెనిన్ వివరించాడు. అంతర్ సామ్రాజ్యవాదుల సంఘర్షణ బాగా పరిపక్వమైన లేదా క్షీణిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థల లక్షణమని, ఈ కారణం వల్లనే ఈ వ్యవస్థలో సంఘర్షణ అనివార్యమని లెనిన్ గుర్తించాడు.

పెట్టుబడిదారీ విధానాన్ని, ఆ విధానం యొక్క నిర్మాణగతమైన విషయాలను పరిశీలించి, ఆ వ్యవస్థ క్రమ పరిణామ చరిత్రలో ఒక్కొక్క నిర్దిష్ట దశలో పొడసూపిన ధోరణులను లెనిన్ పరిశీలించాడు. తన పరిశీలనను విశ్లేషణ, చారిత్రక నమూనాల ఆధారంగా చేశాడు. ఇదే అతని సిద్ధాంత సారాంశమని చెప్పవచ్చు. ఉదాహరణకు, యూరోప్ ఖండం మొత్తం ఈ మార్గంలోనే పయనిస్తూ పరిపక్వ దశకు చేరని పెట్టుబడిదారీ దేశాలను, పెట్టుబడిదారీ పూర్వ దశకు చేరని దేశాలను ఆక్రమిస్తే కానీ అభివృద్ధి సాధ్యం కాని స్థితికి చేరుకున్నాయి. అట్లాగే అమెరికా, జపాన్ దేశాలు కూడా వలసల కోసం అన్వేషించే పెట్టుబడిదారీ విధానంతో పరిపక్వ దశకు చేరుకున్నాయి. సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడి పెట్టడానికి జరిపే అన్వేషణ (మూలధన ఎగుమతి) అని లెనిన్ భావించాడు. లెనిన్ వాదం దృష్ట్యా చూస్తే మార్కెట్‌ల కోసం వేట ఒక దేశం ఇతర దేశాల ఆక్రమణకు దారి తీస్తుందనే చెప్పాల్సి వుంటుంది.

లెనిన్ ఉద్దేశంలో కొత్త మార్కెట్ కోసం ఆక్రమించుకున్న వలస దేశం పెట్టుబడిదారీ పూర్వవ్యవస్థ అయి ఉండనవసరం లేదు. ఈ సందర్భంలోనే పెట్టుబడిదారీ దేశాలు వలసలుగా ఆక్రమించుకున్న దేశాలు పెట్టుబడిదారీ పూర్వదశలో ఉన్న దేశాలేనని రోసా లక్సంబర్గ్‌ను విమర్శించాడు. ఒకసారి అన్ని పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలను ఆక్రమించి పెట్టుబడిదారీ వ్యవస్థలలో విలీనం చేసుకున్నప్పుడు పూర్వదశలో ఉన్న దేశాలవే ఉండవు. సామ్రాజ్యవాదమనేది పూర్తిగా అంతరిస్తుంది. ఎందుకంటే పెట్టుబడిదారీ పూర్వ దశలోని ఆర్థిక వ్యవస్థలనేవే ఉండవు కాబట్టి. కానీ ఇది చారిత్రకంగా వాస్తవం కాదు. కారణం, ప్రపంచ దేశాలను వాటి మధ్య విభజించుకున్నా పెట్టుబడిదారీ దేశాల మధ్య సంఘర్షణలు కొనసాగుతూనే వచ్చాయనేది చారిత్రక సత్యం. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరిగిన సంగ్రామానికి రెండో ప్రపంచ యుద్ధాన్ని ఒక

ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ సంఘర్షణ ఒక విషయం స్పష్టం చేస్తుంది. ప్రపంచ దేశాలను పునర్విభజించడమనేది పెట్టుబడిదారీ విధానం ప్రకృతి వ్యాప్తంగా నశిస్తేగానీ సమసిపోదు.

అంతర్ సామ్రాజ్యవాద వైరుధ్యం అనే భావన లెనిన్ ప్రతిపాదించిన మరో ముఖ్యమైన భావన. బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు, ఇతర పెట్టుబడిదారీ దేశాలకన్నా అధిక శక్తివంతమైన దేశాలుగా రూపొందాలనుకొంటాయి. కాబట్టి వాటి మధ్య వైరుధ్యం నిరంతరాయంగా కొనసాగుతూ ఉంటుందని లెనిన్ భావించాడు. ఈ సందర్భంలో లెనిన్ కొన్ని చారిత్రక విషయాలను గుర్తు చేశాడు. 19వ శతాబ్దంలో బ్రిటన్ గొప్ప సామ్రాజ్యవాద దేశంగా ఉండేది. కాని దాని అమెరికా అధిగమించింది. దాన్ని జర్మనీ జపాన్ దేశాలు సవాలు చేయడం ప్రారంభించాయి.

ఈ నేపథ్యంలోనే సామ్రాజ్యవాద దేశాలన్నీ కలిసి మొత్తం ప్రపంచాన్ని దోచుకోడానికి సంఘటితంగా ప్రయత్నిస్తాయని చెప్పిన కారల్ కటస్కీ వాదనను లెనిన్ తోసిపుచ్చి అంతర్ సామ్రాజ్య దేశాల వైరుధ్యం కొనసాగుతూనే ఉంటుందని ఉద్ఘాటించాడు. కార్ల్ కటస్కీ, దీనాన్నే అతీత సామ్రాజ్యవాదమని (Super or ultra - Imperiaiesm) అన్నాడు. ఇదే నిజమైతే సామ్రాజ్యవాద దేశాల సంఘర్షణ అంతమై ఉండాలి. కానీ ఇది వాస్తవ విరుద్ధమైందని లెనిన్ పేర్కొన్నారు. లెనిన్ మరో అంశం విషయంలో కూడా కటస్కీతో విభేదించాడు. పెట్టుబడిదారీ దేశాల విధానమే సామ్రాజ్యవాదం అనే వాదనతో లెనిన్ విభేదించాడు. లెనిన్ సామ్రాజ్యవాదాన్ని ఒక విధానంగా మాత్రమే గుర్తించలేదు. లెనిన్ అభిప్రాయంలో పెట్టుబడిదారీ దేశాలు తీరికగా కూర్చొని తీసుకొన్న నిర్ణయం కాదు. ఆ వ్యవస్థలు మిగలకుండా, రాలిపోయే స్థితికి చేరుకొన్నాయి. వాటంతట అవి మన లేని స్థితికి చేరుకొన్నాయి. కాబట్టి వలస దేశాలను ఆక్రమించి ఆట ప్రాపుతోనే నిలదొక్కుకోవాలని చేసిన ప్రయత్నమే సామ్రాజ్యవాద విస్తరణ. అందువల్లనే సామ్రాజ్యవాదమనేది పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం మాత్రమే అని అనడం సరికాదని లెనిన్ అభిప్రాయం. పెట్టుబడిదారీ వ్యవస్థలకు సామ్రాజ్యవాదాన్ని అనుసరించడం మినహా మరో మార్గం లేదు. ఏ అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశం కూడా వలస దేశాలు లేకుండ వాటిని దోపిడీ చెయ్యకుండా అభివృద్ధి చెందలేదు. ఇదే లెనిన్ నిశ్చితాభిప్రాయం.

## 18.3. సామ్రాజ్యవాదం :- రోజ లక్సంబర్గ్ విశ్లేషణ

మార్క్స్ ప్రతిపాదించిన విస్తృత పునరుత్పత్తి (Expanded Reproduciton) పథకం దృష్ట్యనే పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడ తీరును రోసా లక్సంబర్గ్ అనే పోలీష్ ఆర్థికవేత్త, పరిశీలించి, పెట్టుబడిదారీ వ్యవస్థలో వృద్ధి కున్న పరిమితులను వివరించింది. వస్తూత్పత్తిని నిరంతరాయంగా కొనసాగించే శక్తి పెట్టుబడిదారీ వ్యవస్థకుంటుందనే విషయంలో మార్క్స్ వేసిన అంచనాలు అధికంగా ఉన్నాయని, పెట్టుబడి పెరగడానికి దేశీయ మార్కెట్ పరిమితులను పేర్కొనలేకపోయాడన్ని లక్సంబర్గ్ పేర్కొంది. శ్రామికులకు వారు ఉత్పత్తిచేసే దానిలో బహుకొద్ది భాగాన్ని మాత్రమే వారికి చెల్లిస్తూ ఉంటే, పెట్టుబడిదారులు వాళ్ళు వినియోగించకుండా ఆదాయాన్నంతటినీ పెట్టుబడి పెడుతూ ఉంటే సివృత ఆర్థిక వ్యవస్థలో (Closed economy) శ్రామికుల అవసరాలకు మించి డిమాండ్‌ను ఎలా పెంచగలం? అని లక్సంబర్గ్ ప్రశ్నించింది. ఈ పరిస్థితుల్లో ఆదిమ (సమాజ వ్యవస్థలు), పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలపై దాడిచేయడం మినహా గత్యంతరం ఉండదని లక్సంబర్గ్ విశ్వసించింది.

లక్సంబర్గ్ దృష్టిలో పెట్టుబడిదారీ వ్యవస్థలు కాని వాటి సహాయం లేనిదే మూలధన సంచయనం జరగదు. అంతేకాక పెట్టుబడిదారీ వ్యవస్థలు కానివి తమ సరళ బ్రతకడం అవి సహించలేవు. పెట్టుబడిదారీ వ్యవస్థలుకాని క్రమంగా విచ్ఛిన్నమైతేనే మూలధన సంచయనం సాధ్యమవుతుంది అని ఆమె విశ్వసించింది. ఒక రంగం మరో రంగం వృద్ధికి తోడ్పడుతూ ఉండే విస్తృత పునరుత్పత్తి వ్యవస్థలో మూలధన సంచయన ప్రక్రియ సాగుతూ ఉంటుందని మార్క్స్ భావించాడని లక్సంబర్గ్ గుర్తించింది. కానీ ఈరకమైన పరిస్థితులున్నంత మాత్రాన పెట్టుబడిదారీ వ్యవస్థ విస్తరణ నిరంతరాయంగా కొనసాగలేదని లక్సంబర్గ్ విశ్వసించింది. ఆమె దృష్టిలో పెట్టుబడిదారీ పూర్వదేశాలలోని మార్కెట్లు

అందుబాటులో లేకపోతే పెట్టుబడిదారీ వ్యవస్థలు వృద్ధిచెందలేవు. ప్రపంచం యావత్తూ పెట్టుబడిదారీ, సహజ (పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థల) వ్యవస్థలుగా విభజితమై ఉంటుందని ఆమె అభిప్రాయం. పెట్టుబడిదారీ వ్యవస్థల అభివృద్ధి సహజ వ్యవస్థలు అందుబాటులో ఉండటంపై ఆధారపడి ఉంటుంది. అందువల్లనే సామ్రాజ్యవాదమనేది సహజ వ్యవస్థలను ఆక్రమించుకోవడమనే ప్రక్రియగా భావించింది. సామ్రాజ్యవాద విశ్లేషణకు బయటి మార్కెట్‌లు కేంద్రబిందువులు.

## 18.3.1. సామ్రాజ్యవాదం, సైనికవాదం, బయటి మార్కెట్‌లు

లక్సంబర్గ్ సామ్రాజ్యవాదాన్ని విశ్లేషిస్తూ బయటి మార్కెట్‌ల అన్వేషణకు, సైనిక వాదానికి సంబంధం ఉందని, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ భౌగోళిక ప్రాంతంలోనే అట్లాంటి బయటి మార్కెట్‌లు ఉండటానికి అవకాశముందని వివరించింది. అంతేకాక బయటి మార్కెట్‌లు ఉండటానికి అవకాశమున్నదో వివరించింది. అంతేకాక రక్షణపై చేసే వ్యయాన్ని లోటు ద్రవ్య విధానం ద్వారా భరించడమనేది బయటి మార్కెట్‌లతో విస్తరించడంతో సమానమని కూడా భావించింది. దీనికి కారణం ఈరకమైన వ్యయం వల్ల తయారైన వస్తువులకు ఏర్పడే డిమాండ్ అధిక పెట్టుబడి వృద్ధి రేటుకు దోహదపడుతుంది. ఇట్లాంటి డిమాండ్‌లేని పక్షంలోను, కేవలం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలు ఏర్పడే ఆదాయాల వల్ల పెట్టుబడి వృద్ధిరేటు పైన వివరించిన సందర్భంలో ఉన్నంతగా ఉండదు. మరోవిధంగా చెప్పాలంటే రక్షణ కోసం ప్రభుత్వం చేసే వ్యయం ప్రయివేట్ పరిశ్రమలు ఉత్పత్తి చేసిన వస్తువులకు డిమాండ్ ఏర్పడటం ద్వారా ప్రయివేటు పెట్టుబడులకు ప్రేరణ కలిగిస్తుంది.

ఈ సందర్భంలో లక్సంబర్గ్ అభిప్రాయాన్ని ఉటంకించవచ్చు. మూలధన సంచయనం చరిత్రలోని ప్రతి దశలోను సైనికవాదం ఒక నిర్దిష్ట పాత్ర నిర్వహిస్తూ వచ్చింది. ఐరోపా పెట్టుబడిదారీ విధానపు తొలిదశలో ఈ సైనిక వాదం కీలకపాత్ర నిర్వహించింది. అట్లాగే నూతన ప్రపంచాన్ని జయించడంలో మామూలుగా అనుకొంటున్న ప్రిమిటివ్ అక్యూమిలేషన్ దశలోను, సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తిచేస్తున్న దేశాలను జయించడంలోను నిర్దిష్టమైన పాత్రనే నిర్వహించింది. తరువాత వలస దేశాలను తమకు అధీనమైనవిగా ఉంచడానికి, ఆదిమ సమాజాలలోని సామాజిక వ్యవస్థలను నాశనం చేయడానికి దీన్ని ఒక సాధనంగా ఉపయోగించడం జరిగింది. సామ్రాజ్యవాద దేశాలు ఆక్రమించుకొన్న వలస దేశాలలో తాము ఉత్పత్తిచేసిన వస్తువులు అమ్ముకోడానికి మార్కెట్ వసతిచేసే సాధారణ కూలీలుగా వలస దేశ ప్రజలను వాడుకోడానికి ఈవిధమైన సైనిక వాదం ఒక సాధనంగా పనికివచ్చింది. ఈ సైనిక వాదం ఐరోపా ఏతర దేశాలలో, ఐరోపా ప్రాబల్య విస్తరణకు కారణమైంది. అంతేకాక ఐరోపా మూలధనాన్ని అంతర్జాతీయ ఋణదాతగా ఏర్పరచగలిగింది. చివరిగా, పెట్టుబడిదారీ వ్యవస్థలుకాని దేశాలలో ప్రాబల్యం సంపాదించడానికి వివిధ పెట్టుబడిదారీ దేశాల మధ్య జరిగిన పోటీలో ఈ సైనిక వాదాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించడం జరిగింది. వీటన్నింటికితోడు సైనిక వాదానికి మరో ప్రయోజనం కూడా ఉంది. మిగులు విలువలను సాధించడానికి ఇది అత్యుత్తమ సాధనం. పెట్టుబడిదారీ దేశాలు కానటువంటి వాటి నుంచి ఉత్పత్తి, సాధనాలను, శ్రమను సంపాదించడానికి పెట్టుబడిదారీ దేశాలు ఈ విధానాన్ని అనుసరిస్తాయి. అంతేకాక పెట్టుబడిదారీ దేశాలలోని పెట్టుబడిదారీ వర్గానికి చెందని వారి కొనుగోలు శక్తిని మళ్ళించడానికి కూడా ఇది ఒక సాధనంగా ఉపకరిస్తుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థకు దోపిడీ చేసే స్వభావం ఉంటుందనడం, పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలనడం అనేవి లక్సంబర్గ్ విశ్లేషణలోని ప్రధాన లోపాలు. ఒక పెట్టుబడిదారీ దేశం విషయంలో వాస్తవమైన అంశాలే అన్ని పెట్టుబడిదారీ దేశాల విషయంలో కూడా వాస్తవమే అవుతాయని లక్సంబర్గ్ నమ్మింది.

తర్కయుక్తంగా ఆలోచిస్తే ఇది యదార్థం కాదు. అంటే ప్రతి ఒక పెట్టుబడిదారు చేపట్టే మార్కెట్ విస్తరణ మరో పెట్టుబడిదారు మార్కెట్‌ను దెబ్బతీయడమేనని, లేదా బయటి దేశాలలో మార్కెట్‌లను సృష్టించడమేనని భావించాల్సి

BRAOU

[illegible] డిమాండ్ పొందుతూ, [illegible] [illegible]యి.

[illegible] సిద్ధాంతానికి ప్రాతిపదిక [illegible] ప్రతిపాదన మాదిరిగా [illegible] తగ్గించడం ద్వారా ఉత్పత్తి [illegible] చేస్తే వేతనాలు [illegible] ధోరణిలోనే [illegible] వాస్తవానికి పెట్టు[illegible] [illegible]దారుని డిమాం[illegible] డిమాండ్ [illegible].

[illegible] ప్రాముఖ్యాన్ని తక్కువ [illegible] [illegible] విమర్శించేది. బుకారిన్ [illegible] [illegible].

## [illegible] – బుకారిన్ విశ్లేషణ

లెనిన్ మాదిరిగానే బుకారిన్ కూడా [illegible] సంచయన [illegible] సామ్రాజ్యవాదం అవతరించిందని భావించాడు. [illegible] ఆయా దేశాల ప్రభుత్వాలు [illegible] ద్వారా పరిష్కరించ[illegible] పెట్టుబడిదారీ పూర్వ [illegible] ఉండనవసరంలేదు. [illegible] అయి ఉండవచ్చు. [illegible] బుకారిన్ దృష్టిలో సామ్రాజ్యవాదమనేది దేశాల మధ్య [illegible] అంతర్ సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యంగా వర్ణించడం జరిగింది.

[illegible] పెట్టుబడిదారీ వ్యవస్థ [illegible] (Determinant of Profits)

[illegible] రెండు వర్గాలున్నాయనుకొంటే [illegible] వారి ఆదాయ[illegible] పెట్టుబడిదారులు తమ ఆదాయంలో కొంత భాగం (Cp) వినియోగించి కొంత భాగాన్ని పొదుపు [illegible] వారి లాభం (Cp) [illegible] మొత్తం జాతీయాదాయాన్ని (Y) [illegible] మొత్తం వినియోగాన్ని (C) తెలుపుతుంది కాబట్టి [illegible] పెడితే సమీకరణా[illegible] [illegible]

Y=C+I (1)

Y=W+P అయినప్పుడు (2)

W+P=Cw+Cp+I అవుతుంది (3)

W=Cw అయినందువల్ల P=Cp+I అవుతుంది (4)

# భాగం-19: పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి - షుంపిటర్, మాక్సీవెబర్

విషయ క్రమం

19.0. లక్ష్యాలు

19.1. పరిచయం

19.2. ఆర్థికాభివృద్ధి సిద్ధాంతం - షుంపిటర్

19.3. నవకల్పనలు - షుంపిటర్ విశ్లేషణ

19.3.1. పెట్టుబడిదారుడు

19.3.2. లాభాలు

19.4. పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి దశలు

19.4.1. పోటీ పెట్టుబడిదారీ విధానం

19.4.2. ట్రస్టీ పెట్టుబడిదారీ విధానం

19.4.3. పరపతి, పొదుపు

19.5. షుంపిటర్ పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి సిద్ధాంతం

19.5.1. వ్యాపార చక్రాల సిద్ధాంతం

19.5.2. షుపిటర్‌పై ఇతర ఆర్థిక శాస్త్రవేత్త ప్రభావం

19.6. సారాంశం

19.7. పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి - మాక్స్‌వెబర్ వివరణ

19.8. పెట్టుబడిదారీ విధానం, దానిలో వివిధ వర్గాలు

19.9. పెట్టుబడిదారీ విధానం - ఉద్యోగస్వామ్యం

19.10. సారాంశం

19.11. నమూనా పరీక్ష ప్రశ్నలు

19.12. ఉపయుక్త గ్రంథాలు

BRAOU

## 19.0. లక్ష్యాలు

ఈ భాగాన్ని మీరు చదివితే ఈ క్రింది విషయాలు అర్థమౌతాయి.

- షుంపీటర్ ఆర్థికాభివృద్ధి సిద్ధాంతం పరిశీలనను.
- పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి నవకల్పనల పాత్రను, ఉదారవాదుడు ఏవిధంగా దోహదపడుతో అంశంపై షుంపీటర్ విశ్లేషణ.
- పెట్టుబడిదారీ విధానంలో వివిధ అభివృద్ధి దశలపై పరిశీలన.
- పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిలో వ్యాపార చక్రాల సిద్ధాంతం.
- పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి సామాజిక, రాజకీయ అంశాలతోపాటు మత, నైతికపరమైన అంశాలపై వెబర్ సిద్ధాంతం.

## 19.1. పరిచయం

షుంపీటర్ తన దృష్టిని ఆర్థిక సిద్ధాంతాల వైపు మళ్ళించాడు. కాని వీటిని క్రమ పద్ధతిలో సంపూర్ణంగా సులభంగా వివరణ చేయలేకపోయాడు. కాని పెట్టుబడిదారీ విధానం కాలక్రమేణా అభివృద్ధి చెందుతూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నది. షుంపీటర్ ఆర్థికాభివృద్ధి సిద్ధాంత రచనలో ద్రవ్యాన్ని చేకూర్చడంతో పరపతి, పొదుపులకు ప్రోత్సాహక పాత్రను అందించడం జరిగింది. ఉద్యమదారులు పోటీ పరిస్థితిలో పెట్టుబడులు, నవకల్పనలు అనుకరణ, నూతన వస్తు ఉత్పత్తుల వల్ల ఆధునిక పారిశ్రామిక జీవనం ఏర్పడునది షుంపీటర్ తన సిద్ధాంతాలలో వివరిస్తారు.

అదేవిధంగా పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిని గూర్చి మాక్స్‌వెబర్ సిద్ధాంతంలో వివరించారు. ఇతను ఈ సిద్ధాంతాన్ని అర్థశాస్త్ర పరిధి నుంచి కాక సామాజిక శాస్త్ర కోణం నుంచి పరిశీలించారు. నాగరికత అభివృద్ధి, మతం, ఆర్థిక జీవనము వంటివి సామాజిక పరిస్థితులను ఎలా ప్రభావితం చేస్తాయనేది, మరియు మత విశ్వాసాలకి, ఆచరణలోనున్న నైతిక భావానంకు ఎలా పెట్టుబడిదారీ విధానాన్ని స్ఫూర్తిని ఇస్తుందనే పరిశీలించడమైనది.

## 19.2 ఆర్థికాభివృద్ధి సిద్ధాంతం – షుంపీటర్ విశ్లేషణ

పెట్టుబడిదారీ విధానంలో ఆర్థికాభివృద్ధిని వివరించుటకై ఇతను శ్రద్ధ వహించారు. షుంపీటర్ కొన్ని సందర్భాలలో మార్క్స్‌ను అనుసరించాడని చెప్పవచ్చు. మార్క్స్ వలె కాకుండా, షుంపీటర్ పెట్టుబడిదారీ వ్యవస్థను ఎంతో హర్షించాడు. ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక సంబంధాలను వివరించడంలో వాల్రాస్ పద్ధతిని అనుసరించినప్పటికీ, దీని పర్యవసానంగా స్తబ్దత ఏర్పడుతుందని భయం ఇతనిని ఆందోళనపరచింది. అందుచే ఏవిధంగా స్తబ్దత ఎలా తొలగింపబడునో తెలుసుకోకుండా, ఆర్థికాభివృద్ధి ప్రక్రియను అర్థం చేసుకోవడంలో ప్రయోజనం లేదని భావించారు.

ఆడమ్ స్మిత్, రికార్డో వంటి సంప్రదాయవాదులందరూ క్రమ క్షీణ లాభ రేటు **(Falling rate of profit)** చిరకాల స్తబ్దతకు మూలకారణమన్నారు. మార్క్స్ లాభాలు పడిపోవడానికి కారణమేమంటే, గర్భితమైన పెట్టుబడి **(Organic composition of capital)** పెరిగి, సార్థకమైన పెట్టుబడి పడిపోవడమని అన్నారు. అందువల్ల, చివరకు స్తబ్దత **(Stagnation)** ఏర్పడుతుందని సంప్రదాయవాదులు మాదిరిగానే మార్క్స్ అభిప్రాయపడ్డారు. కాని షుంపీటర్ దృష్టిలో ఉద్యమదారులు క్రమక్రమంగా తగ్గిపోవడం వల్ల, పెట్టుబడిదారీ వ్యవస్థ దెబ్బతిని స్తబ్దత ఏర్పడుతుంది. స్తబ్దత

BRAOU

స్తబ్ధత స్థితినందు నవకల్పనలు ఏర్పడనందున లాభాల ప్రవేశం ఉండదు. వాస్తవానికి వ్యవస్థలో ఒక సమయంలో లాభాలు ఉత్పన్నం కావటం వ్యవస్థ ఏర్పాటుకు కారణం అయిన పరిస్థితి లేదా నిబంధన అనుసరించి సంభవిస్తుంది. అనగా నవకల్పన సాధారణమగును. పోటీ ప్రక్రియ కారణంగా ధరలస్థాయిలో తగ్గుదల వ్యయాలస్థాయికి చేరుకుంటుంది. ఇది లాభం అదృశ్యమగుటను నిర్ణయిస్తుంది. ఇది కేవలం ఒక సంస్థకు మాత్రమే పరిమితం. కారణం వాస్తవానికి లాభాలు మొత్తం అదృశ్యం కావు. ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తిని పెంచుటకు ఎటువంటి యత్నం లేకుండానే సంక్షేమ స్థాయి పెరుగుతుంది. కాని సంస్థలపరంగా పరిశీలిస్తే, నవకల్పనల ప్రవేశం ఆగిపోదు. లాభాలు తిరిగి ఏర్పడుతూనే ఉంటాయి. వీటి కారణంగా ఒక నిర్ణీత సమయంలో వ్యాపార రాబడి లాభాల స్వభావంను కలిగి వుంటుంది. ఇది సహజంగానే సాధ్యమయ్యే స్థితి. వాస్తవానికి పోటీ యంత్రాంగం పరిపూర్ణంగా పనిచేయదు. ఈ సమయంలో లాభం లేదా లాభంలో కొంత భాగం కాని ఆర్థిక వ్యవస్థ అంతటికి వ్యాపించకుండా సంస్థల వద్ద మిగిలి వుంటుంది. ఇది లాభాలను తగ్గించును. ఎందుకంటే ఇది చాలా కాలం వరకు నవకల్పన ప్రతిఫలంగా వుండదు. కాని సంస్థల దైనందిన వ్యవహారాల కోసం నిర్వహించబడుతుంది. ఇదియే ఏకస్వామ్య బాటోం **(Monopoly rent)**గా రూపొందుతుంది.

## 19.4 పెట్టుబడిదారీ విధానం – అభివృద్ధి దశలు

షుంపీటర్ పెట్టుబడిదారీ విధానము రెండు రకాలుగా అభివృద్ధి చెందుతుందని గుర్తించారు.

1) పోటీ పెట్టుబడిదారీ విధానం **(Competitive Capitalism)**

2) ట్రస్టీ పెట్టుబడిదారీ విధానం **(Trustee Capitalism)**

ప్రథమ దశలో సంస్థల పరిమాణం మొత్తం మార్కెట్ పరిమాణం కన్నా అధికంగా వుండదు. నవకల్పనల ప్రవేశం జరగడం వల్లనూ, నూతన సంస్థల ఏర్పడుతాయి. రెండవ దశ మొదటి దశకు వ్యతిరేకంగా వుంటుంది. పెద్ద సంస్థలు, ఏ చిన్న సంస్థలైతే నవకల్పన ప్రక్రియను ఏర్పరచుచున్నవో వాటిని అజమాయిషీ చేస్తుంటాయి. ఈ కారణంగా నవకల్పనలు పాత సంస్థతో పోటీచేసే నూతన సంస్థలుగా వ్యవహరింపలేవు. ఉద్యమదారుడు ఎవరనేది గుర్తించడం సాధ్యపడదు. ఎందుకనగా ఏ ఒక్కరు కూడా ఎప్పుడు ఉద్యమదారునిగావే వుండరు. పోటీ పెట్టుబడిదారీ యుగంలో ఉద్యమదారుని విధానాలను సంస్థల యజమానులను స్వయంగా నిర్వహించేవారు. పెద్ద సంస్థలందు ఉద్యమదారుని విధానాలను సంస్థల అజమాయిషీలో ఉన్న వ్యక్తులు అనగా కార్పొరేషన్‌లో అత్యధిక వాటాదార్లు లేదా డైరెక్టర్లు లేదా సాధారణ మేనేజర్లు నిర్వహిస్తారని షుంపీటర్ తన అభిప్రాయాలని వెల్లడించారు.

సాధారణంగా కుటుంబ సంస్థల **(Family firms)** యందు లాభాలు కేవలం ఎవరైతే ఉద్యమదారుని కార్యకలాపాల నిర్వహిస్తారో వారికే సంక్రమిస్తాయి. వీరే పారిశ్రామిక రాజ్యాల ఏర్పాటుకు కారణమౌతారు. మరొకవైపు ఏ పారిశ్రామిక వ్యవస్థ పెద్ద కార్పొరేషన్‌లపై ఆధారపడి వుంటుందో దానిలో లాభాలు సంస్థలకే చెందుతాయి. లాభాలను పంపిణీ చేయుట పరిశ్రమ సమస్యగా మారి అంతర్గత సిద్ధాంతం ఏర్పడుతుంది. లాభపడిన వ్యక్తులు వాటాదార్లు లేదా డైరెక్టర్ల బోర్డ్‌లోని సభ్యులు లేదా మేనేజరు, కార్మికులు స్వతంత్రంగా ఉద్యమదారులుగా వ్యవహరించినవారు. లాభాల పంపిణీ నిర్ణయించలేని సమస్య అదేవిధంగా వుండదు. షుంపీటర్ ప్రకారంగా లాభాలు ఎట్టి పరిస్థితిలోను నష్టభయానికి ప్రతిఫలం కాదు. కారణం, పెట్టుబడిదారుడే నష్టభయాన్ని భరిస్తాడు. కాని ఉద్యమదారుడు మాత్రం భరించడు. మూలధనం యజమాని ఉద్యమదారుడుగా మారినప్పుడే అతడు నష్టభయాన్ని భరిస్తాడు.

### 19.4.3 పరపతి, పొదుపు

స్తబ్ధత స్థితినందు ప్రతి సంస్థ నిర్వహణ ప్రస్తుత ఆదాయాల ద్వారా కొనసాగుతుంది. కాని నూతన ప్లాంట్ ఏర్పరచి,

BRAOU

నవకల్పనలు అమలుపరచాలని సంకల్పించే ఉద్యమదారునకు ఉత్పాదక వనరులను కొనుగోలుచేసే నూతనశక్తి అత్యవసరం. ఈ ఉత్పాదక వనరులు పాత ఉపయోగాల నుంచి తొలగించబడి, నవకల్పనకై నూతన ఉపయోగానికి నిర్దేశించబడుతాయి. ఈ వనరుల కొనుగోలుకు పరపతి ద్వారా లభ్యమయిన నిధులు ఉపయోగిస్తారు. షుంపీటర్ ప్రకారంగా ఆర్థికాభివృద్ధి ప్రాథమిక లక్షణమేమంటే ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవస్థ వుండి నవకల్పన ఆచరణ ప్రణాళికాధికారుల ఆజ్ఞలపై ఆధారపడి వుంటుంది. అదేవిధంగా పరపతి లభ్యత ఏర్పడుతుంది. ఈ కారణంగా ఉత్పాదక వనరులు ప్రస్తుత ఉపయోగాల నుంచి నూతన ఉపయోగాలకి తరలింపులు ప్రణాళికాధికారుల ఆజ్ఞల మేరకు జరుగుతాయి. అదేవిధంగా పెట్టుబడిదారీ వ్యవస్థలో వనరుల కేటాయింపుకై ఉపయోగపడే పరపతిని ఉద్యమదారుడుకి హస్తగతమైతుంది.

సహజంగా నవకల్పనల ఆర్థిక నిర్వహణ పరపతి వలనే కాకుండా పొదుపు వలన కూడా సాధ్యమౌతుంది. అంటే సంస్థల నుంచి లభించి ఆదాయాలు, గృహ రంగపు నుంచి వచ్చే పొదుపులే ఈ నిధులవుతాయి. కాని షుంపీటర్ ఈ తర్కాన్ని ఒప్పుకోలేదు. ఈవిధంగా పొదుపు ఏర్పడదని చెప్పారు. స్తబ్దత స్థితి (Stationary State) లో పొదుపు ప్రవేశమనేది వుండదు. ఒకవేళ ఉన్నమూ, అది కనిష్ఠ పరిమాణంలో ఉంటుంది. వాస్తవానికి పొదుపు మూలాధారం ప్రక్రియ నుంచి మినహాయించి పోటీవలన ఏర్పడుతుంది. వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోనే నవకల్పనా పెట్టుబడి, పరపతి లేకుండా సమకూర్చబడుతుంది. బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా పరపతి సృష్టించబడుతుంది. దీనితో ఆర్థికాభివృద్ధి ప్రక్రియ ప్రారంభమౌతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు సంస్థలు చాలా చిన్నవిగా వుంటాయి. వాటిని నిర్వహించడంలో ఆర్థిక వ్యవస్థలో నుంచే పొదుపు మూలధనసంచయనంగా మారుతుంది.

షుంపీటర్ ప్రకారంగా తొలి ఆర్థిక నిర్వహణ దశ నుంచి రెండు, ఇతర దశలు పెట్టుబడిదారీ విధానం ఏర్పడుతాయి. మొదటి దశలో బ్యాంకింగ్ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుంది. నవకల్పనల నిర్వహణలో కావలసిన ఆర్థిక సహాయం, వనరులు సమకూర్చబడుతాయి. అదేవిధంగా బ్యాంకింగ్ వ్యవస్థ ఆయా కాలంలో వ్యాపార వ్యవహారాలకు కావలసిన ఆర్థిక సాయాన్ని అందించుతుంది. చలనాత్మక లాభాలు నవకల్పనలకు అభివృద్ధికి సహకరించును. ఈ దశలో బ్యాంకులు వాటి అభివృద్ధికి కావలసిన పరిస్థితులను సృష్టించుకుంటూ ముందుకు కొనసాగుతూ వుంటాయి. కాని పోటి ఫలితంగా క్రమక్రమంగా ఈ ప్రక్రియ నశించును. రెండవ దశలో మొదటి దశలోని కొన్ని లక్షణాలు. వివిధ స్థాయిల వద్దను విభిన్న పరిస్థితులు ఏర్పడినమా పునరుత్పత్తి అవుతాయి. ఎల్లప్పుడూ సంస్థల పరిమాణం వృద్ధి చెందుతాయి. దీనికి కారణం సంస్థల విలీనీకరణ ప్రదేశం, వాస్తవానికి సంస్థలు తామంతట తాము స్వయంగా ఆర్థిక వనరులను సమకూర్చుటకు ఏర్పరుచుకొన్న పోటీని నిరోధించే పద్ధతులు శాశ్వత మూలాధారం. అందుచేత బ్యాంకులు వర్తమాన వ్యాపార వ్యవహారాలకు ఆర్థిక సహాయం చేస్తాయి.

షుంపీటర్ ప్రకారంగా పెట్టుబడిదారీ విధానంలో నిజమైన పోటీ ఒకే వస్తువులను ఉత్పత్తిచేసే చిన్న చిన్న సంస్థల మధ్య వుండదు. కాని నవకల్పనలను అమలుపరిచే సంస్థల మధ్య వుంటుంది. పోటీ అనేది ఒకే వస్తువులను ఉత్పత్తిచేసే ఉత్పత్తి పద్ధతులలో వుండదు. కాని నూతన పాత ఉత్పత్తి పద్ధతుల మధ్య ఉంటుంది. ఈ పోటీ ఇంకా ముందుకు కొనసాగుతుంది. ఈరకపు పోటీ ప్రక్రియను షుంపీటర్ ''సృజనాత్మక విధ్వంసం'' (Creative destruction) అని అంటాడు. ఈ పోటీ నవకల్పనలను అనుసరించే సంస్థల ప్రభావాన్ని చూపుతుంది. ఇది సాంప్రదాయ ఏకస్వామ్యమునకు విభిన్నంగా ఘరాక ఏకస్వామ్యాన్ని సృష్టించును. ఈ ఏకస్వామ్యము ఉద్యమదారుని ఏకస్వామ్యదారునిగా మార్చి తను ఆశించిన లాభాలను పొందేందుకు దోహదపడుతుంది. ఇది సంప్రదాయక ఏకస్వామ్యంలో నిరపేక్ష ఏకస్వామ్యం (Obsone Monopoly)గా అంటారు. కాని ఇక్కడ దీనిని తాత్కాలిక ఏకస్వామ్యం మాత్రమే. సాధారణ పరిస్థితిలో ఈరకమైన ఏకస్వామ్యం అదృశ్యం అవుతుంది. చలన పోటీ ప్రక్రియలో ఏదైతే నవకల్పనలు వ్యాప్తి చెందువో, వీటి ఆధారంగా ఏకస్వామ్యం సాధ్యమగును. ఈ నవకల్పనలను ఇతర నవకల్పనలను సాపేక్షకంగా పోల్చుటకు ఉపకరించును. కాని కొన్ని సంస్థలు పోటీ ప్రక్రియను నిలిపివేయుటకు ప్రయత్నాలు జరుగును. ఇక్కడ ఏర్పడే లాభాల ప్రకారంగా క్రమక్రమంగా మార్కెట్‌నందలి ఏకస్వామ్య స్థితి ఏర్పడుతుంది. ఇది తాత్కాలిక ఏకస్వామ్యంగా కొంతకాలం వున్నప్పటికి భవిష్యత్‌లో గట్టి పునాదితో

BRAOU

శాశ్వత ఏకస్వామ్యంగా మారుతుంది. పెట్టుబడిదారీ విధానపు చరిత్రలో ఇది తరచుగా జరుగునని వివరించడమైనది. మిగిలిన పరిస్థితిలో మార్పులేనప్పుడు షుంపిటర్ దీనికి విరుద్ధంగా ఏకస్వామ్యాల కార్యకలాపాల **(Monopoli stic practices)** గురించి వివరిస్తూ ఇది అభివృద్ధి రేటును తగ్గించే దాతృత్వ స్థితికి సామీప్యంగా సూచించాడు. ఇతని వాదన రెండు విధాలుగా కన్పిస్తుంది. 1) పెద్దతరహా సంస్థలలో ఏకస్వామ్యం కార్యకలాపాలు సాధారణంగా వుంటాయి. ఇవి నవకల్పనలకు అవరోధాలుగా వుండక, ఉత్పత్తులను పెద్దతరహాలో శాస్త్రీయంగా, ప్రయోగాత్మకంగా పరిశోధనల ఆధారితంగా జరుగుటకు సులభం. 2) పోటీ ప్రక్రియను రద్దుపర్చడం అంటే దీర్ఘకాలంలో నవకల్పనలను అనుసరించడం వల్ల నష్టభయం ఏర్పడుతుంది. ఈ నష్టభయాన్ని ఎదుర్కోవడానికి లేదా దాని నుంచి బయటబడటానికి ఇన్సూరెన్సు పద్ధతి వంటిది. ఎప్పుడైతే మార్కెట్ పరిస్థితి త్వరితంగా మార్పు జరుగునో ఇక్కడ సంభవించే నష్టభయం కూడా భరింపరానిదిగా వుంటుంది. దీనిని తగ్గించడానికి లేదా తొలగించడానికిగాని మార్కెట్‌ను స్థిరంగా వుంచాలి. ఇందుకుగాను పేటెంట్లు, పారిశ్రామిక రహస్యాలు, దీర్ఘకాలిక ఒప్పందాలు కార్టెల్ ఒప్పందాలు, దృఢమైన ధరల విధానాలు **(Rigid price policies)** మొదలగునవి అనుసరించవలె.

షుంపిటర్ ప్రకారంగా పోటీ పెట్టుబడిదారీ విధానం ట్రస్ట్ పెట్టుబడిదారీ విధానానికి మారుతున్నప్పుడు నవకల్పనలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి.

నూతన సంస్థలను ప్రవేశపెట్టు స్థితి నుంచి ప్రస్తుతం వున్న సంస్థలు కూడా నవకల్పనలను అనుసరించే స్థితికి ఎదుగుతాయి. ఈ పరిస్థితులలో ఆర్థికాభివృద్ధి రేటు, వస్తు నాణ్యతలలో తగ్గుదల ఏర్పడదు. ఈ మార్పు వల్ల ఆర్థికాభివృద్ధి వేగం పెరుగుతుంది. ఈ కారణంగా పెట్టుబడిదారీ విధానం చివరకు నాశించుదుందనే సిద్ధాంతాన్ని షుంపిటర్ పూర్తిగా నిరాకరించాడు. దీని కారణం ఈ విధానంలో వున్న యంత్రాంగమును నిరాకరించినను పెట్టుబడిదారీ విధానం మనలేదనే విషయాన్ని అంగీకరించాడు. ఆర్థికేతర విషయాలను ఆధారంగా తీసుకున్నాడు. పెట్టుబడిదారీ విధానంలో వృద్ధి జరుగుతున్న కాలంలో ఆర్థిక వ్యవస్థలో నూతన ప్రక్రియలకు అనుకూలంగానే మార్పుచెందును. ఉద్యమదారుని ప్రత్యేక విధేమంటే సాంప్రదాయక మార్గాలను తొలగించినూతన పంథాలుగా మార్చడమే. ఉద్యమదారుని దైనందిక చర్యలలో ఏ మార్పు లేకుండా వుంటుంది. ఏ సమయంలోనైతే మార్పు జరుగునో మేధావులకు, సంస్కర్తలకు ఈ విధానం వృద్ధిచేయుటకు డిమాండ్ ఏర్పడుతుంది. వీటన్నింటికి నికర ప్రభావం వ్యవస్థలో సంభవించును. క్రమక్రమేణా ఒకదాని తర్వాత మరొకటి మార్పును ప్రవేశపెట్టడం జరుగునని షుంపిటర్ తన గ్రంథంలో వివరించారు.

ఇతవ రికార్డో, మాల్థాన్, మార్క్స్ కేన్స్ వంటి ఆర్థిక శాస్త్రవేత్తవలే పెట్టుబడిదారీ విధానం ఎక్కువ కాలం కొనసాగదని అభిప్రాయాన్ని వెలిబుచ్చినప్పుడు, కాని వీరు పెట్టుబడిదారీ విధానం. నాశనానికి కారణాలైన వాటిపై మాత్రం ఏకీభవించలేదు. ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా క్షీణ ప్రతిఫల సూత్రాన్ని రికార్డో భావించారు. జనాభా సిద్ధాంతాన్ని మాల్థాస్ భావించారు. కాని షుంపిటర్ వీటిని నిరాకరించాడు. పెట్టుబడిదారీ విధాన ఆర్థిక నిబంధనలను తర్వాత సంక్షోభం ఏర్పడుతుందనే మార్క్స్ వాదనను షుంపిటర్ నిరాకరించాడు. కేన్స్ యొక్క స్తబ్ధత సిద్ధాంతంలో ప్రధానంగా నవకల్పనలకు గొప్ప అవకాశాలుండవని షుంపిటర్ రుజువు చేశారు. ఇతను నూతన అవకాశాలు ఏర్పడతాయి కాని నూతన దేశాల ఏర్పడు ప్రక్రియ జరుగుననేది త్రోసిపుచ్చారు.

పెట్టుబడిదారీ విధానం నశించుటకు ఇతను కొన్ని కారణాలను వివరించారు. మొదటిది, ఉద్యమదారుని విధులు పాతబడిపోవడము. రెండవది రక్షిత రాజకీయ పెట్టుబడిదారీ ప్రదేశాలు క్రమేణా తగ్గిపోవడము, మూడవది, కాలక్రమేణా పెట్టుబడిదారీ విధానం నశించి, దాని స్థానంలో తప్పనిసరిగా సామ్యవాదం ఏర్పడుతుంది.

## 19.5. షుంపిటర్ పెట్టుబడిదారీ అభివృద్ధి సిద్ధాంతం

షుంపిటర్ ప్రకారంగా స్వేచ్ఛా వ్యాపారం కారణంగా సోషలిజం ఏర్పడి, అభివృద్ధి చెందును. ఈ ప్రక్రియలో మార్క్స్

BRAOU

గతి తార్కికతను ఇతను అంగీకరించాడు. ఏకస్వామ్యం, పరిమితస్వామ్యం, సమగ్ర సమతౌల్యం వంటివి స్వేచ్ఛా వ్యాపార ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగాలు.

కావున వీటిని అసందర్భ సిద్ధాంతాలు అని వర్ణించాడు. ఇతని సమకాలీకులు వీటి ఆధారంగా పెట్టుబడిదారీ విధానం ఎలా ఆవిర్భవిస్తుందో, ఎలా నశిస్తుందో తెలుసుకోవచ్చునని అన్నారు. కాని వీరి ప్రకారంగా పెట్టుబడిదారీ విధానపు స్వభావం, ఆర్థికపరమైన మార్పులు ఏర్పడే పద్ధతులను తెలుసుకోవచ్చు కాని ఇది ఎల్లప్పుడూ స్థిరంగా వుండదు.

స్వేచ్ఛా వ్యాపార పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పాదక, అనుత్పాదక వర్గాల మధ్య ప్రాథమిక పోరాటం ఏర్పడుతుందని ఇతను అభిప్రాయపడ్డారు. ఉద్యమదారుల చేత నవకల్పనల ప్రవేశం, నూతన వస్తూత్పత్తి ఉపయోగించే పద్ధతులు, ఉత్పత్తి పద్ధతులు, పంపిణీ విధానాల వల్ల పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి జరుగును. మార్గాలు, పద్ధతులు ఏవైతే వస్తూత్పత్తిలో వుంటుందో వాటిని పూర్తిగా తొలిస్తు, వాటి స్థానంలో సరికొత్త మేలురకమైన వస్తువులు తయారు చేయబడుతాయి. ఈ ప్రక్రియనే షుంపీటర్ ''సృజనాత్మక విధ్వంసం'' (Creative destruetion) అని అంటారు. దీని ప్రస్తుతం అమలులోనున్న వస్తు ఉత్పత్తి పద్ధతులను విప్లవాత్మకంగా మార్చి పెట్టుబడి చేయడం వలనే సాధ్యమౌతుంది. ఈవిధమైన ప్రాజెక్టులను చేపట్టుతారో సమాజంలో పరాన్నజీవులుగా మార్క్స్ వర్ణించారో వలన ఉద్యమదారులుగా మార్పుచెందుతారని అన్నారు. వీరే ప్రగతికి మూలపురుషులు. సమర్థుడైన ఉద్యమదారుడు వ్యాపారవేత్త కంటే అధికంగా శ్రమించగలడు. దూరదృష్టి సహాయంతోనే ఏ వస్తువులకు మార్కెట్‌లో డిమాండ్ వున్నదో తెలుసుకుంటాడు.

లాభాలు లెక్కింప వీలులేని, నష్టభయాలతో నిండిన నవకల్పనలకు ప్రతిఫలమే ధైర్యం, నైపుణ్యత కలిగిన పెట్టుబడిదారులే ఉద్యమదారులంటారు షుంపీటర్. ఈ ఉద్యమదారులకు లభించేది లాభం, బాటకం కాదు, పారిశ్రామిక సామ్రాజ్యాలను నిర్మించుటకు ఇతను ప్రవేశపెట్టిన నూతనత్వం (Innovation) దీనివల్లన అతనికి లభించు సంతృప్తే అని షుంపీటర్ భావించారు.

షుంపీటర్ వారసత్వ ఆస్తి నుంచి లభించే ఆదాయాన్ని లాభం రాని సంపద ఆదాయంగా వివరించారు. ఆదాయ పునఃపంపిణీ పథకాలకు అవరోధం తెలుపలేదు. కాని తలన ఏర్పడే నష్టభయం ఉద్యమదారులకు నిరుత్సాహపరచటం కారణంగా సమానత్వం కల సమాజంలో సమస్యలు ఏర్పడుతాయని సందేహం వెలువరించాడు. ఇది వాయిదాపడాలని అతడు ఆశించాడు.

వ్యాపారచక్రాలు నవకల్పన ప్రవాహం వల్ల ప్రత్యేకించి సృజనాత్మక విధ్వంస పథకాల కారణంగా భవిష్యత్‌లో ఏర్పడతాయి. 1920వ సంవత్సర ప్రారంభంలో ఊహించని నవకల్పనల ప్రభావంచే ఏర్పడిన వృద్ధి (Boom) క్షణికంగా మాత్రమే నిలిచి వున్నది. కాని ఆ తరువాత దీని ఫలితంగా ఏర్పడిన వస్తువులు లేదా పద్ధతులు పూర్తిగా ఉపయోగింపబడినది. వ్యవస్థలో ఉద్యోగాలకు, ఆదాయాలను ఇవి ఉత్పన్నం చేసినవి. సారూప్యం గల నూతన నవకల్పనలో ప్రవేశింపబడినవి. ప్రస్తుతం పాతవాటి వలన డిమాండ్ సృష్టించబడినవి. చాలావరకు మాంద్యం (Recession) ఏర్పడును. దీనిని కొత్త నూతన వస్తువులు, పద్ధతులు ద్వారా సంభవించిన విప్లవాత్మక భాగంఅని వివరించవచ్చు. మార్క్స్‌నకు విరుద్ధంగా షుంపీటర్ వ్యాపార చక్రాల వృద్ధి తీవ్రంగా ఏర్పడి పెట్టుబడిదారీ విధానం నాశనం అవుతుందనే విషయాన్ని అంచనా వేయలేదు.

స్వతంత్రంగా పెట్టుబడిదారీ విధానం చివరి వరకు కొనసాగుతుంది. చివరికి ప్రభుత్వం ప్రవేశించి అన్ని కార్పోరేటు సెక్యూరిటీలను, యాజమాన్య సర్టిఫికెట్లు (పత్రాలు)ను ప్రభుత్వ బాండ్లుగా మార్చుతుంది.

వేతనాలకు నియమింపబడిన వ్యక్తుల నిర్వహణ విధులు ప్రముఖమైనవి. వీరి ఆదాయం చాలా తక్కువగా ఆ సంస్థల సంపాదనల శేషంపై ఆధారపడి వుంటుంది. నవకల్పనలు తగ్గినమా శేషించిన మిగులునందు మార్పు వుండదు. కారణం నెలకొల్పబడిన మార్కెట్ పరిస్థితులు తక్కువ ప్రమాదాన్ని కలిగియుంటాయి. ఉత్పత్తి చాలావరకు ఉద్యోగస్వామ్యం పాలవుతుంది. ప్రభుత్వ సంస్థలను రక్షించుటకు తరచుగా సబ్సిడీలను అమలుపరచుతుంది. సంపూర్ణ జాతీయకరణ



BRAOU

సాధించేవరకు ప్రభుత్వ బాండ్లు, ప్రైవేటు సర్టిఫికెట్లు, సెక్యూరిటీల వల్ల సమకూరే ఆదాయ ప్రవాహాల మధ్య వున్న స్వల్పమైన వైవిధ్యం అలాగే వుంటుందనే ప్రకారం వినిమయంనకు అధికంగా వ్యాపించే నిరోధకాలు ఏర్పడవు.

షుంపిటర్ పెట్టుబడిదారీ విధానం కనీసం రెండు అంశాలు ప్రధానంగా పనిచేస్తాయని భావించారు. పెట్టుబడిదారీ నాగరికత స్వభావం, హేతుబద్ధమైన ప్రవర్తనను ప్రోత్సహిస్తాయి. ఈ ఫలితంగా వ్యవస్థలో ప్రవేశపెడ్తాయి. వ్యక్తిగత ఉద్యమదారుడు ప్రక్కకు తొలుగుతాడు. అనుత్పాదక రంగం నుంచి బూర్జువా వర్గం వారు ఉద్యమదారులుగా మార్పు చెందుతారు. అభివృద్ధి చెందుతున్న వైరుధ్యాలు (Hostility)తో పెట్టుబడిదారుని వాటా, అతని ప్రవర్తనను, సంఘ అసమ్మతిని నియంత్రించును. ఈవిధంగా సృజనాత్మక విధ్వంస నవకల్పన పరిశ్రమకు మార్గం చూపుతున్నది.

మేధావి వర్గం తమ ప్రయత్నాలకు తగిన విధంగా గెలుపు సాధించేవరకు శ్రామికవర్గం నుంచి తిరుగుబాటు ధోరణి వుండదు. ఇంకనూ కాలానుగుణంగా విజ్ఞానంలో మార్పును శ్రామికవర్గం అవమానంగా భావించెదరు. ఈ స్థితిలో వ్యాపార చక్రాలు పూర్తి ప్రభావాన్ని కలిగి వుంటాయి. సామాజిక విమర్శ (Socialistic) పాత్ర ద్వారా ఈ సమస్యను పరిష్కరించుటకు మేధావులు ప్రయత్నిస్తారు. అందుచే ప్రజలు సాధారణంగా ప్రైవేటు పరిశ్రమల పట్ల అనుమానస్పదంగాను ప్రభుత్వ రంగంకు అనుకూలంగాను ( అనగా ఈ రంగంలో అనేక నిరోధకాలు, నియంత్రణలు అమలుజరుగులాయి) మారతారు.

ఈ రంగం విస్తరించి వృద్ధిచెందుతున్నచో సామ్యవాద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడుతుంది. ప్రైవేటు సంస్థల జాతీయకరణనందు, ప్రైవేటు రంగం నియంత్రణలో కూడా ఈ విస్తరణ ప్రవేశిస్తుంది.

చివరగా, ప్రస్తుతం వున్న ప్రభుత్వం మిగతా ప్రైవేటు పరిశ్రమలను జాతీయం చేయుట సమంజసమని సరిచినదని ఆశిస్తుంది. కారణం ఈ జాతీయం చేయుట వలన ప్రైవేటు సంస్థలలో పనిచేసే శ్రామికులను పొదుపు చేయగలరు. శ్రామికుల, మూలధన మార్కెట్‌ను ప్రభుత్వం నియంత్రించుట వలన స్వదేశీ, విదేశీ ఉద్యమిత్వాలలో జోక్యం కల్పించుకొంటుంది. దీనినే కొందరు ఈ వ్యవస్థ విజయం సాధించినదని ప్రకటించారు.

షుంపిటర్ ప్రకారంగా భవిష్యత్‌లో రాబోయే సామ్యవాద వ్యవస్థ గతంలోనున్న వ్యవస్థను తప్పనిసరిగా అధిగమిస్తుంది. ఈ సామ్యవాద వ్యవస్థలో వ్యాపార చక్రాల వల్ల ఏర్పడే ఒడిదుడుకులు, వర్గ పోరాటం వుండవు. కాని ఇది సంతృప్తికరమైన వృద్ధిని, సాపేక్షక మార్పుచెందని ఉత్పత్తి విధానాలను సమానత్వ ఆదాయ పంపిణీ ద్వారా జతచేస్తుంది ఇతని సిద్ధాంతాన్ని నిరూపించడానికి సంపూర్ణ పోటీలేని పరిశ్రమలైనా వుండాలి, లేదా అత్యధికంగా కేంద్రీకృతమైన లేదా ప్రవేశానికి అడ్డంకులు లేని పరిశ్రమలైనా వుండాలి.

## 19.5.1. వ్యాపార చక్రాలు (Business Cycles)

నవకల్పనల ద్వారా పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి ఒకేవిధంగా వుంటే సారూప్యంగా, నిరవధికంగా సాగిపోదు. ఆధునిక ప్రపంచంలో ఉద్యమదారులు ఒక్కరే ఏర్పడరు తెగలుగా ఏర్పడుతారు.

ఒక్కరు లేదా అనేకమంది ఉద్యమదారుల ప్రవేశం జరుగును. ఈ కారణంగా ఇంకా కొందరు నూతన ఉద్యమదారులు ప్రవేశిస్తారు. ప్రతి ఉద్యమదారుడు ప్రారంభంలో నవకల్పనలకుగల అవరోధాలనుఎదుర్కొంటాడు. వాటెని శక్తియుతంగా పోరాటం ద్వారా తొలగించుకొంటాడు. ఎప్పుడైతే వారిలో చాలామంది ఈరకపు అవరోధాలను అధిగమిస్తారో అప్పుడే కష్టాలు తగ్గిపోయి వృద్ధి జరుగును. ప్రారంభంలో ఏ ఉద్యమదారుడు విజయాలు సాధించునో ఇది ఇతర ఉద్యమదారులకు ప్రోత్సాహకంగా వుంటుంది. ఈ పరిశ్రమల విజయాలు సాధారణం అయ్యేవరకు ఈ నాయకులకు ప్రోత్సాహం లభించును. ఆ తర్వాత కాలమందు అనుకరణ వలన వస్తువులు పునరుత్పత్తి జరుగుతాయి. ప్రతి వ్యాప్తి రవాణా, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు రసాయనాలలో ఏర్పడును. ఇందులో నవకల్పనలు ప్రవేశపెట్టబడును. వీటి ప్రవేశానికి

మూలకారకుడైన ఉద్యమదారులు ఈ శాఖలలో ఏర్పడిన అవరోధాలనే కాక, ఇతర శాఖలందు ఏర్పడే అవరోధాలను కూడా అదే రీతిలో తొలగిస్తాడు. ఇదే విధంగా విదేశీయ మార్కెట్లలో కూడా ప్రారంభమౌతాది. నూతన నవకల్పనలను ప్రారంభికులు తమ సత్వర చర్యల ద్వారా విస్తరింపజేసి, వ్యాప్తికి కృషిచేస్తారు. పునర్ వ్యవస్థాపన ప్రక్రియ ఆర్థిక వ్యవస్థకు వేగంగా ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది.

ఒకవేళ ఉద్యమదారుల ప్రభావం నిరవధికంగా, శాశ్వతం అయినచో వారి నవకల్పనలు ఆర్థిక వ్యవస్థనందు నిరవధికంగా అమలుకాగలవు. కాని నవకల్పనలు ఒడుదుడుకుల వలన ఏర్పడుటం జరుగుతున్నందున వాటిని అమలుపర్చడం కూడా ఆ రీతిలోనే జరుగుతుంది. ఈరకమైన యంత్రాల ప్రవేశపెట్టు ప్రక్రియ తరచుగా మాంద్య పరిస్థితుల వల్లనే జరుగుతుంది. దీనిని ఈవిధంగా చెప్పవచ్చును. ''ఆర్థిక వ్యవస్థలో విస్తరణ కాలం ద్వారా కొన్ని మార్పులు చేరుటకు నూతన సమతౌల్యం, నూతన పరిస్థితులకు తగిన విధంగా మార్పుకు పోరాటం చేయబడుతుంది. నూతన వస్తువు తయారీ చేపట్టిన తర్వాత కొన్ని సంవత్సరములకే ఏర్పడుంది. ఈ మిగులు ఉత్పత్తులు కొనుగోలు శక్తిలో పెరుగుదల కంటే అధికంగా పెరుగుతుంది. అయితే మార్కెటింగ్ సమస్య ఏర్పడుతుంది. ఉత్పత్తిని ప్రారంభించే కాలానికి, వాస్తవంగా ఉత్పత్తి మార్కెట్‌కు తెబడే కాలానికి గల వ్యత్యాసంని విస్తరణ కాలం యొక్క వ్యవధిని నిర్ణయించును. ఈవిధంగా అత్యధిక పరిమాణంలో నూతన వస్తువుల సప్లయి కారణంగా ధరల తగ్గుదల సంభవించి సంక్షోభానికి దారితీయును. షుంపీటర్ అనుభవ పూర్వక పరిశీలనాధారంగా మూడురకాల వ్యాపార చక్రాలను (Business Cycles) పేర్కొన్నాడు.

మొదటిదాన్ని కొండ్రాటీఫ్ చక్రాలంటారు. ఇది 54 నుంచి 60 సంవత్సరముల వరకు కాలవ్యవధి కలిగియుంటాయి.

రెండవదాన్ని జుగ్లార్ చక్రాలంటారు. ఇది 9, 10 సంవత్సరముల వరకు పరిమితం అయ్యేవి. ఈరకమైన చక్రాలు ఏర్పాటు ఒకే ఒక కొండ్రాటీఫ్ చక్రమంటారు.

మూడవది కిచన్ చక్రాలు. ఇవి 40 నెలల కాల వ్యవధికి పరిమితం. ఇందులో 3 జుగ్లర్ చక్రాలుంటాయి. చారిత్రాత్మకంగా నవకల్పనల సమూహం ప్రతిరకమైన వ్యాపార చక్రాల ఏర్పాటుకు కారణం అని వివరింపబడినది.

వ్యాపార చక్రాలు ఏర్పడుటకు గల కారణాలు ఆఫ్టేలియన్ (Aftalian) అను ఆర్థిక శాస్త్రవేత్త వివరించారు. సాధారణంగా ఉత్పత్తి, ఆదాయం, ధరల రూపంలో కాకుండా షుంపీటర్ ఇదే ప్రక్రియను వ్యక్తిత్వం, శక్తి, ప్రోత్సాహకంగా వర్ణించినాడు. ఇతడు వ్యాపార చక్రం మానవుని యొక్క విధి మానవులెవరైతే వ్యాపార చక్రాలేర్పడుటకు ప్రతినిధులు ఆర్థికాంశాలు ఈ వ్యాపార చక్రాల ఎలా పనిచేయస్తాయని నిర్ణయిస్తాయి కాని అతని వివరణ ఈవిధంగా బయలుపడుతుంది. షుంపీటర్ ప్రాథమికంగా చక్రాలు ఏర్పడుటకు అనేకమంది ఉద్యమదారులు ప్రవేశం వలన అధిక వస్తూత్పత్తికి మార్పులేదని ఆఫ్టేలియన్ వివరించారు.

## 19.6 సారాంశం

షుంపీటర్ రచనల ప్రభావం ప్రస్తుత కాలపు ఆర్థికశాస్త్ర అభివృద్ధిలో దీర్ఘకాలిక వృద్ధి విశ్లేషణ పద్ధతిలో అధికంగా కనపడుతుంది. ఇతను ఆడమ్ స్మిత్, రికార్డో వంటి సంప్రదాయ వాదులవలే పెట్టుబడుదారులు అధికంగా వుండడం వల్ల పోటీ పరిస్థితులు తీవ్రంగా వుండి లాభాల రేటు పడిపోతాయని పేర్కొన్నారు. దీనికి కారణం గర్భితమైన పెట్టుబడి పెరిగి సార్థకమైన డిమాండ్ పడిపోవడమే. ఈ కారణం చిరకాలంగా స్తబ్దత ఏర్పడుతుంది. ఉద్యమదారుల మధ్య పోటీ పరిస్థితుల నుంచి తప్పుకొనేందుకు నవకల్పనల ప్రవేశపెట్టుతూ నూతన వస్తు ఉత్పత్తి, పద్ధతులు సాంకేతిక, పరిశ్రమల వ్యవస్థీకరణలో నూతన మార్పులు చోటుచేసుకుంటాయని, ఈ కారణంచే ఆర్థికాభివృద్ధి ఏర్పడగలదని కొత్త పాత

BRAOU

పద్ధతు ప్రక్రియల వల్ల సృజనాత్మక విధ్వంస ఏర్పడుతుందని ఘంపీటర్ వివరించారు. పెట్టుబడిదారీ అభివృద్ధి దశలలో పోటీ, ట్రస్టీ పెట్టుబడిదారీ విధానము, పొదుపు పరపతి విధానాలను ఏవిధంగా అభివృద్ధికి దోహదపడునో షుంపీటర్ వివరించడమైనది. అధికంగా పెట్టుబడులు నవకల్పన ప్రవేశం ఎలా వ్యాపార చక్రాల ఉత్పన్నానికి దారితీయునో విపులంగా తెలుసుకున్నాం. వివరకు పెట్టుబడిదారీ వ్యవస్థలో వుండే చక్రీయ ఒడిదుడుకులు, వర్గపోరాటాల వంటి సామ్యవాద వ్యవస్థలో వుండవనేది ఘంపీటర్ భావించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ భవిష్యత్‌లో అంతరించిపోగలదనే విషయంలో మార్క్స్‌తో ఏకీభవించిన, ఇతని కారణాలు మాత్రమే వేరే వున్నవన్నారు.

## 19.7 పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి – మాక్స్‌వెబర్ వివరణ

పెట్టుబడిదారీ వ్యవస్థకు గమనశీలతన కల్పించి దానిని నిలబెట్టే కారకాలను తెలుసుకోవడమే వెబర్ లక్ష్యం. ప్రొటెస్టెంట్ ఎథిక్ **(Protistant Ethric)**లో గాని, సాధారణ ఆర్థిక చరిత్రలో **(General Economic History)**లో గాని వెబర్ సార్వజనీక చారిత్రిక ఆవిర్భావ సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు. అదేవిధంగా పెట్టుబడిదారీ విధానానికి ప్రొటెస్టెంటేపకు కుల మధ్య కార్యాచరణ సంబంధముంటుందని వెబర్ నిరూపించలేదు. కాని ఆర్థిక వ్యవస్థ కుండే స్ఫూర్తివంతమైన భావన అభివృద్ధి చెందడానికి కొన్ని మతపరమైన భావనలు ఎలా ప్రభావితం చేయగలవనేది పరిశీలించడమనేది వెబర్ ముఖ్య ఆశయమైంది. ఇతను ప్రొటెస్టెంట్ ఎథిక్‌లో చేసిన పరిశీలనల ద్వారా వీరి ఆశయం పూర్తిగా మనకు అవగతం అవుతుంది. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందడమనే సంస్కరణవాదుల సృష్టి అనడానికి గాని, లేదా కొన్ని సంస్కరణవాదుల ప్రభావం వల్ల పెట్టుబడిదారీ విధానం స్ఫూర్తినందుకున్నదని కాని భావించడానికి వీల్లేదని వెబర్ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాని సంస్కరణ వాదకాలంలో కల భావాలు భౌతిక పునాదికి, సామాజిక రాజకీయ నిర్మితులకు మధ్యనున్న పరస్పర ప్రభావాల వలన కలిగిన అస్పష్టత దృష్ట్యా, మతపరమైన విశ్వాసాలకు, ఆచరణలోగల నైతిక భావాలకు కల సారూప్యతలను ఏ పరిస్థితుల్లో వుందో పరిశీలించవచ్చునని వెబర్ భావించినారు. ఒక సమాజాన్ని ఏర్పరచే క్రమంలో సమీకరింపబడే అంశాలు ఎక్కువగా వుండడమేకాక, సంక్లిష్టతను కల్గియుంటాయి కాబట్టి వాటి మధ్య కార్యాచరణ సంబంధాలను అవగాహన చేసుకోవడానికి ఒక సులభమైన ఫార్ములా వుండదనే విషయాన్ని వెబర్ గుర్తించారు. ఇతరుల ప్రవృత్తిని పరిగణనలోనికి తీసుకున్నప్పుడే ఒక చర్య సామాజికమవుతుంది. కాబట్టి సమాజిక నిర్మితిని, ఘటనలను మానవ స్పందనలలోనూ, ప్రేరణలతోను విడదీసి పరిశీలించలేం. గతంలో జరగనివి వేటి యధార్థ ఘటనలు కాని అంశాల నుంచే మార్పుకు, పరివర్తన మధ్య సంభావ్యతను చూడవలసి వుంటుంది. ఒకే కారణాలు, ఒకే ప్రభావాల పునరుక్తి మీద ఆధారపడిన ఆగమన పద్ధతి ద్వారా శాస్త్రీయ నిర్మితి కలిగి వుండడమనేది అసాధ్యమనే భావించినారు. పెట్టుబడిదారీ విధానానికి ఆర్థిక కారకాలు ముఖ్యమైనప్పటికి, అవే నిర్ణయాత్మకతను కలిగి వుండవని వెబర్ భావించినారు. కార్యాచరణత్వం కల్గిన వివరణను ఆత్మాశ్రయాంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవలసి వుంటుంది. ప్రత్యేకమైన మనోభావాలచే ఆత్మాశ్రయాంశాలు రూపొందుతాయి. అందువలన ఆచరణలోనున్న సామాజిక నడవడితో ఈ భావనలు వర్తించి, కొన్ని నిశ్చిత నియమాలు కల వ్యక్తిత్వ రూపాలను ఉత్పన్నం చేస్తాయి. ఈ ఆత్మాశ్రయ క్రోడీకరణ ఎప్పుడు సమంజసమంటే నియమాలను ఎంతమేరకు పాటిస్తున్నారనేది కాకుండా అవి వాటి అనువర్తిస్తున్న వారికి కట్టుడిగా వుండడమే లేక దానికి సంబంధించిన చర్య అతడు అనుసరించతగిన నమూనాకు హేతువయిందన్న గుర్తింపు వున్నప్పుడే.

సామాజిక శాస్త్రాలన్ని చారిత్రకమనే అంశాన్ని గమనిస్తూ చారిత్రక కార్యాచరణత్వాన్ని ప్రభావితం చేసే ఆత్మాశ్రయ ప్రభావాల కీలక ప్రాముఖ్యతను ఒప్పుకుంటూ వెబర్ సామాజిక వ్యవస్థలో అతి ప్రాధాన్యత కల ప్రత్యేకితలను వివరించే క్రమాన్ని చేపట్టినారు. వాస్తవికాంశాలను తర్కబద్ధమైన, అర్థవంతమైన క్యాటగిరీలలోకి ఇమడ్చడానికి వెబర్ అభిలషణీయమైన నమూనా పద్ధతిననుసరించినారు. ఈ అభిలషణీయ పద్ధతి వాస్తవికతకు కొంతమేరకు దూరమైనప్పటికి, ఇది చర్యలకు ప్రేరకాలుగా వుపయోగపడిన పరిమితులను **(Parameters)** ఆ పరామితుల్లో నిబిడీకృతమైన సమాజంలో

ప్రధానమైన కార్యాచరణత్వ ప్రక్రియలను నియంత్రించే మానవ కార్యాచరణత్వంశాలను తెలుపుతుంది. కాబట్టి సామాజిక దృగ్గోచరాంశాలను, వాటి పూర్తి అర్థాన్ని ఈ నమూనా స్పష్టం చేస్తుంది.

## 19.8 పెట్టుబడిదారీ విధానం, దానిలో వివిధ వర్గాలు

పెట్టుబడిదారీ విధానంలో వివిధ భాగాలను తెలిపే క్రమంలో సంపద కల్గిన పెట్టుబడిదార్లుగాను, సంపదలేని శ్రామికులుగాను విభజింపబడాన్ని వెబర్ తెలిపినారు. మార్కెటులోగల సర్వీసులను సంపద కలిగిన వర్గం దోపిడీ చేయడానికి కల ప్రత్యేక అవకాశాలను ఆ వర్గానికి ఉత్పత్తి శక్తులమీద, మూలధన నిధులమీద, మార్కెట్ అమ్మగల వస్తువుల మీద కల నియంత్రత్వాన్ని కూడా వివరించినారు. శ్రామికులకు ఈ అవకాశాలేవి ఉండవు. వారి వేతనాలు కనీస స్థాయిలో ఉంచబడుతాయి. వారికి ఇంకొక అవకాశమనేది ఉండదు. ఎందువలననగా వారి సొంత సాగుభూములను కల్గి వుండడాన్ని, వారి పనిముట్లతో చేతిపని చేసుకోగల అవకాశాన్నిగాని వ్యవస్థ నిర్మూలిస్తుంది. సమాజంలో కల ఆవశ్యక పరిస్థితులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1) మార్కెటులోగల స్వతంత్ర ఆర్థిక శ్రేణుల మధ్య అవిరళ పోరాటం.

2) ద్రవ్య ఆర్థిక వ్యవస్థ.

3) పేరుకు మాత్రమే స్వేచ్ఛ కలిగిన శ్రామికులు.

4) ఎటువంటి ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత మార్కెటు.

5) ఉత్పత్తి శక్తుల నుంచి వేరుచేయబడిన శ్రామికులు.

6) వ్యక్తి యాజమాన్యం.

వీటన్నింటిలో ఆర్థిక సంక్షోభానికి దారితీసే వైరుధ్యాలు గాని, లేక వ్యవస్థను సమూలంగా సేకరించే వర్గ పోరాట పాత్ర కాని వెబర్‌కు గోచరించలేదు. అతని దృష్టిలో పెట్టుబడిదారీ విధానం సంపదను పొందే సహేతుకచర్య. ఏ అవసరమైన దాని ఉద్యమిత్వ పద్ధతి ద్వారా ఒక శ్రేణి అవసరాలను పారిశ్రామికపరంగా తీర్చే విధానమున్నచోట ఈ పెట్టుబడిదారీ విధానం వుంటుంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, మూలధనగణక (Capital Accounting) మున్నదే సహేతుక మూలధన సంస్థ అనగా ఆధునిక గణక పద్ధతి (Book-keeping) ద్వారా దాని ఆదాయాన్ని పొందగల శక్తిని గణించగల సంస్థ.

పైన చెప్పిన విధంగా వెబర్ లెడ్జర్‌గురించి తెలిపిన విధానం వెబర్ రచించిన పుస్తకాన్ని ధనాన్ని ఆర్జించే ఒక మత పుస్తకమని కొద్దిమంది విమర్శించారు. వెబర్ పెట్టుబడిదారీ సమాజ ఆవిర్భావంతో ప్రొటెస్టాంటేసిమ్ పాత్రను అతిగా అంచనా వేయరాదని హెచ్చరించారు. ఆ హెచ్చరిక దృష్ట్యా పరిశీలించినప్పుడు, పెట్టుబడిదారీ సహేతుకత్వాన్ని అభిలషణీయంగా వెబర్ సమర్థించిన తీరుగాని, వ్యవస్థలో ఆత్మాశ్రయ ఎంపికలలో ఇమిడివున్నది. ఈ పెట్టుబడిదారీ సహేతుకత్వమే అని వారు భావించిన తీరు కాల్వినిస్టు వాదాన్ని బలపరుస్తుంది. ఒక వ్యక్తి ఏ పరిస్థితుల్లో జన్మించాడు అని కాకుండా మతపరమైన బాధ్యతగా ఒక వ్యక్తి తను ఎంపిక చేసుకున్న అంశాన్ని ఎంత కృషితో కూడుకున్నదయినప్పటికి, కొనసాగించడమనేది కాల్వినిస్టు వాదం. ఈ ప్రపంచపు దృక్పథం మీద ఎక్కువ దృష్టి సారించే సంచయనం కోసం పెట్టుబడుదారుని లాభాన్వేషణతో సమన్వయమవుతుంది.

పెట్టుబడిదారుని సాధించాలనే తపన, అతని ఆర్థిక ఆచరణకు ఆధారంగా వున్న ప్రాపంచిక దృక్పథం, బూర్జువా సహేతుకత్వాన్ని గురించే వెబర్ వాదనలకు కేంద్రమయినవి. పెట్టుబడిదారీ విధానపు స్ఫూర్తిమంతానికి, సాంప్రదాయకత్వానికి గల వ్యత్యాసాన్ని పెట్టుబడిదారీ ఉద్యమవాదకుల వారి వ్యాపార నీతి నియమాలకు అన్వయించడమే



BRAOU

కాక, శ్రామికులకు కూడా వెబర్ అనువర్తింపచేసినాడు. శ్రామికులు తక్కువ పని చేసి ఎక్కువ వేతనం పొందాలనుకోవడం అదేవిధంగా ఎక్కువ సౌకర్యాలు పొంది తక్కువ శ్రమించడం, క్రొత్త పనివిధానాలను నేర్చుకోవడానికి ఇచ్ఛ లేకపోవడమే కాక దానికి తగిన సామర్థ్యం లేకపోవడాన్ని సాంప్రదాయకత్వమని వెబర్ వ్యక్తీకరించారు. శాస్త్రీయుక్తంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విజ్ఞానం, ఉత్పాదకతలో వచ్చే పెంపుదలలు, దీర్ఘకాల పెట్టుబడుల మీద ఆధారపడిన ఆర్థిక ప్రక్రియల మీద వెబర్ తన దృష్టి సారించి, ఇవి ఏవిధంగా లాభసాటి వ్యవహారాలు క్రింద వర్గీకరించవచ్చో వెబర్ వివరించారు. ఊహాత్మక (Speculative) పద్ధతిలో లాభాలను గణించేదానికి భిన్నంగా, సహేతుకత్వంలో ఆర్థిక లాభాలను గడించే విధానాలను తెలిపినారు.

పెట్టుబడిదారీ విధానానికి కల అంతర్గత ఆత్మాశ్రయ ఉద్దేశ్యాలను బహిర్గతం చేయడంలో కాని, సమాజంలో పైకి ఎగబ్రాకాలనుకునే బూర్జువాను ఆదర్శవంతమైనదిగా చిత్రీకరించినప్పటికి పెట్టుబడిదారీ విధానానికి కల కొన్ని పరిమితులను వెబర్ తెలిపినారు. గతంలో చరిత్రలో లేనివిధంగా భౌతిక వస్తువులు, మానవ జీవితాలపై అధిక్యత పొందినందున మత విశ్వాసము నుంచి బయటపడిన విధంగా ఎగిరిపోయినది. విచేతన పెట్టుబడిదారీ విధానానికి ఈ మతపరమైన పునాదులవసరంలేదు. మత విశ్వాసాలనేవి చేరిపోయి గతించిన మత విశ్వాసాల ప్రేతాత్మలాగ మన జీవితాల్లో బాధ్యత అనే భావన మెదలుతున్నది అని పెట్టుబడిదారీ విధానంతో వస్తున్న మార్పులను గురించి వెబర్ తెలిపినారు.

ఇదే అంశాన్ని సాధారణ చరిత్రకు (General Economic History)లో వెబర్ తెలిపినారు. ఆధునిక ఆర్థిక మానవత్వానికి కల మత మూలం మత కారణంగా కోరికలను నియంత్రించుకుని సాధారణ జీవితం గడిపే భావాల నుంచి ఆర్థిక నీతి నియమాలు అరుదించినవి. ఇప్పుడు వాటికున్న మతపర భావనలు తొలగిపోయాయి. శాశ్వత సౌజ్యాన్ని అందిస్తామన్న ఆశ ఉన్నంత వరకు శ్రామికవర్గం వారికి చెందినదాన్ని అంగీకరించారు. కాని ఎప్పుడైతే ఈ ఆశ వమ్మయినదో, ఆర్థిక ప్రక్రియల్లో అహనుత్కులు, ఒత్తిళ్ళు అనివార్యం కావడమకాక, అవి వేగంగా పెరిగినవని వెబర్ తెలిపినారు. ఈవిధంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో తలెత్తుతున్న సంక్షోభాలను గురించి తెలిపినప్పటికి, వెబర్ సిద్ధాంతంలో పెట్టుబడిదారీ దశను అధిగమించే మరొక చారిత్రక దశను దేనినీ వెబర్ పేర్కొనలేదు. అందువలనే వారి రచనల్లో అసంతృప్తి కనబడుతుంది.

సహేతుకత్వాన్ని ఆధారం చేసుకొని న్యాయబద్ధమైన పెట్టుబడిదారీ ఆధిక్యతను వ్యవస్థీకృత రూపాన్ని వివరించడంతో సమస్యలు సంక్లిష్టమయినది. వెబర్ తెలిపిన మూడు అభిలషణీయమైన అధికారాల్లో, సహేతుకత్వ ఆధిక్యత (Rational domination) చట్టపరమైన ఆర్డినెన్సులో కల నమ్మకానికి అధికారాన్ని చెలాయించేవారి చట్టబద్ధతలో గల నమ్మకానికి అనుగుణ్యంగా వుంటుంది. ఉద్యోగస్వామ్యం పార్లమెంటు పాలన, ఈ వర్గీకరణ క్రిందికి వస్తాయి. ఒక లక్ష్యానికి సంబంధించిన సహేతుక చర్య సహేత అధికారంతో విడదీయలేని బంధాన్ని కలిగి వుంటుంది. ఇతర అధికారాలు అనగా సాంప్రదాయకమైన ఆకర్షణాత్మకమైన (Charismatic) అధికారాల్లో, సాంప్రదాయకమైన అనుభూతి పేరును, ఆకర్షణాత్మకమైనది. ఉద్రేకంమీద ఆధారపడినని నిజమైన అధికారంలో ఇవి కలగలిపి ఉండవచ్చునన్న అంశాన్ని వెబర్ పరిగణించలేదు.

## 19.9 పెట్టుబడిదారీ విధానం - ఉద్యోగ స్వామ్యం

ఉద్యోగస్వామ్య సమర్థత (Bureaucratic efficency)ని పెంపొందించడమే కాకుండా ఉద్యోగంలో రక్షణ కల్పించి విధులను సక్రమంగా నియమబద్ధంగా చేసేదిగా వుంటుంది. విధులు ఖచ్చితంగా నిర్వచింపబడుతాయి కాబట్టి. ఇది ఒక వ్యవస్థీకృత అధికారాన్ని అధీనతను నిర్మిస్తుంది. తన అధీనంలో ఉన్నవారి పనిని నియంత్రించే పై అధికార హక్కున గట్టిపర్చి ఉంది. పెట్టుబడిదారీ సహేతుకత్వాన్నిగురించి వెబర్ ప్రతిపాదనల దృష్ట్యా అటువంటి వ్యవస్థ ఉత్పాదకత్వాన్ని,

గరిష్ఠ సామర్థ్యాన్ని కలిగి ఉండే పరిస్థితులను సృష్టించడానికి అనవరతం కృషిచేస్తుంది. పెట్టుబడిదారీ విధానం ఇంకా ముందుకు సాగితే, చాలా సమర్థవంతమైన ఉద్యోగస్వామ్యంలతో ఒక అనుబంధాన్ని కలిగి ఉండడమేకాక, సామాజిక నడవడికి కావలసిన అన్ని స్థాయిల్లోను సహేతుక, సంఘటిత వ్యవస్థలతో ముడిపడి ఉంటుంది.

పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందే క్రమంలో ఉద్యోగస్వామ్య పాత్ర గురించి వెబర్ ప్రతిపాదనలను బిస్మార్క్ తరువాత కాలంలో జర్మనీలో ఉన్న రాజకీయ పరిస్థితులు ప్రభావితం చేసాయి.

ప్రష్యన్ జంకర్ భూస్వాములు, అర్థ- భూస్వామ్య నిరంకుశపాలన సివిల్ సర్వీసు ఉద్యోగస్వామ్యం, ఆఫీసర్ కార్ప్స్ మీద ఆధారపడిన ప్రష్యన్ నాయకత్వంలో జర్మన్ ఏకీకరణ జరిగింది. 1848 మార్క్స్ ఆదేశంలో గల బూర్జువాను తనలో తనకే నమ్మకం లేనిదిగాను, ఎటువంటి ప్రోత్సాహం లేనిదిగాను వర్ణించారు. 1895లో వెబర్ కూడా ఈవిధమైన భావన వ్యక్తీకరించారు. వెబర్ దృష్టిలో దేశాధికార ప్రయోజనాన్ని అందించవల్సిన వారుగానున్న బ్యూరోక్రసీ వర్గాలు కుంటుపడినాయి. వారికి ప్రత్యామ్నాయంగా వారి స్థానాన్ని ఆక్రమించగల శ్రామికులు అటువంటి పరిణతిని ప్రదర్శిస్తున్న ఆధారాలు లేవు. ప్రజల వల్ల ముప్పులేదు. పాలించేవారి ఆర్థిక పరిస్థితివల్ల ఉత్పన్నమయిన ప్రశ్నకాదు. కాని ఏ వర్గాలైతే ఊర్ధ్వముఖంగా అధిరోహిస్తూ, పాలకవర్గాలవుతున్నాయో వారి రాజకీయ పరిణతి అంతిమ సామాజిక - రాజకీయ సమస్య అవుతున్నదని వెబర్ పేర్కొన్నారు. ఈ కారణంగా వెబర్ ఒక అభిలషణీయమైన ఉద్యోగస్వామ్యం, పెట్టుబడిదారీ అభివృద్ధికి కావలసిన సహేతుక పరిస్థితులను కల్పించడానికి అవసరమవుతుందని అభిప్రాయపడినారు.

వెబర్ అభిలషణీయమైన నమూనాల కనుగుణ్యంగా మానవులు స్వేచ్ఛగా, సహేతుకంగా ఉంటారనుకున్నవారు ఒక పంజరంలో బందీలుగా ఉంటారన్న భావనతో వెబర్ సైద్ధాంతిక వ్యవస్థ ముగిస్తుంది. పెట్టుబడిదారీ విధానానికి అవశ్యకమైనదిగా, ప్రతి దశ వద్ద సమాజంలో పనిచేసే విధంగా ఉండే సహేతుకత్వాన్ని వెబర్ వ్యవస్థలో విమర్శబడింది. పెట్టుబడిదారీ విధాన చలనాత్మకత, దాని అంతర్గత వైరుధ్యాలు సంఘర్షణలు, దోపిడీ, ఎక్కువమంది ప్రజానీకపు బాధలనే ప్రశ్నలనేకాక, ఎక్కువ లాభాలను గడించే ఉద్దేశ్యంతో కూడా జతపడలేని పర్యవసానాలను కలిగి వుందనే అంశాన్ని వెబర్ కూడా హర్షించారు.

వెబర్ దృష్టిలో ఉత్పత్తికి కావలసిన సహేతుక సాంకేతిక విజ్ఞానాన్ని, అమలు చేయడానికి కావలసిన నిపుణత్వం శ్రామిక విభజనలనే అవశ్యకతలు ఉద్యోగస్వామ్యపు అధికారానికి మూలమవుతాయి. ఇందువల్లనే సోషలిస్టు పరివర్తనం ఉద్యోగస్వామ్యకరణ లేకుండా జరగదని వెబర్ అభిప్రాయపడినారు. వెబర్ నమూనాలో, బ్యూరోక్రసీ ఆధిపత్యం ఒక తప్పించుకోలేని సాంకేతిక ఆర్థిక సూత్రమయింది. వెబర్ తెలిపిన విధంగా ఉండే చట్టబద్ధ పరిపాలనలో అన్ని అంశాలను అమల చేయడానికి ఇదొక్కటే హామీ ఇవ్వగలదు. క్రమబద్ధమైన చట్టాలు, శాసనాల వ్యవస్థను అమలు చేయడానికి ఒక విశ్వరూపంగల ఉద్యోగస్వామ్యం అనగా ఎటువంటి వ్యక్తిగత సృజనాత్మకత చోటులేని వ్యవస్థలోనే సాధ్యపడుతుంది. ఇటువంటి వ్యవస్థలు విపరీత అణచివేతన తప్పించడానికి వెబర్ ప్లెబిసైటియన్ ప్రజాస్వామ్యమనే భావనొకదానిని వెలిబుచ్చారు.

పెట్టుబడిదారీ విధానాన్ని మించిన నాగరిక సమాజాన్ని వెబర్ ఊహించలేకపోయినారు. అందువలన వెబర్ విలువ తీర్మానాలనువేయలేదు. ఆత్మాశ్రయాంశాలు నీతికి సంబంధించినలోతైన వాస్తవాన్ని సామాజిక చర్యలు వ్యక్తీకరిస్తాయన్న నమ్మకాన్ని కలిగి వున్నవాడు కాబట్టి వెబర్ పెట్టుబడిదారీ విధానాన్ని అర్థం చేసుకోవడానికికొక ఉత్పన్న పద్ధతి **(Emanrative Approach)** ననుసరించాడు. సహేతుక ప్రవృత్తి నాధారంగా సృష్టించిన అభిలషణీయమైన నమూనాలు, పెట్టుబడిదారీ విధానానికి కల స్ఫూర్తిని గురించిన అన్వేషణలో ఇవి తేటతెల్లమవుతాయి. వెబర్ వ్యవస్థలో ఇతర అంశాలలో ప్రస్ఫుటమయ్యేది విశ్లేషణాత్మక తర్కము. అనగా అనుభవాత్మకత (Expiriecism), సహేతుకత్వము **(Rationalism)** శాస్త్రీయత్వ రూపం **(Positivism)** వీటి నాధారంగా మానవుల చర్యలను కార్యాచరణ వివరణలను ఇవ్వగలిగినాడు.

BRAOU

లాభాల కోసం పనిచేసే పెట్టుబడిదారీ విధానాన్ని ఒక నిర్దిష్టమైన రూపంగా ప్రపంచాన్ని ఆవరించడానికి వెబర్ తర్కాన్ని ఉపయోగించినారు. ప్రపంచంలో వర్గాలున్నాయి. ఆధిపత్యాన్ని నియోగించే వ్యవస్థలున్నాయి. దోపిడీచేసే పద్ధతులున్నాయి. కాని ఇవన్నీ సహేతుక గణనకు **(Rationalist Caliculation)** లోబడి ఒక రకమై, ఆర్థిక నిర్ణయత్వాంగా రూపుదిద్దుకొని అంతకు ముందు ఒక ప్రక్రియను సహేతుకంగా కొనసాగించటమనే సాధనాన్ని మానవ చర్యల అంతిమ లక్ష్యంగా మారుస్తుంది. కార్మికుల్లో లేక అప్పు తీసుకున్న వారిని పెట్టుబడిదారీ విధానం యజమాని లేని బానిసత్వంలోకి తోస్తుంది అనే వాదన. ఆ వ్యవస్థను నైతికంగా చర్చించడానికి వీలవుతుంది. సూత్రప్రాయంగా అధికారం చెలాయించే వారి పక్షానగాని, అధికారం క్రింద మగ్గుతున్న వారి పక్షానగాని ఇందులో పాలుపంచుకుంటున్నవారి వ్యక్తిగత ప్రవర్తన, నైతిక వాదనకు లోబడినది. ఎందుకనగా ఆ ప్రవర్తన పరాశ్రయాం పరిస్థితులచే నిర్ణయింపబడినది. వారు దీనికి తగిన విధంగా ప్రవర్తించినట్టయితే ఆర్థిక దివాలు కోరుతున్న వారిని భయపెట్టి, నిరుపయోగం చేస్తుందని వెబర్ అభిప్రాయపడినారు.

బూర్జువా స్పృహలోను, ప్రొటెస్టాంట్ నీతిమత్వంలో వెబర్ అభిలషణీయమైన నమూనాలు రూపొందింపబడినాయనుకొంటే వారి విశ్లేషణ పెట్టుబడిదారీ విధానంలో గల వైరుధ్యాలే ఆ వైరుధ్యాలను పరిష్కరించే శక్తులావిర్భావానికి తోడ్పడతాయన్న సిద్ధాంతం లేదు. మత విశ్వాసం మీద వెబర్‌కున్న నమ్మకంతోపాటు మానవులంతా అణువుల్లాగ విడి వ్యక్తులే అనే వాదం వెబర్ సిద్ధాంతంలో ద్యోతకమవుతుంది. అందువల్లను సామూహిక స్పృహ **(Collective consciousness)** ఒకటి ఉంటుందన్న అంశం. అది వ్యక్తుల సాధారణ కలయిక కన్నా భిన్నమైనదనేది ఈ సిద్ధాంతంలో లేదు. అందువలన వెబర్ వర్గీకరణ పెట్టుబడిదారీ విధానాన్ని మించినదొకటుందనే అంశాన్ని వెబర్ గుర్తించేటట్లు చేయలేదు.

## 19.10 సారాంశం

పెట్టుబడిదారీ విధానపు మౌలిక విలువ నుంచి దాని సామాజికానుభవాన్ని అమూర్తీకరించడమనేది వెబర్ విశ్లేషణలో కన్పడుతుంది. ఘనవ సామాజిక చర్యలకు ఆధారమైన నీతి విలువలు మారనిదే పెట్టుబడిదారీ విధానాన్ని త్రోసి రాజనలేమని వెబర్ అభిప్రాయపడినారు. మత విశ్వాసము, సాంస్కృతిక విలువల గురించి వెబర్ ప్రతిపాదనలు, భారతదేశాన్ని ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో ఆధునీకరించడానికి ఎంతవరకు తోడ్పడతాయాన్న అంశాన్ని ఎక్కువమంది సామాజిక శాస్త్రవేత్తలు పరిశీలించలేదు. కాని భారతదేశంలో కొన్ని దశాబ్దాలుగా అనుభవంలో వెలువడిన వాస్తవాలను ఆర్థికాభివృద్ధి ప్రక్రియలను సామాజిక మార్పును విశ్లేషించడానికి ఈ ప్రతిపాదనలు తోడ్పడవని యోగేంద్రసింగ్ అభిప్రాయం. ఎందుకనగా వెబర్ టాల్స్టాయ్ ఊహించిన సామాజిక నిర్మాణాన్ని కోరుకున్నాడు. వెబర్ కోరుకున్న సామాజిక నైతిక స్వరూపానికి టాల్స్టాయ్, గాంధీలు కోరుకున్న నైతి స్వరూపాలకు సారూప్యతలున్నాయి. పైవిధంగా వెబర్‌సహేతుకత్వాన్ని, దానికిగల నైతిక ప్రతిపాదనలను పరిశీలించిన సామాజిక శాస్త్రవేత్తగా పరిగణించవలసి ఉంటుంది.

BRAOU

## 19.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వానికి జవాబులు వ్రాయండి.**

1) షుంపీటర్ రూపొందించిన పెట్టుబడిదారీ అభివృద్ధి సిద్ధాంతాన్ని వివరించండి.

2) పెట్టుబడిదారీ విధానంలో వ్యాపార చక్రాలను వివరించండి.

3) పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిలో సామాజిక, రాజకీయ అంశాలతో పాటు మత, నైతికపరమైన అంశాల ఎలా పాత్రవహించే దానిలో వెబర్ విశ్లేషణ వివరించండి.

II. ఈ క్రింది వానిపై లఘు టీకలు వ్రాయండి.

1) సృజనాత్మ విధ్వంసం (Creative destruction)

2) నవకల్పనలు (Innovations)

3) పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి దశలలో పరపతి పొదుపు పాత్రను వ్రాయండి

## 19.12 ఉపయుక్త గ్రంథాలు


1. J.A. Scham peter "The Theory of Economic development.

2. J.A. Scham "Business Cycles - 2 Volumes.

3. J.A. Scham "Capitalism, Socialism and Democracy.


B R A O U


రచయిత

ఆచార్య ఎన్. విజయ

BRAOU

# ఖండం V: అల్పార్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్ర దృక్పథం-III

ప్రపంచంలో అన్ని దేశాలు కూడా దశల వారిగా అభివృద్ధి క్రమంలో అభివృద్ధి చెందినవి. ప్రస్తుతం అల్పా అభివృద్ధిలోనున్న దేశాలు ఏవైతే వున్నయో కాలగమనంలో ఎప్పుడోకప్పుడు పెట్టుబడిదారీ వ్యవస్థ మారతాయని సాంప్రదాయ మార్క్సిస్ట్‌ల విశ్వాసం. పెట్టుబడిదారీ వ్యవస్థలు మారిన పాశ్చాత్య దేశాలకు ఆ కాలంలో నున్న చారిత్రక, రాజకీయ పరిస్థితులు ఈ అల్పా అభివృద్ధి కల్గిన దేశాలకు అందుబాటు లేకపోవచ్చునని నవ్య మార్క్సిస్ట్‌లు వాదించారు. నేటి ఆధునిక కాలమందు ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం బహుళ ప్రాచుర్యం పొందింది. పెట్టుబడిదారీ విధానంలో దేశీయ స్థాయిలో ఉత్పత్తి సంబంధాలు ప్రధాన పాత్ర వహిస్తాయని సంప్రదాయ మార్క్సిస్ట్‌లు వాదించగా, అంతర్జాతీయ స్థాయిలో వినిమయ సంబంధాలే కీలకపాత్ర వహించగలవని నవ్య మార్క్సిస్ట్‌లు వెలిబుచ్చారు.

అదేవిధంగా వలస భారతదేశమందు జాతీయ స్థాయిలో ఆర్థిక వ్యవస్థలో కీలకాంశాలైన పేదరికం, నిరుద్యోగిత, ఆర్థిక దోపిడి వంటి పై జాతీయార్థక చింతనావాదుల దృష్టిని ఆకర్షించింది. వీరిలో ప్రముఖులైన దాదాబాయి నౌరోజీ, రమేశ్చంద్ర దత్తుడు, విశ్వేశ్వరయ్య, మానవేంద్రనాథ్ వంటి వారి ఆర్థిక చింతనను అలాగే వలస కాలంలోనూ, వలస పాలనలోనూ భారతదేశపు అల్పా ఆర్థికాభివృద్ధిని తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉన్నది.

**ఈ ఖండమందు మొత్తం 5 భాగాలు పొందుపర్చాం.**

భాగం-20: నవ్య మార్క్సిస్ట్‌ల దృక్పథం - భారన్, ఫ్రాంక్ సిద్ధాంత విశ్లేషణ.

భాగం-21: ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం.

భాగం-22: భారతదేశపు జాతీయార్థిక చింతన.

భాగం-23: వలస కాలంలో భారతదేశపు అల్పార్థికాభివృద్ధి.

భాగం-24: వలస కాలం అనంతరం భారతదేశంలో అల్పార్థికాభివృద్ధి.

BRAOU

BRAOU

# భాగం-20 : నవ్య మార్క్సిస్ట్ దృక్పథం
# బారన్, ఫ్రాంక్ సిద్ధాంతాల విశ్లేషణ

విషయ క్రమం


20.0. లక్ష్యాలు

20.1. పరిచయం

20.2. బారన్ సిద్ధాంత విశ్లేషణ

20.3. ఫ్రాంక్ సిద్ధాంత విశ్లేశణ

20.4. సారాంశం

20.5. నమూనా పరీక్షా ప్రశ్నలు

20.6. ఉపయుక్త గ్రంథాలు


## 20.0. లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన ఈ అంశాలు మీకు అర్ధమౌతాయి.

- నవ్య మార్క్సిస్టుల దృక్పథంలో ప్రపంచంలో వివిధ దేశాలు ఏవిధంగా దశల వారిగా అభివృద్ధి చెందాయి.
- అభివృద్ధి సిద్ధాంత ప్రతిపాదనలో బారన్, ఫ్రాంక్‌ల సిద్ధాంత విశ్లేషణ

BRAOU

## 20.1. పరిచయం

సాంప్రదాయక మార్క్సిస్టు దృక్పథం ప్రకారంగా ప్రపంచంలో అన్ని దేశాలు దశల వారిగా అభివృద్ధి చెందుతాయి. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రతి దేశం ఫ్యూడల్ వ్యవస్థ నుంచి, పెట్టుబడిదారీ వ్యవస్థ, తర్వాత సామ్యవాద దశలుగా అభివృద్ధి చెందుతాయి. అంటే ప్రస్తుతం అభివృద్ధి చెందని లేదా అల్పాభివృద్ధి దశలలో ఉన్న దేశాలు కూడా బాగా అభివృద్ధి చెందిన దేశాలలాగే పెట్టుబడిదారీ వ్యవస్థలుగా మారుతాయి. ఇంకొక విధంగా చెప్పాలంటే అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందని దేశాలకు ఒక నమూనా **(Model)**గా ఉంటాయి.

ఈ సాంప్రదాయక మార్క్సిస్టు సిద్ధాంతానికి భిన్నంగా, నవ్య మార్క్సిస్టు వాదం అభివృద్ధి విధానాన్ని వివరించుతుంది. నవ్య మార్క్సిస్టు దృక్పథం ప్రకారంగా బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థ కొన్ని చారిత్రక, రాజకీయ పరిస్థితులలో వీలైనదని, ఆ పరిస్థితులు ప్రస్తుతం అభివృద్ధి చెందే దేశాలకు అందుబాటులో లేవని అందువలన ఈ బడుగు దేశాలలో పాశ్చాత్య దేశాలలో బాగా పెట్టుబడిదారీ అభివృద్ధి సాధ్యం అని వివరణ నవ్య మార్క్సిస్టు అభివృద్ధి సిద్ధాంత ప్రతిపాదనలో ప్రముఖులుగా పరిగణించదగినవారు పాల్ బారన్ **(Paul A. Baran)** గుండర్ ఫ్రాంక్ **(A.Gunder Frank)**

## 20.2. బారన్ సిద్ధాంత విశ్లేషణ

బారన్ వ్రాసిన ""Political Economy of Growth" నవ్య మార్క్సిస్టు అల్పాభివృద్ధి సిద్ధాంతానికి నాంది. బారన్ సిద్ధాంతం ప్రకారంగా ప్రపంచంలోని అల్పాభివృద్ధికి కారణం గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థాధిపత్యం. ఈ అల్పాభివృద్ధి దేశాలలో మూలధన సమీకరణకు అడ్డంకై ఆ దేశాలలో మొలకెత్తుతున్న పారిశ్రామికీకరణను అణచివేస్తుంది. పాశ్చాత్య పెట్టుబడిదారీ విస్తరణ వలలో పడిన దేశాలన్నీ అటు ఫ్యూడల్ పెట్టుబడిదారీ వ్యవస్థల వికృత ప్రభావాలకులోనై, సామ్రాజ్యవాదపు దోపిడికి గురైనవి. సామ్రాజ్యవాద వ్యవస్థా వలయంలోని వచ్చిన దేశాలన్నీ వాటి స్వయం సంపత్తిని కోల్పోయి అల్పాభివృద్ధికి దిగజారిపోతాయి. ప్రపంచంలో ఒకప్పుడు సంపన్న దేశాలుగా వున్న దేశాలు కూడా పాశ్చాత్య పెట్టుబడిదారీ వలయంలో చిక్కి వెనుకబడిన దేశాలుగా మారుతాయి. అల్పాభివృద్ధి చెందిన దేశాలు పాశ్చాత్య దేశాలలాగే అభివృద్ధి చెందుతుందనుకోవడం భ్రమ.

ఒక సంపన్న దేశం ఒక అభివృద్ధి చెందని దేశంగా మారిన క్రమాన్ని, బ్రిటిష్ పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమంలో ఎలా సమ్మిళితమైనదన్న విషయాన్ని బారన్ భారతదేశాన్ని ఒక దృష్టాంతంగా తీసుకొని వివరించారు. బ్రిటిష్ పెట్టుబడిదారీ విధానం దండెత్తినందువల్ల భారతదేశం మీద పడిన విపత్తు ఊహించలేనంత స్థాయిలో దెబ్బతీసింది. భూస్వామ్య విధానం నుంచి పెట్టుబడిదారీ విధానానికి మార్పుచెందే క్రమం ఆ క్రమంలో వనరుల మూలధన సంచయనంలో ప్రధాన పాత్ర కల వనరుల తరలింపు, ఎక్కడైతే దాని కఠిన మార్గాన్ని తీసుకున్నాయో అక్కడ అనంతమైన బాధలు, క్లేశం, దీనత్వానికి కారణభూతమైంది. సమాజంలో కల ఆర్థిక మిగులును ఒక ఉపయోగిత నుంచి మరొక ఉపయోగితకు మార్చినందువల్ల కలిగే ఘర్షణలేకాక ఆ మిగులు సరిగా కూడు, గుడ్డా లేక ఎక్కువ పనిచేసిన వారి దగ్గర నుంచి రాబట్టుకున్నారు. ఈ కొద్దిపాటి మిగులే ఉత్పాదకత గల పెట్టుబడిగా ఉపయోగపడి, ఉత్పాదకత, ఉత్పత్తి పెరుగుదలకు ఒక పునాదిగా దోహదపడింది. బ్రిటన్ భారతదేశాన్నుండి బదిలీచేసిన మిగులు భారతదేశంలోనే పెట్టుబడి పెట్టి ఉన్నట్లయితే భారతదేశపు అభివృద్ధి తీరే విభిన్నంగా ఉండి, ప్రస్తుత నమోదయిన అసంతృప్తికరమైన అభివృద్ధి ఉండకపోవడమే కాకుండా భారతదేశానికున్న సంపన్నమైన సహజ వనరులు దాని ప్రజలకున్న శక్తి సామర్థ్యాల దృష్ట్యా ఆ దేశానికి తగిన ఆర్థికాభివృద్ధి స్థాయిని సాధించగల్గి ఉండేదేమో, ఏదిఏమైనాగాని, భారతదేశ భవిష్యత్తు తరాల విధి గత రెండు శతాబ్దాలలో భారతదేశాన్ని పీడని విపత్తును పోలి ఉండేది కాదేమో. కాని భారతదేశ ఆర్థిక శక్తికి జరిగిన హాని దాని ప్రజలను నిర్వీర్యులను చేయడమేకాక వారిని ఎల్లకాలము పీడని నష్టాన్ని కలుగజేసింది. మార్క్స్ అన్నట్లు అందుకు ముందు జరిగిన అంతర్యుద్ధాలు, దాడులు, విప్లవాలు, క్షామములు చిత్రంగా సంక్లిష్టంగా ఉండడమేకాక, వేగంగా భారతదేశపు నిర్మితిని నాశనం చేసినట్లన్పించినప్పటికి, అవి ఆ ఉపరితలాన్నే విచ్ఛిన్నం చేసినవిగాని అంతఃపొరల్లోకి పోలేదు. కాని ఇంగ్లాండు మాత్రం తిరిగి పునర్నిర్మాణానికి ఎటువంటి దాఖలాలు కనపడని విధంగా భారతదేశపు సమాజాన్ని విడగొట్టింది. అతని పాత ప్రపంచాన్ని పోగొట్టుకోవడమే కాకుండా, క్రొత్తది దరిదాపుల్లో లేకపోవడమే ప్రస్తుత హిందుస్తాన్ కల హిందువుకుండే దుఃఖానికి హేతువవుతున్నది. బ్రిటిష్ పరిపాలన భారతదేశంలో కల ప్రాచీనాచారాలన్నింటిని రూపామాపి దాని గత చరిత్ర నుంచి దానిని దూరం చేసింది.

బ్రిటిషు ప్రభుత్వం ఒక పథకం ప్రకారం భారతీయ సమాజానికి గల పునాదులను, దానికిగల సంబంధాలను నాశనం చేసింది. బ్రిటిషు ప్రభుత్వపు భూమి, పన్నుల విధానం భారతదేశపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. దానిస్థానే ఒక పరాన్నజీవి అయిన భూస్వామిని, ఒక వడ్డీవ్యాపారిని ప్రవేశపెట్టింది. దాని వాణిజ్య విధానం భారతదేశపు చేతిపని వారిని నాశనం చేయడమే కాక భారతదేశపు పట్టణాలలో కల మురికివాడలను జబ్బులతో బాధపడుతూ, ఆకలికి మాడే బీదవాళ్ళతో నింపివేసింది. దాని ఆర్థిక విధానం స్వదేశీ పారిశ్రామిక అభివృద్ధికి కల ఆరంభ సూచికలను తెగగొట్టి, ఒక క్షీణిస్తున్న సమాజంలో పోషణపొందుతున్న స్పెక్యులేటర్లను, చిన్న వ్యాపారులను, ఏజెంట్లను ప్రోత్సహించింది. భారతదేశపు వెనుకబాటుతనానికి పైవిధంగా కులాలను తెలిపినప్పటికి, బాలన్ మార్క్స్ అభిప్రాయానికి దానిని బలపరిచినారు.

BRAOU

బ్రిటిష్ రాకపూర్వం ఉన్న సంస్కృతి అభిలషణీయమైనదన్న విధంగా కాకుండా అవి కూడా ఒకవిధంగా ప్రాచీన నిరంకుశత్వానికి ప్రతీకత. కాని భారతదేశం దానికది స్వతంత్రంగా ఉండినట్లయితే అది తక్కువ కాలంలో పైన తెలిపిన విధంగా క్షీణదశకు దిగజారకుండా ఇంకొక సంపన్నమైన, మెరుగైన సమాజంగా రూపొంది ఉండేది. అయితే ఆ విధంగా మార్పు చెందడానికి ఆ దేశము కూడా ఒక బూర్జువా విప్లవాన్ని అనుభవించిన తరువాత పెట్టుబడిదారీ విధానాన్ని దీర్ఘకాలముండడమే అభివృద్ధిని సాంధించాయో అలాగే భారతదేశం కూడా దాని భవితవ్యాన్ని దాని పంథాలో నిర్ణయించుకునేందుకు దాని వనరులను దాని లాభం కోసం ఉపయోగించుకునేందుకు, దాని ప్రజలు ఉన్నతి కోసం దాని శక్తి సామర్థ్యాలను ఉపయోగించినందువల్ల భారతదేశపు వేరే విధంగా ఉండడానికి ఆస్కారముండేది. బారన్ దృష్టిలో ఈవిధంగా భవిష్యత్తును ఊహించడం సహేతుకమైనదే ఎందుకనగా అల్పాభివృద్ధి చెందిన దేశాలలో సంచయనమయిన సంపదను, ఉత్పత్తిని విస్తృతంగా తరలించడంగాని, వాటి దేశీయ ఆర్థిక వృద్ధిని వక్రీకరించడం నిర్దాక్షిణ్యంగా వారిని అణచివేయడంగాని వాటి సామాజి, రాజకీయ, సాంస్కృతిక జీవనాన్ని పశ్చిమ పెట్టుబడిదారీ విధానాన్ని, ఒక పద్ధతిననుసరించి వికృతపరచడంగాని జరగకుండా ఉండడానికై ఊహాచిత్రం ఒక ప్రత్యామ్నాయం.

పొరుగు దేశాల దుర్భిదిని అధిగమించిన ఒకే ఒక ఆసియా దేశం జపాన్. జపాన్ చరిత్ర చూస్తే అది సాపేక్షికంగా ఎలా ఆర్థికాభివృద్ధి చెందినదనేది విదితమవుతుంది. పశ్చిమ పెట్టుబడిదారీ విధానం, భారతదేశాన్ని ధ్వంసం చేస్తూ, ఆఫ్రికా మీద పట్టును సంపాయించి, లాటిన్ అమెరికాను వశపర్చుకొని, చైనాపై విజయాన్ని సాధిస్తున్న కాలంలో ఇతర ఆసియా దేశాల మాదిరి జపాన్‌లో పరిస్థితులు కూడా ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా లేవు. ఇతర దేశాలకన్నా భూస్వామ్య విధానం విధించే పరిమితులు ఇక్కడ హెచ్చుస్థాయిలో ఉండడమేగాక అంతర్గత వైరుధ్యాలను కలిగి ఉన్నది. అయితే తక్కిన దేశాల వలె జపాను వలస రాజ్యంగా మారినందున దోపిడీకి గురికాలేదు.

జపాన్ అభివృద్ధి క్రమం దృష్ట్యా బారన్ రెండు ప్రశ్నలు లేవనెత్తి, వాటి ద్వారా అభివృద్ధికి గల కారణాలను వివరించారు. ప్రస్తుతం అల్పాభివృద్ధి చెందిన దేశాలకు విభిన్నంగా జపాన్ వేరే పంథాలో అభివృద్ధి కావడానికి ఏది దోహదపడింది? జపాన్ పెట్టుబడి విధానానికి ఇంజన్ వంటిదైనా ఎడతెగకుండా శక్తివంతంగా పనిచేసిన బూర్జువా అధీనంలోగల రాజ్యానికి కారణమైన బూర్జువా విప్లవం జపాన్‌లో రావడానికి కల చారిత్రాత్మక శక్తుల కలయిక ఎటువంటిది? ఈ ప్రశ్నలకు జవాబుగా బారన్ ఏమిని తెలిపారనగా ఆసియాలో జపాన్ ఒక్కటే ఒక వలస క్రింద మారనిది, పశ్చిమ యూరోపియన్ లేక అమెరికన్ పెట్టుబడిదారి విధానం మీద ఆధారపడినది లేబట్టి ఈ దేశానికి మాత్రం స్వతంత్రంగా జాతీయాభివృద్ధిని సాధించడానికి అవకాశం లభించింది. జపాన్ లభించిన అదృష్ట మలుపుకుగల కారణాల్లో ఒక ముఖ్యమైన కారణమేమనగా జపాను ప్రజల దారిద్ర్యం వెనుకబడిన తనం సహజ వనరుల కొరత పశ్చిమ దేశాల పరిశ్రమలకు ముడిసరుకులు ఏవి ఇవ్వలేకపోవడమే కాకుండా, జపనీస్ మార్కెటు కూడా విదేశీ వస్తువులకు ఎక్కువ గిరాకీలను కలిగించేదిగా లేదు. అందువల్లనే పశ్చిమ యూరోపియన్ పెట్టుబడిదార్లకు లాటిన్ అమెరికాలో బంగారం కొరకు గాని ఆఫ్రికాలో గల వృక్ష సంపద జంతు సంపద ఖనిజాలకు గాని ఇండీస్‌లోగల అంతులేని సంపదలకు గాని చైనా మార్కెట్లు, గురించి గాని వారికున్న అణచుకోలేని ఆకర్షణ జపాన్ దిశగా కలగలేదు.

బారన్ దృష్టిలో ఈ చారిత్రక నేపథ్యం అభివృద్ధి కావలసిన కొన్ని ముఖ్యాంశాలను వెల్లడిస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన దేశాల అభివృద్ధి క్రమమే వేరుగా ఉండేది. అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన దేశాలను అణిచి, దోపిడి చేయడం కన్నా నిజమైన సహకారాన్ని సహాయాన్ని అందచేసి ఉన్నట్లయితే ఆ దేశాల అభివృద్ధి పురోగమనం తక్కువ మానవ బలి, బాధలతో నింపాదిగా సాగేది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో పశ్చిమ దేశాల సంస్కృతి, శాస్త్రము సాంకేతిక విజ్ఞానాన్ని ఘర్షణలు పుట్టించని విధంగా ప్రతిష్టించి ఉంటే, అది ఆర్థిక ప్రగతికి ఒక శక్తివంతమైన పరోక్షకారకంగా సహాయపడేది. బలహీన దేశాలకు దౌర్జన్యంతో, వాటిని నాశనం చేస్తూ, జంతువుల్లాగ ఒకసారి మీదపడి కబళించి పశ్చిమ పెట్టుబడిదారీ విధానం గణనకు సాధ్యంకాని విధంగా వాటి అభివృద్ధిని చిన్నాభిన్నం చేసింది. అమెరికా అభివృద్ధిలో బ్రిటిషు శాస్త్రం, బ్రిటిషు సాంకేతిక విజ్ఞానం నిర్వహించిన పాత్రకు అదే బ్రిటిషు నల్లమందు చైనాలో నిర్వహించిన

BRAOU

పాత్రను సాపేక్షికంగా చూసినట్లయితే ఈ వ్యత్యాసం తేటతెల్లమవుతుంది. ఈవిధంగా దేశాల మధ్య అభివృద్ధికి గల మౌలిక తేడాలను వివరించిన తమము, బారన్ వెనుకబడిన తనాన్ని వివరించడానికి ఆర్థిక మిగులు అనే భావనను ప్రతిపాదించారు. ఈ ఆర్థిక మిగులు ఎలా ఉత్పన్నమవుతుంది. ఎలా సమాజంలో విలీనమవుతుంది అనేది బారన్ వివరణలో ముఖ్యమైన స్థానాన్ని కలిగి వుంది. దీనిని ఈవిధంగా నిర్వచించారు. ఒక సమాజపు ప్రస్తుత వాస్తవ ఉత్పత్తి దాని వాస్తవ వినియోగానికి మధ్యగల వ్యత్యాసమే ఆర్థిక మిగులు. ఈ ఆర్థిక మిగులు అనే భావన దృష్ట్యా వెనుకబడిన తనాన్ని బారన్ వర్గీకరించారు. ప్రస్తుత అల్పాభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికి వరసలుగా వున్న విధంగా కాకపోయినా అభివృద్ధి చెందిన దేశాలు క్రొత్త రూపాలలో అంతకు ముందున్నంత ప్రత్యక్ష దోపిడి లేనప్పటికి, ఏదో కొంత మోతాదులో కొన్ని తేడాలతో అల్పాభివృద్ధి దేశాల పురోగతిని నియంత్రిస్తూనే ఉన్నాయి. అందువలన వెనుకబడిన తనానికి కొన్ని లక్షణాలను పేర్కొనవచ్చు.

అల్పాభివృద్ధి అనే పేరే సూచిస్తున్నట్టు, అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ఉత్పత్తి తక్కువగా ఉండి, మానవ భౌతిక వనరులను అతి తక్కువ స్థాయిలో ఉపయోగించడమో లేక అసలు ఉపయోగించకపోవడమో జరుగుతున్నది. ఈ దేశాల్లో కల పెట్టుబడిదారీ విధానం సాంకేతిక ప్రగతి, సామాజిక మార్పుకు, ఆర్థిక పెంపుదలకు ఒక ఇంజన్ లాగా పనిచేయాల్సిందిపోయి, ఈ దేశాల్లో అది ఆర్థిక స్తంభనకు, ప్రాచీన సాంకేతిక విజ్ఞానానికి, సామాజికంగా వెనుకబడటానికి ఒక చట్టమయింది.

మొత్తం ఉత్పత్తి ఆదాయ పరిమాణం మీద ఎంతమేరకు ఆర్థిక మిగులు ఆధారపడుతుంది అనే అంశం దృష్ట్యా పరిశీలించినప్పుడు, వెనుకబడిన పెట్టుబడిదారీ దేశాలలో ఆర్థిక మిగులు అవశ్యకంగా తక్కువ ఉంటుంది.

అనగా దీని అర్థం ఇంత మొత్తం ఆదాయంలో తక్కువ శాతముందని కాదు. దీనికి విపర్యయంగా ఉత్పాదకత గల జనాభా వినియోగం అతి తక్కువ స్థాయికిపోయి, అతి తక్కువ స్థాయితో సమానంగా ఉండడంకాక కొన్ని దేశాలలో ఈ స్థాయికన్నా కూడా తక్కువ ఉండడం కద్దు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు ఆర్థిక మిగులు నిరపేక్షస్థాయిలో తక్కువైనప్పటికి, జాతీయాదాయంలో తన వాటా సుమారు అభివృద్ధి చెందిన దేశాలతో మాదిరే ఎక్కువగా ఉంటుంది.

ఈ ఆర్థిక మిగులు ఎలా ఉపయోగించబడుతున్నదన్న విషయంలో తేడాలు కన్పిస్తాయి. ఆర్థికంగా వెనుకబడిన తనానికి ఒక ప్రత్యేక లక్షణమేమనగా జనాభాలో ఎక్కువ శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉండడమే కాక, జాతీయోత్పత్తిలో వ్యవసాయోత్పత్తిలో ఎక్కువ శాతం జీవన భృతి కోసం శ్రమించే రైతులే వ్యవసాయం మీద ఆధారపడిన జనాభాలో ఎక్కువ శాతం ఉంటారు. వారి కమతాలు చిన్నవిగా ఉండడమే కాక, ఉత్పాదకత కూడా అతి తక్కువగా ఉంటుంది. ఎక్కువ మంది వ్యవసాయదారుల ఉత్పాదకత అతి తక్కువగా ఉంటుంది. కాబట్టి వారు వ్యవసాయ రంగాన్ని వీడినప్పటికి వ్యవసాయరంగ ఉత్పత్తి తగ్గదు. ఈ కమతాలకు ఎక్కువ మంది భాటకం చెల్లించి మిగిలిన ఉత్పత్తిలోనే కుటుంబాలను పోషించాల్సి ఉంటుంది. ఎక్కువ మంది అంతకు ముందు చేసిన అప్పులమీద వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈవిధమైన చెల్లింపులు అల్పాభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో సగభాగాన్ని మింగేస్తాయి. అతనికొచ్చే ఆదాయం అతను ఏ వర్తక నిబంధనల్లో ఉత్పత్తిని అమ్మాల్సి ఉంటుందనే అంశం మీద ఆధారపడి ఉంటుంది. మధ్యవర్తులు దళారులు ఎక్కువ దోపిడి చేసినందువల్ల అతనికి తక్కువ ధరలు అతని ఉత్పత్తికి లభించి, అతను కొనుగోలుచేసే కొద్దిపాటి పారిశ్రామిక వస్తువులకు ఎక్కువ ధర చెల్లిస్తాడు. ఈవిధంగా వ్యవసాయ రంగంలో రైతుల వద్ద పోగమే ఆర్థిక మిగులను భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, వర్తకులు, రాజ్యం కబళిస్తాయి.

ఆర్థిక మిగులును సొంతం చేసుకునే వ్యవసాయేతర నాలుగవ లబ్ధిదారు రాజ్యం. రాజ్యపు వాటా దేశానికి దేశానికి మధ్య తేడా ఉన్నది. లాటిన్ అమెరికా, ఫిలిప్పైన్స్‌లలో ఈ వాటా తక్కువగా ఉంది. వెనిజులా, తూర్పు పెట్రోలియం దేశాల్లో ప్రభుత్వ రెవెన్యూను రాబట్టే విధానాల్లో కూడా తేడాలున్నాయి. పెట్రోలియం ఉత్పత్తిచేసే దేశాల్లో ఆర్థిక మిగులు బదిలీలే ప్రభుత్వ రాబళ్ళుని గుర్తించవచ్చు. కాని మిగతా దేశాల్లో ప్రజా వినియోగాన్ని మొత్తం ఉత్పత్తిలో ఉన్న వాటాను

BRAOU

కుదించి ఆర్థిక మిగులుకు కలిపేయవచ్చు. మొదటి విధంలో దేశమ్యాలు ఎక్కువగా పన్నులు ఎగుమతి సుంకాలు, విదేశీ సంస్థలు చెల్లించే రాయల్టీలు కలిగి ఉంటాయి. రెండవ విధంలో దిగుమతి సుంకాలు రూపంలో కాని లేక ప్రజాబాహుళ్యం వాడే వస్తువుల మీద విధించే ఎక్సైజ్ వంటి పరోక్ష పన్నులు లేక ద్రవ్యోల్బణ పరిస్థితులకు దారితీసే ద్రవ్యాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కాని వనరులను సమీకరించుకుంటుంది.

పశ్చిమ దేశాల ఆర్థికవేత్తల వ్రాతల్లో వెలువడే అభిప్రాయాలకు భిన్నంగా అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ఆ దేశపు ఉత్పత్తి అవకాశాలకు అనుగుణంగా పెట్టుబడి పెట్టే వాస్తవిక ఆర్థిక మిగులే ఒక ప్రధాన అడ్డంకి. పెట్టుబడిగా మారడానికి శక్యమయ్యే ఆర్థిక మిగులు **(Potential Economic Surplus)** ఈ దేశాల్లో హెచ్చుగానే వుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో మాదిరి దీని నిరాపేక్ష విలువ హెచ్చుగా ఉండదు. కాని ఆ దేశపు జాతీయాదాయంలో శాతముగా పరిగణించినప్పుడు ఇది హెచ్చుస్థాయిలో ఉంటుంది. ఈ పెట్టుబడి ద్వారా ఆ దేశాలు హెచ్చుస్థాయిలో వృద్ధి రేట్లను సాధించవచ్చు. అల్పాభివృద్ధి చెందిన దేశాలు ఈ శక్యమయ్యే మిగులును ఎలా ఉపయోగిస్తారనేది వేగంగాను జరగాల్సిన ఆర్థికాభివృద్ధికొక అడ్డంకి, పై తరగతుల వారిచే వివిధ రూపాలలో విరివిగా వినియోగం, దేశంలోను, విదేశంలోను కూడబెట్టిన ధనాభివృద్ధి, అతి హెచ్చుగా ఉండే అనుత్పాదక ఉద్యోగస్వామ్య, అంతకన్నా ఖరీదైన, అలాగే అవశ్యకంగాని మిలటరీ సిబ్బంది ఇవన్నీ ఆ ఆర్థిక మిగులను మ్రింగేస్తాయి. ఇందులో చాలా ఎక్కువ వాటా విదేశీ మూలధనం తరలిస్తుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో కల పెట్టుబడులకన్నా, అల్పాభివృద్ధి చెందిన దేశాలో కల పెట్టుబడులు సంపాదించే లాభాలు చాలా హెచ్చుగా ఉంటాయి.

మూలధనపు కొరత ఆర్థికాభివృద్ధికి ఒక బంధకమైనదనే తప్పుడు భావనకు అనుగుణంగా ముడిసరుకులు ఉత్పత్తిచేసే దేశాల్లో వర్తక నిబంధనలు క్షీణించినందువల్లనే ఆర్థికాభివృద్ధి వెనుకంజ వేస్తున్నదనే వాదన ఒకటుంది. దీని వాస్తవికతను ప్రశ్నించినప్పటికి, ఆర్థికాభివృద్ధికి దీని ప్రాముఖ్యతను ప్రశ్నించకుండా వుండలేం. దీనికి కారణాలు రెండు. మొదటగా చాలా అభివృద్ధి చెందిన దేశాల్లో వర్తక నిబంధనలకే వాటికి అర్థాన్ని సమన్వయం చేయలేం. ఉదాహరణకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలను తగ్గించుకోవడం కోసం చమురు కంపెనీలు వాటి ధరలను, వాటి లాభాలను తిమ్మిని బమ్మిని చేస్తాయి. ఆయిల్ కంపెనీలకు ఏదైతే వర్తిస్తుందో అదే ఇతర ముడిసరుకుల ఎగుమతి ఉత్పత్తి సంస్థలకు వర్తిస్తుంది. ఒక కాలంలో ఏదైతే లాభకరమో దానిననుసరించి, ఎక్కువ ధరలను చూపించడమో లేక తక్కువ ధరలను చూపించడమో అలాగే ఆ దేశపు పన్నుల విధానం, రాయల్టీలను రాబట్టుకునే విధానాన్ని బట్టి ఎక్కువ లాభాలను లేదా తక్కువ లాభాలను చూపిస్తారు. అదేవిధంగా అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ముడిసరుకుల ధరలనాధారం చేసుకుని వర్తక నిబంధనల్లో వచ్చే మార్పులు ఆ దేశానికి ఎటువంటి తేడాను కలుగచేయవు. ఎగుమతి చేస్తున్న ముడిసరుకుల ధరలు హెచ్చుగా ఉంటే శ్రామికులు ఎక్కువ వేతనాలు కావాలని, రైతులు ఎక్కువ గిట్టుబాటు ధరలు కావాలని అడగవచ్చు. అదే ధరలు తక్కువైనపుడు, ఆ ఉత్పత్తి సంస్థ మూతపడి నిరుద్యోగిత ప్రబలవచ్చు. ముడిసరుకులు అవ్యాకోచంగా ఉంటుంది.

కాబట్టి డిమాండ్‌లో వచ్చే మార్పులే ధరల మార్పుకు కారణమై లాభాలస్థాయిని నిర్ణయిస్తాయి. ఈ లాభాలు తగ్గినట్లయితే ఇతర దేశాలకు పంపే చెల్లింపులు తక్కువవుతాయే కాని దేశ ఆర్థికాభివృద్ధి ఏవిధంగానూ ప్రభావితమవదు. దీనికి విపర్యాయంగా లాభాలు పెరిగితే, అవి కూడా ఇతర దేశాల బదిలీ అయ్యే చెల్లింపులను అధికం చేస్తాయి కాని ఆర్థికాభివృద్ధిని ఏమాత్రం ప్రభావితం చెయ్యదు. కాని ఈ లాభాలు దేశంలో కల విదేశీ సంస్థలకు కాక టోకు వ్యాపారులకు, ఎగుమతిదార్లకు లభిస్తే ఈ లాభాలను పంచేస్తారనేది వర్తక నిబంధనకుల ఆర్థికాభివృద్ధితో ఉండే సంబంధం.

రెండవ అంశం కూడా ఆర్థికాభివృద్ధి గురించి వ్రాసిన గ్రంథాలలో అల్పాభివృద్ధికి కల కారణంగా తెలుపబడుతున్నదేదనగా ఉద్యమిత్వలోపం. ఇది కూడా ఒక వేలం వెర్రి లాంటిది. వేబర్, షుంపిటర్ రచనల్లో ఈ అంశాన్ని ప్రస్తావించడం

BRAOU

జరిగింది. వారు చెప్పకపోయినప్పటికీ ఇతర ఆర్థిక శాస్త్రవేత్తలు ఈ అంశాన్ని చాలా ప్రస్ఫుటంగా వారి రచనల్లో వివరించడం జరిగింది. అభమోలిజ్ అనే శాస్త్రవేత్త అభివృద్ధి చెందిన దేశాలకు, అల్పాభివృద్ధి చెందిన దేశాలకు పెట్టుబడిగల వ్యత్యాసాలుండటానికి కారణము చెందిన ఉద్యమితత్వమున్న వర్గపు సైజు, శక్తి వారి వ్యవహార దక్షత. కోల్ అనే మరో ఆర్థిక శాస్త్రవేత్త ఉద్యమదారుడే ఆధునిక ఆర్థిక చరిత్రకు కీలకమైన మనిషి, ఆర్థికశాస్త్రంలో కీలకమైన మనిషి అని తెలిపినవారు. ఇది చర్విత చరణం లాంటిది. దీన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ఇది తెలిపేదేమనగా పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం లేకపోతే పెట్టుబడిదారులు ఉండరని దాని విపర్సలో వాస్తవమని. ప్రతి సమాజంలో చరిత్రలో అత్యావశకత నిరంకుశత్వం కల ఉద్యమిత్వమని అన్నారు. వారు అవకాశమొచ్చినపుడు నవకల్పనలను ప్రవేశపెట్టగలిగారు. అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అధికారాన్ని చలాయించారు. ఆదిమ జాతులున్న సమాజంలో గణ నాయకుడు, అలానే వీరులు, రాజ కొలువులో పనిచేసినవారు, మఠాధిపతులు - వీరందరూ ఈ కోవకు చెందినవారే. తరువాత కాలంలో వర్తక యువరాజులు, సాహసికులు, అన్వేషికులు, శాస్త్రంలో మార్గదర్శులు ఈ పాత్రను నిర్వర్తించాయి. ఆధునిక పెట్టుబడిదారీ విధానంలో ఉద్యమదారుడు, పారిశ్రామిక ఉత్పత్తిని యజమాన్యాలు చేసి లేక విత్తాన్ని లభ్యపరచుకునే విద్యను లోదిట్ట అయి అతని ఆధీనంలోకి ఎంతో మూలధనాన్ని కేంద్రీకరించుకున్నాడు. ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఒక మేధావి - మేధావులు అని కులాల్లో ఉన్నారు - మూలధన సంచయనం ఎలా చేయాలో తెలుసుకుని, అది చేయడానికి అనువైన మార్గం పారిశ్రామిక ఉత్పత్తి సంస్థల్లో పెట్టుబడి పెట్టడమే అని కనుగొన్నాడు. అందువలన సామాజిక, చారిత్రక నేపథ్యంలో రాని ఈ అంశాన్ని పరిశీలించకుండా ఉద్యమిత్వము సరిపోయినంతగా లేదు కాబట్టి అల్పాభివృద్ధి చెందిన దేశాలు వెనుకబాటు తనం కలిగి ఉన్నాయనేది ఒక వాస్తవ విషయాన్ని తెలుపడం అవుతుందేగాని ఆర్థికాభివృద్ధి ఒక సాధారణ సిద్ధాంతం కానేరదు. అల్పాభివృద్ధిచెందిన దేశాల్లో ఉద్యమిత్వ శక్తి అపారంగా ఉంది. భారతదేశంలో గాని లాటిన్ అమెరికా దేశాల్లో గాని వెనుకబడిన యూరోపియన్ దేశాల్లో గాని ఎంతో మంది యుక్తిపరులు, ఉప యుక్తిపరులు నష్టాన్ని భరించడానికి సిద్ధంగా ఉన్నారు. నిశితంగా లాభనష్టాలను బేరీజు వేసుకునే ఉద్యమదారులు ఉన్న అవకాశాలను సమీక్షించుకుంటు వనరులను సమీకరించి అత్యంత లాభకరంగా ఉండే విధంగా వారి లాభాలను గరిష్టీకరించుకున్నారు. ప్రస్తుతమున్న సామాజిక, ఆర్థిక నిర్మతిలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకుంటున్న వారే కాని సృష్టి లేదని కాదు. ఈ దేశాల్లో ఉద్యమదార్లనే వర్గం లేకకాదు కాని వ్యాపార సంస్థలు ఎక్కువ భాగంగా పంపిణీ వ్యవహారాల్లో ఎగుమతుల్లో, దిగుమతుల్లో, రియల్ఎస్టేటు, స్పెక్యులేషన్ వడ్డీ వ్యాపారంలో కేంద్రీకృతమైనాయి.

వెనుకబడిన తనానికి జనాభా పెరుగుదల ఒక కారణమనేది పశ్చిమ ఆర్థికవేత్తల దృక్పథం. మరణాల రేటు తగ్గి, జననాల రేటు హెచ్చుగా ఉన్నందున జనాభా పెరిగి తలసరి ఆదాయం వేగంగా పెరగకుండా అడ్డుపడుతుంది. ఈ దేశాల్లో అభివృద్ధి చెందవు అనేది ఆర్థిక శాస్త్రవేత్తల దృక్పథం. ఈ విధమైన వివరణ పాలనావర్గ స్వార్థాలకు అనుగుణంగా ఉంటుంది. ఎందుకనగా ఈ వివరణలో ప్రకృతిలో అవసరంగా ఉండే సూత్రాలు అధిక జనాభాకు వివరిస్తాయి. కాని పెట్టుబడిదారీ విధాన చారిత్రక సూత్రాలు వివరించవు. మాల్థస్ ఉన్నప్పుడు ఉన్న శాస్త్రంలో జనాభా సిద్ధాంతానికి సంబంధమున్నప్పటికి ఇప్పటికి వివరణకు నేటి శాస్త్రంలో ఏ మాత్రం సంబంధం లేదు. నికృష్ట జీవన ప్రమాణాలు, క్షామలు, అంటువ్యాధులు, జనాభా సాంద్రత ఎక్కువ ఉన్నందువల్లే రాలేదు. ఎక్కువ లేని దేశాల్లో కూడా ఉన్నాయి. పారిశ్రామికీకరణ ఏ డిగ్రీలో ఉంది అన్నదే తలసరి ఆదాయాన్ని నిర్ణయిస్తుంది. కాని జన సాంద్రత కాదు. అందుకని ఒక దేశంలో ఉన్న దారిద్ర్యం ఆ దేశపు జనాభా వలనే కలుగుతున్నదనేది ఒక కట్టుకథ. కోలిన్ క్లార్క్ అనే ఆర్థిక శాస్త్రవేత్త ప్రకారం క్రొత్త భూములను సాగులోకి తీసుకురావడం వలనే కాకుండా శాస్త్రీయ విజ్ఞానాన్ని నుపయోగించాలి. కావలసినంత ఉత్పత్తి చేయవచ్చు. మనుష్యజాతి ఎంత సాంకేతిక ప్రగతిని సాధించుకుందంటే, వారికి లభ్యమవుతున్న వనరులతో జీవన భృతి కాదు. పుష్కలంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ఒక బ్రిటిషు శాస్త్రవేత్త తెలిపినారు. అధిక జనాభా అనేది సహజవనరులతో పోల్చి చెప్పాల్సి ఉంటుంది. ప్రస్తుత కాలంలో ఆ దేశంలో కల ఉత్పాదకత శక్తితో పోల్చి చెప్పాల్సి ఉంటుంది. జనాభా వత్తిడి ఎంగెల్సు తెలిపినట్లు జీవనభృతికే కావలసిన వనరులను మీదకాదు ఉద్యోగితనిచ్చే వనరులమీద ఆధారపడి వుంటుంది.

ఉద్యోగితకు ఆవశ్యకమైన వనరుల సప్లై సహజంగా ఇవ్వబడిన అంశం కాదు. అది ఒక సామాజిక అంశమవుతుంది. కాబట్టి దాన్ని అర్థం చేసుకుని పరిష్కారాలు కనుగొనవచ్చు. ఒక హేతుబద్ధ సమాజంలో మానవజాతి ఉత్పాదక సంపదను పెంపుచేసేందుకు పెట్టుబడి పెట్టిన వాస్తవ ఆర్థిక మిగులుకు, ఇదే అంశం కోసం పెట్టుబడి పెట్టగల సాధ్యమయ్యే ఆర్థిక మిగులుతో ఉన్న వ్యత్యాసం అతి హెచ్చుస్థాయిలో పెరిగింది. ఇది అభివృద్ధి చెందిన దేశాల్లో, అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ద్యోతకమవుతుంది. కాబట్టి కొద్దికాలంలోనే ఉత్పత్తి అవకాశాలను ఎంతో ఉన్నతస్థాయిని చేరుకునేటట్టు చేయవచ్చు. అందుకని జనాభా అభివృద్ధికి, ఆహార ధాన్యాల సరఫరాకు కల పోటీని, జనాభాకు ఆర్థికాభివృద్ధి కల పోటీగా అభివర్ణించాల్సి ఉంటుంది. అధిక జనాభా కల రెడు సమస్యలను ఒక్క ఆర్థికాభివృద్ధే పరిష్కరించగలదు. అది ఆహార ధాన్యాల సరఫరా పెంచడంతో పాటు జనాభా వృద్ధిని తగ్గిస్తుంది.

ఆర్థికాభివృద్ధి ప్రస్తుత కాలంలో ఎక్కువ మంది ప్రజానీకానికి ఎంతో అవసరం. ప్రతి సంవత్సరం ఏమీ చెయనట్లయితే వెనుకబడిన దేశాల ప్రజల బాధలు మరింత జటిలమవుతాయి. అల్పాభివృద్ధి, ఆర్థిక జనాభా, రోగాలు ఒక ప్రణాళికాబద్ధమైన చర్యకు పూనుకుంటే ప్రపంచమంతటా ఒక తరం వారి జీవనకాలంలోనే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. అలా అని చారిత్రక ఘటనలు పైన చెప్పిన తీరులో ఉంటాయని కాదు. వోస్ట్ తెలిపినట్టు మానవాళి రెండు తక్కువ సైజు గల చెప్పుల లాంటి పరిస్థితిలో ఇరుక్కున్నది. ఈ రెండు చెప్పులు ఒకటి సామ్రాజ్యవాదం, రెండవది గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానం. మానవాళి ముందున్న సమస్య బారన్ దృష్టిలో ఏదనగా రెండింటి నుంచి స్వేచ్ఛ పొందాలి లేక రెండింటిచే తెగకొట్టబడి గురికాయనలాగా కుంటుపడాలి.

బారన్ దృక్పథంలో వెనుకబడిన తనానికి గల మూలాలు, వెనుకబడిన తనానిక కల వర్గీకరణను పరిశీలించిన తరువాత అల్పాభివృద్ధి గురించి కల మరొక సిద్ధాంతీకరణను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ సిద్ధాంతీకరణ చేసినవారు ఆంద్రీ గుండర్ ఫ్రాంక్.

## 20.3. ఫ్రాంక్ సిద్ధాంత విశ్లేషణ

ఎ.జి. ఫ్రాంక్ అల్పాభివృద్ధి లేకపోవడమనే భావనగా ఒప్పుకోరు. అభివృద్ధి లేక పూర్వం అల్పాభివృద్ధి కూడా లేదు. కొన్ని ప్రదేశాలు ఎక్కువ అభివృద్ధి చెందినాయని, కొన్ని తక్కువ అభివృద్ధి చెందినాయన్న అర్థంలో అభివృద్ధికి, అల్పాభివృద్ధికి మధ్యగల సంబంధాన్ని తులనాత్మకంగా చూడకూడదు. అభివృద్ధి, అల్పాభివృద్ధి పెక్కు దశాబ్దాలుగా ఒకేవిధంగా ఎంచుకున్న చారిత్రక క్రమం ద్వారా ఈ రెండింటికి సంబంధముంది. అలాగే చరిత్రలో ఒకదానికొకటి ప్రభావితం చేసుకుని, చేసుకుంటూ, చేసుకోబోయే ఉన్న క్రమం ద్వారా కూడా ఈ రెండింటికి సంబంధముంది.

అల్పాభివృద్ధి ప్రతిచోటా క్రమబద్ధంగా వలస విధానంలో ముడిపడి వుంది. ఒక ప్రదేశాన్ని భౌతికంగా, రాజకీయంగా ఆక్రమించుకుని దానిమీద ఆధిపత్యం చేస్తూ, అదే ఆధిపత్యం ద్వారా ఒక దోపిడీ సంబంధాన్ని నెలకొల్పి ఒక ఆధీన ప్రదేశంగా మార్చడమే వలసీకరణ. వలస, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ అనే పదాలన్ని కొన్ని సంబంధాలను తెలుపుతాయి. ఇవి ప్రధానంగా వ్యవస్థీకృత సంబంధాలుగా ఉండి, ఇందులో ఆధిపత్యం, ఆధీనత్వం, దోపిడీ, అభివృద్ధి, అల్పాభివృద్ధి ప్రధాన పాత్ర నిర్వహిస్తాయి.

వలస దేశాల దోపిడీ చేయబడినాయనేది ఎన్నో పరిశోధనలు ద్వారా విదితమయ్యే వాస్తవం. కాని అభివృద్ధి, అల్పాభివృద్ధికి నష్టపోతున్న దేశం ఎంత సంపద లేక ఆదాయాన్ని పోగొట్టుకున్నది లేక ఆ దేశం లాభపడిన దేశానికి ఎంత సంపద లేక ఆదాయాన్ని ఇవ్వగలిగింది అన్నదానికన్నా ఆ దేశం ఎంత మిగులును కోల్పోవలసి వచ్చింది లేక ఎంత మిగులును ఇంకో దేశానికి బదిలీ చేయాల్సి వచ్చిందనేది ముఖ్యమవుతుంది. అభివృద్ధి, అల్పాభివృద్ధి అనేది ఆర్థిక పరిమాణాలను సంకలనం చేయడమే కాదు. అవి వాటి సంచయనమే కాక ఆ సంచయనాన్ని నిర్ణయించే మొత్తం సామాజిక నిర్మితిని, దాని

BRAOU

ప్రక్రియ. వలస విధానం, పెట్టుబడిదారీ విధానం - సామ్రాజ్యవాద సంచిత సహాయం ముఖ్యమైనప్పటికీ, లేక కానప్పటికీ, పెట్టుబడిదారీ విధానంలో అల్పాభివృద్ధి చెందిన దేశాలు పాలు పంచుకోవడం ఆ దేశాలు అల్పాభివృద్ధికి మాత్రం దోహదపడింది. సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందిన ప్రదేశాల అల్పాభివృద్ధికి చేస్తున్న తోడ్పాటు ఈ దినం వరకు కొనసాగుతూనే వుంది. అభివృద్ధి ఒక అవిచ్ఛిన్న ప్రక్రియ కాదు. అది విచ్ఛిన్న ప్రక్రియ. అలానే అల్పాభివృద్ధి కూడా ఒక విచ్ఛిన్న ప్రక్రియే. ఈ భావనను అమ్రశుతంగా వస్తున్న విజ్ఞానం అంగీకరించకపోయినప్పటికి లైబెన్‌స్టైన్ తెలిపినట్లు అది ఒక వలలో ఇరుక్కుంది కాబట్టి, అందులోంచి బయటపడి అభివృద్ధి చెందాలంటే ఒకగొందు అవసరమనే భావన సమర్థిస్తుంది. అభివృద్ధి విచ్ఛిన్నమైనది కాబట్టి అభివృద్ధి ప్రక్రియలో కొన్ని కీలక కాలాలు ఎలా ఉంటాయనగా ఒక కాలంలో కల సమానమైన నిరపేక్ష సహాయం అభివృద్ధికి అప్రధానమవచ్చు, కాని ఇంకొక కాలంలో అదే నిపేక్ష సహాయం అభివృద్ధికి కీలకమవుతుంది. ఆదాయానికి చేసే సహాయంకన్నా పెట్టుబటి పెట్టగల మిగులుకు చేసే సహాయం ఎక్కువగా అభివృద్ధికి సాయపడుతుంది.

చారిత్రక అనుభవం ఏమి తెలుపుతుందంటే పెట్టుబడిదారీ విధానం అనాలోచితంగా దోపిడి చేయలేదు. ఒక అల్పాభివృద్ధి చెందిన వ్యవస్థలో పరిస్థితుల పరిపక్వంగా ఉంటే, అలాగే ఇంకొకచోట అభివృద్ధి కాలం అనుకూలంగా ఉంటే అభివృద్ధి చెందిన దేశాల పురోగమనానికి అల్పాభివృద్ధి చెందిన దేశంలోని వనరులను సలక్షణంగా దోపిడి చేసేది. ఉదాహరణకు ఒక గనిలో ముడిసరుకు రాబట్టుకొని, అందులో ఏమి మిగలకపోయిన తరువాత, లేక ఆ వస్తువుకు కల అంతర్జాతీయ మార్కెటు దీర్ఘకాలంలో గాని, తాత్కాలికంగా గాని మాయమైన తరువాత, పెట్టుబడిదారులు వారి గుడారాలను మడిచి, ఇంకొకచోటికి, అనగా ఎక్కడైతే కొత్త, అభివృద్ధి దశను మొదలుపెట్టడానికి అవకాశముందో, లేక ఆ దేశపు అల్పాభివృద్ధి కొరకు, తరలిపోయేవారు. వారు చేపట్టిన చర్యలు అభివృద్ధికి కీలకమైన తోడ్పాటును ఇవ్వగలిగిందో, లేదో గాని అల్పాభివృద్ధికి మాత్రం కీలక సహాయం చేసింది.

పెట్టుబడిదారీ అభివృద్ధి, అల్పాభివృద్ధి తాత్కాలికంగా విచ్ఛిన్నత కలిగి ఉండడమే కాక, అవి క్రమానుగత విచ్ఛిన్నతను కలసి ఉంటాయి. ఒక అల్పాభివృద్ధి చెందిన రంగం చేసిన త్యాగం, దాని సహాయానికి కల ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలంటే, మొత్తం ఆర్థిక వ్యవస్థ కాక, ఈ సహాయాన్ని ఒక ప్రత్యేక భాగం ద్వారా పరిశీలించాల్సి ఉంటుంది. వ్యవస్థీకృత విచ్ఛిన్నతలు, కొన్ని కీలక రంగాలాంటివి కూడా అల్పాభివృద్ధిలో కొన్ని కీలక పాత్రలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు పెట్రోలియం లాంటి పరిశ్రమలు అల్పాభివృద్ధి నుంచి బయల్పడాలనుకున్న దేశాలు స్వతంత్రంగా పెట్రోలియం వనరు కోసం ప్రయత్నం చేస్తున్నవి. కాని ఈ పరిశ్రమ పెట్రోలియాన్ని వెతికి తీసి పంపిణీచేసే ప్రక్రియలే అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధి చెందిన దేశాలనే కేంద్రస్థాని నియంత్రణలో ఉండి ఈ దేశాలకు హాని కలిగిస్తున్నాయి. అల్పాభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో సాధారణంగా కీలక పరిశ్రమలున్నా, లేకపోయినా ఒక కేంద్ర నియంత్రణ (Metropolitan Controll) ఉండడం వల్లనే ఆ ఆర్థిక వ్యవస్థ అల్పాభివృద్ధితో ఉండిపోయింది. చరిత్రలో ఎక్కువ కాలం అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ముఖ్యమైన కీలక రంగంగా ఉన్నది విదేశీ వ్యాపారమే. జనాభా మీద నియంత్రణ లేకపోయినప్పటికి, ఆ దేశపు బూర్జువా లేక అందులో కొంతమంది మీద ఉంచి, అధికారాన్ని ఉపయోగించే యంత్రాంగం మీద పట్టుకలిగి ఉంటే ఆ దేశాన్ని ఎంతకాలమైనా అల్పాభివృద్ధితో ఉంచి, కాలక్రమంలో దాన్ని పెంచవచ్చు. బూర్జువాలు కేంద్రంగా చలామణి అవుతున్న అభివృద్ధి దేశాల మీద ఎక్కువగా ఆధారపడినవే.

అన్ని అల్పాభివృద్ధి చెందిన దేశాలకు ఒక అంశం ఒకే విధంగా ఉంది. అదేమనగా ఈ దేశాలన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన వర్తక విధానం లేక పెట్టుబడిదారీ విధానాలకి జొప్పించబడి అందులో పాలుపంచుకోవాల్సి రావడమే. అనగా ఈ అల్పాభివృద్ధి చెందిన దేశాలకు అంతకు ముందు చరిత్ర లేదని కాదు, లేక ఆ దేశాల్లో వర్తక విధానం లేక పెట్టుబడిదారీ విధానం కలిగించిన ప్రత్యేక ప్రభావాలు లేవని కాదు. కాని వర్తక విధానం, పెట్టుబడిదారీ విధానాలు ప్రతిచోట వ్యాప్తిచెంది, ఏ ప్రదేశమైతే మొదట వాటి తాకిడికి గురైందో, ఆ ప్రదేశాల్లో కల సామాజిక నిర్మితిని మార్పుచేయడమో లేక విచ్ఛిన్నం చేయడమో, లేక కొన్నిచోట్ల ఆ నిర్మితిని సమూలంగా నాశనం చేయడమో జరిగింది. ఈ తాకిడి లేకపోతే ఆ ప్రదేశాలు

ఏ దిశగా అభివృద్ధి చెంది ఉండేవో కాని, ఈ తాకిడి వలన వాటి సామాజిక స్వరూపాల్ని మార్చి, ఆ దేశాభివృద్ధి దిశనే మార్పువేసి వాటి చారిత్రక క్రమాన్నే మార్చివేసింది. భారతదేశం దీనికి ఒక ఉదాహరణ. స్వీపీ అనే ఆర్థికవేత్త ప్రకారం ఒక వలస దేశం దాని అభివృద్ధిలో కలగాల్సిన విపరీత అవల్యాణాలన్నింటికీ లోబడి ఉంటుంది. ఈ అభివృద్ధి విదేశాల్లో నుంచి వస్తుంది కాబట్టి, ఇది వాటిమీద పరోక్ష అధికారాన్ని కూడా ప్రజలు చూపలేని విదేశీ గవర్నర్లచే రుద్దబడి, పారిశ్రామిక విప్లవం కలిగించే భయానక బాధల తాకిడికి లోనై, చాలా మందకొడిగా అవి తక్కువ స్థాయిలో లాభాలకు పొందుతుంది. ఫ్రాంక్ దృష్టిలో జన బాహుళ్యానికి ఏ లాభాలుండవు.

చారిత్రకవేత్తలు, ఎక్కువగా మార్క్సిస్టు చారిత్రవేత్తలు భారతదేశం, అలా ఈ ఇతర ఆసియా దేశాలు వర్తక విధానంలోకి ముందు వాటి ప్రత్యేక శైలితో భూస్వామ్య విధానం నుంచి పెట్టుబడిదారీ విధానానికి మారే క్రమంలో ఉన్నాయని సూచించినారు. ఫ్రాంక్పై వివరణ నుంచి ఏమని సూత్రీకరణ చేశారనగా పెట్టుబడిదారీ విధానం ఈ సమాజాల్లో భూస్వామ్య వ్యవస్థ విధానాన్ని కొనసాగించి ఆ దేశాలను చీకటి ఛాయల్లో ఇంకొన్ని శతాబ్దాలు ఉంచగలిగింది. ఈ వివరణకు కల ప్రాతిపదిక ఏదనగా భారతదేశం, బర్మా, ఇతర లాటిన్ అమెరికన్ దేశాలు ఇంకా కొన్ని భూస్వామ్య వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఆఫ్రికా దేశాల చరిత్ర కూడా ఈ ప్రతిపాదనను సమర్థిస్తుంది. ఉదాహరణకు ఆఫ్రికన్‌లు ఏమి చెపుతారనగా మొదట్లో తెల్లవారికి బైబిల్ ఉండేది మాకు భూములుండేవి. కొంత కాలం తరువాత మాకు బైబిల్స్ వచ్చాయి. వారికి భూములు బదిలీ అయినాయి. భూమి మీద గుత్తాధిపత్యం సంపాదించినప్పటికి శ్రామికులను తరలించడానికి వారిమీద ద్రవ్యరూపంలో పన్నులువేసి, శ్రామికులను పెట్టుబడిదారీ గనుల్లో పనిచేసేటట్లు చేసి వారికి సామాజికంగా, సాంస్కృతికంగా ఉత్పాదక పతంగా విచ్ఛిన్నం చేసినారు. లాటిన్ అమెరికన్ దేశాల్లో ప్లాంటేషన్ల ద్వారా వాటి పంటలను ఎగుమతి చేసే ఆర్థిక వ్యవస్థలుగా మార్చినారు. ఈ ఆక్రమణ దృష్ట్యా వలసీకరింపబడ్డవారి విపరీతమైన వ్యక్తిత్వం లేని వలస మనస్తత్వం మొదట్లో ఉన్న లేక సాంప్రదాయ లక్షణం కానే కాదు. కాని ప్రజలు పెట్టుబడిదారీ విధానంలో పాల్గొన్నందువల్ల ఏర్పడినదే లేక ఇది అల్పాభివృద్ధిని అభివృద్ధి చేయడానికి తోడ్పడింది. ఇది ఒక్క నీగ్రోలకే పరిమితం కాదు. ఇది ప్రపంచమంతటా అల్పాభివృద్ధి దేశాల్లో ఉంది. అల్పాభివృద్ధి ఎలా అభివృద్ధి చెందింది అనే చారిత్రాత్మక విశ్లేషణకు లాటిన్ అమెరికన్ దేశాలు ఒక ప్రయోగశాల లాంటివి, వర్తక విధానం, పెట్టుబడిదారీ విధానాల్లో ఎలా అల్పాభివృద్ధి అభివృద్ధి చెందుతుందన్నదనే దానికి ఇవి మచ్చుతునకలు. అల్పాభివృద్ధి చెందిన దేశాలైన బ్రెజిల్, వెనిజులా, అర్జెంటీనాలు ఏకైక ప్రపంచ వ్యాప్తి వర్తక విధాన మరియు పెట్టుబడిదారి వ్యవస్థలోకి ఎలా జొప్పించబడకుండా అతి తక్కువస్థాయి నుంచి అభివృద్ధి (అల్పాభివృద్ధి) చెందినవనేది [illegible]తమే.

యూరోపియన్ వలసీకరణ బానిసత్వాన్ని ముఖ్యంగా అమెరికా సంయుక్త రాష్ట్రాల దక్షిణ భాగంలోని వెస్టిండీస్‌లో, బ్రెజిల్లో, కొంతమేరకు అమెరికన్ ఖండంలో ఇతర ప్రాంతాల్లో ప్రవేశపెట్టింది. ఇది భూస్వామ్య వాదానికి ముందు ఉన్న బానిసత్వము కాదు, వలసీకరణ బానిసత్వం ఇది పెట్టుబడిదారీ విధానపు బానిసత్వమని ఎరిక్ విలియమ్స్ పెట్టుబడిదారీ విధానం బానిసత్వమనే గ్రంథంలో తెలిపారు. ఈ బానిసత్వం ద్వారా ఆఫ్రికన్ దేశాల నుంచి అవసరమైన సంపదలను తెచ్చుకొంది. బానిసలు ఉత్పత్తిచేసే వస్తువులను అమెరికా నుంచి తెచ్చుకుంది. అదేవిధంగా బానిసల వ్యాపారం ద్వారా సంపాయించింది. ఇవన్నీ కేంద్రంలో (ఇక్కడ కేంద్రం యూరోపియన్ దేశాలు) మూలధన ఒక భాగంచేసే దోపిడి, అభివృద్ధి ఇంకొక భాగంలో మడిపడి ఉంటుంది. అభివృద్ధి మరియు అల్పాభివృద్ధి ప్రాంతీయ కేంద్రీకరణ జరిగినప్పటికి అల్పాభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కొన్ని అల్పాభివృద్ధి చెందవచ్చు. ఇది పెట్టుబడిదారీ అభివృద్ధి అసమవృద్ధిలో ఒకే సమయంలో జరిగే ప్రక్రియ ఉత్పాదికాలే.

ఒక వర్గానికి వేరొక వర్గానికి మధ్యగల వైరుధ్యంలో అభివృద్ధి, అల్పాభివృద్ధికి గల వైరుధ్యం జతపడి ఉన్నది. దోపిడి చేస్తు అభివృద్ధి చెందిన కేంద్రం నుంచి పరిధిలో ఉన్న దోపిడి చేయబడ్డ అల్పాభివృద్ధి దేశానికి జరిగే విస్తరణలో వర్గీకరణ ద్వారా, ఒక్కొక్క స్థాయిలో కొంతమంది కక్షిదారులను ఏర్పరుచుకుంటుంది. అభివృద్ధికి మూలమైన ప్రధాన సూత్రం అభివృద్ధి - అల్పాభివృద్ధి వైరుధ్యాన్ని అలాగే కొనసాగిస్తూ, వ్యవస్థ రూపాంతీకరణలో వర్తకవాదం, వలస విధానం,

BRAOU

పారిశ్రామిక విత్త పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదాలుగా వివిధ రూపాలలో అవతరించింది.

ఫ్రాంక్ నవ్య సాంప్రదాయవాదుల అభివృద్ధి సిద్ధాంతంలో గల కొన్ని ప్రమేయాలు ఎలా చారిత్రక పరిణామాన్ని పరిగణించకుండా విశ్లేషించినాయో తెలిపినారు. ఈ సిద్ధాంతంలో ఒక ప్రమేయమేదనగా అల్పాభివృద్ధి చెందిన దేశాలగత చరిత్ర, ప్రస్తుత చరిత్ర ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల చరిత్రను పోలి ఉన్నది అని భావిస్తారు. ఈ లోప భూయిష్ఠమైన ప్రమేయం వలన ప్రస్తుత అభివృద్ధి, అల్పాభివృద్ధి గురించి కాని తప్పుడు భావనలు కలిగే అవకాశం వున్నది. ఈ అభివృద్ధి, అల్పాభివృద్ధి అధ్యయనాలలో, కేంద్రానికి, పరిధిలోగల దేశాలకు మధ్య వుండే ఆర్థిక, ఆర్థికేతర సంబంధాలను ప్రపంచమంతా వ్యాప్తిచెందిన వర్తక విధానం, పెట్టుబడిదారీ విధానపు చరిత్ర దృష్ట్యా పరిశీలించారు. అందువల్లనే ఈ సిద్ధాంతం పెట్టుబడిదారీ విధానపు నిర్మితి, అభివృద్ధిని సంపూర్ణంగా వివరించకపోవడమే కాకుండా, అల్పాభివృద్ధి ఒకే సమన్వితకాలంలో కొన్ని ప్రదేశాల్లో ఎలా ఉత్పన్నమైనది, కొన్ని ప్రదేశాల్లో అభివృద్ధి ఎలా ఉత్పన్నమైనదని అనే అంశాన్ని కూడా పరిగణించదు.

ప్రస్తుత అభివృద్ధి చెందిన దేశాలు ఎప్పుడు అల్పాభివృద్ధి చెందిలేవు, అవి అభివృద్ధి కలిగి వుండకపోవచ్చు. చారిత్రక పరిశోధన ఏమని నిరూపిస్తున్నదంటే ప్రస్తుతమున్న అల్పాభివృద్ధి, ఎక్కువ భాగం అనుబంధితులైన అల్పాభివృద్ధి దేశాలకు, ప్రస్తుతం అభివృద్ధి చెందిన కేంద్ర స్థానంలో కల దేశాల మధ్య అనుషంగల ఆర్థిక, ఆర్థికేతర సంబంధాల ఫలితమే ఈ సంబంధాలు పెట్టుబడిదారీ విధానపు నిర్మితి, అభివృద్ధి ప్రపంచమంతటా వ్యాప్తిచెందడానికి ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. పెట్టుబడిని, పెట్టుబడిదారీ సంస్థలను, విలువలను, అంతర్జాతీయ, జాతీయ పెట్టుబడిదారీ కేంద్రాలను, అల్పాభివృద్ధి చెందిన దేశాలకు విస్తరింపచేయడం ద్వారా వాటిని అభివృద్ధి చేయవచ్చునేదే ఇంకొక లోపభూయిష్ఠ దృక్పథం దీనికి విరుద్ధంగా చారిత్రక అనుభవం ఏమని తెల్పుతుందనగా ఇటువంటి విస్తరణ నుంచి స్వతంత్రంగా ఉంచేనే అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధి సంభవిస్తుంది. అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడిదారీ ప్రపంచంతో సంబంధాలు కలిగివున్న ఒక ఆధునిక, పెట్టుబడిదారీ విధానం నుంచి, సాపేక్ష అభివృద్ధి సాధించిన సమాజం, మరొకవైపు భూస్వామ్య విధానమున్న సాంప్రదాయక సమాజం నుంచి అల్పాభివృద్ధి చెంది ఉంటుందనే భావనే ద్వంద్వ సమాజ భావన. ఈ భావనకు విపర్యాయంగా ఫ్రాంకు వేరే ప్రతిపాదన చేసినారు. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి, అల్పాభివృద్ధికి గల సంబంధము దృష్ట్యా, అల్పాభివృద్ధి చెందిన దేశాలల్లో ప్రస్తుతం వున్న భూస్వామ్య విధాన ప్రదేశాలల్లో కల అల్పాభివృద్ధి చెందిన సంస్థలను, అదేవిధంగా ప్రదేశాలనుకుంటున్నా వాటిల్లో కల పెట్టుబడిదారీ విధాన సంస్థలు పెట్టుబడిదారీ విధానాభివృద్ధి పురోగమించిన అనే ఒకే చారిత్రక క్రమంలో ఆవిర్భవించినవే. పై సిద్ధాంతాన్ని సమర్థనగా ఫ్రాంక్ మూడు ముఖ్య ప్రతిపాదనలను వాటికి సంబంధించే కొన్ని ప్రతిపాదనలను చేసినారు.

ప్రపంచ కేంద్ర స్థానంలో ఉన్న ప్రాంతాలు వేటికి అనుబంధంగా ఉండవు. కాబట్టి అవి స్వతంత్రంగా అభివృద్ధి చెందుతాయి. కాని వీటితో పోలిస్తే అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో జాతీయస్థాయిలో ఉండే కేంద్ర స్థానాల అభివృద్ధి వాటి అధీనతస్థాయి మీద ఆధారపడి ఉంటుంది. దీనికి దృష్టాంతంగా లాటిన్ అమెరికన్ దేశాల పరిశీలన వెల్లడైన అంశాలను ఆధారం చేసుకున్నారు. లాటిన్ అమెరికన్ సామాజిక శాస్త్రాల పరిశోధనా కేంద్రపు సెక్రటరీ జనరల్, ఆ కేంద్రపు పత్రికలో ఇలా వ్రాశారు. 'పట్టణానికి గల ప్రత్యేక స్థానం ఆవిర్భవం వలస పాలనలో జరిగింది. పూర్వకాలంలో ఈ ప్రాంత విజేత ఏ అవసరాల కోసం దీనిని స్థాపించారో, ఆ విజేత, అతని అనుయాయులు దేశీయ ప్రజలను తీసుకొచ్చి ప్రాంత అభివృద్ధి చేసి ఆర్థిక వ్యవస్థలో చూపించారో, అదే అవసరాల కోసం ఈ రోజుకు అది సేవచేస్తూనే వుంది. ప్రాంతీయ పట్టణం పూర్వం విజయానికి ఒక సంకేతనం, నేటికి అది ఆధిపత్యానికికొక సంకేతనం. లాటిన్ అమెరికన్‌లో పట్టణంలో నివసించేమెస్టిజోస్‌కు, రైతులు ప్రాంతాల్లో నివసించే ఇండియన్లకు పరస్పరాధీనత ఉన్నట్లుగా కనపడవచ్చేమోగాని, ప్రాంతీయ కేంద్రాలు వ్యాపార వ్యవహారాలకు కేంద్రాలుగా ఉన్నందువల్ల దోపిడీ కేంద్రాలుగా మారాయి. ఈ మెట్రోపాలిస్ - సాటిలైటు సంబంధాల అంతర్జాతీయ స్థాయికి పరిమితంగా కూడా లాటిన్ అమెరికన్ వలసల దేశాలకు ఆర్థిక రాజకీయ, సామాజిక జీవన నిర్మితిలో కూడా చొచ్చుకొని పోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఎలాగైతే ఈ ఆర్థిక వ్యవస్థ

BRAOU

ఎగుమతుల రంగం సాటిలైట్ అవుతుందో, అలాగే ఈ చిన్న ప్రాంతీయ కేంద్రం కూడా ఆ దేశపు ఉత్పాదకరంగా, మారుమూల జనాభా ఆ కేంద్రానికొక అంతర్గత వలసగా మారుతుంది. ఈవిధంగా ఒక గొలుసు ఏర్పడి యూరోపులోనో లేక యు.ఎస్.ఏ.లోనో చిన్న కేంద్రాలుగా మారి లాటిన్ అమెరికన్ పల్లె ప్రాంతాలను కూడా ఈ గొలుసులో లింకులుగా మారుస్తాయి. ఈ కేంద్ర - పరిధి **(Metrontis-Setellite)** వ్యవస్థను పరిశీలిస్తే ప్రస్తుతం అల్పాభివృద్ధి చెందిన దేశాలైన స్పెయిన్, పోర్చుగల్ లాంటి పరిధిలో గల దేశాలు కూడా వాటి పరిధిలో గల దేశాల నుంచి ఆర్థిక మిగులును రాబట్టుకొని అందులో కొంత భాగాన్ని ప్రపంచ కేంద్రానికి తరలించడానికి దోహదపడే పనిముట్లు క్రింద మారుతుంది. ప్రపంచ స్థాయి, జాతీయస్థాయి, ప్రాంతీయ వ్యవస్థలను ఆధారం చేసుకొని వాటి అభివృద్ధిని, వాటి ఆధిపత్యం చెలాయించే వర్గాల ప్రయోజనాల కొరకు సేవ చేస్తున్నంత కాలం కేంద్రం ఈ వ్యవస్థకు గల గుత్తాధిపత్య వ్యవస్థ దోపిడీ సంబంధాలను పరిధిలోగల ప్రతి జాతీయ, ప్రాంతీయ కేంద్రం కూడా విధిస్తుంది. గత శతాబ్దాలుగా చారిత్రక క్రమంలోనే కేంద్రం అభివృద్ధిని, పరిధిలో ఉన్న దేశాల అల్పాభివృద్ధిని లాటిన్ అమెరికన్ దేశాలాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో పరిశీలించాల్సి ఉంటుంది. ఫ్రాంక్ చిలీని ఉదాహరణగా తీసుకొని ఏవిధంగా చిలీ చరిత్రలో ఆ దేశం కేంద్ర పరిధి చట్రంలో ఇరుక్కొని పారిశ్రామిక పెట్టుబడి విధానాభివృద్ధి గుత్తాధిపత్య వ్యవస్థను ప్రవేశపెట్టిందో తెలిపినారు. బ్రెజిల్ కూడా జాతీయ ప్రాంతీయ స్థాయిలో అల్పాభివృద్ధి అభివృద్ధికొక ప్రతీక 16వ శతాబ్దం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బ్రెజిల్‌లోని, ఆగ్నేయ ఉత్తర మినాస్-జెరాయిస్ అంతర్గత ప్రాంతం, కేంద్ర దక్షిణ ప్రాంతాలను ఎగుమతుల వ్యవస్థలుగా మార్చి ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ దాని అభివృద్ధి క్రమంలోకి అంచర్లవం చేసింది. ఈ ప్రాంతాల్లో కూడా కొన్ని కాలాల్లో అభివృద్ధి బంగారు దశలను చూసి ఉండవచ్చు కాని అది పరిధిలోకల దేశాభివృద్ధికే బట్టి అది స్వయం పోషకం కాదు. స్వయం కొనసాగింపు కలది కాదు. ఎప్పుడైతే మొదటి మూడు ప్రాంతాల ఉత్పాదకత తగ్గి, అవి మార్కెటుతో నిర్వహించగల ప్రయోజనాలు తగ్గాయో, వాటిమీదగల విదేశీ, దేశీయ ఆర్థిక ప్రయోజనాలు కూడా తగ్గినవి. అవి వాటి ప్రస్తుత అల్పాభివృద్ధిని అభివృద్ధి చేసుకునే విధంగా వదిలివేయబడినవి. నాలుగవ ప్రాంతంలో కాఫీ ఆర్థిక వ్యవస్థ కూడా ఇంతటి తీవ్రత లేకపోయినప్పటికి, పై అనుభవం లాంటిదే చవిచూడాల్సి వచ్చింది. లాటిన్ అమెరికాలో ద్వంద్వ సమాజమున్నందునే అది అల్పాభివృద్ధి కలిగి ఉంది లేక భూస్వామ్య సంస్థలే ఆ దేశాభివృద్ధికే అడ్డంకులుగా ఉన్నాయనే సిద్ధాంతాలన్నింటిని పై చారిత్రక వివరాలు వమ్ము చేస్తున్నాయి. అందువలన ప్రపంచ చరిత్ర ప్రవాహం నుంచి దూరంగా ఉన్న ప్రాంతాల్లో మూలధన కొరత వల్లనో లేక పురాతన వ్యవస్థలు ఈ కొనసాగుతున్నందువల్లనో అల్పాభివృద్ధి కొనసాగటంలేదు. దీనికి విపర్యయంగా గతంలో, ప్రస్తుత కాలంలో ఆర్థికాభివృద్ధిని ఉత్పన్నం చేసే చారిత్రక ప్రక్రియే అల్పాభివృద్ధిని కూడా ఉత్పన్నం చేస్తున్నది.

పైవిధమైన దృక్పథం మరికొన్ని అల్పాభివృద్ధి గురించి కొన్ని ప్రతిపాదనలకు ఆధారమవుతున్నది. మొదటి ప్రతిపాదన ఇంతకు ముందు చర్చించినదే. దీని పరిధిలోని కేంద్రాభివృద్ధికి పోలిస్తే, ఇతర జాతీయ, పరిధిలోని ఉపకేంద్రాల అభివృద్ధి వాటి పరిధిలోని దేశస్థాయి వల్లనే అవధులను కలిగి ఉంటుంది. దీనికి ఉదాహరణలుగా బ్యూనస్‌ఎయిర్స్, సావోపాలోలను తీసుకోవచ్చు. ఏ విశాల ప్రాంతంగానే కూడా, పందొమ్మిదవ శతాబ్దంలో వీటి అభివృద్ధి మొదలైనప్పటికి, ఇవి కేంద్రాలైన బ్రిటన్ మీదనో లేక అమెరికా సంయుక్త రాష్ట్రాలు మీదనో, ఆధారపడి పరిధి స్థాయి దేశాభివృద్ధిని మాత్రమే కలిగి ఉన్నాయి.

ఫ్రాంక్ రెండవ ప్రతిపాదన ఏదనగా ఏ కాలంలోనైతే కేంద్రంలో పరిశీలిస్తే స్థాయి దేశాలకు గల సంబంధాలు అవి బలహీనంగా ఉంటాయో, ఆ కాలంలోనే ఆ దేశాలు వాటి అత్యధిక సాంప్రదాయ పెట్టుబడిదారీ అభివృద్ధిని అనుభవిస్తాయి. అల్పాభివృద్ధి చెందిన దేశాలు కేంద్రంలో పటిష్ఠమైన సంబంధాలు కలిగి ఉన్నందువలన జరిగే విస్తరణ క్రమంలోనే అభివృద్ధి చెందుతాయనే ఎక్కువగా ఆమోదం పొందిన ప్రతిష్ఠానకిది విరుద్ధంగా ఉండడమేకాక విపర్యయంగా ఉంటుంది. అయిదు పెద్ద సంక్షోభాలు గల కాలాలను గుర్తిస్తే, ఈ కాలాలు పై ప్రతిపాదనను సమర్థిస్తాయి. ఇవి ఏమనగా పదిహేడవ శతాబ్దంలో యూరోపియన్ లేక స్పానిష్ మాంద్యము, నెపోలియన్ చేసిన యుద్ధాలు, మొదటి ప్రపంచ యుద్ధం,

BRAOU

1930ల్లో గల ఆర్థిక మాంద్యం, రెండవ ప్రపంచ యుద్ధం రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో, ఆర్థిక మంద్య పరిసితులున్న కాలంలో అర్జెంటినా, బ్రెజిల్, మెక్సికో, చిలీ లాంటి దేశాల్లో అతి ముఖ్యమైన పారిశ్రామికాభివృద్ధి జరిగింది అనేది అందరు ఆమోదించిన వాస్తవం, ఈ కాలాల్లో వర్తక, పెట్టుబడి సంబంధాలు బలహీనమైనందువలన పరిధిలోగల దేశాలు స్వతంత్రంగా వాటి పారిశ్రామీకరణకు, అభివృద్ధికి పాటుపడగలిగాయి. రెండవ ప్రతిపాదనకు ఒక అనుబంధ ప్రతిపాదన ఏదనగా కేంద్రమైనపుడేసంక్షోభానికి బయటపడి వ్యాపార పెట్టుబడి సంబంధాలను అల్పాభివృద్ధి దేశంలో తిరిగి పునరుద్ధరించుకుని పరిధిలో దేశాలను దాని వ్యవస్థలోకి జొప్పింస్తుందో లేక కేంద్రమే వ్యాప్తిచెంది అంతకు ముందు విడిగా ఉన్న ప్రాంతాలను ప్రపంచ వ్యాప్తి వ్యవస్థలోకి ఇముడ్చుకుంటుందో, ఆయా ప్రాంతాలలో అంతకు ముందు వున్న అభివృద్ధి, పారిశ్రామికీకరణకు ఊపిరి ఆడనట్లే స్వయంపోషక కాని పురోగమనం లేని దిశలలో పయనిస్తుంది. పైన చెప్పిన ఐదు సంక్షోభాల తరువాత ఇదేవిధంగా జరిగింది. 17వ శతాబ్దంలో లాటిన్ అమెరికా అనుభవించిన వస్తు తయారీ అభివృద్ధి, 18, 19 శతాబ్దాలలో కల ఆర్థిక స్వేచ్ఛా విధానం, వ్యాపారాల సంబంధాల పునరాభివృద్ధి వల్ల కుంటుపడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత అమెరికన్ దురాక్రమణ వలన బ్రెజిల్ జాతీయ పరిశ్రమ విపరీతమైన దుష్పరిణామాలకు లోనైంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ముఖ్యంగా కొరియన్ యుద్ధం తరువాత జరిగిన పునరుద్ధరణ కాలంలో లాటిన్ అమెరికాలోని దేశాలన్నింటిలో స్థూల జాతీయోత్పత్తి వృద్ధిరేటు పెరుగుదల, పారిశ్రామికరణ తిరుగుముఖం పట్టడమేకాక పరిశ్రమ హెచ్చుస్థాయిలో కేంద్రానికి అనుబంధితమైంది. ఆ తరువాతి కాలంలో బ్రెజిల్లో ప్రస్ఫుటంగా అర్జెంటీనా పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందాల్సిందిపోయి నిరంతర పారిశ్రామికరణను ఉత్పన్నం చేయలేక వ్యవస్థీకృతంగా హెచ్చుస్థాయిలో అభివృద్ధి చెందినది. చెల్లింపుల శేష సమస్యలు, ద్రవ్యోల్బణం, ఇతర ఆర్థిక రాజకీయ ఒడిదుడుకులలో ఈ ప్రక్రియ ప్రతిఫలిస్తూ వ్యవస్థ మార్పుచెందితే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం ఉండదు. భారతదేశం కూడా ఈ సమస్యలన్నింటిని కలిగి ఉన్నదే.

పూర్వం పరిధిలోని ప్రాంతాలు ఎప్పుడైతే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో జొప్పించబడ్డాయో పై ప్రక్రియ నాటకీయంగా ఈ ప్రాంతాలలో జరిగింది. బ్యూనస్ఏర్స్, గ్రేట్ బ్రిటన్ పరిధిలోకి వచ్చిన అనంతరం కేంద్రమైన గ్రేట్ బ్రిటన్, ఉప కేంద్రమైన బ్యూనస్ఏర్స్ అంతకు పూర్వం సాపేక్షంగా సంపన్నంగా ఉన్న మారుమూల ప్రాంతాలలో కల వస్తు తయారీ నాశనమైంది. లాటిఫాండియాలో భూములను కేంద్రీకరించి, ఎగుమతుల ఆర్థిక వ్యవస్థను పెంపొందించినారు. ఆదాయ పంపిణీలో ప్రాంతీయ అసమానతలు పెరిగినవి. పూర్వం అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు ఇప్పుడు బ్యూనస్ఏర్స్‌కు దాని ద్వారా లండన్ పరిధిలోనే చేరబడినవి, అనుబందితలైనవి. ఈ ప్రాంతీయ కేంద్రాలు అనుబందితులుగా మారేటప్పుడు ఘర్షణలు తలెత్తినవి. బ్యూనస్ఏర్స్‌లో యూనిటరిస్ట్‌లకు, ప్రాంతాలలో ఉన్న ఫెడరిస్ట్‌ల మధ్య దీర్ఘకాల రాజకీయ, సాయుధ పోరాటం జరగటానికి ఈ కేంద్ర పరిధి సంఘర్షణే కారణం. బ్యూనస్ఏర్స్, మోంట్‌విడియో, రైడిజనార్లోలను లండన్ ప్రోత్సహించి వాటి మధ్యాభిముఖ సయోధ్యనొకదానిని కుదిర్చి స్వతంత్రంగా వృద్ధి చెందుతున్న పెరుగ్వే ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడమే కాక ఎవరైతే లొంగటానికి సిద్ధంగాలేరో అటువంటి జనాభాను చంపివేసింది. ఈ ఉదాహరణపై ప్రతిపాదిత సమర్థిస్తున్నప్పటికి ఇతర దేశాలలో కూడా చారిత్రక పరిశోధనల ద్వారా ఈ ప్రతిపాదనను సమర్థించవచ్చున్న ఫ్రాంక్ అభిప్రాయపడినారు.

ఫ్రాంక్ మూడవ ప్రతిపాదన ఏదనగా ప్రస్తుతం ఏ ప్రాంతాలైతే అభివృద్ధి చెంది భూస్వామ్య విధానాన్ని కలిగి ఉన్నట్లు అనిపిస్తున్నాయో ఆ ప్రాంతాలన్ని గతంలో కేంద్రంతో సంబంధం ఉన్న ప్రాంతాలే. ఈ ప్రాంతాలన్ని ముడిసరుకుల ఎగుమతిదారులే కాక, ప్రపంచ కేంద్రానికి మూలధనాన్ని కల్పించడంలో పెద్దపాత్ర వహించినవే. కాని ఎప్పుడైతే వ్యాపారం క్షీణదశకు చేరుకుందో కేంద్రం వీటిని విడనాడింది. ఒక ప్రాంతపు అల్పాభివృద్ధి అది దేనితో సంబంధం లేనందువల్ల లేక పెట్టుబడిదారీ దశకన్నా పూర్వం వున్న సంస్థల వలనే అనే ప్రతిపాదనను పై ప్రతిపాదన ఖండిస్తుంది.

పూర్వం ఎక్కువ అనుబంధిత అభివృద్ధినిగాంచి ప్రస్తుతము అల్పాభివృద్ధి కలిగి ఉన్న ప్రదేశాలైన చక్కెర ఎగుమతి చేస్తున్న వెస్ట్‌ఇండీస్, ఈశాన్య బ్రెజిల్, బ్రెజిల్‌లో గల మినాస్ జెరాయిస్‌లో ఉన్న పూర్వపు గనులమ జిల్లాలు, పెరూలో

BRAOU

# భాగం - 21 : ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం

విషయక్రమం


21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ - ఫ్రాంక్ వివర .

21.3 ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ - సమీర్ అమీన్ వివరణ.

21.4 ఆధారితత్వం సిద్ధాంతం - థయోటోనియో డాస్‌సారిటోస్

21.4.1 ఆధారితత్వ సిద్ధాంతం - చారిత్రక రూపాలు.

21.4.2 ఆధారితత్వ సిద్ధాంతం వర్గీకరణ.

21.5 ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ - బుఖారిన్ వివరణ.

21.6 ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ - వాలెర్‌స్టీన్ వివరణ

21.7 ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ - పి.పి.రే, జి.ఆర్గి వివరణ

21.8 సారాంశం

21.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

21.10 ఉపయుక్త గ్రంథాలు


B R A O U

## 21.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని మీరు చదివిన ఈ క్రింది విషయాలు అర్థమౌతాయి.

- ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ భావవివరణ.
- ఏకస్వామ్య వినిమయ వ్యవస్థలు ఎలా ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీ వ్యవస్థగా మారినవో.
- ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థపై ప్రముఖ రాజకీయ అర్థశాస్త్రవేత్తల అభిప్రాయాలను వివిధ దృక్పథాల నుంచి పరిశీలించడం.
- ఆధారితత్వ సిద్ధాంత పరిశీలన.

## 21.1. పరిచయం

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక విధానం అనే భావనను ప్రాచుర్యంలోకి తెచ్చినవారు ప్రధానంగా ఫ్రాంక్, వాలెర్‌స్టీన్. వీరు ఇరువురూ పెట్టుబడిదారీ విధానాన్ని ఏకస్వామ్యత్వ వినిమయ వ్యవస్థగా నిర్వచించి, దానిని ప్రపంచస్థాయిలోనే విశ్లేషించగలమనే వాదనను బలపరిచినారు. ఈ వ్యవస్థ పదహారో శతాబ్దం నుంచి స్థూలంగా ఎటువంటి మార్పుకు లోనుగాకుండా అస్థిత్వాన్ని కలిగి ఉంది. వివిధ ప్రదేశాలలో గల వర్గ నిర్మితులను, ఉత్పత్తి యాజమాన్య రూపాలను, రాజకీయ అధికార పంపిణీని నిర్ణయించేది ఈ వ్యవస్థే. ఈ వాదం సంప్రదాయ మార్క్సిస్టుల వాదం కన్నా భిన్నంగా ఉంటుంది. సంప్రదాయ మార్క్సిజంలో ఉత్పత్తి సంబంధాలు మౌలికమైన పాత్ర వహిస్తాయి. కాని ఈ వాదంలో అంతర్జాతీయ స్థాయిలో వినిమయ సంబంధాలు ప్రాధాన్యత వహిస్తాయి. ఇదేవిధమైన పరికల్పనను ఆధారితత్వాన్ని తెలిపే ఆర్థికవేత్తలు **(Dependency Theorists)** కూడా చర్చించారు.

## 21.2. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ – ఫ్రాంక్ వివరణ

ఫ్రాంక్ పరికల్పనను ముందరి భాగంలో చర్చించడమైనది. ముఖ్యంగా దోపిడీ, ఏకస్వామ్య లక్షణాలు గల ప్రపంచవ్యాపిత వినిమయ సంబంధాల వ్యవస్థే పెట్టుబడిదారీ వ్యవస్థ అని ఫ్రాంక్ దృక్పథం. పదహారో శతాబ్దం నుంచి మొదలైన స్పానిష్, పోర్చుగీస్ యుద్ధ విజయాల నుంచి లాటిన్ అమెరికాలో కొనసాగుతున్నది అల్పాభివృద్ధేనని వారి వాదనకు పై నిర్వచనం బలాన్ని చేకూరుస్తుంది. ఎందుకనగా ఫ్రాంక్ దృష్టిలో మౌలికాంశాలలో ఇప్పటివరకూ ఎటువంటి మార్పు లేదు. ప్రపంచంలో ఏదేని భాగం పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రాబల్యానికి లోబడిన తరువాత, అనగా ఆ వినిమయానికి ప్రధానంగా చెందిన తరువాత, దానిని పెట్టుబడిదారీ వ్యవస్థ అని పిలువవల్సి ఉంటుంది. ఫ్రాంక్ పరికల్పన లాటిన్ అమెరికన్ దేశాలకు ద్వంద్వత్వాన్ని ప్రతిపాదించే సిద్ధాంతాలకొక విమర్శగా రూపొందింది. ప్రధానంగా పెట్టుబడిదారీ విధానాన్ని ఒక అభ్యుదయ శక్తిగా గుర్తించి, అల్పాభివృద్ధి చెందిన దేశాలన్ని రెండు స్వతంత్ర రంగాలని కలిగి ఉంటాయని ఈ ద్వంద్వత్వ సిద్ధాంతాలు ప్రతిపాదిస్తాయి. మొదటి రంగం ఆధునిక రంగం. ఇది అభ్యుదయ రంగమే కాక, పెట్టుబడిదారీ విధానాన్ని కలిగి ఉంటుంది. రెండవ రంగం భూస్వామ్య విధానాన్ని కలిగి ఉండడమే కాక, అది సాంప్రదాయమైనదని, పెట్టుబడిదారీ విధాన పరిధిలో లేనిదని ఈ సిద్ధాంతీకులు భావిస్తారు. ఇది ప్రపంచ మార్కెటు అధీనంలో లేని రంగమని, వెనుకబడిన రంగమని కూడా వ్యవహరిస్తారు. ఈ విశ్లేషణలో భూస్వామ్య విధానమున్న రంగం నుంచి వనరులను పెట్టుబడిదారీ రంగానికి తరలించి, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించవల్సి ఉంటుంది. ఈ ఆధునీకరణ ఇతర అనుబంధ నిర్మితులైన సామాజిక, రాజకీయ నిర్మితులను ప్రభావితం చేసి అభివృద్ధిని సాధించాలనేది వీరి ప్రతిపాదన. కాని వీరి సిద్ధాంతాలకు విభిన్నంగా ఫ్రాంక్ వాస్తవ, చారిత్రక దత్తాంశంతో లాటిన్ అమెరికాలో ఏ భాగం మార్కెటు సంబంధాలకు లోబడకుండా లేవని ప్రతిపాదించారు.

ఈ పరికల్పనాధారంగానే ఫ్రాంక్ అల్పాభివృద్ధి అభివృద్ధి అనే తన భావనను విశ్లేషించారు. గత భాగంలో తెలిపినట్లుగా అల్పాభివృద్ధి అనేది ఏ దేశానికి ప్రారంభంలో ఉన్న దశకాదు. అది పెట్టుబడిదారీ విధానం చొచ్చుకుపోవడం వల్ల ఏర్పడిన పరిస్థితి. ఇది ఈవిధంగా జరగడానికి మెట్రోపాలిస్ సాటిలైటు వ్యవస్థ నొకదానిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కలిగి ఉండడమే. మెట్రోపాలిస్ - సాటిలైటు మధ్య గొలుసు సంబంధాల్లాంటివి ఉంటాయనేదే ఫ్రాంక్ ముఖ్య భావన. ఫ్రాంక్ ఈ భావనను ఈ క్రింది విధంగా వివరించారు. ''ప్రతి దశ వద్ద కొంతమంది పెట్టుబడిదారు తమకన్నా దిగువస్థాయిలో ఉన్నవారిమీద వారి ఆర్థిక మిగులును కొంతమేరకో లేక మొత్తమో దోచుకుని ఏకస్వామ్య అధికారాన్ని చెలాయిస్తారు. వారిని వారికన్నా పైన ఉన్నవారు దోచుకోనంతకాలం, వారి ఉపయోగం కోసం మిగులును వాడుకుంటారు. అందువల్ల ప్రతి స్థాయి వద్ద, అంతర్జాతీయ, జాతీయ, స్థానిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థికాభివృద్ధిని అతి కొద్దిమందికే జనింపచేసి, ఎక్కువమందికి అల్పాభివృద్ధిని కలుగచేస్తుంది.''

BRAOU

ఈవిధమైనమెట్రోపాలిస్ - సాటిలైటుగొలుసు సంబంధాలు పదహారో శతాబ్దం నుంచి ఉండడమేకాక, వీటిలో వచ్చిన మార్పులు సాటిలైటు దేశాల ఆధిపత్యం, దోపిడీల స్వరూపాల్లో వచ్చిన మార్పులే కాని సారంలో వచ్చిన మార్పులు కావని ఫ్రాంక్ అభిప్రాయపడినారు. దీనిని ఫ్రాంక్ మార్పులో అవిచ్ఛిన్నతనే సూత్రమని తెలిపినారు. దీనికిగల రాజకీయ పరిణామాలను ఫ్రాంక్ తెలిపినారు. అల్పాభివృద్ధి చెందిన దేశాలలో పాలక వర్గాల ఉనికికి అవి గొలుసు సంబంధాలలో భాగంగా ఉండడమని తెలుపడమేకాక, ఇవి సామ్రాజ్యవాద మెట్రోపాలిస్ నుంచి గ్రామసీమలదాకా ప్రాకి ఉన్నందువల్ల, వాటిని యథాతథంగా నిలుపుకోవడంలోనే ఈ వర్గాల ప్రయోజనమున్నదని తెలిపినారు. వలస, వర్గ నిర్మితులు ఖచ్చితంగా నిర్వచింపబడిన వర్గ ప్రయోజనాలను బూర్జువాలోగల ప్రధాన వర్గం కొరకు నిర్మించబడినవి. ప్రభుత్వ కాబినెట్లను, ఇతర ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి, బూర్జువా లాటిన్ అమెరికా ప్రజానీకపు ఆర్థిక, సామాజిక, రాజకీయ జీవితంలో అల్పాభివృద్ధి విధానాన్నొకదాన్ని రూపొందించింది.

ఫ్రాంక్ వాదనలోకల చారిత్రక వివరణ లాటిన్ అమెరికా చరిత్రలోగల ప్రధానమైన మలుపును పందొమ్మిదవ శతాబ్దంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాలంగా గుర్తించారు. ఈ సమయంలో స్థానిక పరిశ్రమలకు రక్షిత విధానాన్ని కల్పించాలనే అమెరికన్ల దృక్పథానికి, స్వేచ్ఛా వ్యాపారముండాలనే యూరోపియన్ల దృక్పథానికి మధ్య ఘర్షణ తలెత్తింది. ఎగుమతులను, దిగుమతులను, వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల ప్రయోజనాలను పరిరక్షించే వ్యాపారులు యూరోపియన్ల అధీనంలో ఉండేవారు. ఎక్కువకాలం ఈ వ్యవస్థలు అధీనంలో ఉన్నందువల్ల పై వర్గాల ఆధిపత్యంలోగల వ్యవస్థనొకదాన్ని ఈ వర్గాలు సృష్టించుకోవడమేకాక, ఆ వ్యవస్థను అదేవిధంగా కొనసాగించే వర్గంగా ప్రాబల్యాన్ని పొందినారు. స్వేచ్ఛా వ్యాపారమున్నందువల్ల యంత్ర తయారీ వస్తువులు ఎగుమతులు చేసే వ్యవసాయదారులకు చౌకగా లభించినవి. కరెన్సీ విలువ పడిపోయినందువల్ల ఎగుమతి చేయబడుతున్న వస్తువుల విలువ పెరిగినందువల్ల, ఎగుమతుల కోసం వస్తువుల నమ్మినవాళ్ళకు ఆదాయాన్ని బదిలీ చేసింది. స్థానిక యంత్ర తయారీ ఉత్పత్తి సంస్థలు రక్షిత విధానం లేనందున దిగుమతులతో పోటీపడలేక, అసమతౌల్యాన్ని కొనసాగించాయి.

ప్రభుత్వ విధానం కూడా ఎగుమతుల రంగానికి దోహదపడే విధంగా రూపొందింపబడినది. పన్నులు, భూపంపకం, వలస వచ్చేవారిపట్ల విధానమూ, పోర్టులు, రైల్వేలు తదితరాలు ఇందులో భాగమే. యూరోపియన్ లుంపెన్ బూర్జువా లుంపెన్ జాతీయ రాజ్యాలను నిర్మించింది. ఇవి ఎప్పటికి వాస్తవమైన స్వాతంత్ర్యాన్ని పొందలేదు. కాని లుంపెన్ బూర్జువా విధానమైన లుంపెన్ అభివృద్ధికి మాత్రమే పనిముట్లుగా ఉపయోగపడ్డాయి. ఉపయోగపడుతున్నాయని ఫ్రాంక్ అభిప్రాయపడినారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పోల్చినపుడు, దక్షిణ ప్రాంతంలో తప్ప వ్యవసాయరంగ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సరియైన పరిస్థితులను అమెరికా సంయుక్త రాష్ట్రాలు కల్పించలేదు. అందువలన అక్కడ అభివృద్ధి చెందిన వర్గ నిర్మితి ఆరంభంలో సన్నకారు రైతులమీద ఆధారపడడమేకాక, ఉత్తర ప్రాంతపు బూర్జువా బలోపేతమైఅభివృద్ధి విధానానికి ఎటువంటి ఆటంకం కలిగనియ్యలేదు. సమీకృత అభివృద్ధిని పెంపొందించుకోవడానికి స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకోవడమే కాకుండా అంతర్యుద్ధంలో దక్షిణాన ఉన్న తోటల యాజమాన్యాన్ని, ఎగుమతిదార్లను ఓడించి, పారిశ్రామికీకరణ విధానాన్ని వారిపైమోపి, తనదైన పారిశ్రామిక ప్లవన దశకు చేరుకోగలిగింది. ఫ్రాంక్ కొత్త ఇంగ్లాండ్ (అనగా U.S.A.) ఎలా ఉప మెట్రోపాలిస్‌గా వ్యవహరించినదని తెలుపడానికి దాని అంతర్జాతీయ వినిమయ విధానాన్ని విశ్లేషించారు. ఆరంభం నుంచి అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఒక త్రిభుజాకర వ్యాపారాన్ని నిర్వర్తించింది. ఆఫ్రికాకు రమ్ము, పశ్చిమ ఇండీస్‌లోకల చెరుకుతోటలకు బానిసలను, తిరిగి మొలాసిస్‌ను రమ్ము చేయడానికి వ్యాపారం నడిపింది.

## 21.3. ప్రపంచా వ్యాపిత పెట్టుబడిదారీ వ్యవస్థ – సమీర్ ఆమీన్ వివరణ

సమీర్ అమీన్ అనే ఆర్థికవేత్త కూడా ఆఫ్రికన్ సమాజాల్నుంచి కూడా ఎలా ప్రపంచస్థాయిలో సంచయనం జరిగిందనే విషయాన్ని తెలిపారు. వీరి భావనలో సాంప్రదాయరంగమనేది ప్రపంచ మార్కెట్‌లో విలీనమైంది. ఉదాహరణకు



BRAOU

సమ్మిళితమే అసమానతలను మరింత తీవ్రపరచి, వీటిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థకొక ఆవశ్యకమైన, వ్యవస్థాపూరితమైన అంశంగా మార్పుచెందడమే మనం సమ్మేళన అభివృద్ధి **(Combined Development)** అని పిలువవచ్చు.

## 21.4.1. ఆధారతి సిద్ధాంతం - చారిత్రక రూపాలు

ఆధారితత్వానికి కల చారిత్రక రూపాలు ఈ క్రింది విధాలుగా ఉండవచ్చు. 1. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకున్న మౌలిక రూపాలు, దాని స్వకీయ అభివృద్ధి చలన సూత్రాలు 2. పెట్టుబడిదారీ విధాన కేంద్రాలయిన వాటిలో బలంగా ఉన్న ఆర్థిక సంబంధాల రూపం, అది బహిర్గతంగా ఎలా విస్తరిస్తుందనేది 3. ఆధారిత దేశాల్లో అంతర్గతంగా కల ఆర్థిక సంబంధాలు, పెట్టుబడిదారీ విస్తరణ ఫలితంగా వాటిని ఎలా జొప్పించి, ఆధారితత్వాన్ని పరిస్థితిని కలుగచేసిన ప్రపంచ ఆర్థిక సంబంధాల నిర్మితి.

## 2..4.2. ఆధారితత్వ సిద్ధాంతపు వర్గీకరణ

ఆధారితత్వాన్ని మూడురకాలుగా వర్గీకరించవచ్చు.

1. ''వలస ఆధారితత్వము, అనగా ఎగుమతి వ్యాపారం కలిగి, అందులో వ్యాపార, విత్త సంబంధిత పెట్టుబడి ఒక వలసాధిపత్య రాజ్యం సహాయంతో యూరోపియన్లకు, వలస ప్రజలకు మధ్యకల ఆర్థిక సంబంధాలను నిర్దేశించడం. వ్యాపారంలో ఏకస్వామ్యముండడమేకాక వలస దేశాలలో భూమి, గనులు, మానవశక్తిమీద కూడా ఏకస్వామ్యాధికారముండడం.''
2. పందొమ్మిదవ శతాబ్దాంతానికి బలపడ్డ విత్త - పారిశ్రామిక ఆధారితత్వము, ఈ ఆధారితత్వంలో, హెచ్చు పెట్టుబడి ద్వారా ఆధిపత్యాన్ని చెలాయిస్తూ కొన్ని బలోపేతమైన కేంద్రాలు ఉండి, ఇవి ఇతర దేశాల్లో ముడిసరుకుల ఉత్పత్తిలో, కేంద్రాలకు వినియోగ వస్తువులుగా ఉపయోగపడే వ్యవసాయోత్పత్తులలో పెట్టుబడిద్వారా వాటి పురోగమనాన్ని సాధించుకుంటాయి. ఆధారిత దేశాలలో ఎగుమతికి ఉపయోగపడే నిర్మితి ఒకటి అభివృద్ధి చెందడమేకాక, ఇది కేవలం ఎగుమతులకే నిర్దేశింపబడినదిగా ఉంటుంది. వీటిని లెనిన్, ఎగుమతి ఆర్థిక వ్యవస్థలని వ్యవహరించినారు. **ECLA** దీనిని 'విదేశీ అనుకూల అభివృద్ధి' **(Foreign Oriented Development)** అని వివరించినది.
3. యుద్ధానంతరం బహుళజాతి సంస్థలాధారంగా ఒక కొత్త ఆధారితత్వం బలపడుతున్నది. ఈ బహుళజాతి సంస్థలు అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో అంతర్గత మార్కెటుకుపయోగపడే పరిశ్రమల్లో పెట్టుబడిని వినియోగిస్తున్నాయి. ఈరకమైన ఆధారితత్వాన్ని మౌలికంగా సాంకేతిక - పారిశ్రామిక ఆధారితత్వమనవచ్చు.

పై ఆధారితత్వ రూపాలన్ని అల్పాభివృద్ధి చెందిన దేశాల అంతర్జాతీయ సంబంధాలను నిర్దేశించడమేకాక, నాటి అంతర్గత నిర్మితులను కూడా నిర్దేశిస్తున్నాయి. ఆ దేశాల్లోకల ఉత్పత్తి విధానాన్ని, మూలధన సంచయన రూపాల్ని, ఆ ఆర్థిక వ్యవస్థ పునరుత్పత్తిని, అదేవిధంగా వాటి సామాజిక, రాజకీయ నిర్మితులను నిర్దేశిస్తున్నాయి. ఉదాహరణకు మూలధన రూపాలనే తీసుకుంటే అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ప్రాథమిక మూలధన సంచయనం **(Premitive accumulation of Capital)** మిగులు విలువ ద్వారా మూలధన సంచయమనే రెండు ప్రక్రియలు ఒకే కాలంలో జరిగే ఆర్థిక ప్రక్రియలుగా చూడవల్సి ఉంటుంది.

పెట్టుబడిదారీ విధానపు చరిత్రనంతటిని పరిశీలిస్తే, పై రెండు రూపాలైన మూలధన సంచయనం సమ్మిళితమై ఉన్నాయి. రైతులు, అమ్మకపు సంస్థల యజమానులు **(Shop keepers)**, చేతిపనివారు, ఉద్యోగులు, సివిల్ సర్వీసులో ఉన్నవారు, ఎక్కువ నైపుణ్యం ఉన్న శ్రామికులు పెట్టుబడిదార్లు కావడానికి ప్రయత్నించి, వారు కూడా శ్రమశక్తిని ఏదో రూపంలో దోచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఏవిధంగాననగా వినియోగాన్ని పరిమితం చేసుకోవడం ద్వారా, వడ్డీ, దొంగతనం, మోసం, వారసత్వం, లాటరీ ప్రైజులు మున్నగునవి ఏదోకరకంగా మూలధనాన్ని సమకూరుస్తుంది.



B R A O U

ఈవిధమైన మూలధన సంచయనం పెట్టుబడిదారీ విధానముందనే భావనమీద ఆధారపడి ఉంటుంది. ఎక్కువ అభివృద్ధి సాధించిన దేశాల్లో ఈరకమైన మూలధన సంచయనపు పాత్ర చాలా తక్కువ. కాని వలస, అర్ధవలస దేశాల్లో దీని పాత్ర గణనీయంగా ఉంటుంది. ఆ దేశాల సామాజిక వ్యవస్థ ఆర్థికాభివృద్ధికి పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా ఇది ఎక్కువ ప్రాముఖ్యత కలిగి ఉండడమేకాక వాటిని నిర్దేశించే స్థాయిని కలిగి ఉంటుంది.

ఈ రెంటి ప్రత్యేక చలనాలకు వ్యవస్థీకత బంధనాన్ని ఏర్పరచాలి. ప్రాథమిక మూలధన సంచయనం అభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి కాక పూర్వముండేది. దాని చలనాత్మకతకు ముఖ్య హేతువు దాని ఏకస్వామ్య లక్షణము. ఎందుకనగా ఈ సంచయనమున్న కాలంలో ప్రపంచంలో ఎక్కడా కర్మాగారాల ద్వారా ఉత్పత్తి ప్రక్రియ కావింపబడలేదు. కాని ఇదే ప్రాథమిక మూలధన సంచయనం అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడిదారీ విధానమభివృద్ధి చెంది, ప్రపంచ వ్యాపిత మార్కెట్లు అభివృద్ధి చెందిన నిర్మితిలో జరుగుతున్నది. అందువలన ఇప్పటికే వేళ్ళూనికొనిన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంతో ఇది పోటీపడి, ఎప్పటికి మార్పు చెందుతూనే ఉంది.

గత రెండు శతాబ్దాలలో పెట్టుబడిదారీ విధానపు అంతర్జాతీయాభివృద్ధి, విస్తరణ మూడు చలనాల మధ్య గతి తార్కిక సంయమనాన్ని కలిగి ఉంది.

(1) ప్రస్తుతమున్న పెట్టుబడిదారీ ఉత్పత్తి ప్రక్రియల పరిధిలో జరుగుతున్న మూలధన సంచయనం.

(2) ప్రస్తుతమున్న పెట్టుబడిదారీ విధాన ప్రక్రియల పరిధిని బహిర్గతంగా జరుగుతున్న ప్రాథమిక మూలధన సంచయనం.

(3) రెండవ చలనాన్ని నిర్ణయిస్తూ, పరిమితులు విధిస్తున్న మొదటి చలనం, అనగా మొదటి చలనానికి, రెండవ చలనానికీ మధ్యగల పోటీ, సంఘర్షణ.

మూడవ చలనానికి కల అంతర్గత తర్కమేదన్న ప్రశ్న ఉదయిస్తుంది. ప్రతి దేశంలో, అంతర్గతంగా, అంతర్జాతీయంగా కేంద్రం నుంచి వచ్చిన పెట్టుబడి ఒత్తిడి పెడుతుంది. ఆ ఒత్తిడి, పరిధిలో కల దేశాలు అనగా ఆధారిత దేశాలమీద పెడుతుంది. ఆ పెట్టుబడి తన పరిధిని కొత్త ప్రదేశాలకు విస్తరింప చేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. సాధారణ పునరుత్పత్తి కల రంగాలను పెట్టుబడిదారీ విధాన వస్తువులను ఉత్పత్తిచేసే రంగాల క్రింద మార్చాలని ప్రయత్నిస్తుంది. అదేవిధంగా అంతకు ముందు ఉపయోగించే విలువలను మాత్రమే ఉత్పత్తి చేసిన వాటిని వినిమయ విలువలను ఉత్పత్తిచేసే రంగాల క్రింద మారుస్తుంది. ఈరోజుకు కూడా ఈ ప్రక్రియ ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా కొనసాగుతున్నదనడానికి ఒక నిదర్శనం ఈరోజు మార్కెట్‌లో కల ఇన్‌స్టెంట్ ఫుడ్స్, లేక డ్రింక్స్‌ను ఉత్పత్తిచేసే మెషిన్లు. ఈవిధమైన మార్పుకు దోహదపడే విధంగా పెట్టుబడి చొచ్చుకొని పోవడానికి రెండు పరిమితులున్నాయి. ఒకటి ఈ ఉత్పత్తి విధానం పోటీకలిగిందిగా ఉండాలి. రెండు, ఎక్కువ పెట్టుబడి లభ్యం కావాలి. ఈ రంగాల్లో పెట్టే పెట్టుబడికి ఇతర రంగాల్లో లభించే లాభాల రేటుకన్నా ఎక్కువ రేటు ఉండాల్సి ఉంటుంది. ఈ రెంటికి పరిమితులున్నప్పుడు ప్రాథమిక మూలధన సంచయనం కొంతమేరకు జరుగుతూ ఉంటుంది. కొన్ని చిన్నతరహా పెట్టుబడి అంతకు ముందు పెట్టుబడి జరగని రంగాల్లోకి ప్రవేశించడం ద్వారా సాంప్రదాయ సంబంధాలను విచ్ఛిన్నంచేసి మిగులు విలువ ఆధారంగా జరిగే పెట్టుబడిని ప్రోత్సహిస్తుంది. అనగా ఈ పెట్టుబడి పారిశ్రామిక, వ్యావసాయిక, విత్త సంబంధిత లేక వాణిజ్యపరమైన పెట్టుబడిగా మారుతుంది.

## 21.5. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ – బుఖారిన్ వివరణ

అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బుఖారిన్ ఉత్పత్తి సంబంధాల చట్రం, దానికి అనుబంధంగా అంతర్జాతీయస్థాయిలో ఉన్న వినిమయ సంబంధాలని నిర్వచించినారు. కాని తరువాతి రచనలలో ఇది పెట్టుబడిదారీ, అర్థ పెట్టుబడిదారీ,



BRAOU

పెట్టుబడిదారీ విధాన పూర్వపు ఉత్పత్తి సంబంధాలు కలిగలిపి ఒకదానికొకటి అనుబంధం పెట్టుబడిదారీ వినిమయ సంబంధాల ద్వారా ఉండడమేకాక ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ ఆధిపత్యంలో ఉన్న ప్రస్ఫుటీకరింపబడిన వ్యవస్థ అని పేర్కొనలేదు. పెట్టుబడిదారీ విధానమభివృద్ధి చెందడం ద్వారా ఏర్పడిన మార్కెట్టుగా దీనినర్థం చేసుకోవాలిగాని వాణిజ్య పెట్టుబడి సృష్టించిన ప్రపంచ మార్కెట్లుగా అర్థం చేసుకోకూడదు. అదేవిధంగా ప్రపంచ మార్కెట్‌లో పెట్టుబడిదారీ విధానం ద్వారా అభివృద్ధి చెందిన దేశాలు, పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి చెందని దేశాలు ఒక బహుళ సంబంధాలున్న స్వయం - పరిమితులున్న వ్యవస్థలో మిళితమైనవిగా భావించాలి.

గత రెండు శతాబ్దాలలో అనగా పారిశ్రామిక విప్లవ కాలం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చరిత్రను పరిశీలించినట్లయితే, పెట్టుబడిదారీ, అర్ధ పెట్టుబడిదారీ, పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాలలో కల వివిధ దశలను వర్గీకరించవచ్చు. స్వేచ్ఛాపూరిత పోటీ పెట్టుబడిదారీ విధానమున్నప్పుడు, భారీ పరిశ్రమలు ప్రత్యక్షంగా ఉత్పత్తిచేసిన మిగులు విలువ పశ్చిమ యూరప్‌కు, ఉత్తర అమెరికాకు మాత్రమే పరిమితమైంది. మిగతా దేశాల్లో ప్రాథమిక మూలధన సంచయనం జరుగుతున్నప్పటికీ, అది అసమనంగానే ఉండిపోయింది. చేతిపనివారు, రైతులు చేసే జౌళి ఉత్పత్తి క్రమంగా ఈ దేశాల్లో నాశనంగావింపబడి, కర్మాగార ఉత్పత్తితో దేశీయ ఉత్పత్తి మిళితమైంది. విదేశీ పెట్టుబడి ఈ దేశాలకు వచ్చినప్పటికీ, ఇక్కడి సంచయనంమీద అది ఆధిపత్యాన్ని పొందలేకపోయింది. విదేశీ పెట్టుబడికి ఆధిపత్యం రాకపోవడానికి రెండు కారణాలను పేర్కొనవచ్చు. మొదటిది, గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం లాంటి దేశాల్లో జరుగుతున్న మూలధన సంచయనం ప్రపంచంలోని ఇతర దేశాల్లో కర్మాగారాలను నెలకొల్పగలడానికి కావలసినంత మేరకు లేకపోవడం. రెండవది పారిశ్రామిక విప్లవం. రవాణా రంగానికి, ఇతర ఉత్పత్తి తయారీ రంగాలకు సోకకపోవడం. అందువల్ల తరువాతి విడతలో జరిగిన విదేశీ పెట్టుబడులు, ముఖ్యంగా గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలండ్ దేశాల పెట్టుబడులు, విదేశాల్లో రైల్వేల నిర్మాణానికి వినియోగింపబడినవి. ఎందుకనగా రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందనిదే, అభివృద్ధి చెందని దేశాల్లో ఈ దేశాలకొక పట్టు దొరకదు, లేక ఆధిపత్యం చెలాయించడానికి వీలు ఉండదు. కాని ఈ పెట్టుబడులలో కాలయాపన ఉన్నందువల్ల, అప్పుడే పెట్టుబడిదారీ విధానంలోకి ప్రవేశిస్తున్న ఇటలీ, రష్యా, జపాన్, స్పెయిన్ దేశాలు లాభపడినవి. అంతర్జాతీయ వేతనాలలో కల తేడాలు ఈ ప్రక్రియకు తోడ్పడినాయి. ఈ దేశాల్లో రవాణా సౌకర్యాల వల్ల కూడా వ్యయాలు తగ్గనందువల్ల, దేశీయ పెట్టుబడికి ప్రాముఖ్యత ఉండి, ఆహార పరిశ్రమ, మత్తుపదార్థాల తయారీలో ఈ పెట్టుబడులు ఎక్కువగా కేంద్రీకరింపబడినవి. రైల్వేల్లోకల విదేశీ పెట్టుబడులను మినహాయిస్తే, ప్రాథమిక మూలధన సంచయనంలో దేశీయ పెట్టుబడే ఎక్కువ పాత్ర వహించింది. ఇటలీలో జరిగిన పారిశ్రామికీకరణను గమనిస్తే, 1870 దాకా దేశీయ పెట్టుబడే ప్రాధాన్యత వహించింది. ఈ పారిశ్రామికీకరణ ప్రక్రియలో విదేశీ పెట్టుబడికి ఎటువంటి పాత్రలేదు. రష్యాలో జరిగిన మొదటి విడత పారిశ్రామికీకరణలో కూడా, అనగా 1840-70 మధ్యకాలంలో, విదేశీ పెట్టుబడి పాత్ర లేదు. రష్యా యంత్రాలను మాత్రం ఇంగ్లాండ్ నుంచి దిగుమతి చేసుకుంది. ఆ కాలంలో కల పెట్టుబడిదారీ ప్రపంచ మార్కెటుకు, పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి చెందుతున్న ఈ దేశాలకు మధ్యగల సంబంధాన్ని రెండు విధాలుగా చూడవచ్చు. ఇతర దేశాల నుంచి చౌకగా ఉన్న యంత్ర సామాగ్రిని దిగుమతి చేసుకోవడం, దానికి అనుబంధంగా చౌకధరలుండడమనే అంశాలు సాంప్రదాయం దేశీయ ఉత్పత్తిని వినాశనం చేసినవి. 1880 కాలంలో ఇటలీలో కల దిగుమతుల్లో సగభాగం తయారీ రంగం నుంచి తయారైన వస్తువులే. అదేవిధంగా జపాన్ చౌకగా లభించే జౌళి ధారాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా దిగుమతి చేసుకున్నందువల్ల రైతుల దేశీయ పరిశ్రమ మీద వినాశకర ప్రభావాన్ని చూపించినవి. కాని పై రెండు దేశాల్లో స్థానిక యంత్ర పరిశ్రమ స్థానిక దేశీయ పరిశ్రమ స్థానాన్ని సుమారు పది సంవత్సరాలలో ఆక్రమించగలిగింది. జాతీయ పెట్టుబడిదారీ విధానానికే విదేశీ వస్తువులు మార్గాన్ని చూపించాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలుగా రూపొందుతున్న ఈ దేశాల్లో, విదేశీ వ్యాపారంలో ప్రత్యేకీకరణ ద్వారా ప్రపంచ మార్కెట్‌లో ముఖ్యమైన రంగాలను చేజిక్కించుకొని, అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ దేశాలుగా రూపొందినవి. ఈ క్రమంలో ఆర్జించిన లాభాలు స్థానిక మూలధన సంచయానికి హేతువయినది. దీనికి విపర్యాయంగా ప్రపంచ మార్కెట్‌లో ఇవి విలీనమయినందున సాపేక్ష అల్పాభివృద్ధి ఉన్నందువల్ల చెడు ప్రభావాలు ప్రాథమిక

మూలధన సంచయనం మీద ప్రతిబింబించాయి. ఎక్కువ శ్రామిక ఉత్పాదకత కల వస్తువులు తక్కువ శ్రామిక ఉత్పాదకత గల వస్తువులతో వినిమయమవ్వడం ఒక అసమానత్వ వినిమయానికి దారితీసింది. ఇందువలన వనరుల తరలింపు జరిగి, పెట్టుబడి పశ్చిమ యూరోప్ దేశాలకు తరలడం జరిగింది. ఈ దేశాల్లో ఎక్కువ సంఖ్యలో తక్కువ వేతనానికి లభించే శ్రామికులు, భూమి ఉండడం వల్ల, తక్కువ అనుషంగిక మూలధనం మొదటివిడతలో పారిశ్రామికీకరణ చెందిన దేశాలకన్నా తక్కువగా ఉంది. కాని ఈ తరలింపు, తక్కువస్థాయిలో అనుషంగిక మూలధన ముండడమనేది ఆ దేశంలో స్వతంత్రంగా, దేశ పరిస్థితులకు సరిపడే విధంగా జరుగుతున్న మూలధన సంచయనాన్ని ఏవిధంగాను ఒక అడ్డంకిగా మారలేదు. కాని టర్కీ లాంటి దేశంలో ప్రభుత్వమే ఆధునిక పెట్టుబడిదారీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ఉత్సుకత చూపలేదు కాబట్టి, దేశీయ పారిశ్రామికీకరణ ఫలవంతం కాలేదు.

సామ్రాజ్యవాద దశలో ఈ మొత్తం వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. అంతకు మునుపు పెట్టుబడిదారీ విధానంలో లేని దేశాల్లో కల ప్రాథమిక మూలధన సంచయనం పశ్చిమ యూరప బృహత్ పెట్టుబడికి లోబడవలసి వచ్చింది. ఈ దశ నుంచి, సామ్రాజ్యవాద దేశాల నుంచి మూలధన ఎగుమతే, ఇప్పుడు వ్యవహరిస్తున్న మూడవ ప్రపంచపు అభివృద్ధిని నిర్దేశించింది కాని, స్థానిక పాలకవర్గాల ప్రాథమిక మూలధన సంచయన ప్రక్రియ కాదు. మెట్రోపాలిటన్ దేశాల్లో కల పెట్టుబడిదారీ ఉత్పత్తులకు కావలసిన ఆవశ్యకాలను సమకూర్చేవిగా వీటిని బలవంతంగా మార్చడం జరిగింది. ఇది మెట్రోపాలిటన్ దేశాల నుంచి దిగుమతి అవుతున్న చౌక వస్తువుల వల్లే కాలేదు. ఇది మెట్రోపాలిటన్ దేశాల నుంచి వచ్చిన పెట్టుబడి యొక్క ప్రత్యక్ష ప్రభావమనే వాస్తవాన్ని గుర్తించాలి. ఆవిధంగా వచ్చిన పెట్టుబడి సామ్రాజ్యవాద బూర్జువా ఆసక్తి చూపిన పరిశ్రమలనే స్థాపించింది.

సామ్రాజ్యవాద పెట్టుబడి ఎగుమతి ప్రక్రియ మూడవ ప్రపంచపు ఆర్థికాభివృద్ధిని ఆటంకపరచనిది.

మొదట ఇది ప్రాథమిక మూలధన సంచయనానికి లభ్యమయ్యే స్థానిక వనరులను గుణాత్మకంగా తరలింపును పెంచడం ద్వారా లభ్యంకానీకుండా చేసింది. ఆ జాతీయ వ్యవస్థ దృష్ట్యా పరిశీలించినపుడు ఈ తరలింపు స్థానిక సామాజిక మిగులు ఉత్పత్తిని విదేశీ పెట్టుబడి ఒక అవిచ్ఛిన్న ధోరణిలో దోచుకునే రూపాన్ని సంతరించుకోవడమేకాక, జాతీయ మూలధన సంచయనానికి లభ్యమయ్యే వనరులను హెచ్చుస్థాయిలో తగ్గించి వేసినది.

రెండవది, ఇది మిగిలిన వనరులను గుండర్ ఫ్రాంక్ చెప్పిన విధంగా అల్పాభివృద్ధిని అభివృద్ధిపరచే రంగాల్లోనూ లేక జోస్ సాంటోస్ తెలిపిన విధంగా ఆధారితత్వాన్ని పెంచే రంగాల్లోనూ కేంద్రీకరిస్తుంది. అవి ఏవనగా విదేశీ వ్యాపారము, సామ్రాజ్యవాద ఉత్పత్తి సంస్థలకు చేసే ఏజెన్సీ సర్వీసులు, భూమి, రియల్ ఎస్టేటు నిర్మాణాల స్పెక్యులేషను, వడ్డీ, లుంపెన్ బూర్జువా, పెటి బూర్జువాలు స్థాపించే సర్వీసు సంస్థలు (లాటరీలు, లంచం, గ్యాంగ్స్టరిజమ్, గాంబ్లింగ్, కొంతమేరకు టూరిజమ్)

మూడవది, గ్రామాల్లోకల పాత పాలక వర్గాలను సమీకృతం చేయడం వల్ల ప్రాథమిక మూలధన సంచయనం పరిమితమవడమేకాక, ఎక్కువ మంది గ్రామీణ జనాభాను వస్తూత్పత్తికి, ద్రవ్య ఆర్థిక వ్యవస్థకు దూరం చేసింది.

పై అంశాలు వైచిత్రాన్ని సూచిస్తాయి. మెట్రోపాలిటన్ దేశాల్లో మూలధన పునరుత్పత్తి ఒకేసారి రెండు రకాలైన మూలధన సంచయనాల్ని ప్రోత్సహించి ప్రాథమిక మూలధన సంచయనాన్ని కొనసాగించింది. కాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో అదే ప్రక్రియను అడ్డుకొన్నది. ఎక్కడైతే మూలధనం ఎక్కువగా ప్రోగైందో అక్కడే అది త్వరితంగా సంచయనమయింది. ఎక్కడైతే అది కొరతగా ఉందో, మూలధన తరలింపు, సంచయనం, మందకొడిగా సాగివైరుధ్యాలను కలిగి ఉంది, ఇది మార్కెట్ ఆర్థిక వ్యవస్థ సూత్రాలకు భిన్నంగా ఉన్నప్పటికి, దీనినర్థం చేసుకోవాలంటే, సాపేక్షలాభాల రేటు పరిశీలించాల్సి ఉంటుంది. ఈ విధమైన అల్పాభివృద్ధికి సామ్రాజ్యవాదుల నిర్లక్ష్యం లేక ఆ దేశాల్లో కల పాలకవర్గాల సామాజిక అశక్తత కాదని ఎర్నెస్ట్ మెండల్ అభిప్రాయపడినారు. మెండల్ దృష్టిలో ఆర్థిక, సామాజిక

BRAOU

పరిస్థితుల సంక్లిష్టతే దీనికి కారణం. ఈ పరిస్థితులు ప్రాథమిక ద్రవ్య మూలధన సంచయనాన్ని ప్రోత్సహించినందువల్ల, పారిశ్రామిక పెట్టుబడి తక్కువ లాభదాయకమయింది. ఎందుకనగా పారిశ్రామిక పెట్టుబడులకు, ఇతర పెట్టుబడులకన్నా తక్కువ భద్రత ఉండడమేకాక, ఇది సామ్రాజ్యవాదుల మెట్రోపాలిటన్ మూలధన పునరుత్పత్తితో కలిపే అవకాశముంది.

స్వేచ్ఛగా ఉండే పోటీ పెట్టుబడిదారీ విధానాన్నుంచి, సామ్రాజ్యవాదానికి చెందే మార్పులో మెట్రోపాలిటన్ దేశాలకు, అల్పాభివృద్ధి చెందిన దేశాలకు మధ్య కల ఉత్పత్తి సంబంధాలు, వినిమయ సంబంధాలు ఎలా ప్రస్ఫుటీకరిస్తాయనేది ముఖ్యాంశమవుతుంది. స్థానిక మూలధన సంచయనంమీద విదేశీ పెట్టుబడులు ఆధిపత్యాన్ని కలిగి ఉండి, స్థానిక ఆర్థికాభివృద్ధిని మెట్రోపాలిటన్ దేశాల బూర్జువా అవసరాల కనుగుణ్యంగా మారుస్తాయి. మొదటి దశలో మాదిరి చౌకధరలు గల వస్తువులు కాకుండా, పెట్టుబడులు ఈ దశలో ముఖ్యమవుతాయి. సామ్రాజ్యవాదానికన్నా ముందు దశలో, ముడిసరుకుల ఉత్పత్తి, ఎగుమతులమీద ఆ దేశంలోకల బూర్జువా పర్యవేక్షణలో కేంద్రీకృతమైంది. ఇది పెట్టుబడిదారీ సంబంధాలకన్నా ముందున్న ఉత్పత్తి సంబంధాలను పై బూర్జువా అవసరాల మేరకు తొలగించేందుకు చేస్తున్న సన్నాహమే. కాని సాంప్రదాయ సామ్రాజ్యవాదానికి, స్థానిక పాలకవర్గాలకు మధ్య కల దీర్ఘకాల సామాజిక, రాజకీయానుబంధం గ్రామాల్లోకల పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాలను స్తంభింపచేసింది. ఈ స్తంభన వల్ల అంతర్గత మార్కెట్ విస్తరణకొక పరిమితి ఏర్పడింది. ఇదే కారణం వల్ల పారిశ్రామికీకరణ క్రమంగా కూడా కుంటుపడి, ప్రాథమిక మూలధన సంచయనాన్ని పారిశ్రామికేతర మార్గాల్లోకి మళ్ళించింది. ఈవిధమైన రూపాంతరం చెందడమనేది చిలీ దేశాన్ని ఒక ఉదాహరణగా తీసుకుంటే అర్థమవుతుంది. చిలియన్ల అధీనంలో రాగి గనులు 19వ శతాబ్దంలోనే ఉండేవి. అప్పటికే ఆ దేశం ప్రపంచ మార్కెట్లతో విలీనమయింది. రెండవ దశలో సూరేకారాన్ని వెలికితీయడమనేది చిలీ పెరూమీద విజయం పొందిన తరువాత మొదలై, చిలియన్ గనుల త్రవ్వకం మీద బ్రిటిషు పెటుబడులు సంపూర్ణ ఆధిపత్యాన్ని పొందాయి. 1880లో చిలీలో బ్రిటిషువారి పెట్టుబడి 7.5 మిలియన్లు. 1890లో ఇదే పెట్టుబడులు 24 మిలియన్లకు పెరిగింది. ఇందులో 16 మిలియన్లు సూరేకారం గనులలో పెట్టుబడి చేసినదే. పెట్టుబడులు పెరిగినప్పటికి ఎగుమతి చేసే వస్తువుల్లో మార్పులేదు. అనగా ఇప్పటికి రాగి, సూరేకారాన్ని ఎగుమతి చేస్తూనే ఉంది. మూలధన సంచయన ప్రక్రియల్లో ముఖ్యమైనవి, ఉత్పత్తి సంబంధాల్లో ముఖ్యమైన వాటిల్లో మాత్రం మార్పు వచ్చింది.

అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో విదేశీ పెట్టుబడుల ఆధిపత్యం మూలధన సంచయన ప్రక్రియలమీద ఉన్నందువల్ల ఈ దేశాల్లోకల ఆర్థికాభివృద్ధిని, సామ్రాజ్యవాద మెట్రోపాలిటన్ దేశాల అభివృద్ధికి అనుబంధంగా మార్చివేసింది. ఇందుమూలంగా ఈ దేశాలు ముడిసరుకులు, కూరగాయల ఉత్పత్తుల్లోనే వాటి దృష్టిని కేంద్రీకరించవలసి వచ్చింది. సామ్రాజ్యవాద పెట్టుబడుల ఎగుమతుల వల్ల ముడిసరుకుల కోసం వేట జరుగుతూనే ఉండి, కొంతమేరకు దానివలన నిర్ణయమవుతున్నది. ఈవిధంగా మెట్రోపాటిలన్ దేశాల్లోపల హెచ్చు పెట్టుబడులు ఎక్కువ లాభాల రేట్ల కొరకు, చౌకగా దొరికే ముడిసరుకుల కొరకు జరిగే పరిశోధన మొత్తం ఒక సమీకృత సంక్లిష్టతను సంతరించుకుంది. ముడిసరుకుల కోసం పరిశోధించడమనేది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికి కల అంతర్గత తర్కంలోనే ఇది ఇమిడి ఉంది. ఉదాహరణకు పందొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలంలో ముడిసరుకుల నిరపేక్ష ధరలేకాక, సాపేక్ష ధరలు కూడా పెరిగినందువల్ల, వీటిని పెట్టుబడిదారీ విధానం ద్వారా పెద్దతరహాలో ఉత్పత్తిచేసి వీటిని చౌకగా లభ్యమయ్యేటట్లు చేయనిదే పెట్టుబడిదారీ విధానానికి మనుగడ ఉండదని ఈ ముడిసరుకుల వేట మొదలైంది. పశ్చిమ దేశాల పెట్టుబడి, అల్పాభివృద్ధి చెందిన దేశాల ప్రాథమిక మూలధన సంచయనంలో ప్రత్యక్షంగా జొరబడడానికి కల నిర్ణయాత్మకాంశం ఏదనగా ముడిసరుకుల ఉత్పత్తిని భారీ స్థాయిలో పెట్టుబడిదారీ విధానం ద్వారా ఉత్పత్తి చేయాలనే ఖచ్చితమైన ఒత్తిడి వాటిమీద ఉండడమే.

అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ముడిసరుకుల పెట్టుబడిదారీ ఉత్పత్తి, అక్కడి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ప్రత్యేక ఉత్పత్తి ప్రక్రియ. అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో హెచ్చుస్థాయిలో లభ్యమవుతున్న తక్కువ విలువకల శ్రామిక శక్తి ఉన్నందువల్ల, భారీ స్థాయిలో పెట్టుబడి పెట్టడం లాభదాయకం కాదు. ఆధునిక యంత్రం తక్కువ విలువకు



BRAOU

లభ్యమవుతున్న శ్రామికులతో పోటీపడలేదు. వ్యవసాయ రంగంలో, ప్రధానంగా ఇది తోటలను పెంచే ఆర్థిక వ్యవస్థకు దోహదపడింది, అనగా పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికన్నా ముందున్న స్థాయికి దోహదపడింది. కొత్తగా పెట్టుబడిదారీ విధానాన్ననుసరించిన తోటల పెంపకానికి, పూర్వమున్న తోటల పెంపకానికున్న తేడా ఏదనగా కొత్త తోటల పెంపకంలో శ్రమ విభజన ఒక పద్ధతి ప్రకారముండడం, ఎక్కువ క్రమశిక్షణ ఉండడం, సహేతుకమైన యాజమాన్యం, అక్కౌంటింగ్ లాంటివి ఉండడం. గనుల త్రవ్వకంలో కూడా పెట్టుబడిదారి విధానాన్ని ప్రవేశపెట్టినపుడు, యంత్రాలను ప్రవేశపెట్టినందువల్ల ఇది పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి నాంది పలికింది. కాని ఇక్కడకూడా శ్రామికశక్తి మూల్యం తక్కువ ఉన్నందువల్ల, ఎక్కువ సంఖ్యలో పారిశ్రామిక రిజర్వు శ్రామికులుండడం, వారి నిస్సహాయత వలన ఉత్పత్తి, పశ్చిమ దేశాల్లోలాగా సాపేక్ష మిగులు విలువల ఉత్పత్తి కాకుండా నిరపేక్ష మిగులు విలువ ఉత్పత్తికి తోడ్పడింది.

ప్రపంచ వ్యాప్తంగా మూలధన సంచయన అసమమైనవైన అభివృద్ధి, అనుషంగిక మూలధనం, మిగులు విలువరేటు, శ్రామిక ఉత్పాదకత ఆధారంగా నిర్మించబడినదే సామ్రాజ్యవాద ప్రపంచవ్యవస్థ. అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడిదారీ విధానాన్ననుసరించి ముడిసరుకుల ఉత్పత్తిని చేయాలనుకున్నప్పుడు, మెట్రోపాలిటన్ దేశాలకు అల్పాభివృద్ధి చెందిన దేశాలకు మధ్య మూలధన సంచయనం, ఉత్పాదకత స్థాయిల్లో గల పరిమాణాత్మక వ్యత్యాసాలు, ఒకేసారి గుణాత్మక వ్యత్యాసాలుగా మారినవి. ఈ దేశాలు వెనుకబడి ఉండడమేకాక, ఆధారితత్వాన్ని కూడా కలిగి ఉన్నాయి. విదేశీ పెట్టుబడుల ఆధిపత్యం వల్ల ప్రాథమిక మూలధన సంచయనం కుంటుపడింది. పారిశ్రామిక ప్రగతిలో తేడాలు అధికమయ్యాయి. ముడిసరుకుల ఉత్పత్తి పారిశ్రామికీకరణ కన్నా పూర్వమున్నదే కాబట్టి, శ్రామికశక్తికి కల తక్కువ వ్యయాలు యంత్రాల ఆధునీకరణకు ఎటువంటి ప్రోత్సాహాన్నివ్వలేదు. యంత్రాల ఆధునీకరణ జరగనందువల్ల, అభివృద్ధి చెందిన దేశాలకు, అల్పాభివృద్ధి చెందిన దేశాల మధ్య పారిశ్రామిక అంతరం ఉత్పాదక స్థాయిల్లో కూడా పెరిగి, అల్పాభివృద్ధిని కొనసాగిస్తున్నది. మార్క్సిస్టు దృక్పథం ప్రకారం, అనగా శ్రమ విలువ సిద్ధాంత దృష్ట్యా, అల్పాభివృద్ధి అనేది ఎప్పుడూ అల్ప ఉద్యోగిత. ఇది పరిమాణాత్మకంగా చూసినట్లయితే హెచ్చుస్థాయిలో కల నిరుద్యోగిత, గుణాత్మకంగా చూసినట్లయితే తక్కువ శ్రామిక ఉత్పాదకత.

అంతర్జాతీయంగా పెట్టుబడి విస్తృతి, గత వంద సంవత్సరాల్లో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు కల పై లక్షణాన్ని వివరిస్తుంది. పెట్టుబడిదారీ ప్రపంచ మార్కెట్‌ను, పెట్టుబడిదారి ఉత్పత్తులు సృష్టించి, జయించాయి అనేది ఒక వాస్తవమైనప్పటికీ, అన్ని ప్రదేశాల్లో ఇదే విధానాన్ని ప్రవేశపెట్టలేకపోయింది లేక సార్వజనీనతను పొందలేకపోయింది. దీనికి విపర్యాయంగా, ప్రస్తుతం మూడవ ప్రపంచ దేశాలుగా పిలుస్తున్నవాటిలో, ఇది పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాలు, పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాల మధ్య ఒక ప్రత్యేక మిశ్రమాన్ని సృష్టించి, దానిని బలపరిచింది. ఈ సంబంధాలు పెట్టుబడిదారీ విధాన సార్వజనీనతను అడ్డు, ముఖ్యంగా భారీతరహా పెట్టుబడిదారీ పరిశ్రమను అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో అడ్డుకొనుచున్నాయి. గత అర్ధ శతాబ్దంగా ఈ ఆధారిత దేశాల్లో విప్లవానికి ముందుండే శాశ్వత సంక్షోభానికి కల ముఖ్య కారణాన్ని చూడవచ్చు. అందుకనే ఇవి సామ్రాజ్యవాద ప్రపంచ వ్యవస్థలో అతి బలహీనమైన సంబంధాలు కలిగి ఉన్నాయి.

గత శతాబ్దపు 50, 60 దశకాలలో జరిగిన ప్రక్రియలే తిరిగి ఈ శతాబ్దపు 50, 60 దశకాలలో పునరావృత్తమైంది. ఆకాలంలో ముడిసరుకుల సాపేక్ష ధరలు త్వరితంగా పెరగడం సంభవించిన తరువాత, వీటిని పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాల ద్వారా ఉత్పత్తి చేయడం వల్ల, లేక చౌకగా దొరికే శ్రమ శక్తి కూడా దోహదపడినందువల్ల, భారీ తరహా పరిశ్రమగా దీనిని మార్చాలని తలంచినారు. ఇప్పుడు పరిస్థితుల్లో ఆవిధంగా భారీతరహా పరిశ్రమగా మార్చినప్పటికీ, లాభాలను హెచ్చుస్థాయిలో ఉత్పన్నం చేయడంలేదు కాబట్టి, ప్రపంచస్థాయిలో జరుగుతునన మూలధన సంచయనానికొక బ్రేకు పడింది. స్వేచ్ఛాపూరిత పోటీ పెట్టుబడిదారీ విధానమ్నుంచి సామ్రాజ్యవాదానికి మారే క్రమంలో, మెట్రోపాలిటన్ దేశాల పెట్టుబడి దీనినొక చాలెంజిగా తీసుకొని ఇంకా ఎక్కువస్థాయిలో ముడిసరుకుల ఉత్పత్తిని కొనసాగించాయి.

BRAOU

సాంప్రదాయ సామ్రాజ్యవాదము, పరిణతి చెందిన పెట్టుబడిదారి విధానం మారుతున్నపుడు పెట్టుబడి కూడా అనూహ్యమైనరీతిలో ప్రతిస్పందన ఇచ్చింది.

ఈవిధంగా పెట్టుబడి అనూహ్యమైనరీతిలో పెరిగినందువల్ల సాంకేతిక విజ్ఞానంలో ప్రగాఢమైన మార్పు, అదేవిధంగా శ్రామికుల యాజమాన్యంలో, ఉత్పత్తి సంబంధాలలో మార్పులు కూడా సంభవించినవి. పందొమ్మిదవ శతాబ్దంలో ప్రాథమిక, పెట్టుబడిపూర్వ శ్రామిక యాజమాన్యాన్ని కొత్త యాజమాన్య పద్ధతులతో వస్తుతయారీ పెట్టుబడిదారి విధానం క్రింద మార్చడానికే ప్రయత్నం జరిగింది. ప్రస్తుతం ఇది శ్రామికులకు ఒక హెచ్చుస్థాయిలోగల పారిశ్రామిక యాజమాన్యం క్రిందకు తెచ్చి, శ్రామిక ఉత్పాదకతలో అభివృద్ధిని సాధించడం ద్వారా రూపాంతీకరణ జరిగే ప్రక్రియను చేపట్టింది. ఈవిధంగా చేసివట్టయితే, ఒకప్పుడు అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో ముడిసరుకుల ఉత్పత్తిని కేంద్రీకరణ చేయడానికి కల కారణం అదృశ్యమవుతుంది. భారీ యంత్రాలనుపయోగించినందువల్ల శ్రామికవ్యయ వాటా ముడిసరుకుల ఉత్పత్తిలో తగ్గినందువల్ల, ఈ ముడిసరుకుల ఉత్పత్తి కూడా మెట్రోపాలిటన్ దేశాలకే తరలించినందువల్ల, వాటికి అంతకు ముందు వీటిని అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో కల తక్కువ విలువగల శ్రామిక జనాభా, లభ్యత అనే అంశం ప్రస్తుత పరిస్థితుల్లో ఆకర్షణీయమైనది కాదూ. ముడిసరుకుల ఉత్పత్తిని భారీస్థాయిలో మెట్రోపాలిటన్ దేవాలకు తరలించడం సింథటిక్ రబ్బర్, సింథటిక్ ఫైబర్స్ వస్తువుల్లో చూడవచ్చు. చమురు పరిశ్రమల్లో ఇది ప్రస్తుతం సాధ్యపడనందువల్ల ఇంకా ఇది అల్పాభివృద్ధి చెందిన దేశాల్లోనే కొనసాగుతున్నది. కాని దీనిని కూడా మెట్రోపాలిటన్ దేశాలకు తరలించాలనే తలంపుతో పశ్చిమ యూరోప్‌లో, ఉత్తర సముద్రం **(North Sea)**లో హెచ్చుస్థాయిలో పెట్టుబడులు చమురు డ్రిల్లింగ్ కోసం వెచ్చిస్తున్నారు.

సాంప్రదాయ సామ్రాజ్యవాదున్నుంచి, పరిణతి చెందిన పెట్టుబడిదారీ విధానానికి మారుతున్న క్రమంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పుల ఫలితాలు ఖిక్కుటమేకాక, వైరుధ్యాలను కలిగి ఉన్నాయి. మెట్రోపాలిటన్ దేశాలకు, అల్పాభివృద్ధి చెందిన దేశాలకు మూలధన సంచయనంలోనూ, జాతీయాదాయంలోను కల వ్యత్యాసాలు గణనీయంగా పెరిగినవి. ఎందుకనగా మునుపు మూడవ ప్రపంచ దేశాలకు గల ముడిసరుకుల ఉత్పత్తి కూడా సాపేక్షంగా తరుగుదల కలిగి ఉండడమేకాక, పారిశ్రామికాభివృద్ధి సాధించిన దేశాలలోకల పెరుగుదల ధోరణికి అనుగుణ్యంగా ఇది వేగాన్ని సాధించలేకపోయింది. ఈదేశాల్లోకల అంతర్గత సామాజిక, ఆర్థిక సంక్షోభాలు సామ్రాజ్యవాదాన్ని బలహీనంచేయడమేకాక, ఈ దేశాల్లో విప్లవాలకు, స్వాతంత్ర్య పోరాటాలకు నాంది పలికింది. తిరుగుబాట్లు అధికమవుతున్న కారణంగా, ఈ దేశాల్లో కల పెట్టుబడులను కోల్పోయే ప్రమాదమొచ్చింది. ఈ ప్రమాదంతోపాటు, మెట్రోపాలిటన్ దేశాల్లో ఉత్పన్నమవుతున్న కొత్త పరిశ్రమలు దీర్ఘకాల పెట్టుబడుల ఎగుమతులను నిర్ణయిస్తున్నాయి. **1880-1940** కాలంతో పోలిస్తే, పెట్టుబడులు ఇప్పుడు మెట్రోపాలిటన్ దేశాల నుంచి అల్పాభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి కావడంలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా, ఈ పెట్టుబడులు కొన్ని మెట్రోపాటిలన్ దేశాల నుంచి ఇతర సామ్రాజ్యవాద దేశాలకు తరలింపబడుతున్నవి.

అంతర్జాతీయ ఏకస్వామ్య పెట్టుబడి ముడిసరుకులను అతి తక్కువ ధరకు ఉత్పత్తి చేయాలని కోరుకుంటున్నందువల్ల అది వలస దేశాల్లోని బానిసలను కాక, హెచ్చుస్థాయిలోగల పారిశ్రామిక పద్ధతులను ఉపయోగిస్తున్నది. అంతేకాక అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో వస్తువుల తయారీని కూడా ప్రోత్సహించి, వాటిని ఏకస్వామ్య ధరలకు అమ్మడం ద్వారా లాభాలు పొందాలని, ఇది ముడిసరుకుల ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ఎందుకనగా ముడిసరుకులు చాలా చౌకగా లభిస్తున్నందున ఈ దేశాల్లో ఉత్పత్తి చేసినందువల్ల లాభం చేకూరదు. ఈ మార్పు కారణంగా పందొమ్మిదవ శతాబ్దంలో ముడిసరుకుల ఉత్పత్తి కోసం ఏర్పడిన శ్రమ విభజన, కూలిపోడవమే కాక, వస్తువుల తయారీ, ముడిసరుకుల ఉత్పత్తిలో కల లాభాల రేట్లలో తేడాలు కూడా దీనికి కారణభూతమవుతున్నది.

ఈ ప్రక్రియకు దోహదపడిన మరో అంశమేదనగా సామ్రాజ్యవాద దేశాల్లోకల ఏకస్వామ్య పెట్టుబడిదారీ విధానంలో

BRAOU

వచ్చిన మార్పు. 19వ శతాబ్దంలోను, 20వ శతాబ్దం పూర్వార్ధంలోనూ, మెట్రోపాలిటన్ దేశాలు ఎక్కువగా వినియోగ వస్తువులను, బొగ్గు, ఉక్కును ఎగుమతి చేసేవి. కాని ప్రపంచ ఆర్థిక మాంద్యం 1929లో సంభవించిన తర్వాత, అలాగే రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, ఈ సామ్రాజ్యవాద దేశాల ఎగుమతుల సరళిలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ దేశాలు ఎక్కువగా యంత్రాలను, శకటాలను, యంత్ర సామాగ్రిని ఎగుమతి చేస్తున్నవి. ఎగుమతుల్లో ఈ వస్తువులకు కల ప్రాముఖ్యత ఆ దేశపు పారిశ్రామిక ప్రగతికొక సూచీ అయినది. ఈవిధంగా యంత్రాలను ఎగుమతి చేస్తున్నందువల్ల బృహత్ ఏకస్వామ్య వర్గాలకు మూడవ ప్రపంచ దేశాల్లో శైశవ దశలోనున్న పారిశ్రామికీకరణ మీద ఆసక్తి పెరిగింది. అర్ధవలస దేశాలకు యంత్రాలను వాడడం తెలియకపోతే, వాటికి అమ్మడం సాధ్యంకాదు. దీనినే 'అభివృద్ధి భావజాలం' క్రింద మెట్రోపాలిటన్ దేశాల పాలకవర్గాలు మూడవ ప్రపంచదేశాల మీద రుద్దినవి.

ఈవిధంగా ప్రపంచఆర్థిక వ్యవస్థ నిర్మితిలో వస్తున్న మార్పులు మూడవ ప్రపంచ దేశాల పారిశ్రామికీకరణకొక మార్గాన్ని కనపరుస్తున్నదా, లేక పెట్టుబడిదారీ విధానం సార్వజనీనతను పొందగలుగుతున్నదా అంటే ఈ ప్రశ్నకు లేదు అనే జవాబు ఇవ్వవల్సి ఉంటుంది. సాంప్రదాయ సామ్రాజ్యవాదం కన్నా విభిన్నంగా ఇది క్రొత్తతరహా మూలధన సంచయనాన్ని, ఉత్పాదకతను, మిగులును సంపాదించే మార్గాలను అన్వేషిస్తున్నది. ఇది పాత స్వరూపాన్ని కలిగి ఉండకపోవచ్చుకాని, ఇవి ఇంకా తీవ్రంగా ఉండవచ్చు.

మూలధన సంచయనంలో వస్తున్న మార్పులను పరిశీలిస్తే, అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడులు, పెట్టుబడుల ఎగుమతుల వల్ల జరగడంలేదు. ఇది లాభాలను తిరిగి పెట్టుబడిగా పెట్టడం ద్వారా, స్థానిక పెట్టుబడి మార్కెటు అభివృద్ధి చెందడం ద్వారా మిగులు విలువను ఎక్కువగా ఇముడ్చుకుంటున్నందువల్ల, అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయ మిగులు ఉత్పత్తుల వల్ల సాధ్యపడుతున్నది. మెట్రోపాలిటన్ దేశాలవైపు విలువ తరలింపు ఇంకా కొనసాగుతూనే ఉన్నది. సామ్రాజ్యవాద కార్పొరేషన్ల డివిడెండ్లు, వడ్డీలు, డైరక్టర్ల జీతాలు బదిలీ అవడమేకాక, అల్పాభివృద్ధి చెందిన దేశాలు ఋణాలు కూడా పెరుగుతున్నందువల్ల మరియు అసమాన వినిమయముండడం వల్ల తరలింపు జరుగుతున్న విలువ అంతకు మునుపుకన్నా ఎక్కువగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడి సాపేక్ష మిగులు విలువను ఎక్కువగా సృష్టించడానికే కేంద్రీకరిస్తున్నది. పెరిగిన ఉత్పాదకతకు మిగులు విలువ రేటు మీద కల వైరుధ్య ప్రభావాన్ని ఏస్థాయిలో స్వాంతనపరచగలదో ఆ స్థాయిలోనే చేయగలదు. కాని అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో దీనికి విపర్యాయంగా సంభవిస్తుంది. పారిశ్రామికీకరణ ఆరంభం దీని కారణంగా సగటు సామాజిక శ్రామిక ఉత్పాదకతలో వచ్చే పెరుగుదల, శ్రామికశక్తి పునరుత్పత్తి వ్యయాలను తగ్గిస్తుంది. సగటు సామాజిక శ్రామిక ఉత్పాదకతలో పెరుగుదల సంభవించినప్పటికి, ఇది శ్రామిక శక్తిని పునరుత్పత్తి చేసే వ్యయంలో పెరుగుదలకు దారితీయదు. అనగా క్రొత్త అవశ్యకాలు వేతనాల్లోకి జొప్పించబడవు, ఒకవేళ అవి చేరినా అది పరిమిత స్థాయిలోనే ఉంటుంది.

ఒక దీర్ఘకాల ధోరణి అయిన పారిశ్రామిక రిజర్వు ఆర్మీ పెరుగుదల అర్ధవలసల్లో దృగ్గోచర అంశంగా మొదట్లో కన్పడవచ్చు. ఎందుకనగా ఇక్కడ పారిశ్రామికీకరణ మందకొడిగా ఉండడమేకాక భూమినుంచి నిర్వాసితులైన రైతులకు వేగంగా ఉద్యోగితను కల్పించలేదు. విదేశీ పెట్టుబడులు వస్తువుల తయారీకి ఎప్పుడైతే మారుతాయో, ఈ ధోరణిని అది బలపరుస్తుంది. ఎందుకనగా ఇవి ముడిసరుకుల మాదిరి శ్రామికులను ఎక్కువగా ఉపయోగించదు. 1925-1963 మధ్యకాలంలో లాటిన్ అమెరికాలోని శ్రామిక జనాభాలో వేతన కార్మికుల వాటా 14 శాతం వద్దే నిలకడగా ఉండిపోయింది. కాని జాతీయాదాయంలో పారిశ్రామిక ఉత్పత్తి వాటా 11 శాతం నుంచి 23 శాతంకి పెరిగింది.

పారిశ్రామిక రిజర్వు ఆర్మీ పెరుగుదల వల్ల శ్రామిక మార్కెటులో కల శక్తుల మధ్య నున్న అననుకూల సంబంధాలు, పారిశ్రామిక, గనులలో పనిచేస్తున్న కార్మికులను కార్మిక సంఘాలుగా సంఘటిత పరచడానికి అనువుగా ఉండకపోవచ్చు. అందువల్ల శ్రామికశక్తి అనే వస్తువు తక్కువ ధరకు అమ్ముడుపోవడమేకాక, దాని విలువకన్నా తక్కువగా కూడా అమ్ముడుపోతుంది. ఇందువల్ల పెట్టుబడికి అనుకూల రాజకీయ పరిస్థితులున్నట్లయితే, లాభాల రేటులో తగ్గుదల

BRAOU

ధోరణిని నిజవేతనాలను తగ్గించి ఎక్కువ మిగులు విలువను రాబట్టడం ద్వారా సాధిస్తుంది. 1956-60 మధ్య కాలంలో అర్జెంటీనాతో, 1964-66 మధ్యకాలంలో బ్రెజిల్‌లో, 1966-67లో ఇండోనేషియాలో ఇది సంభవించింది.

ఈ అర్ధవలస, ఆధారిత దేశాల్లో శ్రామికశక్తికి తక్కువ ధర ఉన్నందువల్ల, ప్రపంచ సగటు లాభరేటు ఎక్కువగానే ఉంటుంది. అందువల్ల విదేశీ పెట్టుబడులు ఇంకా ఈ దేశాల్లోకి ప్రవేశిస్తాయి. కాని నిజ వేతనాలు తక్కువ ఉన్నందువల్ల మార్కెటు విస్తరణ ఎక్కువస్థాయిలో జరగదు. మూలధన సంచయనానికి అదే ఒక పరిమితి అవుతుంది. సామ్రాజ్యవాదమున్నప్పటి పరిస్థితులు తిరిగి పునరావృత్తమవుతాయి. పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టడం కన్నా, పరిశ్రమలకు బహిర్గతంగా పెట్టుబడి పెట్టడం లాభకరమవుతుంది. పశ్చిమ దేశాల్లో ఉపయోగించని యంత్రాలైనా ఈ దేశాల్లోకల పరిశ్రమల్లో ఆధునీకరణ పేరుతో ప్రవేశపెట్టబడినప్పటికి, ఇవి ఎక్కువస్థాయిలో వాటి పూర్తి ఉత్పాదక స్థాయిని చేరుకోలేక, తదానుసరించి ప్రతిఫలాలను కూడా పొందలేని స్థితిలో ఉంటాయి. దీని పర్యవసానమేదనగా మూలధన కేంద్రీకరణకొక అడ్డంకిగా మారడమేకాక, ఉత్పత్తిని తగ్గించి, పారిశ్రామికేతర రంగాల్లోకి పెట్టుబడిని తరలించి నిరుద్యోగితను పెంపొందింపచేయడం జరుగుతుంది. జాతీయాదాయం సమృద్ధిగా లేకపోవడంకాని, పొదుపు నిష్పత్తి కావల్సిన మేరకు లేకపోవడం కాని అసలు సమస్యలు కావు. ఈ దేశాల్లోకల నిజమైన అల్పాభివృద్ధి విషవలయం పైన చెప్పిన విధంగా ఉంటుంది.

పరిణతి చెందిన పెట్టుబడిదారీ విధానంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మితి సామ్రాజ్యవాద నిర్మితికన్నా విభిన్నంగా ఉంటుంది. ఈ విధానంలో కూడా ఉత్పాదకత ఆదాయం, సంపదల్లో తేడాలు పునరుత్పత్తి కావడమేకాక, వీటి మధ్యగల తేడాలు దానిని మరింత దూరం చేయడానికి దోహదపడతాయి. అల్పాభివృద్ధి చెందిన దేశాలకు ప్రపంచ వ్యాపారంలో కల వాటా పెరగడం కన్నా, లేక స్థిరంగా ఉండడం కన్నా తగ్గుతుంది. ఈ తరుగుదల కూడా చాలా వేగంగా సంభవిస్తుంది. మెట్రోపాలిటన్ దేశాల నుంచి ప్రైవేటు, పబ్లిక్ పెట్టుబడి బదిలీలు, ప్రతికూలంగా జరుగుతున్న విలువ మార్పిడుల వేగానికి తట్టుకోలేవు. దీని మూలంగా మూడవ ప్రపంచ దేశాలు సాపేక్ష బీదతనాన్ని అనుభవించాల్సి ఉంటుంది. ఈ సాపేక్ష బీదతనాన్ని అధిగమించడానికి ప్రపంచ వ్యాపారంలో వీటికి కల వాటా కూడా దోహదపడదు. 1950లో మూడవ ప్రపంచ దేశాలకు అంతర్జాతీయ వ్యాపారంలో 32 శాతం వాటా ఉండేది. 1970 నాటికి ఇది 17 శాతం అయినది. సామ్రాజ్యవాద దేశాలు కొన్ని ముడిసరుకుల కోసం ఈ దేశాలమీద అంతకు ముందు మాదిరి ఆధారపడిలేవు. కాని ఈ దేశాలకు ఆధారితత్వం నిరపేక్షంగా పెరుగుతూనే ఉంది.

ముడిసరుకులను ఎగుమతి చేసే దేశాల వర్తక నిబంధనల్లో దీర్ఘకాల తరుగుతుదల ద్యోతకమైతే, ఇది లాభాల రేటులో సాపేక్షతరుగుదలకు దారితీస్తుంది. ఇందువల్ల వీటిని ఉత్పత్తిచేసే ఏకస్వామ్యాలకు, యంత్ర తయారీ వస్తువులనుత్పత్తిచేసే ఏకస్వామ్యాలకన్నా తక్కువ లాభం రేటు లభ్యమవుతుంది. ఈ కారణంగా వస్తుతయారీ పరిశ్రమలోకి ఎక్కువ పెట్టుబడులు పోయేందుకు ఆస్కారముంది. దీర్ఘకాలంలో వీటి రెండింటి మధ్య కల అసమ అనుపాతం వాటి సాపేక్ష ధరల్లో కూడా నిశితంగా మార్పును తీసుకు వస్తుంది. 1972-74లో ముడిసరుకుల ధరల్లో పెరుగుదల దీనినే సూచిస్తుంది. ఇది మూడవ దశకు నాంది పలికింది. ఈ దశలో తిరిగి ముడిసరుకుల ధరలు, తయారీ వస్తువుల ధరలకన్నా ఎక్కువగా ఉండే పరిస్థితి కల్పించింది. అంతర్జాతీయంగా ఇది అసమ అభివృద్ధిలో కొత్త ధోరణులకు మార్గదర్శక మవుతుంది.

ఈవిధంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను ప్రాథమిక విశ్లేషణా యూనిట్లుగా పరిగణించాలని ఇమాన్యుయల్ వాలెర్‌స్టీన్ ప్రతిపాదించినారు. వీరి సిద్ధాంతంలో ఒకే ఒక ఏకీకృతమైన ప్రపంచ వ్యవస్థ ఉంది. అదే ఉపవ్యవస్థలుగా విడిపోయి ఒక కేంద్రం చుట్టూ రింగులుగా తయారవుతాయి. ప్రపంచంలోకల దేశాలు కేంద్రంలోనో, అర్ధ పరిధిలోనే, పరిధిలోనో ఉంటాయి. కేంద్రంలో ఉన్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు. పరిధిలో ఉన్న దేశాలు అల్పాభివృద్ధి చెందిన దేశాలు. ఫ్రాంక్ కూడా ఇటువంటి వివరణే ఇచ్చినప్పటికి, వాలెర్‌స్టీన్ వివరణలో అర్ధ-పరిధి దేశాలనే వాటిని వర్గీకరణ చేయడం

జరిగింది. ఈ అర్ధపరిధిలో ఉన్న దేశాలు శ్రామికవర్గ ఆధిపత్యంలో ఉన్న దేశాలు. వాలర్‌స్టీన్ దృష్టిలో 16వ శతాబ్దంలో ఇటలీ, తరువాతి కాలంలో రష్యా, ఈ వర్గీకరణకు సబబైన దేశాలు. ఈవిధమైన విశ్లేషణలో ఇవి కేంద్ర-పరిధి సంబంధాలకు కొంచెం బహిర్గతంగా ఉండి, ఇవి మార్పుచెందే దేశాలను సూచిస్తాయి. తరువాతి కాలంలో ఇవే కేంద్ర దేశాలుగా మారవచ్చు).

ఈ వివరణలో ఉప వ్యవస్థలో ఏది జరిగినా మొత్తం అంతర్జాతీయ వ్యవస్థలో వచ్చే వైరుధ్యాల నాధారంగా చేసుకొని వివరించవచ్చు. దాస్యశృంకలాల నుంచి బయటపడే ఉద్యమాలన్నీ పెట్టుబడిదారీ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్మితి వైరుధ్యాలే. ఇందుమూలంగా ఉపవ్యవస్థకు బహిర్గతంగా ఉన్న శక్తులు ప్రతి ఉపవ్యవస్థలో జరిగే అంశాలను నిర్ణయించే శక్తులే. అంతర్జాతీయ వ్యవస్థలో ఒక దేశానికుండే స్థానాన్నిబట్టి ఆ దేశంలో కల వర్గ నిర్మితి, వర్గ పోరాటం నిర్ణయింపబడతాయి. కొంతమేరకు అంతర్గత శక్తులు నిర్ణయాత్మకమైనప్పటికీ, మొదటి శక్తులే ప్రధానంగా రెండవ శక్తులకన్నా ఎక్కువ పాత్ర వహిస్తాయి. ఉప వ్యవస్థలో వచ్చే మార్పులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దాని స్థానాన్ని నిలబెట్టుకోవటానికి వచ్చే మార్పులుగానే భావించాలి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగాలైన ఉప వ్యవస్థల మధ్య సంబంధాలు వినిమయ సంబంధాల ద్వారా ఉంటాయి. ప్రపంచ వ్యవస్థ నిజంగా ప్రపంచ మార్కెటు. ఇక్కడ వినిమయ సంబంధాలే నిర్ణయాత్మకమైనవి. పెట్టుబడిదారీ విధానం 'మార్కెటులో లాభం కొరకు జరిగే ఉత్పత్తి'గా నిర్వచింపబడినది. ఈ వ్యవస్థలో లాభమనేది రెండు భాగాల మధ్య అసమ వినిమయం ద్వారా ఏర్పడేది. అందుకని స్థూలంగా మూలధన చలామణీ ద్వారా ప్రపంచ వ్యవస్థను నిర్వచించినారు. ఒక అనుషంగిక మొత్తానికి కల వివిధ చలనాల ద్వారా ఉత్పత్తిని, చలామణీ ఉంటాయి. ఉత్పత్తి ప్రధానంగా ప్రపంచ మార్కెటులో కల చలామణీ ద్వారా నిర్ణయమవుతుంది.

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థకు కల ఒక ముఖ్య లక్షణమేదనగా ఇది మొత్తం ప్రపంచాన్ని ఆవరించి ఉంది. సామ్యవాద వ్యవస్థలుకాని, భూస్వామ్య వ్యవస్థలు కాని లేవు. ప్రపంచంలో ఉన్నది ఒకే ఒక వ్యవస్థ. అదీ అంతర్జాతీయ వ్యవస్థ. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యా ఒకే విధంగా ఉంటాయి. ఎందుకనగా ఈ రెండింటిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒకేవిధమైన స్థానాలు ఉన్నాయి. ఆదేవిధంగా, ఈ దృక్కోణం నుంచి చూసినపుడు వియత్నాం, ఫిలిఫైన్సు ప్రధానంగా పరిధిలోగల దేశాలు. ముఖ్యమైనవి ఈ వ్యవస్థలో కేంద్రం, పరిధిలో కల దేశాలు. ఉదాహరణకు క్యూబాలో మాదిరి, ఆ ఉప వ్యవస్థ ఎక్కువ వేగవంతంగా అభివృద్ధి సాధించి, ప్రపంచ వ్యవస్థలో దానికున్న స్థానాన్ని మెరుగుపర్చుకుంటుంది. క్యూబా కాని అంగోలా కాని సామ్యవాద దేశాలు కానేరవు. సోషలిస్టు ఉత్పత్తి విధానమనేది అంగోలాలో అసంభవమని పేర్కొంటారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అవి పరిధి నుంచి అర్ధపరిధిలోకి మారగలవు.

ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఏ ఉపవ్యవస్థ సామ్యవాద దేశం కానేరదు. సామాజిక వ్యవస్థల్లో రాగల సామాజిక మార్పు గురించి మాత్రమే మాట్లాడగలం. ఈ స్కీములో అంతకు ముందు ఉన్నది, ఇప్పుడు ఉంటున్నది ఒకే ఒక సామాజిక వ్యవస్థ - అదే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ. అనగా మొత్తం ప్రపంచ వ్యవస్థ అంతా మారనిదే, ఒక దేశం కాని, ఒక ఉపవ్యవస్థ కాని మారలేదు. అందుకని ప్రపంచమంతటా వ్యాప్తిచెందిన శ్రామికవర్గం, దాని విప్లవ లక్ష్యాలను గుర్తుంచుకొని, ప్రపంచమంతటిని ఆవరించే విప్లవాన్ని తీసుకొనిరానిదే, ఒక దేశంలో ఉన్న శ్రామికవర్గం పెట్టుబడిదారీ విధానాన్నుంచి, సామ్యవాదానికి మారలేదు. ఎక్కడైతే విప్లవాలు సంభవించాయో, అక్కడ విప్లవ శక్తులు ప్రపంచ బూర్జువాను బలహీనపర్చినప్పటికీ, అది ఇంకొక విధంగా ప్రపంచ బూర్జువాను బలపర్చింది. ఎందుకనగా ఈ విప్లవ శక్తులాధారంగా వచ్చిన శ్రామిక నాయకులను తమలోకి కలుపుకుంది. ఆవిధంగా ప్రపంచ వ్యవస్థకు రాజకీయ వ్యవహారాల్లో వీరికి స్థానం కల్పించింది.

BRAOU

స్థూలంగా వాలెర్‌స్టీన్ వివరణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పైవిధంగా తెలిపినప్పటికీ, మార్క్స్ పెట్టుబడిదారీ విధానానికి ఉపయోగించిన నిర్వచనాన్ని ఇది త్రోసిపుచ్చింది. ఈ వివరణలో శ్రామిక నియంత్రణ విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పనితీరుమీద ఆధారపడి ఉంటాయనే భావన ప్రధానంగా ఉంది. కేంద్రంలో స్వేచ్ఛగా ఉన్న వేతన కార్మికులు పాలకవర్గంచే ఎంపిక చేయబడుతుంది. కాని పరిధిలోగల దేశాలలో వారిని బలవంతంగా పనిచేసే విధానాలుంటాయి. కాని మార్క్స్ వివరణలో మాదిరి ఉత్పత్తి సంబంధాలకు ఈ వివరణ ప్రాధాన్యత ఇవ్వలేదు. ఒక దేశంలో తలెత్తే ఉద్యమాలు ఆ దేశంలోకల ఉత్పత్తి సంబంధాల మీద ఆధారపడి ఉంటాయన్న మార్క్స్ వివరణకు ఈ వివరణకు చాలా వ్యత్యాసముంది.

## 21.7. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ – పి.పి.రే., జి అర్గి వివరణ

పి.పి.రే., జి.అర్గి కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కల ఉత్పత్తి పద్ధతులను గురించి తెలిపారు. రే దృష్టిలో అల్పాభివృద్ధి చెందిన దేశాలలో రెండు ఉత్పత్తి విధానాలున్నప్పటికీ, అవి ఒకదానినొకటి ఎలా ప్రభావితం చేసుకుంటాయనేది కూడా పరిశోధించాల్సి ఉంటుంది. రే దృష్టిలో ఎదుగుతున్న విధానము పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం. రోజీ లక్సంబర్గ్ వివరణ ఆధారంగా పెట్టుబడిదారీ విధానానికి అంతర్గతంగా ఉన్న ఒక లక్షణమేదనగా అది పెట్టుబడిదారీ విధానానికి పూర్వమున్న సమాజాలానాధారం చేసుకొని అభివృద్ధి చెందుతుంది. బారన్, స్వీజీ, ఫ్రాంక్ సిద్ధాంతాలకు విపర్యాయంగా, రే ఏమని తెలుపుతాడనగా ప్రపంచంలో కల బూర్జువా అల్పాభివృద్ధి చెందిన దేశాలను అభివృద్ధి చేయాలనే అభిలాష కలిగి ఉంటారనే భావనతో తన వివరణ మొదలెడతాడు. రే దృక్పథంలో పెట్టుబడిదారీ విధానం ఎక్కడైతే భూస్వామ్య విధానం తర్వాత వచ్చిందో అక్కడ అది అభివృద్ధి చెందింది. దీనికి ఉదాహరణ జపాన్, పశ్చిమ దేశాలు కానటువంటివి, జపాన్‌ను తప్పించి, పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం లేదు. పెట్టుబడి ఎక్కువ పునరుత్పత్తితో ఉండడానికి కావలసిన పరిస్థితులను రే పేర్కొన్నారు. మొదట ఉండవలసినది స్వేచ్ఛగా ఉండే వేతన కార్మికులు. పెట్టుబడిదారీ సంబంధాలకు పూర్వముండే విధానము ఏవిధంగా ఉండాలనగా ఎక్కువమంది జనాభాను ఆ సంబంధాల నుంచి తప్పించేదిగా ఉండాల్సి ఉంటుంది. వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు చాలా మందకొడిగా నెలకొంటాయి కాబట్టి, పూర్వ సంబంధాలున్న వారితోనే పెట్టుబడిదారీ రంగం తన శ్రామికుల నిత్యావసర వస్తువుల కొరకు వినిమయ సంబంధాలు పెట్టుకోవల్సి ఉంటుంది. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందిన ప్రధాన దేశాల్లో భూస్వాములు, పెట్టుబడిదారీ రంగపు అవసరాలకు అనుగుణ్యంగా వ్యవహరించారు. ఈవిధంగా వారి అవసరాలు కూడా నెరవేరినవి. కాని మిగతా దేశాల్లో, ఎక్కడైతే పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలు, భూస్వామ్య విధానంగా లేదో ఆ దేశాల్లో కల సంబంధాలు పెట్టుబడిదారీ విధానానికి అనుగుణ్యంగా అభివృద్ధి చెందలేదు. ఇవి వినిమయంలో వర్తక పెట్టుబడుల ద్వారా పాలుపంచుకున్నప్పటికీ, తద్వారా ప్రపంచ మార్కెటులోకి ప్రవేశించినప్పటికీ, దీని ప్రభావం పెట్టుబడిదారీ విధానం కన్నా ముందున్న పాలకవర్గపు ఆధిపత్యం ఇంకా బలపడడమే. కాంగో- బ్రాజవెల్లి దేశాన్ని ఆధారంగా చేసుకొని ఈ వివరణ రే తెలిపినారు.

పెట్టుబడిదారీ ఉత్పత్తికి కావలసిన పూర్వ పరిస్థితులు ప్రపంచంలో ఇంకా చాలా ప్రదేశాల్లో ఏర్పడలేదు. కాబట్టి, వాటిని బహిర్గత శక్తితో ప్రవేశపెట్టినారు. ఈ దేశాల్లో కల వనరులను పెట్టుబడులకు అనువుగా ఉండేందుకు, అక్కడి పాలకవర్గాలను తీసివేసి, వేరొకరికి ఆధిపత్యం సమకూర్చినారు. పదాతి సైనికులను, ఇతర పాలకుల ద్వారా బలవంతంగా శ్రామికులను పనిలోకి తీసుకొని వాణిజ్య పంటలను నాటించి కోయించి, అమ్మినారు. ఈవిధమైన పాలకవర్గ బలవంతాన్ని రే వలస ఉత్పత్తి విధానమన్నారు.

పెట్టుబడికి కావలసిన అవసరాలను తీరేవిధంగా ఈ పూర్వ సంబంధాల నిర్మితి మారిన తరువాత, ఆర్థిక ప్రోత్సాహకాల ద్వారా పెట్టుబడిదారీ పునరుత్పత్తి, అభివృద్ధి ఆ దేశంలో పాలనాధికారం కల రాజ్యం సహాయంతో జరుగుతుంది. వలస విహీనత్వమనేది **(Decolorisation)** పెట్టుబడికి కల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా జరుగుతుంది. ప్రస్తుత

BRAOU

అల్పాభివృద్ధి చెందిన ప్రపంచంలో నయా వలస విధానానికున్న లక్షణమిదే. కాని పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు అభివృద్ధి చెందనీకుండా, అంతకు ముందున్న ఉత్పత్తి సంబంధాలు అడ్డుకుంటూనే ఉంటాయి. ఈ విధానాలు ఇదే విధంగా కొంత కాలం కొనసాగాల్సి ఉంటుందని రే అభిప్రాయపడినారు. ఎందుకనగా పెట్టుబడిదారీ విధానాలు, ఆ వ్యవస్థ తిరిగి పునరుత్పత్తి చేయగల శక్తిని కలిగి ఉండవు.

ఈ వివరణ ద్వారా రే కొన్ని అంశాలను పేర్కొన్నారు. పెట్టుబడిదారీ విధానం, ఈ విధానం కన్నా ముందున్న విధానాలు పునర్వ్యవస్థీకరణ ఒకదానికొకటి ఆవశ్యకమవడమేకాక, ఒకదానికొకటి వాటి మనుగడ కోసం కలిసి ఉంటాయి. అందువలన పెట్టుబడిదారీ విధాన పూర్వమున్న దోపిడీని నిర్మూలించాలనే ఉద్యమాలు, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించుచడే జరుగదు. రష్యా, చైనాలో పెట్టుబడిదారీ వ్యతిరేక విప్లవాలు, పూర్వసంబంధాలను చాలా తక్కువ కాలంలో నిర్మూలించగలిగాయి.

రే దృక్పథానికి పర్యాయంగా ఆ వివరణ ఉంది. అరి దృక్పథంలో దేశీయ ఉత్పత్తి విధానం పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికి ఎటువంటి అడ్డంకి కాదు. ఆఫ్రికాలో అభివృద్ధి లేకపోవడానికి కారణం పెట్టుబడిదారీ విధానం శ్రామికశక్తి, పెట్టుబడిదారీ విధానానికి పూర్వమున్న వ్యవసాయ రంగోత్పత్తులకు డిమాండ్ పెంచకపోవడమే కాని డిమాండ్ లేకపోయినందువల్ల కాదు. పెట్టుబడి మొదట్లో చొచ్చుకొని పోయినపుడు నైపుణ్యంలేని కార్మికులకు కూడా డిమాండ్ ఉండేది. ఈ డిమాండ్ శాశ్వతంగా ఉండే కార్మిక వర్గాన్ని సృష్టించలేదు. దానికి పర్యాయంగా ఎక్కువమంది ప్రవాసానికొచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడినాయి. వీరికి పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంకన్నా ముందున్న విధానంతో సంబంధముంది. ఇందుమూలంగా ఒక తక్కువ వేతనం, తక్కువ నైపుణ్యం కల ధోరణి అభివృద్ధి చెందింది. ఈ ప్రవాస శ్రామికశక్తి, శ్రామిక వర్గానికి చెందరని అరి వాదన. ఎందుకనగా వీరికి ఆవశ్యకమైన అవసరాలు పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలున్న రంగం తీర్చి, వారిని రైతాంగంగానే ఉంచుతుంది. పెట్టుబడిదారీ విధానం శ్రామికవర్గం లేకుండానే ఏర్పడుతుంది.

ఆధునిక అంతర్జాతీయ కార్పొరేషన్లు పెట్టుబడిని ఉపయోగించే పద్ధతుల ద్వారా ఉత్పత్తిని సాగిస్తాయి. ఇవి కొంతమేర్కై నైపుణ్యంగల శ్రామికులనుపయోగిస్తాయి. కొంతమేరకు నైపుణ్యం కొరకు శ్రామికులకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. అందువలన శ్రామికశక్తి స్థిరీకరణ జరగాల్సి ఉంటుంది. ఈ స్థిరీకరణ కొరకు ప్రవాసమొచ్చే శ్రామికులకు ఎక్కువ స్థాయిలో వేతనాన్ని ఇవ్వవల్సి ఉంటుంది. అలా ఎక్కువ వేతనాలను ఇచ్చే పక్షంలో వారు సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థతో వారికున్న బాంధవ్యాన్ని తెగతెంపులు చేసుకుంటారు. రాజ్య యంత్రాంగం వలన ఆధిపత్య నుంచి రాజ్యాధికారాన్ని చేపట్టినప్పటికీ, అది ఎక్కువ మార్పులు లేకుండా మేథోవర్గానికి **(Elpte)**, ఉపమేథోవర్గానికి బాసటగా ఉంటుంది. వీరందరికీ వేతనాలు ఎక్కువ వుంటాయి. ఈ సమూహాలన్నింటిని కలిపి శ్రామిక కులీన పాలన **(Labour utocracy)** అనే అర్గి పేర్కొన్నారు. దేశీయ బూర్జువా లేక భూస్వామ్య వర్గం లేకపోవడం వల్ల, ఈ శ్రామిక కులీన పాలనే రాజ్యాధికారానికొక ప్రాతిపదికవుతుందని అర్గి అభిప్రాయపడినారు. ప్రభుత్వ విధానాలు కూడా హెచ్చు వేతనాలు కలవారికే అనుకూలంగా ఉంటాయి. ఈ హెచ్చు వేతనాలు మూలధనసాంద్రతగల ఉత్పత్తి పద్ధతులకు ప్రోత్సాహమిస్తాయి. దీని ఫలితమే అభివృద్ధి లేని వృద్ధని అర్గి పేరొన్నారు.

## 21.8. సారాంశం

పై వివరణలన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏవిధంగా అల్పాభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధిని నిర్దేశిస్తున్నదో తెలుపుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనే వాస్తవికతను అర్థం చేసుకోనిదే, ప్రస్తుత అల్పాభివృద్ధి చెందిన దేశాలు ఎందుకు అల్పాభివృద్ధే కలిగి ఉన్నాయనే అంశం అర్థం కాదని ఈ వివరణల ముఖ్యాంశం.

B R A O U

తార్కికవాదులు బ్రిటిషు పాలనలో ప్రజలు కొన్ని ఆర్థిక ప్రయోజనాలను పొందగలరని తలచిరి. చట్టబద్ధమైన పాలన, శాంతి, పాశ్చాత్య విద్యావిధానం, కేంద్రీకృత పాలనా వ్యవస్థ, దేశపు రాజకీయైక్యత, తదోద్భవిత జాతీయ భావం, రవాణా సౌకర్యాలు, న్యాయ వ్యవస్థ మొదలగునవన్నియు ప్రోత్సాహ జనితాలుగా కన్పించినను వీటిమూలంగా సామాన్య ప్రజానీకానికి అట్టే చేకూరే ఆర్థిక ప్రయోజనాలు చాలా స్వల్పమని, వీటిలో చాలా భాగం విదేశీ ప్రభుత్వపు అధికారాన్ని పదిలపరచుటకు ఉద్దేశించినవి, అప్పుడప్పుడే వెలుగులోనికి వచ్చుచున్న భారతీయ జాతీయార్థిక వాదులకు తెలిసింది. బ్రిటిషువారి వలసతత్వ పాలన భారతదేశ భవితవ్యానికి ఆర్థికంగా హానికరమని, వీరి విధానాలు దేశార్థిక భవిష్యత్తుకు వినాశకారులుగా నున్నవనియు భారతీయ జాతీయార్థికవాదులు అభిప్రాయపడిరి.

## 22.2 వలసపాలన కాలంలో భారతదేశ జాతీయార్థికవాదుల చింతన ధోరణులు

భారతదేశంలో క్రమంగా దారిద్ర్యం పెరుగుతున్నదనియు, వలస ప్రభుత్వ విధానాలు సామాన్య మానవున్ని అభివృద్ధి దిశకు నడిపించేవిగా లేవని 1867లో దాదాభాయి నౌరోజి మొదటిసారిగా వివరించారు. బ్రిటిషు పాలకులిచ్చే అభివృద్ధి హామీలు వట్టి భ్రమలు మాత్రమేనని చెప్పి, వీరి పరిపాలనలోని లోటుపాట్లనన్నిటినీ శతాబ్దాంతానికి బాలగంగాధర్ తిలక్ తేల్చివేసెను. సి.వై.చింతామణి, జి.వి.జోషి, ఆర్.ఎమ్.మధోల్కార్, సురేంద్రనాథ్ బెనర్జీ, జి.సుబ్రమణ్య అయ్యర్ మొదలగు జాతీయార్థిక వాదులెందరో తమ రచనలలోను, ప్రసంగాలలోను వలస పాలకులు చేపట్టిన వివిధ కార్యక్రమాల స్వరూప స్వభావాలు వారి స్వప్రయోజనాలకే ఉద్దేశించినవనియు, వారి నడవడులు, పోకడలు భారతీయుల ఆర్థిక ప్రయోజనాలను ఏమాత్రం కాపాడేవిగా లేవనియు వివరించారు. 1865-66లో సంభవించిన ఒరిస్సా క్షామంతో మొదలై పందొమ్మిదో శతాబ్ది రెండవ అర్ధభాగంలో వరుసగా సంభవించిన కరవు కాటకాలు, క్షామాలు మూలంగా వాటిల్లిన భయానకమైన సంకటాలు వలన ప్రభుత్వం యెడల ప్రజలకున్న సానుభూతిని నీరుకార్చినది. భారత జాతీయార్థిక వాదుల విశ్లేషణలోని పలు సత్యాలు చాలా రుజువైనవి, పరిస్థితుల ప్రభావం వలన ప్రతిభావంతులు అనేకులు గుర్తించిరి.

బ్రిటిషు ప్రజలు భారతదేశాధిపత్యాన్నివహించే పాలకులు కూడా భారతదేశపు సామాజిక, ఆర్థిక వ్యవస్థ యొక్క నిజస్వరూప స్వభావాలను క్షుణ్ణంగా తెలుసుకొనలేకపోయారని మన జాతీయవాదులు ప్రారంభ దశలో భావించారు. భారతదేశంలో నెలకొనివున్న పరిస్థితుల ప్రభావపు తీవ్రతను బ్రిటిషు పాలకులకెరిగించి, వాటి వివరాలను బ్రిటిషు ప్రజలకు, పార్లమెంటునకురుకపరుచుట వీరి ధ్యేయం. దేశంలోని ఆర్థిక వాస్తవాలతోటి బాగా విశ్లేషించిన వివరాలను సిద్ధంచేసి పాలకులకందిస్తే వారు ప్రజల సమస్యను అవగతం చేసుకొని సత్వరం తగు చర్యలు తీసుకొనుటకవసరమయ్యే విధానాలను రూపొందించుకొనగలరని జాతీయార్థికవాదులు విశ్వసించిరి. విషయ గ్రహణతోబాటు కూడిన జాతీయైక్యతతో తేజోవంతులైన అనేకమంది భారతీయులు మన దేశముపట్ల బ్రిటిషువారనుసరించే ఆర్థిక విధానాలు స్పష్టంగా నిర్వహించబడవలెనని కోరుచుండిరి. ఇట్లు జరిగితే ప్రజలలో ప్రభుత్వం యెడల నెలకొనివున్న అపోహలు చాలావరకు తొలగి ఆర్థిక వ్యవస్థ ఒక నిర్దిష్ట మార్గంవైపుగా ప్రయాణించగలదని వీరు విశ్వసించిరి.

సిపాయిల తిరుగుబాటుకు తదుపరి పర్యవసానాలకు క్షుణ్ణంగా జాతీయార్థికవాదులు అవగాహన చేసుకొన్నారు. 1865లో వీరు దేశపుటార్థిక రుగ్మతలను, తత్కారణాలను బాహాటంగానే శోధించడం ప్రారంభించిరి. 'భారతదేశపు అవసరాలు, తత్సాధనాలు' అనే వ్యాసంలో దాదాభాయి నౌరోజి 1870వ సంవత్సరంలో లండనులో చదివి వినిపించి హిందూదేశపు దరిద్ర స్థాయిని బ్రిటిషు ప్రజానీకం తెలుసుకొన్నారు. ఈ యువ 1876లో ప్రచురించిన భారతదేశంలో దారిద్ర్యం (The poverty of India) అనే గ్రంథం రమేశ్చంద్రదత్తు, మహదేవ్ గోవింద రనడే, భోలానాథ్చంద్ర మొదలగువారి రచనలో దారిద్ర్యపు వివరాలను స్పష్టంగా చాటి చెప్పారు. ఆరోజుల్లో వెలువడిన బహుళమైన సాంఘిక, రాజకీయ వ్యాసంగాల్లోను, రచనల్లోను ఆర్థిక సమస్యలే ప్రధానంగా చర్చనీయాంశాలుగా మిగిలినవి. ఈ రచనలు

BRAOU

ప్రజాదరణను పొందుటయేగాక సామాన్యులకు వీటిలోని ఆర్థిక విషయాలమీద దృష్టి నానాటికి పెరిగినది. అన్ని రాజకీయార్థిక చర్యలలోను దారిద్ర్య (Poverty)మే ప్రధాన సమస్యగా భావించారు.

భారతదేశంలో పందొమ్మిదో శతాబ్దపు రెండవ అర్ధభాగంలోను ప్రస్తుత ప్రథమార్థంలోను వెరశి దాదాపు ఒక శతాబ్దం పాటు వేళ్ళూని వున్న దారిద్ర్యపు స్వరూప స్వభావాలను గూర్చి, దాని పరిమితి, పరిణామాలు, నివారణోపాయాలను గూర్చి, జాతీయార్థికవాదుల యొక్క విశ్లేషణాలు, అభిప్రాయాలు, సూచనలు, పోకడలను మనమిప్పుట కొంతవరకు చర్చించగలం. ఇందులో ప్రథమమైనది దారిద్ర్యము యొక్క ఉనికి. నిశ్చిత దారిద్ర్యపుటునికి (existence of obsolute poverty)ని ప్రప్రథమంగా దాదాభాయి నౌరోజీగారు గుర్తించిరి. భారతదేశపు సామాన్య ప్రజానీకానికి తమ కనీస అవసరాలను తీర్చుకొనలేక దారిద్ర్యంతో క్రుగ్గుచున్నారని 1876లోనే మహానుభావుడు చాటిచెప్పెను. అమెరికాలో వుండే నీగ్రో బానిసల కన్న వీరి బ్రతుకు దీనావస్థలోనున్నదని ఇతను వివరించారు. 1886లో జరిగిన భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వక్తలు తమ ప్రాంతాలకు చెందిన ప్రజలయొక్క ఆర్థికలేమి ని గూర్చి వివరించిరి. దేశంలో లక్షలాది దరిద్రులు కరవు కాటకాలలో చనిపోవుచున్నారని 1891వ సంవత్సరం నాటికి దేశంలోని కటిక దరిద్రుల సంఖ్య దాదాపు 5 కోట్ల వరకు వుండవచ్చునని జాతీయ కాంగ్రెసువాదులు తమ తీర్మానంలో పేర్కొనిరి.

## 22.2.1 జాతీయార్థికవాదుల భావాలు – మొదటి దశ

జాతీయార్థికవాదుల భావాలను అవగాహన చేసికొనిన ఎందరో కవులు, గాయకులు, రచయితలు కూడా తమ వ్యాసంగాలలోనికి దారిద్ర్యాన్ని మూలవస్తువుగా వర్ణించారు. పీడితుల సంఖ్య నానాటికి పెరిగిపోవుతున్నదని, ఆర్థిక లేమివలన అనేకులు రోజుకొక్కసారి మాత్రమే భోజనానికి నోచుకొన్నారని చెప్పిరి. ఆకలితో నలమటించే బాలురు, బక్కచిక్కిన పశువులు, నీరు చాలక ఎండిపోయే పైర్లు మొదలైనవి భారతదేశంలో అనేక పుటనేక ప్రాంతాలలోని గ్రామాలలో సామాన్య దృశ్యాలని సురేంద్రనాథ్ బెనర్జీ, ఆర్.ఎమ్.సాయని, జి.శంకర్‌నాయర్, ఎన్.జి.చందావర్కర్ వంటివారు కాంగ్రెస్ సమావేశాలలో విశదీకరించిరి. సన్నకారు వ్యవసాయదారులకు కడుపునిండా తిండి దొరుకుటలేదని, చిన్న చిన్న వ్యవసాయ కూలీలకు కట్టుబట్టలు కొనుక్కునే స్తోమతే లేదని, బహు సంఖ్యాకులైన పేదవారు దీనావస్థలో నున్నారని వీరు తెల్పిరి. ఆస్తిపాస్తులను కోల్పోయి, తగినంత తిండి, బట్టలు, నిలువ నీడలేక చిక్కి శల్యమైనవారు, వండుకొనుటకు చాలినంత ధాన్యం లేక, ఆకులు, అలములు, అడవి కాయలను తిని బ్రతికేవారు, అర్ధనగ్నంగా చినిగిన పీలికలు కట్టుకుని తిరిగేవారు, గుడిసెలలో నివశించేవారు దేశంలో నానాటికి సంఖ్యలో వృద్ధిచెందుచున్నారని వీరు వ్రాసిరి. వ్యవసాయ కార్మికులు, బడుగువర్గాల వారు దారిద్ర్యానికి ఎక్కువగా గురైనట్లు వీరు నిర్ణయించిరి. దారిద్ర్యానికి తరచుగా గురయ్యే వర్గాలనుగుర్తించి, కొంతవరకు వీరి లెక్కలుకట్టి, దారిద్ర్య పరిమాణాలను స్థిరీకరించి జాతీయార్థిక వాదులే సమస్యను స్థూల రూపంలో పాలకులకు చూపించగల్గిరి.

BRAOU

## 22.2.2 జాతీయార్థికవాదుల భావాలు – రెండవ దశ

రెండవ దశలో దారిద్ర్యానికి దారితీసిన పరిస్థితులను, కారణాలను విశ్లేషింపగలము. ఉత్పత్తిలేమి (lack of production) చేతనే దారిద్ర్యం ఏర్పడుచున్నదని, పంపిణీ వ్యవస్థ (system of distribution)లో లోపాల వలన కాదనియు జాతీయార్థికవాదులు తెల్పిరి. ఉత్పత్తులను ఎవరు, ఎట్లు పంపిణీ చేయుచున్నారనే దానికంటే, భారతదేశం ప్రజల అవసరాలకు చాలినంత ఉత్పత్తిని సాధించుచున్నదా, ఉత్పత్తినంతయు స్వదేశంలోనే నిర్వచేసుకొని నిలుపుకొని వాడుకొంటున్నారా? కొనగల్గుచున్నదా అనే ప్రశ్నలు ముఖ్యమని వీరు నొక్కిచెప్పిరి. ప్రజలయొక్క ఆర్థిక స్తోమతను వారి సంక్షేమాన్ని వృద్ధి చేయుటకొరకై దేశంలోని ఉత్పత్తి క్రమతను పెంచవలసిన అవసరమెంతేని కలదని వీరు

సూచించిరి. విరివిగి ప్రజామోదంను పొందినట్టి వీరి ఈ వ్యాఖ్యానం (interpretation) రాజకీయ పటిష్టతకు దోహదకారి యగుటయేగాక దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమానికై అన్నివర్గాల ప్రజలను కూడగట్టుటకుపకరించినది. మనయొక్క ఉత్పాదకశక్తి కార్యక్రమాలు ఎదుగకపోవడం, బహుస్వల్ప స్థాయిలోనున్న ఆర్థిక వృద్ధి రేటుతోబాటు అభివృద్ధిలేమికి దారితీసినవని, ఇట్టి పరిస్థితి నెదుర్కొని వికాస పథమువైపు దేశము సాగాలంటే అపూర్వమైనట్టి, అసాధారణ (exceptional)మైన ఒక ప్రత్యేక పంథాతో గూడిన ఆర్థిక విధానాలను ప్రభుత్వమనుసరింపవలెనన్న నిర్ణయానికి వీరు రాగలిగినారు. గోవింద రెనడీ రచనలలో నిట్టి విధానాలు స్పష్టీకరింపబడెను.

జాతీయార్థికవాదుల ఆలోచనా సరళి తొలిరోజుల్లో బ్రిటిషు పాలకులకు ఏవిధమైన కనువిప్పును కల్గించలేకపోయెను. అధికారులు, అనధికారులైన వలసవాదులు కూడా భారతీయార్థిక వ్యవస్థ అపూర్వమైన అభివృద్ధిని పొంది వికాస అభివృద్ధి పథంవైపుగా శతాబ్దాంతానికి పయనించుచున్నదనియు, ఆ జాతీయార్థికవాదులు చిత్రించినట్టి అథమమైన, అనూహ్యమైన దారిద్రావస్థ దేశమంతటి వెదికనను ఎచ్చటను మృగ్యమనియు చాటుచుండిరి. వీరి వాదనలను బలపరచుకొనుటలో భాగంగా దేశస్థరీ (level)లో ఒక అధికార అన్వేషిక (official enquiry)ను అప్పటి వైస్రాయి లార్డు డుఫ్రిడ్ తమ నమ్మినబంట్లతో 1871లో నియమించెను. ఇట్టివే అయిన కొన్ని రాష్ట్రస్థాయి అన్వేషికలు తాము (Inquiries) కూడా 1890 ప్రాంతాలలో తమ నివేదికలను సమర్పించినవి. గత 40 సంవత్సరాలలో మద్రాసు రాష్ట్రాభివృద్ధి వికాసాల మీద ఒక అన్వేషిక (Memorandum on the Madras Presidency during the last 40 years)ను శ్రీనివాస రాఘవయ్య గారు 1893లో మద్రాసు ప్రభుత్వానికి సమర్పించిరి. రాష్ట్రస్థాయి అన్వేషికుల (Provincial level inquiries)న్నియు దాదాపు ఒకే మూసగా ప్రభుత్వాన్ని బలపరచినవి. తిండి బట్టలకేమాత్రము కొదువలేదని, బడుగు వర్గాలవారు కూడా బాగా ఎదిగినారని, వారినిగూర్చి ఆందోళన చెందవలసిన అవసరమేమాత్రం లేదని, కాలం బాగా వున్న సంవత్సరాలలో ప్రజలకు ఆహార ధాన్యాలు చౌకగా దొరుకుచున్నవనియు దాదాపు అన్ని విచారణలలోను ఒకే మూసలో వివరాలను పొందుపర్చారు. భారతదేశపు నైతిక స్థూలార్థిక పురోభివృద్ధిని గూర్చిన తృతీయ నివేదిక (The third decenvial moral and matesial progress report, 1881-92)లో దేశం ఆర్థికంగా సంపన్న సౌభాగ్యం వైపు నడుస్తున్నట్లు, సామాన్య రైతులు బాగా సంపత్తిని ఆర్జించినట్లు క్రమంగా తత్సంపత్తి విస్తరిస్తున్నట్లు తెలుపబడెను. సుదూరంలోనున్న అధికారేతర ఆంగ్ల ప్రజానీకం కూడా చాలావరకు అధికారాభిప్రాయాలతోనే ఏకీభవించుటయే గాక భారతదేశాన్ని గూర్చిన వ్రాతలతోను నిట్టి భావాలనే పొందుపరిచిరి. వలస సామ్రాజ్య కాంక్షతోటి వీరు ఇట్లు కళంకాభిప్రాయాలకు గురైరా, లేక భారతదేశంలో నెలకొనియున్న నిజమైన ఆర్థిక వివరాలు సరైన మోతాదులో అందకపోయి కారల్‌మార్క్స్ వలెనే వీరు కూడా కొన్ని పొరపాట్లకు లోనైనారేమో మనకు ఖచ్చితంగా తెలియదు.

ఇట్టి అనుమానాస్పదుల అభిప్రాయాలను, వ్యాఖ్యలను త్రిప్పికొట్టే యత్నంలో భాగంగా దారిద్ర్యపుటునికిని, దాని పెరుగుదలను ధృడంగా నిరూపించుటకై జాతీయార్థిక వాదులు అనేక విధాలుగా పాటుపడిరి. భారత ప్రభుత్వానికి మహాగణక సంచాలకుడు (Director General of Statastics to the Government of India)గా నుండిన సర్ విల్లియమ్ హంటర్ రచించిన భారతదేశంలో ఇంగ్లీషు కర్మ (England work in india) అనే గ్రంథం నుంచి, మరియు గవర్నర్ జనరల్ కౌన్సిలులో సభ్యుడైన సర్ చార్లెస్ ఇల్లియట్ ప్రవచనాల నుండి వివరాలను కొన్నిటిని వీరు ఉటంకించిరి. నిత్యం ఆకలి బాధకు గురయ్యే వారి సంఖ్య ఈ దేశంలో దాదాపు నాలుగు కోట్లని హంటర్ లేఖలు సూచింపగా వ్యవసాయపు జనాభాలో సగం మందికి సంవత్సరంలో కడుపునిండుగా తిండి దొరకుటలేదని ఇల్లియట్ వాసిచ్చెను. ఇందుకు మద్దతుగా అప్పటి సగటు తలసరి ఆదాయాన్ని ఆర్థిక సంక్షేమపు సూచికగా తీసుకొని దాదాభాయి నౌరోజి, పృధ్వీశ్చంద్ర రే, ఆల్ఫ్రెడ్‌నంది, దరిద్రాన్ని నిరూపించిరి. ప్రస్తుత శతాబ్ది మొదటి అర్ధభాగంలో వి.కె.వరదరాజారావు (V.K.V.R.Rao), పి.ఎ.వాడియో, కె.టి.మర్చెంటు మొదలగువారు కట్టిన తలసరి ఆదాయపు తలసరి ఖర్చు లెక్కలు కూడా ఈ కోవకు చెందినవే. ఇట్టి సులభగ్రాహ్యమైన గణిక సూచికలు (Statistical indice) పండితులకే కాక,

పామరులకు కూడా సులభంగా బోధపడుట వలన, జాతీయార్థిక రాజకీయార్థ చింతన తత్వచింతన సామాన్య ప్రజానీకాన్ని కూడగట్టి, వారి యత్నాలను సమన్వయపరచి వలసపాలకులలో సంచలనము కల్గించుటకెంతో తోడ్పడినవి.

భారతీయ జాతీయార్థికవాదుల తర్కాన్ని విధానాలను కొంతవరకు అవగతం చేసికొనిన బ్రిటిషు పాలకులు దేశంలో నెలకొని వున్న దారిద్ర్యపుడినికిని 19వ శతాబ్దాత్యానికి దాదాపు గుర్తించినట్లు తెలియును అయితే దారిద్ర్యం పెరుగుచున్నదా? తగ్గుచున్నదా? ఇట్టి మార్పుల రేటెంతెంత? అనే విషయాలింకా నిర్ధారింపబడవలసి వుండెను. పెరుగుదల నిర్ధారింపబడితే బ్రిటిషు పాలనయొక్క నిష్ప్రయోజకత్వం బయలుపడునన్న గూఢ సందేహాలు పరాయి పాలకులకు కల్గినవి. ఈ పోకడలను వెంటనే పసికట్టిన జాతీయ కాంగ్రెసు నాయకులు జాతీయార్థికవాదుల పంథాల యొక్క మేధస్సును గుర్తించి, వారు రూపొందించినట్టు ఆర్థిక సూచీలను ప్రజానీకంతో చాటిచెప్పిరి. ఇందుమూలంగా తలెత్తిన సమస్యలమీద తీవ్ర వాదోపవాదాలు బాహాటంగా జరిగినవి. జాతీయార్థికవాదులొకవైపు, బ్రిటిషు పాలకులు, వారి అనుయాయులింకొకవైపు చేరి వాగ్యుద్ధాలకు దిగిరి. చారిత్రాత్మకంగా ముఖ్యంగా బ్రిటిషు వారి పాలనకు పూర్వమీదేశపు సాధన సంపత్తులెట్లుండెను? ప్రజల జీవన విధానాలు, ఆదాయ వ్యయాలెట్లుండేవి? బ్రిటిషు పాలనలో ప్రజల ఆదాయ వ్యయ సూచికాలు ఎంతెంత మార్పులెట్లెట్లు చెందినవి? అనే బహుళాంశ చర్చలు చారిత్రక శోధనలు మొదలైనవిచ్చట చోటుచేసికొనెను.

మన జాతీయ వాదులు, బ్రిటిష్ పాలకులు రెండు వర్గాల వారు ఉపయోగించిన గణాంక సూచికలు దాదాపు ఒకటే అయినను వారి వారి వ్యాఖ్యానాలు మాత్రం పరస్పర విరుద్ధమైనవి. బ్రిటిషు పాలన 18వ శతాబ్ది ద్వితీయార్థ భాగంలో దృఢంగా మన దేశంలో వ్యవస్థీకరణ పొందినప్పటి నుంచి క్రమంగా పెరుగుచు వచ్చినట్టి దేశ ప్రజల యొక్క కొనుగోలు శక్తికి, సౌభాగ్యానికి సూచికయని పాలకులు వాదించిరి. జాతీయార్థిక వాదులీ వ్యాఖ్యానాలను ఖండించిరి. నానాటికీ అపరిమితంగా పెరిగిన పన్నుల భారం సంపద దోపిడీకి దారితీసి దారిద్ర్యాన్ని కల్గించినట్లు వీరు తెల్పిరి. ఆదాయపు పన్ను ఉన్నతశ్రేణి వారిని పీడించగా, ఉప్పుమీద పన్ను సామాన్య మానవుడిని సైతం దోచుకొని వారి కొనుగోలు శక్తిని సన్నగిల్ల చేసినదని జాతీయార్థిక వాదులు తెలియపరిచిరి. వ్యవసాయపు భూ విస్తీర్ణంలో పెరుగుదల ఆహార ధాన్యోత్పత్తిలో కన్పించే వృద్ధి ప్రజలకు సరిపోయినంత ధాన్యాదులనందించుటయేగాక, వ్యవసాయదారులు తమ సంపత్తిని పెంచుకొనుటకు తోడ్పడుచు తద్వారా దేశపు సౌభాగ్యానికి దోహదం చేసినట్లుగా పాలకులు లెక్కలు చేసి చూపిరి. దాదాపు ఇట్టి గణాంక సూచికలనే ఆధారం చేసికొని జాతీయార్థిక వాదులు పాలకుల అభిప్రాయాలకు పూర్తిగా భిన్నమైన వ్యాఖ్యలను రూపొందించిరి. విస్తీర్ణోత్పత్తులెంతగా పెరిగినను వేగంగా పెరిగే జనాభాకు వ్యవసాయరంగం చాలినంత ఆహార ధాన్యాలను సమకూర్చలేకపోయినదని, ఆహారపు పైర్లకంటే వాణిజ్యపు పంటలే విస్తీర్ణాధిక్యతలో వున్నవని, విస్తీర్ణంలో వచ్చిన పెరుగుదల ఆహార ధాన్యాదుల ఎగుమతులో వచ్చిన వృద్ధికి సమానం కాలేక పోయినదని, సాగు విస్తీర్ణంలో వచ్చిన పెరుగుదల ఆహార ధాన్యాదుల ఎగుమతిలో వచ్చిన వృద్ధికి సమానం కాలేకపోయినది, సాగు విస్తీర్ణంలో వచ్చిన పెరుగుదల వలన పశువుల బీళ్ళు, పచ్చిన బయళ్ళు, అడవులు చాలావరకు కుచించుకు పోయినవని, క్రొత్తగా వ్యవసాయపు సాగులోనికి వచ్చిన నిస్సారమైన పర్రెలు, చవిటి భూములను దున్నే రైతులు దరిద్ర్యానికి లోనైవున్నారనియు జాతీయార్థిక వాదులు విడమరచి చూపిరి. 1854వ సంవత్సరం తర్వాత క్రమంగా పెరిగిన ధరల సూచిక, ముఖ్యంగా వ్యవసాయోత్పత్తుల ధరలు రైతుల ఆదాయాలను పెంచినవని, వ్యవసాయ జనాభా యొక్క కొనుగోలు శక్తిని పెంపొందించి సామాన్యులను సహితం సంపన్నులుగా చేసినవని పాలకులు లెక్కలు కట్టిరి. ఇదే వివరాలను విమర్శనాత్మక దృష్టితో పరిశీలించిన జాతీయార్థిక వాదులు పూర్తిగా భిన్నమైన ఫలితాలను చూపిరి. పెరిగే ధరల సూచిక తరిగే జాతీయోత్పత్తికి దిగజారిపోయే వ్యవసాయ రంగానికి చిహ్నాలని, ఎగుమతులు పెరిగినందువలన ధరలు ఎక్కువౌతున్నవని, హెచ్చిన ధరల మూలంగా వచ్చిన సొమ్ములో ఎక్కువ భాగం మధ్యవర్తులకు, దళారులకు చెందుచున్నదని, నగదు రూపంలో కూలి తెచ్చుకొనే వారి జీవితాన్నే హెచ్చిన ధరలు దుర్భరం చేసినవని, వ్యవసాయపు

BRAOU

పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా హెచ్చినవనియు లెక్కలు తేల్చి పెరిగిన ధరల వలన కలిగిన దుష్పరిణామాలను జాతీయార్థికవాదులు విపులీకరించిరి.

నవీన పరిశ్రమల స్థాపన, రాకపోకల పరిగణాభివృద్ధి దేశ పురోగతికి దోహదపడినదనే విషయంలో మాత్రం జాతీయార్థికవాదులు వలస పాలకులతో కొంతమేరకు ఏకీభవించిరి. అయితే ఇందులో కూడా తీవ్రమైన భిన్న దృక్పథాలు లేకపోలేదు. పాశ్చాత్య పరిశ్రమల ముందు నిలువలేక దేశీయ పరిశ్రమలన్నియు నశించిపోగా తన జీవనాధారాలను కోల్పోయిన వివిధ వృత్తికారుల (Artisans)కు క్రొత్త పరిశ్రమల పని చూపించలేకపోయినవని దేశీ పెట్టుబడుల స్థానాన్ని విదేశీ గుత్తు పెట్టుబడులాక్రమించుట వలన తద్వారా వచ్చే లాభాలు దేశం వెలుపలికి పోవుచున్నవని మన జాతీయ వనరుల వినియోగంలో నానాటికీ వీరి పెత్తనం అధికమగుట నష్టదాయకమని జాతీయవాదులు ప్రజలలో చాటిరి. ఇంకను కొన్ని సమస్యలు, సూచికలమీద వాగ్యుద్ధాలు, తర్జన భర్జనలు విరివిగా సాగిన తర్వాత రంగంలో ఇరువర్గాల వారి దృష్టియు దారిద్ర్యానికి దారితీసిన కారణాల మీదికి మరలినది.

దేశ జనాభాలో విపరీతమైన పెరుగుదల దారిద్ర్యాన్ని కల్గించిందని పాలకులు వివరాలనిచ్చిరి. జాతీయవాదులీ వివరణను త్రోసిపుచ్చిరి. ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశాల జనాభా భారతదేశ జనాభా కంటె సాంద్రతలో అతి మిక్కిలిగా పెరిగి ఈ రెండు దేశాలను ప్రపంచంలోనే అతి సుసంపన్నులుగా చేయగల్గినపుడు మన దేశంలోని జనాభా ఆర్థికాభివృద్ధి ఆటంకమనుట సమంజసం కాదనిరి. దేశ వనరులను పూర్ణోత్పత్తి స్థాయికి వికసింపచేయకపోవటం, దేశ సంపద చాలావరకు బయటివారి దోపిడీకి గురికావడము దారిద్ర్యానికి ప్రధాన కారణాలుగా జాతీయార్థిక వాదులు నిర్ణయించిరి. వివాహాలు, తిరునాళ్ళు మొదలగు సాంఘికార్భాటాల మీద గ్రామీణులు విపరీతంగా వ్యయం చేయుట వలన, కొందరు నిత్యం కోర్టు తగాదాల్లో మునిగియుండుట వలనను ఆర్థిక లేమికి గురియగుట తప్పనిసరియైనదని వలసపాలకుల లెక్కలు సాక్ష్యాలు చూపించిరి. ఇట్టి ఖర్చులన్నియు చేయుటవలన సంపద చేతులు మారుట మాత్రమే జరుగునని, నాశనం చెందిందని, అందువలన ఇవేవియు మూలకారణాలు కాదన్నట్లుగా జాతీయార్థిక వాదులు కొట్టివేసిరి పాలకుల వివరాలేవియు జాతీయవాదులను సంతృప్తిపరచలేకపోగా వీరి వివరణలను జాతీయానుకూల వ్యాఖ్యలకు ముడిసరకుగా నుపయోగించి వీరితోబాటు రాజకీయ నేతలు కూడా ప్రజల ఆమోదంను చూరగొనుచుంటిరి.

భారత జాతీయ రాజకీయార్థిక చింతన (Indian national political economic thought) 19వ శతాబ్ది చివరి దశాబ్దికి ఒక పూర్ణరూపాన్ని సంతరించుకొనినది. 'భారత రాజకీయార్థిక వ్యవస్థ' (Indian political economy) శీర్షికతో మహదేవ గోవింద రనడే గారు 1892వ సంవత్సరంలో పూనాలోని దక్కన్ కళాశాలలో నొక ప్రసంగమొనర్చిరి. ఐరోపాలో రూపుదిద్దుకున్న సాంప్రదాయ ఆర్థిక సిద్ధాంతాలు విశ్వసత్యాలు కానేరవని, ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశాల్లో నాయా కాలాలలో నెలకొనివున్న ఆర్థిక పరిస్థితుల ననుసరించి సాంప్రదాయార్థ శాస్త్ర పునఃప్రమేయాలు (assumptions) రూపొందింప బడినవి కాబట్టి విభిన్న వ్యవస్థలు సంప్రదాయాలు నెలకొనియున్న దేశాలకవి వర్తించజాలవని ఈయన నిర్ధారించెను. పోటీ (Competition) విపణి (market) ప్రధానంగాయిగా పనిచేసే ఆంగ్లేయార్థిక వ్యవస్థతోటి సమాజిక హోదా (social status) పోల్చుట వీలుకాదని, ఏది ఎట్లున్నను ఆర్థిక సూత్రాలకు ఎంత మెరుగులు పెట్టినను భౌతికశాస్త్ర సూత్రాల వలె ఇవి విశ్వసత్యాలు ఏ మాత్రం కావేరవని రనడే గారు నొక్కిచెప్పెను. అయితే ఆర్థిక శాస్త్రపు మూల ధర్మాలను మాత్రం వారేనాడు ప్రశ్నించలేదు. పైగా అర్థశాస్త్రపు మూల సూత్రాలను దేశకాల పరిస్థితుల ననుసరించి మలుచుకొని, ఆయా దేశాల చారిత్రక సత్యాల కనుగుణంగా రూపొందించగల్గినపుడే అది రాజకీయార్థశాస్త్ర (political economy)మై ప్రజానీకానికి వారి ఆర్థిక స్థోమతులకు పెంపొందించుకొనుటకై తోడ్పడగలదని ఈయన తేల్చిచెప్పెను. ఇంతకు పూర్వం 1876-77 లోనే కె.టి.తెలంగు అనే పండితుడు ఈ విషయాన్ని మదింపు చేసినట్లుగా తెలియును. రాజకీయ, సాంఘిక పరిస్థితులతో ఆర్థిక సంబంధాలు ముడిపడి వుంటాయని, ఆర్థిక సూత్రాలు చాలావరకు సాపేక్ష(relative)మైనవనియు తేల్చగలిగిన రనడే యొక్క విశ్లేషణాల జాతీయవాదులను ఆర్థించుటయేగాక

BRAOU

అనేక ఇతర దేశాలలో కూడా మాన్యతను బొందినవి. సంప్రదాయార్థిక సూత్రాలను కూడా బ్రిటిషు పాలకులు ఇంగ్లాండు యొక్క ఆదాయపు దృష్టితోనే భారతదేశం మీద రుద్దిరి. స్వేచ్ఛా వ్యాపారాని (free trade)కై పాటుపడిన బ్రిటిషు ఆర్థికవేత్తలు డేవిడ్ రికార్డో మొదలైనవారు కూడా భారతీయ స్థితిగతులను గూర్చి పట్టించుకోలేదు. ఆంగ్లేయార్థిక శాస్త్రవేత్తల (English economists)కు భారతదేశం పట్ల వున్న తృణీకరణాభిప్రాయాలన్నిటిని జి.సుబ్రమణ్య అయ్యరు తాను రచించినట్టి భారతదేశంలోని బ్రిటిషు పాలనయొక్క కొన్ని ఆర్థికాంశాలు అనే గ్రంథంలో పొందుపరిచెను. స్వేచ్ఛా వ్యాపారం ఇంగ్లాండుకు మాదిరిగా భారతదేశానికి వర్తించదని తెల్పినట్టి రనడే వల్లించిన వ్యాఖ్యలనీయన బాగా విపులీకరించెను. ఆనంద్‌బజారు, హిందు మొదలగు ఆంగ్ల దినపత్రికలు కూడా జాతీయార్థికవాదుల విధానాలను బలపర్చినవి. ప్రభుత్వపు పాత్ర (role of the state)ను గూర్చి భూమిశిస్తు విధానంలోని లోపాలను గూర్చి, రక్షిత మరియు స్వేచ్ఛా వ్యాపారాలలోని లాభనష్టాలను గూర్చియు ఆనాటి పత్రికలు, నాయకులు విరివిగా చర్చించిరి.

## 22.3 దాదాబాయి నౌరోజీ (1825-1915)

భారతదేశపు రాజకీయార్థిక సమస్యల స్థూల స్వరూపాన్ని విశదపరచినట్టి వాడు దాదాబాయి నౌరోజీ. ఆంగ్లేయులు పందొమ్మిదో శతాబ్దిలో ననుసరించిన రాజకీయార్థిక విధానములోని వివిధాంశములను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలోని అవకతవకలను విడమరచి చెప్పినవారే నౌరోజీ. దేశాభివృద్ధికై పెట్టుబడులు అవసరమన్న ఉద్దేశంతో 1868లో నౌరోజీ ఆంగ్లేయ పెట్టుబడులకు సుముఖత వ్యక్తపరచినను, రాను రాను ఈయన దృక్పథంలో చాలా మార్పు వచ్చెను. వారు మన దేశంలో పెట్టిన పెట్టుబడులు వారు మన నుండి దోచుకుపోయిన సంపత్తిలోని కొంతభాగమే కాబట్టి మేనం వ్యతిరేకులం కాదన్న భావాన్ని ఈయన కొంతకాలం పాటు వెలిబుచ్చినను ఈ పెట్టుబడులమీద లాభాల మూలంగా ఎక్కువ సంపద దోచుకుపోతున్నారని లెక్కలుకట్టి వీరి పెట్టుబడులకు నౌరోజీ హేతుబద్ధమైన విముఖతను చూపినాడు. భారతీయులకు అనుకూలం కాని వీరి పాలనా పద్ధతుల వలన వీరి పెట్టుబడుల మీద వచ్చే లాభాలు మన ప్రజలకు చెందకపోగా వాటి దుష్ప్రభావాలు మనకు తప్పవాయెను. తమ అనైక్యత కారణంగా తొల్లి ఆంగ్లేయులకు రాజకీయంగా తమను తామే సమర్పించుకొనిన భారతీయులు తమ ఆర్థిక లేమి కారణంగా 19వ శతాబ్దపు చివరకు కూడా ఆర్థిక బానిసత్వం నుంచి లేశమైనను తప్పించుకొనకపోగా ఎట్టి వ్యవస్థను పెంపొందించే దిశలో ఆంగ్లేయులకు తమను తాము సమర్పించుకొంటున్నారని నౌరోజీ వ్రాకుచ్చెను. వారి పెట్టుబడులమీద వచ్చే భాజ్యాలు (dividends) 10 నుంచి 15 శాతం వరకు వుండగా వారి పెట్టుబడులు 7 నుంచి 10 సంవత్సరాల లోపల రెట్టింపగుచుండెనని నౌరోజీ తేల్చిచెప్పెను. భారతదేశాభివృద్ధికి ఆంగ్లేయ పెట్టుబడులవసరమే కాని వీరి దోపిడీ తీరు మాత్రం సహించరానిదని నౌరోజీ చెప్పెను.

దాదాబాయి నౌరోజీ గారు రూపొందించిన దోపిడి సిద్ధాంతం (Drain theory) చాలా ప్రసిద్ధమైనది. 1860వ దశాబ్దపు ప్రారంభం నుండే నౌరోజీ ఈ దోపిడీ పరిమాణా(quality of drain)న్ని లెక్కలు కట్టుట ప్రారంభించెను. తమ వ్యతిరేకుల వాదాలను ఎదుర్కొనుటకు తగినట్లుగా ఈ దోపిడీ సిద్ధాంతం యొక్క మూల పరిణామాల నౌరోజీ కొంత మార్పుల చేసినట్లుగా గ్రహించవలె. సాలుకి ఈ దోపిడీ 8 మిలియన్ల పౌండ్లున్నట్లు 1867లో వీరు లెక్కలు కట్టగా 1870వ సంవత్సరంలో ఇది 12 మిలియన్ల పౌండ్ల వరకు వుండగలదని చూపెను. 1876వ సంవత్సరంలో వీరు తెల్పిన లెక్కలు 1835-1872 సంవత్సరాల నడుమ కాలంలో దోపిడీ పరిమాణాన్నిట్లు చూపెను:

**పట్టిక- 1 : భారతదేశంలో బ్రిటిష్ వారి దోపిడీ పరిమాణం (1835-1872)**

| పంచవార్షిక | | సంవత్సర సరాసరి దోపిడీ పౌండ్లు (వేల పౌండ్లలో) |
|---|---|---|
| 1835-1839 | ... | 5347 |
| 1840-1844 | ... | 5930 |
| 1845-1849 | ... | 7760 |
| 1850-1854 | ... | 7458 |
| 1855-1859 | ... | 7730 |
| 1860-1864 | ... | 17300 |
| 1865-1869 | ... | 24600 |
| 1870-1872 | ... | 27400 |

1905 నాటికిట్టి సంవత్సర సరాసరి 34 మిలియన్ల పౌండ్లకు పెరిగినట్లుగా ఈయన సూచించెను. 1883-1892 దశాబ్దంలోని రాశి దాదాపు 359 కోట్ల రూపాయలని ఒక్క 1893లోనే ఇది 25 కోట్ల రూపాయలకంటే అధికమని నౌరోజీ తెలిపారు.

B R A O U

## 22.4 రమేశ్చంద్ర దత్తుడు (1848-1909)

బ్రిటిషు వలస పాలన విధానాలలోని అనేకాంశాలను చారిత్రక దృక్పథంతో కాచి వడబోసిన మహానుభావుడు రమేశ్చంద్ర దత్తుడు (1848-1909). భారతీయ పాలనా సేవ (**Indian Civil Service**)కు అర్హత పొందగల్గినరెండవ భారతీయుడు రమేశ్చంద్రుడు ఆంగ్లమునే కాక సంస్కృత పాళీ భాషల నభ్యసించి బ్రిటిషు పాలనా వ్యవస్థలో ననేకోన్నత పదవుల నధిష్ఠించి కాంగ్రెసు వాదియై పలువురి ప్రశంసలను పొందెను. వంగర రాష్ట్రంలోని రైతాంగం యొక్క ఆర్థిక స్థితిగతులు సుదీర్ఘ ప్రాదేశిక చరిత్రలో క్రమంగా హిందూ, ముస్లిం రాజుల పాలనా కాలాలలో నెట్లుండినవి, ఆంగ్లేయుల పాలనలో నివి ఎట్టి మార్పులకు గురైనవనే విషయాలనీయన తన 'వంగ రాష్ట్రపు రైతాంగం' (**Peasantry of Bengal, 1874**) గ్రంథంలో విశదీకరించెను. క్రీ.శ. 1780 దశకంలో ఆంగ్లేయ పాలన భారత భూమిపై స్థిరీకరించిన కాలం నుంచి పందొమ్మిదవ శతాబ్దాంతం వరకు దేశంలోని పలు ప్రాంతాలలో అనేక మార్పులు సంభవించగా కొన్ని రంగాలలో అభివృద్ధి జరిగినది వాస్తవమేనని, కాని అది చాలావరకు పాశ్చాత్యులవసరాల కనుగుణ్యంగాను కించిత్మాత్రమన రూపంగాను జరిగినట్లు ఈయన చేసిన పలు రచనలు ధ్రువీకరించెను. అయితే, ఏ ఒక్క రంగంలోని అభివృద్ధినైనను ప్రత్యేకంగా గణాంక లెక్కలు కట్టినప్పుడు అది ఇంగ్లాండులో జరిగినట్టి అభివృద్ధిలో బహుస్వల్ప శాతమేనని, తను మాత్రం దేశపు పూర్ణాభివృద్ధి కనువైన దిశలో మాత్రమే భారతదేశంలో కొంతమేరకు పాక్షిక వృద్ధి జరిగినదని ఇతను వివరించారు. **""England and India: A Record of Progress during a Hundred years, 1785-1885, 1897"** అనే తన చారిత్రకార్థిక గ్రంథంలో రమేశ్చంద్రుడు అభివృద్ధి విషయాలలో భారతదేశం కుంటుపడి యున్నదన్న సత్యాలను నిగ్గుతేల్చెను. సకాలంలో వర్షించి సామాన్య పరిణితితో పైర్లన్ని ఫలించిన సంవత్సరాలలో దేశంలోని చాలా భాగం వ్యవసాయోత్పత్తులను శిస్తుల రూపంలో బలవంతంగా వసూలుచేసే ఆంగ్లేయ పాలకులు దేశం కరవు కాటకాదులకు

లోనైనపుడు ప్రజలను ఆదుకోనుటలేదని ఇతను విశదపరచెను. తను వివిధ రూపాలలో సేకరించిన గణాంకాలను, వాటికి సంబంధించిన సమాచారాన్ని "Famines and land Assessments in India, 1900" అనే గ్రంథంలో వీరు పాఠకుల అందించిరి. వ్యవసాయకంగానే గాక మరియు పారిశ్రామికోత్పత్తి, వర్తక వ్యాపార వినిమయాలు, ద్రవ్య మార్పిడుల వినియోగాల విషయాలలో ఐరోపా దేశాలతో పోల్చినపుడు భారతదేశం చాలా వెనుకబడి యున్నదనియు, ఈ రంగాలను తగిన రీతులలో అభివృద్ధి చెందనీయని యెడల ఆంగ్లేయ పాలకులు భారతదేశంలో ప్రజల ఆగ్రహానికి గురికావలసి వచ్చినదని వీరు భావించారు. "Indian Trade, Manufactures and Finance, 1905" అనే గ్రంథంలో ఒక రంగంలోని కుంచిత్వమెట్లు దానికి సంబంధిత అనేక రంగాలలోని అభివృద్ధిని నిరోధించుచున్నదో నీయన తెల్పెను. భారతదేశపు వనరులను అనేక రూపాలలో ఆంగ్లేయులు దోచుకొని వారి స్వప్రయోజనాలకు, వారి స్వదేశాభివృద్ధికి ఉపయోగించుకొనుట మూలంగా భారతదేశార్థిక వ్యవస్థ దయనీయ స్థితికి దిగజారినదని రమేశ్చంద్రుడు రుజావు పరచెను. 'విక్టోరియా హయాంలో భారతీయార్థిక చరిత్ర' (The Economic History of India in the Victorian Age, 1903) అనే సుదీర్ఘ గ్రంథం రమేశ్చంద్రుని ప్రామాణికార్థిక చరిత్రగా వాసికెక్కినది. క్రీ.శ. 1837లో విక్టోరియా మహారాణి సింహాసనాధిష్ఠించినప్పటి నుంచి ఆ శతాబ్దాంతము భారతదేశపుటార్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులను సోదాహరణంగా కూర్చబడినదీ ఉద్గ్రంథం. ఆంగ్లేయ పాలన భారతదేశానికి చట్టపరమైన శాంతిని మాత్రం సమకూర్చగల్గినదనియు, తల్సాధనకు కావాల్సిన సౌభాగ్యాన్ని మాత్రం చేకూర్చలేకపోయినదనియు ఈయన తేటపరిచెను. భారతదేశపు పారిశ్రామికోత్పత్తులడుగంటి దేశవాళి నైపుణ్యమంతరించుట, అధిక శిస్తుల భారం వలన వ్యవసాయ రంగం క్రమేణా కృశించి దానిలో పొదుపు పెట్టుబడులు క్షీణించు, దేశ సంపదలో చాలా శాతాన్ని ఇంగ్లాండుకు మళ్ళించుట, తరచుగా సంభవించే క్షామాలు వ్యాధులు మొదలగు వాటి వలన అధిక సంఖ్యలో శ్రామిక జనులు మరణించుటయు నిందుకు మూలకారణాలని ఇతడు వ్యాఖ్యానించెను. వీటిని రుజావు పరచుటకు కావలసిన సాక్ష్యాధార సమాచారాలను, గణక పట్టికలను నీయన ఉటంకించెను. ప్రతివొక్క ఉత్పత్తి రంగాన్ని విశ్లేషించి, దానియొక్క చారిత్రక మార్పులను క్రోడీకరించి, పట్టీలను సమీకరించి తద్వారా వాటి వృద్ధి క్షీణతలను లెక్కలుకట్టి చూపించెను.

## 22.5 మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861-1962)

అర్థశతాబ్ది పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలు, సమావేశాలు, ప్రసంగాలు, ప్రకటనలు మొదలగు వాటిలో జాతీయార్థిక వాదులు వలస పాలకుల లోటుపాట్లను ఎత్తిచూపిరి; భారతీయార్థిక వ్యవస్థ యొక్క దారిద్ర్యాన్ని, తత్కారణాలను విశదీకరించిరి. కాని అడుగున పడిన వ్యవస్థను ఎట్లు పునర్నిర్మించి, పునర్జీవింప చేయాలనే మార్గాల నెక్కువగా సూచింపలేదు. ఇట్టి లోపాలను పూరించి దేశ ప్రగతికి దోహదం చేయగల్గిన కొన్ని నిర్దిష్టమైన పథకాలు వాటినమలుచేయుటకు కావాల్సిన సాధన సంపత్తులు అధికార యంత్రాంగాలను కొందరు జాతీయార్థిక వాదుల ప్రస్తుత శతాబ్దములోని ప్రథమార్థ భాగంలో రూపొందించిరి. అట్టివారిలో నొక ప్రముఖుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861-1962) అనే బహుముఖ ప్రజ్ఞాశాలి.

భారతదేశపు ఆర్థిక విధానంలోని వివిధ రుగ్మతలను ఎలా నివారించవచ్చును. వనరులను కూడగట్టి దేశాన్ని స్వయం పోషకంచేసి సంపదలను వృద్ధిగావించి సౌభాగ్యాలను ఎలా పెంపొందించాలనే విషయాలను విశదీకరించిన ఘనత విశ్వేశ్వరయ్యకు దక్కినది. ఇతడు వ్రాసిన 'భారతదేశాభివృద్ధికి ప్రణాళికా వ్యవస్థ' (Planned Economy for India, 1935)లో ఈ విషయాలను వివరించారు. భారతీయార్థిక వ్యవస్థలోని ఒక్కొక్క వస్తుసేవ విభాగాలను ప్రత్యేకించి దాని స్థితిని సోదాహరణంగా విశ్లేషించిన తదుపరి దానికవసరమైన అభివృద్ధి పథకాలను సూచించిరి. యావద్భారత దేశానికి దశవర్ష ప్రణాళికలు, వివిధ రాష్ట్రస్థాయిలో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టవచ్చునని చెప్పిరి.

నిరుద్యోగం, దారిద్ర్యం భారతదేశంనకు ప్రధాన సమస్యలు కాబట్టి వాటి పరిష్కారానికై వ్యవసాయాభివృద్ధిని

BRAOU

విస్తరించుటతోబాటు నవీన పారిశ్రామిక విధానాలను అమలుపరచే దేశాన్ని స్వయం సమృద్ధివైపు తరలించి సుసంపన్నంగా రూపొందించుటకై ప్రణాళికా బద్ధమైన పురోగతి విధానాలెంతో దోహదం చేయగల్గునని విశ్వేశ్వరయ్య నమ్మెను. దేశంలో సకాలంలో నెలకొనియున్న పేదరికాన్ని, అజ్ఞానాన్ని తొలగించాలంటే పరిపాలనా యంత్రాంగాన్ని సమర్థంగా నాయత్తం చేయాలని, ఒక నిర్దిష్ట పథకం ప్రకారం ఆర్థిక విషయాలు నియంత్రింపబడవలెనని ఇతడు అభిప్రాయపడెను. విద్య, పరిశ్రమలు, జాతి నిర్మాణం వంటి రంగాలు చురుకుగా ముందుకు సాగితేనే భారతీయార్థిక వ్యవస్థ పటిష్టం కాగలదనెను. పౌర క్రమశిక్షణ, శ్రామికశక్తి, ఆర్థిక దృక్పథాల మీద దేశ సౌభాగ్య మాధారపడినది కాబట్టి దేశ పౌరులకందరికి ఎన్నికచేసిన వృత్తులలోను, విధాన నిర్ణయాలలోను సమగ్రమైన శిక్షణను గరుపవలెనని సూచించిరి. 'జాతి నిర్మాణం: రాష్ట్రాలకు పంచవర్ష ప్రణాళికలు **(Nation Building: A Five Year Plan for the Provinces, 1937)** అనే గ్రంథంలో జాతీయార్థికాభివృద్ధికి మార్గములనెన్నిటినో విపులీకరించిరి. ప్రతి రంగాన్ని ఎలా ఆధునీకరించి వృద్ధి పథం వైపు నడుపవలెననే విషయాలను 'భారతదేశపు పునర్నిర్మాణం **(Reconstructing India, 1920)** అనే మరో గ్రంథంలో వివరించిరి. భారత జాతిని మేల్కొలిపి భారత సంస్కృతిని ప్రజ్వలించి, శాస్త్రీయమైన విద్యను గరిపి పౌరులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిన, వారి శ్రమకు గుర్తింపునిచ్చి, అట్టివారి శ్రమ తగు ఫలితాలను న్యాయంగా వారి వారికి దక్కేలాగా చేసి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పుడే భారతజాతి నవచైతన్యవంతమై సదుద్దేశానుసారం స్వగౌరవాన్ని కాపాడుకొనుచు అంతర్జాతీయ స్థాయిలో నార్థికోన్నతిని బడయగలదని విశ్వేశ్వరయ్య నమ్మెను. నానావిధ జాతీయాంతర్జాతీయ స్థరీలలో గణాంకాలను, పట్టికలను తన రచనలలో పొందుపరచి భారతదేశపు ఆర్థికస్థాయిని నిరూపించి, దానినిట్లు ఉచ్ఛస్థితికి కొనిపోవచ్చుననే మార్గాలను విశేశ్వరయ్య చూపించెను. భారతదేశంలో ఏయే పరిశ్రమలు ఏయే ప్రదేశాలలో స్థాపించవలెను, అచ్చట ఏమి సౌకర్యములు వున్నాయనే వివరాలు, ప్రతి పరిశ్రమకు కావలసిన స్థిర చర ఆస్తులు, ఎచ్చట ముడి పదార్థాలు, వాటి లభ్యత, విపణుల స్థోమతలు మొదలగు విషయాలను 'భారతదేశపు పారిశ్రామికీకరణ; నిర్మాణాత్మక విధానాలు, ప్రణాళికలు' అనే గ్రంథంలో పొందుపర్చెను.

## 22.6 మానవేంద్రనాథరాయ్ (1887-1954)

భారతదేశంలో సమ సమాజస్థాపన, దానికవసరమైన రాజకీయ ప్రాతిపదికలు, ఆందోళనా విధానాలు, దేశపు వర్తమానపు టార్థిక వ్యవహారాలు మొదలగు వాటిని గూర్చి నలభైకి పైచిలుకు ప్రకటిత గ్రంథాలలో ధారాళంగా విపులీకరించిన రాజకీయార్థిక వాది మానవేంద్రనాథరాయ్ (1887-1954) హేతువాదం, విప్లవం, ప్రతి విప్లవం, రష్యా చైనాల్లో విప్లవాల, భారతీయ రూపాంతరం, భారత రాజకీయార్థిక భవిష్యత్తు, మనముందున్న సమస్యలు, కర్తవ్యం, ఫాసిజం, ఇస్లాంయొక్క చారిత్రక పాత్ర, ఆత్మవాదం ఇవరయ్యో శతాబ్దపు నాస్తికతలు, దైత్యావస్థ నుంచి నాగరికత వరకు **(form yavagery to civilization)** శాస్త్రాల్లో మూఢనమ్మకాలు, కారాగారానుభవాలు, భారతదేశపు సందేశం, జాతీయత, దారిద్ర్యం, భారతీయానుసంధానం, **(Constitution of India)**, స్వేచ్ఛ యొక్క సమస్యలు, జవహర్‌లాల్ నెహ్రూ, నవీన మానవత, ఆగష్టు విప్లవం, శాస్త్రాల్లోతత్వం, మౌలిక మానవత, రాజకీయం, అధికారం మరియు పార్టీలు, చైనాలో నాయనుభవాలు. నేను కల్సిన వ్యక్తులు, జ్ఞాపకాలు నవీనీకరించుట, సాధనాలకావల అనే శీర్షికల్లో మానవేంద్రుని గ్రంథాలు చాలావరకు ప్రకటితమాయెను. అన్ని రచనలలోను హేతుబద్ధమైనట్టి మానవతా వాదము, సమాజ శ్రేయస్సు వైపు మొగ్గు, విప్లవాత్మక భావాలు ప్రత్యక్ష విశ్లేషణలాయెను. ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులు భారతదేశ వాసుల యొక్క సామాజికార్థికావసరాల కనుగుణంగా జరుగవలెనన్నదీతని మూల సిద్ధాంతం.

## 22.7 సారంశం

ఈ భాగమందు బ్రిటిష్ వలస పాలన విధానంలో భారతదేశపు ప్రజానికపువసరాలను తీర్చేవిగా లేవని ప్రముఖులైన బాలగంగాధర్ తిలక్, సి.వై.చింతామణి. జి.వి.జోషి, సురేంద్రనాథ్ బెనర్జీ, జి.సుబ్రమణ్య అయ్యర్ వంటి జాతీయార్థిక

వాదుల విచారణలను తెలుసుకొన్నాం. వీరిలో కొందరు దేశార్థిక పరిస్థితులను బ్రిటిష్ పాలకులకు తెలియపర్చి, పార్లమెంటు ముందు వుంచడానికి ప్రయత్నించారు. మరికొందరు భారతదేశపు దారిద్ర్యాన్ని వివిధ దృక్కోణాల నుంచి పరిశీలించి ప్రజానీకానికి వివరించడానికి ప్రయత్నాన్ని కొనసాగించారని తెలుసుకొన్నాం. 19వ శతాబ్దంలో జాతీయార్థికవాదులు బ్రిటిష్ పాలనకు పూర్వం దేశ సంపదెట్లుండెను? ప్రజా జీవన విధానాలు, ఆదాయ వ్యయాలపై చారిత్రకంగా జరిగిన సారాంశాన్ని తెలుసుకొన్నాం. బ్రిటిష్ ఆర్థిక విధానాలలో లోపాలను, దోపిడి సిద్ధాంతం ద్వారా ఏ పరిమాణంలో వున్నదనేది లెక్కల ద్వారా దాదాబాయి నౌరోజీ వివరణను. బ్రిటిష్ పాలన ద్వారా మన దేశం శాంతి కొద్దిమేరకే చేకూరిందని, మన దేశపు వనరులను దోచుకొని, వారి స్వప్రయోజనాలకు వాడుకొన్నారని రమేశ్చంద్ర దత్తని వివరణను మనం విపులంగా తెలుసుకొన్నాం.

జాతీయార్థిక వాదులు, వలస పాలకుల లోటుపాట్లను ఎత్తిచూపి, జాతీయార్థిక వ్యవస్థలో దారిద్ర్యానికి వివిధ కారణాలను తెలిపి, పేదరికం, నిరుద్యోగం తొలగించడంలో పాలన యంత్రాంగాన్ని సమర్థంగా వుంచాలని మోక్షగుండం విశ్వేశ్వరయ్య వివరించారు. దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలో మార్పులు జరగాలని, హేతువాద మానవతా వాదాన్ని తన రచనలలో చొప్పించి, సమాజ శ్రేయస్సుకై మొగ్గుచూపినారు. మానవేంద్రనాథ్ రాయ్, వివిధ జాతీయార్థికవాదుల వివరణ ప్రకారంగా వలస పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ అడుగున పడినదని, పేదరికం, నిరుద్యోగిత వంటి సమస్యలతో ప్రజానీకం మ్రగ్గిపోతున్నారని తెలుసుకొన్నాం. కాని ఈ అడుగున పడిన వ్యవస్థను ఎలా బయటకు తెచ్చి పునర్నిర్మించాలనే మార్గాలను ఎక్కువగా వీరు చూపించలేకపోయారు. ఈ లోపాలను సరిదిద్ది, దేశ ప్రగతికి దోహదం చేసే వివిధ పథకాలను అమలుపరచేందుకు కావలసిన అధికార యంత్రాంగాలను కొందరు జాతీయార్థికవాదులు రూపొందించారు. వారి ప్రయత్నాలను మనం మునుముందు తెలుసుకొందాం.

## 22.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I ఈ క్రింది వానికి జవాబులు వ్రాయండి?**

1) బ్రిటిష్ వలసపాలన కాలంలో జాతీయార్థికవాదుల చింతన ధోరణులను వివరించండి.

2) దాదాబాయ్ నౌరోజీ ఆర్థిక చింతనను వివరిస్తూ, దోపిడి సిద్ధాంతాన్ని (Drain theory) తెలుపండి.

**II ఈ క్రింది వానికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి**

1. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆర్థిక చింతన

2. రమేశ్చంద్ర దత్ ఆర్థిక చింతన

## 22.9 పదకోశం

| | |
|---|---|
| అన్వేషణ | - Enquiry |
| అసాధారణమైన | - Exceptional |
| అధికార అన్వేషణ | - Official Enquiry |
| అధికారి | - Officer |
| అధికారేతర | - Non-Official |

B R A O U

| | |
|---|---|
| పని | - Work |
| పరిశ్రమ | - Industry |
| వ్యవసాయము | - Agriculture |
| ధర | - Price |
| జనాభా | - Population |
| గణాంకాలు | - Statastics |
| గణిత సూచికలు | - Stastical Indices |
| రైతులు | - Cultivators, Farmers |
| వలసపాలన | - Colonial |
| సంచాలకుడు | - Director |
| దారిద్ర్యము | - Poverty |
| ప్రణాళిక | - Plan |
| పాక్షికవృద్ధి | - Partial Growth |
| జాతీయ | - National |
| ప్రమేయం | - Assumption |
| దశాబ్ది | - Decade |
| దోపిడి | - Exploitation, Drain |
| తలసరి ఆదాయం | - Per Capita Income |
| తిరుగుబాటు | - Muting |
| నిశ్చిత దారిద్ర్యము | - Absolute Poverty |
| రాజకీయార్థశాస్త్రం | - Political Economy |
| రాష్ట్రము | - Province (Presidency) |
| స్థరి | - Level |
| శతాబ్దము | - Century |
| వృద్ధి రేటు | - Growth Rate |
| వ్యాఖ్యానము | - Interpretation |
| విపణి | - Market |
| వృత్తికారులు | - Artisans |
| సాపేక్ష | - Relative |
| స్వేచ్ఛావ్యాపారం | - Free Trade |
| స్పర్థ | - Competition |
| సూచిక | - Index |
| శ్రేయసు | - Welfare |

BRAOU

## 22.10 ఉపయుక్త గ్రంథాలు


1. Chandra (Bifin) : The Rise and Growth of Economic Nationalism in India, People Publishing House, New Delhi, 1966.
2. Dutt, (Ramesh Chandra) : The Economic History of India in the Victorian Age 5 ed., London, 1906.
3. Peasantry of Bengal, Thacker, Spink & Co., Calcutta, 1874.
4. Indian Trade, Manufacturers and Finance, ELM PRESS, Calcutta, 1905.
5. England and India : A Record of Progress during a Hundred Years - 1785-1885, Chatta and Windees, London, 1897.
6. Gupta J.N. : Life and Work of Ramesh Chander Dutt, London, 1911.
7. Morison (Theodore) : The Economic Tradition in India, London, 1916.
8. Muzunder (A.P.) : Indian National Evolution, Madras, 1915.
9. Mukherji, (Radhakrishna) : Land Problems of India, London, 1933.
10. Pillai (A.P.) Economic Conditions in India, London, 1925.
11. Rao, (V.K.R.V.) Taxation of Income in India, Calcutta, 1931.
12. Rao, (V.K.R.V) The National Income of British India 1931-1932, London, 1960.
13. Roy, (M.N.) An Alternative, Vora & Co., Bombay Fascism, Its Philosophy, Profession and Practice, D.M. Library, Calcutta.
14. From Sahagery to Civilization, Vora & Co., Bombay.
15. Features of Indian Politics, Minerva, Calcutta.
16. Historical Role of Islam, Vora & Co., Bombay.
17. India in Transition, Nachiketa Publications, Delhi.
18. Indian Message, Calcutta, 1950.
19. Thomas, (P.J.) : Growth of Redesal Finance in India, Madras, 1939.
20. Vakil C.N. : Financial Development in Modern India, Bombay, 1939.
21. Visvesvaraya M. Planned Economy for India Industrialising, Bangalore Press, 1937.
22. Wadia and Merchant: Govt. Economic Problem, Bombay, 1946.
23. Visvesvaraya M. Nation Building : A Five Year Plan for the Provinces, Bangalore Press, Banglore, 1937.
24. Reconstructing India, P.S. King & Son. Ltd., London, 1920.
25. Industrialising India : Constructive Policis and Plan, Bangalore Press, Bangalore, 1937.
26. Naorji Dadabhai : Poverty and Un-British Rule in India JiWan Jonnanschien, London, 1901.


రచయిత

ఆచార్య అప్పిరెడ్డి

BRAOU

# భాగం-23: వలస కాలంలో భారతదేశంలో ఆర్థికాభివృద్ధి

**23.0 లక్ష్యాలు**

**23.1 పరిచయం**

**23.2 భూస్వామ్య పద్ధతులు**

**23.3 కొన్ని ప్రధానమైన వ్యవస్థాగతమైన మార్పులు**

**23.4 సారాంశం**

**23.5 నమూనా పరీక్షా ప్రశ్నలు**

**23.6 పదకోశం**

**23.7 ఉపయుక్త గ్రంథాలు**

## 23.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని మీరు చదివిన ఈ క్రింది విషయాలు అర్థం చేసుకొంటారు.

- బ్రిటిష్ వలస ప్రభుత్వాలు భారతదేశం పట్ల వారు అనుసరించిన ఆర్థిక విధానాలైన భూస్వామ్య పద్ధతులు, వివిధ వ్యవస్థాపరమైన మార్పులు.
- సైన్యాన్ని పెంపొందించడానికి, పరిపాలనయంత్రాంగాన్ని, వ్యాపారమార్గాలను పటిష్టపరుచుకోవడానికి అనుసరించిన బ్రిటిష్ వలస ఆర్థిక విధానాలు.
- భారతదేశ సంపదను దోచుకొని వారి దేశాలకు తరలించడానికి బ్రిటిష్‌వారు అనుసరించిన ఆర్థిక విధానాలు.

B R A O U

## 23.1 పరిచయం

భారతదేశం ఈనాడు ఎదుర్కొంటున్న అనేక రాజకీయార్థిక సమస్యల జాడలు బ్రిటిష్‌వారి వలస ప్రభుత్వ విధానాల్లో స్పష్టంగా గోచరిస్తాయి. దాదాపు రెండు శతాబ్దాలకు పైబడిన సుదీర్ఘకాలంలో భారతదేశపు స్వయం సమృద్ధి వ్యవస్థ మరుగున పడింది. పెట్టుబడిదారీ విధానపుటంచులలో చిక్కుకున్న మన ఆర్థిక వృద్ధి, వికాసం సన్నగిల్లి వారి దోపిడీ విధానాలకు తోడ్పడిందే కాని భారత ప్రజానీకపు ఆర్థికాభివృద్ధికి తోడ్పడలేకపోయింది. బ్రిటిష్ సామ్రాజ్యం మన దేశానికి శాంతిని, సుస్థిరపాలనయంత్రాంగాన్ని ఏర్పాటు చేయగలిగిందేకాని ఆర్థిక సౌభాగ్యాన్ని సమకూర్చలేకపోయిందనీ, స్వదేశీ పరిశ్రమలు అడుగున పడిపోయాయని, శిస్తుల భారంతో రైతులు కుంగిపోయారని ప్రముఖ ఆర్థిక చరిత్రకారులు రమేశ్చంద్రదత్ ఈ శతాబ్దారంభంలో వివరించారు. ఇట్లాంటి ఆర్థిక వెనుకబడినతనాన్ని (Economic backward-

ness) విశ్లేషించి, దానికి కారణాలను తెలుసుకోడమే ఈ భాగపు ప్రధాన ఉద్దేశం. ఆర్థిక చరిత్రకారులు వలస విధానం ప్రభావాలను గురించి విశ్లేషించిన వివరాలు, భావాలు ఆధారంగా ఈ భాగాన్ని రూపొందించడమైంది.

భారతదేశపు వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న చిరకాల స్తబ్దత (Secular Stagnation) మనందరికీ తెలిసిన విషయమే. వ్యవసాయ రంగంలో నెలకొన్న వ్యవస్థాగతమైన క్షీణత (Structural deterioration) ఈ స్తబ్దతకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. వ్యవసాయ నిర్మితి (Agrarian structure) మనకు దాని ఉత్పత్తి నిర్మాణాన్ని (Production Framework), భూస్వామ్యాన్ని (Land Ownership), కౌలుదారీ విధానాలను (Tenancy) వ్యవసాయ కూలీలకు లభించిన వేతనాలను, వ్యవసాయోత్పత్తిలో వీరందరి జీవితి విధానాలను తదాంతరంగిక సంబంధాలను తెలుపుతుంది. వీటన్నింటిలోను చోటుచేసుకున్న అభివృద్ధి నిరోధకశక్తులు చేరి వ్యవసాయ రంగం వ్యవస్థాగతమైన క్షీణతకు దారితీశాయి.

## 23.2 భూస్వామ్య పద్ధతులు (System of land tenure)

1793వ సంవత్సరంలో బెంగాల్‌లో ప్రవేశపెట్టిన శాశ్వత శిస్తు పద్ధతి (Permanent Settlement) ప్రకారం బెంగాల్, బీహారు, సంయుక్త రాష్ట్రం (United Provinces)లోని చాలామంది జమీందార్లు, కొందరు మద్రాసు రాష్ట్రంలోని జమీందార్లు తమ తమ హవేలీ (Estate)లకు స్వాములు (Proprietors)గా గుర్తింపు పొందారు. జమీందారులు వసూలు చేసిన శిస్తులో ప్రతి పదకొండుపాళ్లలో పదిపాళ్లను ప్రభుత్వానికి ఉండగా తక్కిన ఒక్కపాలు జమీందారుల వాటాకు మిగులుతుండేది. భూస్వామ్యాన్ని [illegible] ప్రభుత్వానికి శిస్తు చెల్లింపుదారులెవరన్నదే ప్రధానాంశంగాని అసలుకు ఆ భూములను దున్ని పండించే వారెవరన్న విషయాన్ని ఈ శిస్తు వసూళ్ల ప్రభుత్వం పట్టించుకోలేదు. భూమిశిస్తుల మూలంగా వచ్చిన సొమ్మే ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయం కావడం వల్ల, ఈ శిస్తులను బాగా అధికస్థాయిలో స్వీకరించడమే వీరి ధ్యేయమైనయింది. ప్రధాన నదులకు అడ్డంగా వీరు నిర్మించిన ఆనకట్టలు, [illegible]వారుదల వనరులు ఇందుకు ఉద్దేశించినవే. వ్యాపారులుగా భారతదేశానికి వచ్చి దేశానికి సార్వభౌమ పాలకులుగా రూపాంతరం చెందిన బ్రిటిష్‌వారు సువిశాల దేశంలోని వివిధరకాలైన భూస్వామ్య విధానాలను కొన్ని క్లుప్తమూసలలోకి కుదించి ఆయా ప్రాంతాలలో బాగా పాతుకుపోయిన జమీందార్లను లేదా గ్రామాల్లోని భూస్థితి ఉన్న తలమానిక సంపన్న రైతులకు వారి వారి పరిధులలో పెత్తందార్లుగా గుర్తించారు. తక్కువ వ్యయ ప్రయాసలతో అత్యధికమైన నికర శిస్తు రాబట్టుకోవడమే ఇందులోని ప్రధానోద్దేశం.

BRAOU

శాశ్వతశిస్తు (Permanent settlement) పద్ధతి అనుకొన్నంత సాఫీగా నడవలేకపోయింది. చాలామంది జమీందారులు, హవేలీదారులు (Estate Owners) ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తు మొత్తాలను సకాలంలో జమకట్టలేకపోయారు. ఇట్లాంటి బకాయిలను జమచేసుకోవడానికి నిత్యం వారి వారి హవేలీ (Estate)లను భూవిపణిలో ప్రభుత్వం విక్రయిస్తుండేది. విపణిలోని బేరాలు, మారుబేరాలు చేస్తూ ఒక్కొక్కసారి వేలంపాటలు పెట్టి అధిక పాటదారులకు అట్లాంటి హవేలీలను విక్రయించడం జరుగుతుండేది. ఇట్లాంటి భూస్వాములందరూ కేవలం తమ వాటాలకుగానూ శిస్తు పైకం ఇతర నజరానాల ద్వారా వచ్చే రాశిని పెంచుకోవడంలోనే నిమగ్నులై ఉన్నారేకానీ వ్యవసాయాభివృద్ధి గురించి పట్టించుకోలేదు. వ్యవసాయాభివృద్ధి పనులమీద పెట్టుబడులు హెచ్చించడం కానీ, భూములకు మరమ్మతులు చేపట్టడంగానీ వీరికి లాభదాయకం కాకపోయింది. పెరిగిన ప్రతి పదకొండు పైసల్లో శిస్తు వృద్ధిలో పదిపైసల వాటా ప్రభుత్వానికి చేరటమే ఇందుకు కారణం. వ్యవసాయాన్ని, దేశపు పాడిపంటలను వృద్ధిచేయడంలో జమీందార్లు, హవేలీదార్లు విధిగా శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించలేదు.

ఇట్లాంటి 'శిస్తుల మీద శ్రద్ధ' విధానాల పట్ల భూమిని స్వయంగా దున్ని సాగుచేసే రైతులు పాలకాపుల స్థాయికి (Tenants) దిగజారిపోయారు. జమీందార్లు, వారి బంట్రోతులు, గుమస్తాలు, ఇతర జమీందారీ అనుయాయుల దయాదాక్షిణ్యాలతో వీరి బతుకులు ముడిపడి వుండేవి. జమీందార్లు, వారి తాబేదార్లు యథేచ్ఛగా సాగుదార్లను

తొలగించి భూములను గుంజుకుని యాతనల పాలు చేయడానికి వారికి ఎన్నో అధికారాలుండేవి. న్యాయస్థానంలో ప్రమేయం లేకుండానే సాగుదారుల ఆస్తులను గుంజుకోవడం, వారి చరాస్తులను జప్తుచేయటం, అరకలను ఆపుట, విడుచుట, పశువులను మేతకు పోకుండా అడ్డగించడం, చివరకు వీరిని బంధించి వ్యక్తిగతమైన బాధలకు గురిచేయడం మొదలైనవెన్నో అమానుష చర్యలు, ఎన్నో వేధింపుల కమిషన్ నివేదికల్లో **(Torture Commission)** నివేదికల్లో బయటపడ్డాయి. శిస్తుపైకమే కాకుండా నజరానాలు, శిస్తేతర మామూళ్ళు అడిగినప్పుడంతా కోరిన మొత్తాలలో చెల్లించలేకపోయిన పాలికాపులు, పాగదార్లు అధికరేట్ల ప్రకారం శిస్తును చెల్లించవలసి రావడమే కాక అనేకసార్లు భూస్వామ్య వర్గపు తాబేదార్లు కోపతాపాలకు గురికావలసి వచ్చేది. ప్రభుత్వానికి నేరుగా శిస్తు జమకట్టే జమీందార్లకు అసలైన భూమిసాగుదార్లకు, మధ్యలో అనేక శ్రేణుల శక్తులెన్నో ఈ 'శిస్తులమీద శ్రద్ధ' విధానాల మూలంగా ఉద్భవించి గ్రామీణ ప్రజానీకాల్లో అక్రమాలను సృష్టించి రచ్చలకు, రావిళ్లకు దారితీశాయి. రైతులు తాము సంవత్సరమంతా కష్టించి పండించిన సస్యాదులలో చాలా భాగం ఇట్లాంటి అనుత్పాదకులు జేబులలోకి చేరుతుండేదని గ్రహించి కూడా నిస్సహాయులుగా ఉండాల్సివచ్చేది. వీరిలో ప్రబలిన ఎనలేని భోగలాలసత్వం, ఆర్థిక సంపదనలను, ప్రభుత్వం వీరి శిస్తు చెల్లింపు శక్తికి గీటురాయిగాను, అవసరమైనపుడు పెద్దమొత్తాల్లో నీతిబాహ్య విధానాల ద్వారా సొమ్ము చేసుకోవడానికి పునాదిగానూ తీసుకున్నారేకానీ, బడుగు రైతులు తగిన తిండిబట్టలకు నోచుకోకపోయింబవళ్లు శ్రమించి, ఆర్జించిన సంపదంతా ఇట్లాంటి భోగలాలస విలాసాలకు వెచ్చించడం జరుగుతూ ఉందన్న దృక్కోణాంశంతో ప్రభుత్వం ఈ విషయాలను చూడలేదు. వాస్తవం తెలిసి కూడా కొందరు ఆంగ్లేయాధికారులు ఈ విషయాలను పట్టించుకోలేదు.

భారతదేశమంతటా బెంగాల్‌లో మాదిరిగానే జమీందారీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి బ్రిటీషుపాలకులు ప్రయత్నించారు. సంపన్నులు, విధేయులై ఉండి జమీందారీ వ్యవస్థకు అనుకూలురైన ఉన్నత భూస్వాములు బెంగాలేతర రాష్ట్రాలలో వీరికి దొరకలేదు. మద్రాస్ రాష్ట్రంలో తమకనుకూలురైన కొద్దిమంది జమీందార్లను మాత్రమే హక్కుదారులుగా గుర్తించారు. అత్యధిక ప్రాంతంలో రైత్వారీ వ్యవస్థను (అమరకము) రూపొందించారు. తరువాత బొంబాయి రాష్ట్రంలో కూడా మద్రాస్ పద్ధతిలోనే రైత్వారీ వ్యవస్థను నెలకొల్పారు. రైత్వారీ వ్యవస్థను బీజరూపంలో అలెగ్జాండర్ రీడ్ **(Alexander Reed)** అనే పాలకుడు బారామహల్ (ఇప్పటి సేలం, ధర్మపురి జిల్లాలు) ప్రాంతాలలో ప్రవేశపెట్టి కొన్ని సత్ఫలితాలను సాధించాడు. బారామహల్లో కల్పించిన నికర శిస్తు ద్వారా లభించిన ఆధిక్యతకు ఆకర్షితులైన వలస పాలకులు ఈ విధానాన్ని క్రమంగా దత్త మండలాలకు (రాయలసీమ), ఆటు తరువాత కర్నాటకకు (నెల్లూరు, చెంగల్‌పట్టు, దక్షిణ ప్రాంతాలు) క్రమంగా ఈ రైత్వారీ (అమరకము) విధానాన్ని విస్తరించారు.

భూమి శిస్తుల నుంచి తాము ఆశించినమేరకు నికర ఆదాయం రాలేదన్న నెపంతో మద్రాసు ప్రభుత్వం 19వ శతాబ్దపు మొదటి దశాబ్దంలోనే రైత్వారీ వ్యవస్థను పెట్టివేసి గ్రామవారీ శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కొక్క గ్రామపు శిస్తును వేలంవేసి అత్యధిక పాటదారునికి ఆ గ్రామపు శిస్తువు వసూలు చేసే హక్కులను అమ్మివేశారు. గ్రామవారీగా శిస్తులను బదలాయించే పద్ధతి ఈ ప్రాంతాలకు కొత్తదేమీ కాకపోయినా ఈ కొత్త పాటదారులు సొమ్ముకు ఆశించిన గ్రామేతరులు అయినందువల్ల, పూర్వ ప్రభుత్వాలనుసరించిన పట్టు విడుపులు, గమనికలు బ్రిటీష్ పాలకుల విధానం వల్ల, రైతులు అనేక యాతనలకు గురికావలసి వచ్చింది. రైతుల విషాద గాథలను స్వయంగా విని, విశ్లేషించిన సర్ థామస్ మన్రో **(Sir Thomas Munro)** బాగా మెరుగుపరచి రూపొందించిన రైత్వారీ వ్యవస్థను (అమరకము) 1820లో మద్రాసు రాష్ట్రమంతటిలో పునఃప్రవేశపెట్టాడు. ఈస్టిండియా కంపెనీ వారి శిస్తు ప్రయోగాల సరళిలో, కొన్ని మార్పులు, చేర్పులు పొందిన మన్రో రైత్వారీ విధానం (అమరకము) మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలోను, వీటి చుట్టుప్రక్కల ఉన్న దక్షిణాది ప్రాంతాలలోను ప్రభుత్వ ఆమోదం పొందిన భూమి శిస్తు విధానంగా 1850 ప్రాంతానికి పూర్ణరూపం దాల్చిందని చెప్పవచ్చు.

దక్షిణాదిక ప్రవేశపెట్టిన రైత్వారీ అమరకం ఇంగ్లాండ్ అనుసరిస్తున్న భూమి, ఆస్తుల మీద వ్యక్తిగతమైన (ప్రయివేట్) హక్కుల ననుసరించి రూపుదిద్దుకొంది. సాగుదారు భూమిపై వ్యక్తిగత స్వామ్యం పొందుతూ, ప్రభుత్వం తన

BRAOU

భూములపై విధించిన శిస్తులను, దానికి సంబంధించిన ఇతరత్రా పన్నులను కలిపి చెల్లించడానికి బాధ్యుడై ఉండాలి. వ్యక్తిగతమైన భూస్వామ్య హక్కులు భారతదేశంలో అపూర్వమైనవనీ, ఇందువల్ల మధ్యవర్తుల బెడదలు ప్రజలకు, ప్రభుత్వానికి ఏమాత్రం ఉండబోవనీ, ఇదివరలో మధ్యవర్తులకు వృధాగా పోతున్న సొమ్ములో చాలా భాగం ప్రభుత్వ ఖజానాకు జమకాగలదనీ, ఇకమీదట ప్రజలు ముఖ్యంగా రైతులు మధ్యవర్తుల వేధింపులకు గురికావవసరంలేదని వలస పాలకులు అభిప్రాయ పడ్డారు. ప్రతి వ్యక్తి, కుటుంబాల కష్టార్జితం తగినంతగా వారికే నేరుగా చెందటం వల్ల వారు అత్యధికంగా కష్టించి పాడి పంటలను అధికంగా పెంచగలరని, ప్రకృతి వనరులను తగు మోతాదుల్లో ఉపయోగించి అర్థసంపదలను పెంపొందించ గలరని తద్వారా భూమి శిస్తులు, శిస్తేతర ఆదాయం అధిక మొత్తాలలో ప్రభుత్వానికి సమకూరగలదని అప్పటి పాలకుల అంచనాలు సూచిస్తున్నాయి.

రైతుస్వామ్య (Peasant proprietorship)మే తమ ధ్యేయమని ప్రభుత్వం చాటినా, అందుకు భిన్నమైన వ్యవస్థలను వారు వివిధ తరహాలలో, అనేక రాష్ట్రాలలోను, ప్రాంతాలలోను ప్రవేశపెట్టింది. పంజాబులోను, సంయుక్త రాష్ట్రాలలోను చాలావరకు గ్రామస్వామ్యపు పేరుతో మహల్వారీ పద్ధతిని ప్రవేశపెట్టింది. సాంప్రదాయంగా ఉన్న జాగీర్‌దారీ వ్యవస్థ, దాని రూపాంతరాలు, బాహాటంగా కొన్నిచోట్ల, లోపాయికారీగా కొన్నిచోట్ల కొనసాగుతూ వచ్చాయి. సంపన్నులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకొని, వారి యథేచ్ఛలను కొంతవరకు సాగనిచ్చి తగిన సమయాల్లో తమ పలుకుబడిని, ఆధిపత్యాన్ని బలాయించుకొని శిస్తులు శిస్తేతర మార్గాల ద్వారా నికరాదాయాలను వృద్ధి చేసుకోవడమే వీరి అభిమతంగా ఉండేది. భారాన్ని మోయలేక ఎదురు తిరిగిన సన్నకారు శక్తులను అనేక విధాలుగా అణచివేసినా, బలమైన కొన్ని తిరుగుబాట్లతో పాలకులకు భంగపాటు తప్పలేదు.

వలస ప్రభుత్వపు రాజకీయార్థిక చర్యలు హేతుబద్ధంగా లేకపోగా ప్రజానీకాన్ని దోచుకొనేదిగా ఉన్నాయని గ్రహించిన కోపోద్రిక్తులంతా ఏకమై చేసిన గొప్ప తిరుగుబాటు 1857వ సంవత్సరపు సిపాయిల తిరుగుబాటు. ఇందుమూలంగా తమ పాలనకు పునాదులు కదిలిపోయాయని గ్రహించిన ప్రభుత్వం భారతదేశం పట్ల తమ రాజకీయార్థిక విధానాలను, తత్సంబంధమైన భూస్వామ్య విశేషాధికారాలన్నీ తాలూకాదార్లకు సంక్రమించాయి. సాగుదార్ల హక్కులు గంగలో కలిశాయి. 1859 సంవత్సరపు బెంగాలు చట్టం అనుసరించి అప్పటికే ఉత్తర భారతదేశంలోని అధిక ప్రాంతాలలో అమలులో ఉన్న ద్వాదశ వర్షపు స్వాధీనతా (Twelve years' occupancy) హక్కులను గుర్తించటానికి ఔధ్ (అయోధ్య) మొదలైన చీఫ్ కమిషనర్లు నిరాకరించారు.

B R A O U

భారతదేశంలో తిష్టవేసిన వలస ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన భూమిశిస్తుల విధానానికిగాని, వసూళ్ళ పద్ధతులకుగాని లేదా సహేతుకమైన రాజకీయార్థిక సూత్రాలకుగాని కట్టుబడి ఉన్నట్లు తోచదు. ఏ విధానాలైతే తమకు భూమి శిస్తుల ద్వారా అత్యధిక నికరాదాయ మొత్తాలను ఒకకూర్చగలవో అట్లాంటి విధానాలను మాత్రమే వీరనుసరించారు. భూమిని సేద్యం చేయటంతో వచ్చే గరిష్టార్థిక కౌటాకం (Maximum economic rent) పూర్తిగా శిస్తుల ద్వారా వసూలు చేస్తున్నట్లు రమేష్‌చంద్రదత్ పేర్కొన్నారు. ధాన్యం మొదలయిన ఫలసాయం ధరలు హెచ్చినపుడు అట్లాంటి మిగులును హెచ్చించిన శిస్తురేట్ల ద్వారాగాని, లేదా ఏదో ఒక అదనపు పన్ను ద్వారా గాని గుంజుకోడానికి ప్రభుత్వమెప్పుడూ సిద్ధంగా ఉండేది. ఉదాహరణకు, 1860-69 దశాబ్దంలో అమెరికాలోని అంతర్యుద్ధం కారణంగా భారతీయ పత్తి ధరలు అపూర్వంగా హెచ్చుటం గమనించిన ప్రభుత్వం దేశంలోని పత్తి సాగుబడి భూములతోబాటు భూమిశిస్తు రేట్లన్నిటిని నిర్హేతుకంగా హెచ్చించింది. అయితే ఇదే వలస ప్రభుత్వం 1826-1854 మధ్య కాలంలో సంభవించిన సుదీర్ఘ సంక్షోభం (prolonged depression) మూలంగా నానా వేతనాలు పడుతున్న రైతాంగం మీద దయతలచలేదు. కించిత్తు కూడా శిస్తురేట్లను తగ్గించలేదు. తమకు తెలియనట్లుగా పట్టనట్లుగా మిన్నకుండింది.

కంపెనీ నుంచి భారతదేశపు పాలన రాచరికాని (Crown)కి బదలాయించిన వెంటనే శిస్తుల భారం ఉధృతమైంది. రహదారులు, రైల్వేలు, తంతి తపాలాలు, నదుల మీద ఆనకట్టలు మొదలైన ఆధునిక నిర్మాణాలను చేపట్టామనే

నెపంతో, పరిపాలనా సుస్థిరతకయ్యే వ్యయం పెరిగిందన్న సాకులు చూపించి అప్పటికున్న పన్నుల రేట్లను పెంచటమేగాక చాలా కొత్త సుంకాలను విధించినట్లుగా మామిడిపూడి వెంకట రంగయ్యగారు వ్రాశారు. కొత్తగా విధించిన ఆదాయపు పన్ను (Income tax) ద్వారా అనుకొన్నంత నిరకరాశి లభించినందువల్ల సాంప్రదాయకమైన భూమిశిస్తు మీద ఏమాత్రం పట్టు సడలించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోయింది. తదనుసారంగా బెంగాల్‌లో వలెనే సంయుక్త రాష్ట్రాలలో శాశ్వత శిస్తు పద్ధతిని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన (proposal) ప్రభుత్వం 1883లో తోసిపుచ్చింది. ఒక్క నీటివనరుల అభివృద్ధి తప్ప ప్రభుత్వం నిర్మించిన మిగతా సాధనాలేవీ రైతులకు ప్రత్యక్షంగా ఏటువంటి దోహదకారులు కావన్న సత్యాన్ని పాలకులు అంగీకరించారు. శిస్తులు చెల్లించటానికి గాను అప్పులు చేసి ఋణగ్రస్తులైన జీవనాన్ని గడుపుతున్న బడుగు రైతాంగం వాహన ఛార్జీలు చెల్లించి, పట్టణాలకు సుదూర ప్రాంతాలకు ఎట్లా ప్రయాణించగలరన్న ఆర్థర్ థామస్ కాటన్ వాదాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఇట్లాంటి ఆలోచనలు ప్రభుత్వానికి నష్టదాయకాలని వదిలివేశారు.

## 23.3 కొన్ని ప్రధానమైన వ్యవస్థాగతమైన మార్పులు (Chief Structural Changes)

యావద్భారతంలో ప్రముఖంగా వ్యవస్థీకరణను పొందిన జమీందారీ, రైత్వారీ, మహల్వారీలుగా పిలువబడుతున్న త్రివిధ భూస్వామ్య వ్యవస్థలు (Land Tenures) కొన్ని అపూర్వమైన మార్పులు తేవడం మూలంగా మన సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగి ఒకే మదిరి ఆర్థికపరమైన వర్గ స్పృహ (Class Consciousness)కి దారితీసింది. చాలావరకు సాగుబడి భూములు, ఒక్కొక్కసారి హవేలీలు, గ్రామాలతో సహా పలు ప్రాంతాలలో వ్యాపారులు, దళారీలు, సంపన్నులైన పెట్టుబడిదారులకు కబ్జా అయిపోయాయి. ఇందువల్ల రాను రాను భాటకాలు, అర్దెల ద్వారా రాబడులు పొందే (Rent receivers) ఆర్జనపరుల సంఖ్య దేశమంతటా అపరిమితంగా పెరగనారంభించింది. ఎంతోమంది వంశపారంపర్యంగా వ్యవసాయం చేసుకొని జీవించే రైతులు పాలికాపు (Tenants)ల స్థాయికి దిగజారారు. ఈ పరిస్థితులన్నీ కలిసి వ్యవసాయ రంగాన్ని తాకట్ల (Mortgages)కు గురిచేయడమే కాక, దేశ ఆర్థిక వ్యవస్థను నానాటికీ కుంగదీసి వలస సామ్రాజ్యాల పారిశ్రామికీకరణకు అవసరమైన ముడి సరుకులను ఉత్పత్తిచేసే హవేలి (estate)లు గాను, వారి నానా పారిశ్రామికోత్పత్తులను హెచ్చు ధరలకు కొని వారికి లాభాలను చేకూర్చే మార్కెట్‌గా భారతదేశాన్ని మార్చివేశాయి. వ్యవసాయ భూమికి మార్కెట్‌లో విలువనాపాదించి దాని వినియోగపు విలువను (Use Value), వినిమయ విలువ (Exchange Value)గా మార్చివేసి మార్కెట్‌లో యథేచ్ఛగా విక్రయించే వస్తువులతో సమానంగా జమకట్టడం వల్ల సంఘంలోని లాభార్జన పరులు సాగు భూములను విస్తారంగా చేజిక్కించుకోగలిగారు. నానాటికీ తీవ్రమవుతున్న వడ్డీ వ్యాపారుల అక్రమాలకు, బాధలకు ఓర్వలేని చిన్న రైతులు భూములను తాకట్లకిచ్చో, లేదా తెగనమ్మో వ్యవసాయ కార్మికులుగా మారారు. మరికొందరు కట్టుబట్టలతో పిల్లలనెత్తుకొని సుదూర ప్రాంతాలకు వలస వెళ్ళినట్లు సాక్ష్యాధారాలున్నాయి. ఇట్లాంటి హింసలు, అక్రమాలు పెద్దఎత్తున సంభవించిన ప్రాంతాల్లో రైతాంగం ఉవ్వెత్తున లేచి తిరుగుబాట్లకు పూనుకొన్న సంఘటనలున్నాయి. 1874-76 కాలంలో విదర్భ ప్రాంతంలో సంభవించిన దక్కన్ అల్లర్లు (Decc-- Riots) ఇందుకొక ఉదాహరణ మాత్రమే.

బెంగాలులోని చిన్న చిన్న హవేలీలను సంపన్నమైన వ్యాపార వర్గాలు చెందిన జోతేదార్లు (Jotedars)గాను గోలుచేసి తిరిగి వాటిని వర్గదారులు (bargadars) అనే పాలికాపులకు, గుత్తగాళ్ళకు, బటాయిగాళ్ళకు ఇచ్చి లబ్ధిపొందుతూ ఉండేవారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసి ఎనలేని సంపదలనార్జించిన వారు కూడా ఇట్లాంటి జోతేదార్లుగా రూపొందారు. భద్రలోక జోతేదార్లు అనేవారు బెంగాలులో చాలా ప్రఖ్యాతి పొందినవారు. వీరి తరువాత బెంగాలులో చెప్పుకోదగిన భూస్వాములు వరుసగా మహాజనులు, చౌదరీలు, ఈ రెండు వర్గాలు చాలా సంఖ్యాబలంతో పాటు, బెంగాలులోని అనేక ప్రదేశాలలో వ్యవసాయ భూములను కొనుగోలుచేసి వర్గదారుల అనే సాగుబడి రైతులకు కౌళ్ళకిస్తుండేవారు.

BRAOU

సంయుక్త రాష్ట్రాలు, బీహార్ ప్రాంతాల్లో కూడా సాగుభూములు రైతేతర (Absentee holders) వర్గాల చేతుల్లోకి విరివిగా మార్పిడి చెందడం వల్ల గ్రామీణ వ్యవస్థలో ముఖ్యంగా వ్యవసాయ రంగంలో, తదనుగుణ్యమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయి. ఒక్క వారణాసి ఇలాకా (province) లోనే దాదాపు 40 నుంచి 50 శాతం సేద్యపు భూమి 1800-1810 మధ్యకాలంలో చేతులు మారి రైతేతరుల ఆధీనంలోకి పోయినట్లుగా తరువాత వేసిన లెక్కలు తెలిపాయి. గంగా పరీవాహక ప్రాంతాలలోని చాలామంది జమీందారులు శిస్తుల బకాయిలలోకి గాను తమ హవేలీలను పాక్షికంగానో లేదా పూర్తిగానో విక్రయించడం జరిగింది. రాజపుత్ర, బ్రాహ్మణ వర్గాల వారిట్లా పోగొట్టుకుంటుంటే అనే మార్గాలలో పరిమితార్జనలు చేయగలిగిన భూమిహార్లు, కాయస్థులు ఇట్లాంటి హవేలీలను కొనుగోలుచేస్తూ ఉండేవారు. 1840-1850 ప్రాంతాల్లో ఇట్లాంటి మార్పులు అధికంగా జరిగినట్లు తెలుస్తున్నది. ఈ కొత్త భూస్వాముల్లో భూమిని స్వయంగా దున్ని పండించేవారు ఎవరూ లేరు. చాలా మంది తమ భూములను షిక్మీలు అనే పాలికాపులకు కౌళ్ళకిచ్చి తాము బస్తీలలోను, పెద్ద నగరాలలోను బంగళాలు నిర్మించుకొని భూమి కౌళ్ళ నుంచి వచ్చే అనార్జిత ఆదాయం (unearned income)తో సుఖంగా కాలం గడుపుతుండేవారు. సంయుక్త రాష్ట్రాలలోని ఇతర ప్రాంతాలలో కూడా పరిస్థితులు ఇంచుమించుగా వారణాసి ఇలాకాలో మాదిరిగానే ఉండేవి.

ఆదిమజాతుల ప్రజలు అధికంగా నివశిస్తున్న ఛోటానాగపూర్ ప్రాంతాల్లోని సమష్టి భూస్వామ్య, సమష్టి జీవన వ్యవస్థలు, వలస పాలకుల విధానాల ధాటికి వెంటనే గురికాకుండా నిలదొక్కుకొని ఉండగలిగినా 19వ శతాబ్ది చివరకు అవి కూడా కూలిపోవడం మొదలయింది. ఆదిమేతర (Non-tribal) భూస్వాములు సస్యయోగ్యమైన భూములన్నింటినీ కొనుగోలుచేసి ఆదిమవాసి సాగుదార్లను పాలికాపులుగా మార్చివేశారు. మిగిలిన ఆదిమవాసులు అడవులలో లోతట్టు ప్రాంతాలకు కదిలిపోవడమో లేదా వీలున్నచోట్ల వ్యవసాయ కూలీలుగా రూపొందడమో జరిగింది. వారిలో కొందరు మాత్రం దగ్గరలోని బస్తీలకు వెళ్ళగా మరికొందరు కలకత్తా వంటి మహానగరాలలోని మురికివాడలకు చేరారు. ఈ కొత్త భూస్వాములలో కొంతమంది భూమి కౌళ్ళ ద్వారా డబ్బు సంపాదించడమే కాక ఆదిమవాసుల సహాయంతో అడవిలో దొరికే వస్తువులను సేకరించి వ్యాపారం చేస్తుండేవారు. కలపకు, ఇంధనానికి గిరాకీ పెరగడంతో వీరు అటవీ వృక్షాలను నరికించి పట్టణాలకు ఎగుమతి చేస్తుండేవారు. వీరు నవీన నాగరికత రహస్యాలను తెలుసుకోవలేకపోయిన ఆదిమవాసులు తమ భూములను పోగొట్టుకోవటమేగాక, ఆ భూములకు సత్తువనిచ్చి, తమ జీవితాలకవసరమయ్యే సకల ఆహార పదార్థాలను సమకూర్చే అడవులను తామే స్వయంగా నరికి, కాల్చి ధ్వంసం చేయనారంభించారు.

వలస పాలనా కేంద్రాలైన మహానగరాలు, ముఖ్యంగా కలకత్తా, మద్రాసు, బొంబాయి, కరాచీ, రంగూన్, కొచ్చిన్ మొదలైనవి వ్యాపార కేంద్రాలుగాను, రేవు పట్టణాలుగాను, పశ్చిమ నాగరికతను ప్రజ్వరింపజేసే కేంద్రాలుగాను అభివృద్ధి చెందాయేగాని, భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలు మాత్రం నానాటికి కృశించిపోయే వ్యవసాయార్థిక వ్యవస్థతో పాటు వలసపాలన తాకిడిని తట్టుకోలేక ఆర్థికంగా బలహీనపడి అనేక సందర్భాలలో దివాలాకోరుల దివాణాలుగా తయారయ్యాయి. భారతీయ గ్రామాలలో చిన్న రైతులు, పెద్ద రైతులు, కౌలుదార్లు, పాలికాపులు, వ్యవసాయ కూలీలు వీరి మీద ఆధారపడి జీవించే వివిధ వృత్తులవారు ఎంతవరకు దిగజారిపోయారు. ఎట్లాంటి రూపాంతరాలు పొందారు, వీరి మధ్య ఉత్పత్తి పంపిణీ సంబంధాలు ఎట్లా మార్పు చెందాయి అనే విషయాలను మనమిక్కడ చర్చించడంలేదు. వ్యాపారం, వాణిజ్యం, రవాణా రంగాలలో వచ్చిన మార్పులను వలస పాలకులు తమ దోపిడి విధానాలకు అనుగుణంగా రూపొందించిన వివరాలను కూడా ఇక్కడ పొందుపరచలేదు.

19వ శతాబ్దపు ద్వితీయార్థంలో భారతదేశంలో చాలా ప్రాంతాల్లో శాంతి పాలనా సుస్థిరతలు నెలకొన్నాయని చెప్పవచ్చు. ఇదే కాలంలో వ్యవసాయోత్పత్తిలో కూడా కొంత అభివృద్ధి కన్పించింది. 1850 వరకు దాదాపు తరిగిపోతున్న నీటి వనరులు పునరుద్ధరించడంతో అనేక నదీలోయ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రాజెక్టుల ద్వారా నీరు సరఫరా చేయబడిన సింధు, గంగ, గోదావరి, కృష్ణ, పెన్నా, కావేరి లోయలలో ఇట్లాంటి వ్యవసాయాభివృద్ధి వ్యాపార సరళి (Commercialisations)లో సాగింది. శిస్తుల రాబడుల స్థిరీకరణకు ఉద్దేశించినవైన ఈ ప్రాజెక్టులు లోయవాసులను కరవు కాటకాల

BRAOU

నుంచి కాపాడటమే కాక వరద బీభత్సాలను కొంతవరకు తగ్గించాయి. పెరుగుతున్న పట్టణాల ఆహారపు అవసరాలను తీర్చగలిగినాయి. గ్రామీణుల ఆదాయాలు కొంతవరకు పెరగటమేకాక భూమి ధరలతో బాటు వీరి స్థిరాస్తుల విలువలు బాగా పెరిగాయి. ఇట్లా వ్యాపార సరళిలో వ్యవసాయాభివృద్ధి జరిగిన ప్రాంతాల్లో విద్య కూడా కొంతవరకు ముందుకు సాగింది. నవీన నాగరికతతో ప్రజా చైతన్యం కూడా పెరిగిందని చెప్పవచ్చు.

ప్రస్తుత శతాబ్దం అర్ధభాగంలో (1900-47)పై వృద్ధి కొనసాగలేదు. ముందటి అర్ధశతాబ్దిలో కొంతవరకు హెచ్చిన వ్యవసాయ కార్మికుల వేతనాలు ప్రస్తుత శతాబ్దారంభం నుంచి తగ్గుముఖం పట్టాయి. నీటి వసరులు లేని ప్రాంతాల వారు కరవు కాటకాలకు గురికావడం తప్పలేదు. స్వేచ్ఛా వ్యాపారుల మార్కెట్ల ద్వారా ఆహార పదార్థాలను దిగుమతి చేసుకొనే సదుపాయాలున్నప్పటికీ వాటిని కొనుగోలు చేయగలిగిన శక్తి బీద ప్రజలలో కొరవడింది. అయితే ఈ శతాబ్దపు అర్ధభాగంలో పరిమితమైన పారిశ్రామికాభివృద్ధి జరిగింది. 1921 నుంచి వేగంగా పెరుగుతూ ఉన్న జనాభాతో బాటుగా ప్రభుత్వ విధానాల మూలంగా వచ్చిన వ్యవస్థాపరమైన మార్పుల వల్ల దండిగా హెచ్చిన నిరుద్యోగులందరికీ తగిన ఉపాధులను సమకూర్చ లేకపోయినా, ఈ కొద్దిపాటి పారిశ్రామికీకరణ భారతీయులకు పారిశ్రామిక విప్లవపు స్వభావాలను తెలుసుకోడానికి ఉపయోగపడింది.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో సంభవించిన రెండు అతి ముఖ్యమైన సంఘటనలేమిటంటే i. ఆర్థిక మాంద్యత, దాని పరిణామాలు **(world depression)**, ii. రాష్ట్రస్థాయి స్వపరిపాలన **(Provincial autonomy)** రెండు ప్రపంచ యుద్ధాలు ఆర్థిక మాంద్యం అనేవి భారతదేశానికి బాహ్యసంఘటనలైనప్పటికీ వీటి పరిణామాలు మాత్రం మన ఆర్థిక వ్యవస్థను ఎంతో కలవపరిచాయి.

వ్యవసాయోత్పత్తుల ధరలమీద ఆర్థిక మాంద్యం ప్రభావాన్ని మనం రెండు విధాలుగా చూడవచ్చు. పర్యవసానం వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోవడం కాగా, పర్యవసానం ఈ ధరలు వ్యవసాయేతర వస్తువుల ధరలకంటే ఎక్కువగా దిగజారడం. ఇందుమూలంగా వ్యవసాయదారుల నికరాదాయం తగ్గిపోవడమేకాక వ్యవసాయేతరుల కంటే వీరిది దారుణ దుస్థితి అయింది. 1929-1934 పంచవార్షికంలో వివిధ భారతీయ రాష్ట్రాల్లో ఫలించిన వ్యవసాయ ఫలాల ధరలు ఈవిధంగా పడిపోయాయి.

B R A O U

### పట్టిక 1 : వివిధ రాష్ట్రాల్లో ప్రధాన వ్యవసాయ పంటల విలువ (లక్షల రూపాయల్లో)

| రాష్ట్రం .. | 1928-29 | 1931-32 | 1932-33 | 1933-34 |
|---|---|---|---|---|
| మద్రాసు .. | 18078 | 10125 | 9933 | 8317 |
| బొంబాయి .. | 12052 | 6656 | 8386 | 6052 |
| బెంగాలు .. | 23258 | 10671 | 9054 | 9556 |
| సంయుక్త రాష్ట్రాలు .. | 14052 | 9221 | 9101 | 8565 |
| పంజాబు .. | 7678 | 3749 | 4853 | 4011 |
| బర్మా .. | 6338 | 2920 | 2945 | 2326 |
| బీహారు, ఒరిస్సా .. | 13517 | 7105 | 5655 | 5463 |
| మధ్య రాష్ట్రాలు .. | 6877 | 3242 | 3540 | 3033 |
| మొత్తం | 101851 | 53689 | 53467 | 47323 |

మూలము: G.R. Gadgil, Industrial Evolution of India (P.Xvii)

భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తు సముదాయం విలువ దాదాపు సగానికి పడిపోయినా మనదేశంలోకి దిగుమతయ్యే వస్తు సముదాయం విలువ మాత్రం ఆ స్థాయికి పడిపోలేదు. తత్ఫలితంగా రైతులు పంచవార్షికంలో అధికంగా నష్టపోయారు. ధరలలో సంభవించిన ఈ రకమైన దిగజారుడు (Obsolute fall) మూలంగా రైతుల నికరాదాయం తగ్గడమే కాదు, అప్పులు, వడ్డీ, శిస్తు మొదలైన స్థిరరాశుల (fixed amounts) భారం అధికమయింది. స్పష్టంగా చెప్పాలంటే, వ్యవసాయేతర ఉత్పత్తుల కొనుగోలుకు చెల్లించవలసిన వ్యవసాయోత్పత్తుల రాశి పెరిగింది. భారతదేశంలోని పలు గ్రామాల్లోను, ప్రాంతాల్లోను నివసించే రైతులకున్న పై స్థాపిత రాసుల పరిమాణాన్ని బట్టి వ్యక్తిగతంగా వారి వారి మీదపడిన ఆర్థిక భారాన్ని (economic burden) లెక్కకట్టవచ్చు. మద్రాసు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు సంబంధించి శ్రీ కె. జి. [illegible] ఇట్లాంటి లెక్కలను కట్టారు. ఇతర భారతీయ ప్రాంతాలకు సంబంధించి ఇట్లాంటి లెక్కలు చాలా [illegible] ఉన్నాయి.

పెరిగిన అపారమైన ఆర్థిక వ్యాకులతా భారాన్ని మోస్తున్న భారతీయ రైతులకు అప్పటి బ్రిటిషు ప్రభుత్వమేమైనా చేయూతనిచ్చిందా, ఊరట కల్గించిందా, అప్పటికి వారి విధానాలు ఎట్లా ఉండేవి అనే అంశాలను కొంతవరకు ఇక్కడ పరిశీలిద్దాం. ధరలకు సంబంధించినంతవరకు రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉత్పత్తి నియంత్రణ విధానం (Policy of production control) లో కూడా ప్రభుత్వం గట్టి చర్యలేవీ అమలు చేయలేదు. పాలకుల తాత్సారం ఇందుకొక కారణం. ఒక్క సంయుక్త రాష్ట్రాలను మినహాయిస్తే మిగతా చోట్ల ప్రభుత్వం శిస్తు, గిరాకీలో స్వల్పమైన రాయితీలు మాత్రమే ఇచ్చింది. ఋణభారానికి సంబంధించి కూడా ప్రభుత్వం ప్రత్యక్ష చర్యలేమీ తీసుకోలేదు. సంయుక్త, మధ్య రాష్ట్రాలలో ప్రభుత్వం చేసిన ఋణస్వాంతన చట్టాలు (Debt Conciliation Acts) చెప్పుకోదగిన [illegible] అయితే ఇతర రాష్ట్రాల్లో ఇవి కూడా లేకపోయాయి, ప్రభుత్వం ఈ తరుణంలో వారికి వచ్చే నికరాదాయాన్ని స్థిరీకరించుకోవడం లేదా పెంచుకోవడంలో నిమగ్నమై ఉండింది.

ఆర్థిక మాంద్యం వల్ల కలిగిన కష్టాలు దాదాపు తగ్గుముఖం పట్టిన తర్వాతనే 1936-37లో వివిధ రాష్ట్రాల్లో ప్రజా [illegible]లు వెలిశాయి. వీటిని మాఫీ చేసే దిశలో వెంటనే ఎట్లాంటి విధానాలననుసరించాలనేది ఈ కొత్త పాలకులకు [illegible] దేశాలలో అంటే పశ్చిమ దేశాల్లో అనుసరించిన విధానాలను కొన్నింటిని తీసుకొని వీరు మన స్థితిగతుల కనువుగా మలచడానికి ప్రయత్నించారు. ఋణాల [illegible] గడువును పొడిగించడం మొదలైన కొత్త రాష్ట్రస్థాయి ప్రభుత్వాల విధానాలు మెరుగైనవే అయినప్పటికీ, 1930-34 మధ్యకాలంలో చేపట్టవలసిన విధానాలు [illegible]37 సంవత్సరంలో ప్రారంభించటం వల్ల రైతులకు గొప్ప ఉపశమనమేమీ కలగలేదు. తాత్కాలికమైన వీరి విధానాల [illegible]నికి ఎట్లాంటి శాశ్వతపు మేలును కలిగించలేకపోయాయి. ఈ లోపల 1939లో ప్రారంభమైన రెండో ప్రపంచ యుద్ధం మూలంగా వీరి ప్రభుత్వాలు రద్దయిపోయాయి. అయితే ఈ సందర్భంగా ప్రజానీకంలో మొలకెత్తిన ఆశలు పెల్లుబికిన చైతన్యం మాత్రం వారి ఆర్థిక సంకటాలను చాలావరకు మరిపించాయి.

వ్యవసాయ రంగంలో ఈ దశలో కొంత ఊరట కలిగించింది. ప్రయోజనాత్మకమైన కౌలుదారీ చట్టం. బ్రిటిషు వారి ఆధిపత్యం నెలకొనటానికి ముందున్న క్రమాన్ని కొంతవరకు అనుసరించినా, 20వ శతాబ్దంలో చేసిన కౌలుదారీ చట్టాలు చాలావరకు కౌలుదారీ రైతులకు ఆక్రమిత (occupancy) హక్కులివ్వడానికి ఉద్దేశించినవి. చాలా రాష్ట్రాలలోని బడుగువర్గాల రైతుల కొంతవరకు స్థిరపడగలిగినా, కౌలుదారీ అంతస్తులు మాత్రం అదృశ్యం కాలేదు. అయితే ప్రజాప్రభుత్వాలు చేసిన చట్టాల మూలంగా కౌలురేట్లు (Rentalrates) మాత్రం చాలావరకు నియమబద్ధమయ్యాయి. బొంబాయి, సంయుక్త, మధ్య, బెంగాలు, మద్రాసు రాష్ట్రాలలో ఇటువంటి చట్టాలు 1930 తరువాత వచ్చాయి. కానీ 1939 తరువాత ప్రపంచ యుద్ధం మూలంగా పెరిగిన ధరలు, ఇతర అస్వస్థతల వల్ల ఈ చట్టాలు చాలా వరకు మరుగున పడిపోయాయి. 1947 దరిమిలాగాని పూర్తి వ్యవస్థాపరమైన మార్పులు జరగలేదు.

భారతదేశంలో అప్పుడే పుంజుకొంటున్న సహకార వ్యవస్థ ఆర్థిక మాంద్యం వల్ల చాలా దెబ్బతినింది. అయితే

BRAOU

ప్రపంచంలోని చాలా దేశాలలో ముఖ్యంగా బాధ్యతాయుతమైన ప్రజా ప్రభుత్వాలు ఉన్న దేశాలలో సహకార వ్యవస్థ ప్రభుత్వ మద్దతుతో నిలదొక్కుకుంది. భారతదేశంలో మాత్రం అట్లాంటి ప్రభుత్వ మద్దతు శూన్యం. రైతులతో బాటు వారి సహకార వ్యవస్థలు కూడా వారి సొంత సాధన సంపత్తుల మీద ఆధారపడవలసి రావడం వల్ల మాంద్య ప్రభావానికి తట్టుకోలేని సహకార వ్యవస్థ చాలావరకు అడుగువపడిపోయింది.

## పట్టిక 2: భారతదేశపు ప్రత్తి – మాలు వస్తువుల దిగుమతి ఉత్పత్తి, వాడకం 1926–27 నుంచి 1936–37 వరకు

| సంవత్సరం | నికర దిగుబడి (కోట్ల గజాలు) | మిల్లుల నుంచి (కోట్ల గజాలు) | చేనేతోత్పత్తి (కోట్ల గజాలు) | వినియోగదారుల నికరప్రాప్తి: మొత్తం కోట్లగజాలు | వినియోగదారుల నికరప్రాప్తి: తలసరి గజాలు |
|---|---|---|---|---|---|
| 1926-27 | 176 | 206 | 133 | 515 | 15.15 |
| 1927-28 | 194 | 219 | 131 | 544 | 16.00 |
| 1928-29 | 191 | 174 | 108 | 473 | 13.52 |
| 1929-30 | 190 | 229 | 140 | 559 | 15.97 |
| 1930-31 | 87 | 246 | 139 | 472 | 13.49 |
| 1931-32 | 76 | 288 | 150 | 514 | 14.28 |
| 1932-33 | 120 | 311 | 170 | 601 | 16.70 |
| 1933-34 | 77 | 289 | 144 | 510 | 14.17 |
| 1934-35 | 97 | 334 | 146 | 577 | 15.60 |
| 1935-36 | 97 | 350 | 166 | 613 | 16.57 |
| 1936-37 | 79 | 347 | 149 | 575 | 15.54 |

మూలం: D.R.Gadgil, Industrial Evolution of India P.Xviii

## పట్టిక 3 : భారతదేశపు కొన్ని ముఖ్య పారిశ్రామిక ఉత్పత్తులు

| సంవత్సరము | బొగ్గు (Coal) | దుక్క ఇనుము (Pig-Iron) | పూర్తిగా తయారైన స్టీలు (Finished Steel) |
|---|---|---|---|
| 1929-30 | 24419 | 1376 | 412 |
| 1930-31 | 23803 | 1140 | 434 |
| 1931-32 | 21716 | 1070 | 450 |
| 1932-33 | 20153 | 880 | 442 |
| 1933-34 | 19789 | 1109 | 551 |
| 1934-35 | 22057 | 1343 | 627 |
| 1935-36 | 23017 | 1541 | 677 |
| 1936-37 | 22611 | 1557 | 692 |
| 1937-38 | 25036 | 1644 | 668 |
| 1938-39 | 28343 | 1576 | 726 |

గమనిక: బొగ్గు ఉత్పత్తి లెక్కలు పూర్ణ సంవత్సరాలకు పరిమితం: అంటే 1929-1930, 1931 వరుసలో

మూలం: D.R. Gadgil, Industrial Evolution of India, P.xix

BRAOU

భారతదేశంలోని పారిశ్రామికోత్పత్తి మాత్రం ఆర్థిక మాంద్యం మూలంగా పశ్చిమ దేశాలతో మాదిరిగా దారుణంగా పడిపోలేదు. (పట్టికలు 2, 3 చూడండి) కొన్ని భారతీయ పారిశ్రామికోత్పత్తులు మాంద్య కాలానికి చెప్పుకోదగిన పరిమాణంలో లేవు. ఎగుమతులు స్థాయికి ఎదుగలేదు. అయితే అనేకమైన చిరు పారిశ్రామిక ఉత్పత్తులను గురించిన వివరాలు మనకు లభించలేదు. మొత్తంమీద భారతీయ పారిశ్రామికోత్పత్తి భౌతిక పరిమాణం సాదృశ్యంగా గొప్ప స్థాయికి చేయకపోయినా, ఆగిపోయిన దిగుమతుల వల్ల ఏర్పడిన కొరతలను తీర్చడానికి గాను కొంత సామాగ్రిని అధికంగా ఉత్పత్తి చేయక తప్పలేదు. బట్టలు, చక్కెర, స్టీలు, ఇంజన్లకు వాడే విడిభాగాలు ఇందుకు ఉదాహరణలు. చక్కెర ఉత్పత్తి గణనీయంగా పెరిగిన భారతదేశంలోని తలసరి చక్కెర వాడకం మాత్రం కొంతమేరకు తగ్గింది. అధికమైన చక్కెర ఎగుమతులు అందుకు కారణం. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే నూలు బట్టల ఉత్పత్తి, వాటి గిరాకి ఇదేకాలంలో భారతదేశంలో బాగా పెరిగింది. లాంక్‌షయర్ వస్తువుండిన దిగుమతుల స్థానాన్ని పూర్తిగా ఆక్రమించడమే గాక మన దేశంలోని ప్రజల తలసరి బట్ట వాడకం చాలా పెరిగింది. తగ్గిన వస్తువుల ధరలిందుకు ప్రథమ కారణమైన దేశంలో ఈ కాలంలో వెల్లువెత్తిన స్వదేశీ విధానం దేశం నలుమూలలా ఉన్న గ్రామాదులలోని మగ్గాలకు, నూలు మిల్లులకు మంచి గిరాకీని బడుగు జీవితాలకు కొంత ఊరట చేకూర్చింది. 1947వ సంవత్సరం వరకు ఉన్న పరిశీలించిన నూలు వస్త్రాల ధరల సామాగ్రి ధరలతో సమానంగా పెరగలేదు. అయితే ఇందువల్ల ప్రత్తి పండించే రైతులకు ఎట్లాంటి ప్రోత్సాహం లభించలేదు. జనపనార ధరలు మంద్య కాలంలో ప్రతి నూలు ధరలు మాదిరిగానే పడిపోయాయి. ఆ తరువాత 1947 వరకు కూడా చెప్పుకోదగినంతగా నార వస్తువుల ధరలు పెరగకపోవడాన్ని మనం గమనించవచ్చు. మాంద్య దశాబ్ది అంటే 1930-39 జనపనార పరిశ్రమకు ఎంతో సంకట కాలంలో పరిణమించింది. భారతీయ జూట్ మిల్స్ అసోసియేషన్ ప్రవేశపెట్టిన పని గంటల క్రమబద్ధీకరణ (Regulation of Working Hours) సక్రమంగా అమలు జరగలేదు. ఈ అసోసియేషన్‌లో చేరని అనేకమైన మిల్లులనుంచి ఎదురయ్యే పోటీకి పనిగంటలను క్రమబద్ధీకరించిన అసోసియేషన్‌లో చేరిన మిల్లులు తాళలేకపోయాయి. మాంద్యం మూలంగా ఏర్పడిన సమస్యలను అసోసియేషన్ సక్రమ పద్ధతులలో ఎదుర్కొనలేక మిల్లుల సహకారాన్ని దీనంగా అర్థించాయి. సక్రమ పద్ధతులతో పనిగంటలను క్రమబద్ధీకరించడానికి బయటి మిల్లులవారు వెంటనే ఒప్పుకోలేదు. ఈ తటపటాయింపులు 1938వ సంవత్సరం వరకు సాగాయి. జనుము వ్యాపారే మొత్తంగా పడిపోగలదన్న భయంతో, ఆనాటి బెంగాలి ప్రభుత్వం చొరవ వల్ల, జనపనార మిల్లుల వారందరు కలిసి 1939 సంవత్సరంలో ఒక ఐచ్ఛిక ఒప్పందాన్ని (Voluntary Agreement)కి రాగలిగారు. ఆ తరువాత వెంటనే సంభవించిన యుద్ధం వల్ల కొన్ని నష్టాలు వాటిల్లగా, 1947లో జరిగిన దేశ విభజన జనపనార పరిశ్రమకొక గొడ్డలిపెట్టు అయింది. జనపనార పండించే ప్రాంతాలు చాలావరకు అప్పటి తూర్పు పాకిస్తాన్‌కు పోగా భారత దేశంలో మిగిలిన మిల్లులు సమస్యల పాలయ్యాయి.

మాంద్య కాలంలో అంతర్గతమైన కొద్ది కార్మిక సమస్యలు, పారిశ్రామిక తగాదాలు, 1936 తరువాత బహిర్గతం కావడమే నానాటికి వా సంఖ్య పెరగనారంభించింది. తాత్కాలిక కార్మిక ట్రిబ్యునల్స్‌ను కమిటీలను ఏర్పరిచి ఇట్లాంటి సమస్యలను పరిష్కరించడానికి అనేక రాష్ట్రాలలోను, ప్రాంతాలలోనూ ముఖ్యంగా కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరంలో చాలా ఏర్పాట్లు జరిగాయి. కార్ఖాన కార్మిక ఆధిక్యత ఉన్న బొంబాయికి సంబంధించి రెండు ముఖ్య నియమాలు ప్రవేశపెట్టడం జరిగింది. అవ్యవస్థీకృతమైన కార్మికుల బాగోగులను చూసే నిమిత్తం ప్రభుత్వం కార్మిక సంక్షేమాధికారుల (Labour Officers)ను నియమించడం, ఈ ఏర్పాటును వృత్తిపరమైన తగాదాల సాంత్వీక చట్టం (Trade Disputes Conciliation Act)లో అంతర్లీనం చేయడమయింది. రెండోది బొంబాయి పారిశ్రామిక తగాదాల చట్టం 1938 (Bombay Industrial Disputes Act)లో రూపొందించిన ప్రాథమిక సూత్రాలు, వీటి ప్రకారం, అనేక పరిశ్రమల్లోను, కార్ఖానాల్లోను చెలరేగే తగాదాలను అవశ్యం పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి తగిన అధికారాలుండటం అయితే వెంటనే పరిణమించిన యుద్ధపరిణామాల వలల, ధరలు విపరీతంగా పెరగడం మొదలైన వాటివల్ల సంభవించిన మార్పుల పరంపరలో పారిశ్రామిక తగాదాలు విపరీతంగా కాలేదు, చాలావరకు అప్పటికప్పుడు సమసిపోయాయి.

BRAOU

తిరిగి 1947 సంవత్సరం తరువాతనే ఆధునిక పారిశ్రామికీకరణతో బాటుగు భారతదేశంలో పారిశ్రామిక సమస్యలు, చట్టాలు ప్రారంభమయ్యాయి.

అంతర్జాతీయ వాణిజ్యాన్ని ఈ మహా మాంద్యం (Great Depression) చాలావరకు కుదించి వేసింది. దీని బృహత్ ప్రభావం కొంతమేరకు భారతదేశంపై పడింది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పాత ఇంపీరియల్ మార్గాలను త్రోసిపుచ్చి వీలయిన చోట్లంతా భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకొంది. ద్వితీయ ప్రపంచ యుద్ధానికి మునుపే ఇట్లాంటి ద్వైపాక్షిక ఒప్పందమొకటి జపాన్‌తో కుదిరింది. కానీ యుద్ధం కారణంగా ఈ ఒప్పందాల ఫలితాలు ఆశించినంతగా లేకపోయాయి. మాంద్య కాలంలో కొంత సన్నగిల్లినా మనదేశం ఎగుమతులు యుద్ధకాలంలో పునరుద్ధరింపబడటమే గాక అపారంగా భారతీయ ఖాతాకు జమకట్టడం జరిగింది. 1937లో బర్మా దేశం భారతదేశం నుంచి విడిపోవడం వల్ల కొన్ని ప్రాథమికోత్పత్తుల సూచీలో మార్పులు వచ్చి యుద్ధంలో ఈ గండిని పూడ్చి పైగా అంతర్జాతీయ ద్రవ్య నిల్వల రూపంలో మన నికర వాణిజ్యపు ఖాతాల సొమ్ములోని నిధులు పెంచగలిగింది. అయితే కొన్ని సరుకులను బలవంతంగా యుద్ధావసరాల నిమిత్తం ఎగుమతి చేయడం ద్వారా సంభవించిన ఇబ్బందుల, బెంగాల్లోని ప్రజలకు కలిగిన ఇక్కట్లు మొదలయిన విషయాలను మనం ఇక్కడ పరిశీలించడంలేదు. అదే సమయంలో దిగుమతులు బాగా తగ్గిపోయాయి. భారతదేశం దిగుమతులలో నూలు వస్త్రాలు, ఇనుప పనిముట్లు, చక్కెర మొదలయిన వాటి దిగుమతులు చాలా వరకు తగ్గాయి. 1930-1947 మధ్య కాలంలో భారతదేశపు అంతర్జాతీయ వాణిజ్యపు గమనమే బృహత్తరమైన మార్పులకు లోనైందని చెప్పవచ్చు. అయితే ఈ వృద్ధి మూలంగా భారతీయార్థిక వ్యవస్థలో ప్రత్యక్షంగా వచ్చిన మార్పులు, వికాసం బహుస్వల్పమే. మన దేశ అంతర్జాతీయ వాణిజ్యం విలువ మన జాతీయ ఆదాయంలో అతి తక్కువగా ఉండటమే ఇందుకు ప్రథమ కారణం.

## 23.4 సారాంశం

బ్రిటిషు వలస ప్రభుత్వం భారతదేశం పట్ల అవలంభించిన ఆర్థిక విధానాలను మూడంచెలుగా విభజించవచ్చు. మొదటి అంచెలోని ఆర్థిక విధానాలు వారి రాజ్యకాంక్షకు అనుకూలంగా రూపొందించినవి. భారతదేశం వివిధ ప్రాంతాలను అనేక ఉపాయాలతో జయించి ఒకదాని తర్వాత నొకదానిని అత్యల్ప వ్యయంతో లోబరుచుకొనటం, తమ రాజకీయ, మత, సాంస్కృతిక ప్రాబల్యాలను విస్తరించుకొనడానికి ఈ మొదటి అంచె ముఖ్యలక్ష్యం స్థిరీకరణ (Consolidation) ఆర్థిక వనరులను ఉపయోగించగా వచ్చిన రాబడులలో కొంత శాతాన్ని వెచ్చించి సైన్యాలను పెంపొందించడం, పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టపరచడం, వ్యాపార మార్గాలను పదిలపరచుకోవడం మొదలైనవి వీరి ఆర్థిక విధానాల ముఖ్య లక్ష్యాలుగా పేర్కొనవచ్చు. ఈ దశలో మన దేశంలో నెలకొని ఉన్న సంప్రదాయపరమైన అలవాట్లను, జీవిత విధానాలను నియమబద్ధంగాను పాశ్చాత్య వ్యవస్థానుకూలంగా మార్చడమనేది ఆర్థిక విధానాలలో స్పష్టంగా గోచరిస్తుంది. వ్యక్తిగతమైన ఆస్తిహక్కు, ఆంగ్లేయ విద్యావిధానం వారి కొలమానాలు వ్యవస్థలు ఇవన్నీ ఇందులో భాగాలు. మూడవది అన్నింటికంటే ముఖ్యమైంది. చాలా సున్నితమైన మన సంపదను దోచుకొని వారి మాతృదేశానికి తరలించటం ఇందుకుగాను వారు భారతదేశపు సహజవనరులను వారికి లాభసాటిగా ఉన్నవాటిని మాత్రమే అభివృద్ధి చేశారు. ప్రధాన నదులడ్డుగా ఆనకట్టలు వేసినా, రోడ్లు, రైలు మార్గాలను నిర్మించినా, భౌగోళిక సర్వేలను నిర్వహించినా ఇవన్నీ కూడా వారి సౌలభ్యం కోసం, వారికి కావలసిన ఆదాయాన్ని స్థిరీకరించుకోడానికి వారి పాలనను శాశ్వతంగా ధ్రువీకరించడానికి మాత్రమే ఉద్దేశించినవి. ఇట్లాంటి వలస పాలకుల ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన భారతీయార్థిక వ్యవస్థ వలస పాలకులకు వత్తాసుగా రూపొందిందనటంలో ఆశ్చర్యంలేదు. వీరిది కేంద్రీకృతమైన పాలనా వ్యవస్థ భారతదేశంలో ఇందు మూలంగా కొంత ఐక్యత ఏర్పడినా వీరి ఆర్థిక విధానాల్లో సామాజిక స్పృహగాని, ప్రాంతీయావశ్యకతలుగాని ఏమాత్రం కనిపించవు. అందువల్ల ఇట్లాంటి ఐక్యత వలసవారు మనమీద రుద్దినట్లుగానే ఉండేనే తప్ప, భారత ప్రజలు స్వతహాగా తమకుతామై ఏర్పరచుకొన్న ఆర్థిక ఐక్యతగా కన్పించదు.



B R A O U

## 23.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. వలస కాలంలో భారతదేశ వ్యవసాయ రంగంలోని భూస్వామ్య పద్ధతులను వివరించుము?

2. వలస కాలంలో ప్రధాన వ్యవస్థాపరమైన మార్పులను వివరించండి?

## 23.6 పదకోశం

| | | |
|---|---|---|
| అద్దె | = | Rent |
| ఆర్థికహీనత | = | Economic backwardness |
| ఆదాయపన్ను | = | Income Tax |
| అసంపాదితాదాయం | = | Uneamed Income |
| ఆదిమేతర | = | Non-tribal |
| ఆర్థిక భారం | = | Economic burden |
| ఆక్రమిక హక్కులు | = | Occupancy rights |
| [illegible] | = | Development |
| కార్మికాధికార్లు | = | Labour Officers |
| కించిత్ | = | Very low amount of Quantity |
| గరిష్ఠ ఆర్థిక బటాయి | = | Maximam economic rent |
| చిరకాల స్తబ్దత | = | Secular Stagration |
| దివాలాకోరు | = | Bankurupt |
| ధరలు | = | Prices |
| తాకట్టు | = | Mortgage |
| నిశ్చిత గిరావటి | = | Absolute fall |
| మాంద్యత | = | Depression |
| పారిశ్రామిక తగాదాల చట్టం | = | Industrial Disputes Act |
| పాలికాపు | = | Tenant |

BRAOU

ప్రసావన = Proposal

భూస్వామ్యము = Land ownership (land tenure)

భూస్వామికత = Land tenure

ప్రాంతం, యిలాకా = Area (Province)

రాష్ట్రము = Province, Presidency, State (Country)

ఋణసాంత్వన చట్టాలు = Debt Concilition Acts

వినియోగపు విలువ = Exchange Value

## 23.7 ఉపయుక్త గ్రంథాలు


1. KUMAR (DHARM)(ED) : The Cambridge Economic History of India, Vol.2 Cambridge University Press, 1983.
2. MUKHERJI (RADAHKAMAL) : The Economic History of India 1600-1800 Kitabmahal, Allahabad, 1967.
3. SINGH (V.B) : Economic History of India 1857-1956 Allied Publishers, 1975.
4. BAGCHI (AMIYA KUMAR) : Political Economy of Under - Development, Cambridge University, 1982.
5. DUTT (ROMESH CHANDRA) : The Economic History of India in The Victorian Age, 2ed London, 1906.
6. GADGIL (D.R) : The Industrial Evoluation of India in Recent Times, Oxford University Press 4ed, 1946.
7. GOLDSMITH (RAYMONDI.W) : Financial Development of India, 1860-1977 Oxford University Press, 1983.
8. MEDOVOY (A.I) : The Indian Economy, Progress Publishers, Moscow, 1984.
9. SIVASWAMY (K.G) : Legislation Protection and Relief of Agriculturist Debtors in India, Poona, 1939.
10. GEN (GUNIL) : Agrarian Relations in India 1793-1947, Peoples Publishing House, New Delhi, 1979.
11. VENKAT RANGAIAH (M) : The Beginnings of Local Taxation in Madras Presidency, Andhra University, Bezwada, 1928.



రచయిత

ఆచార్య అచ్చిరెడ్డి


BRAOU

# భాగం-24 : వలస పాలనాంతరం భారతదేశంలో ఆల్పార్థికాభివృద్ధి

విషయ క్రమం


24.0. లక్ష్యాలు

24.1. పరిచయం

24.2. స్వాతంత్ర్యానకు ముందు భారతదేశ ఆర్థిక వ్యవస్థ

24.3. స్వాతంత్ర్యం నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ.

24.4. భారతదేశ ఆర్థిక వ్యవస్థ - ప్రణాళికలు

24.4.1 తలసరి ఆదాయపు పెరుగుదల

24.4.2. ప్రణాళికలలో ప్రభుత్వరంగ పెట్టుబడుల వ్యయాలు

24.4.3. వ్యవసాయరంగం - ప్రభుత్వ వ్యయం

24.4.4. పారిశ్రామికరంగం - ప్రభుత్వ వ్యయం

24.4.5. నిరుద్యోగం - పేదరికం

24.5. సారాంశం

24.6. నమూనా పరీక్ష ప్రశ్నలు

24.7. ఉపయుక్త గ్రంధాలు

24.8. అనుబంధం


## 24.0. లక్ష్యాలు

ఈ భాగాన్ని మీరు చదివిన తర్వాత ఈ క్రింది విషయాలు అర్థం చేసుకొంటారు.

- వలస పాలనాంతరం భారతదేశ అల్పా అభివృద్ధి తీరుతెన్నులను తెలుసుకోవడం.
- వివిధ ప్రణాళికల కాలంలో భారతదేశ ఆర్థికాభివృద్ధి ఎలా జర్గిందో విశ్లేషించడం.

BRAOU

పట్టిక - 1 : పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలు సాధించిన వృద్ధి రేటు (శాతంలో)

| క్రమ సంఖ్య ప్రణాళికలు | ఆదాయ వృద్ధిరేటు | | వివిధ రంగంలో వృద్ధిరేటు (వార్షిక సగటు) | | |
|---|---|---|---|---|---|
| | ప్రణాళిక లక్ష్యం | సాధించిన | వ్యవసాయ రంగం | పారిశ్రామిక రంగం | సేవలనంగా |
| 1. మొదటి ప్రణాళిక | 2.1 | 3.6 | 2.9 | 5.9 | 3.7 |
| 2. రెండవ ప్రణాళిక | 4.5 | 3.9 | 3.2 | 6.4 | 4.6 |
| 3. మూడవ ప్రణాళిక | 5.6 | 2.3 | -0.5 | 6.8 | 5.0 |
| 4. నాలుగవ ప్రణాళిక | 5.7 | 3.2 | 2.6 | 3.7 | 4.0 |
| 5. ఐదవ ప్రణాళిక | 4.4 | 4.8 | 3.4 | 6.3 | 5.5 |
| 6. ఆరవ ప్రణాళిక | 5.2 | 5.7 | 5.5 | 6.2 | 5.4 |
| 7. ఏడవ ప్రణాళిక | 5.0 | 5.8 | 3.4 | 6.5 | 7.4 |
| 8. ఎనిమిదవ ప్రణాళిక | 5.6 | - | 3.0 | 7.1 | 6.1 |

**Source: CMIE Basic Statistics India, Aug, 1994**

పై పట్టికలో పరిశీలన జరిపిన, పంచవర్ష ప్రణాళిక కాలాలలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ పెట్టుకొన్న వృద్ధిరేటు లక్ష్యం, సాధించిన రేట్లు, అదేవిధంగా వివిధ రంగాల వార్షిక సగటులో సాధించిన వృద్ధి రేట్లను గమనించవచ్చు. 1950-51లో మనదేశం జాతీయాదాయం 9.110 కోట్ల (1952-53 ధరలలో) రూపాయలుగా అంచనా వేయబడింది. దీనిని 10,000 కోట్ల రూపాయలుగా పెంచాలనే లక్ష్యాన్ని పెట్టుకొన్నాం. అంటే వార్షికంగా సగటున 2.13 శాతం చొప్పున జాతీయాదాయాన్ని పెంచాలన్నదే. ఇది స్వల్పమైనది కాబట్టి సాధించడమైంది. 1955-56లో జాతీయాదాయాన్ని 10,800 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. కాని ఇది మన లక్ష్యాన్ని మించిన పెరుగుదల రేటే. పెట్టుబడి పెరుగుదల రేటు 1950-51లో 4.9 శాతం నుంచి 1955-56 నాటికి జాతీయాదాయంలో 7 శాతంగా పెంచాలనే లక్ష్యాన్ని పెట్టగా, 7.3 శాతం పెరుగుదల రేటును నిజంగా సాధించగలిగాం. అంటే మనం పెట్టుకున్న లక్ష్యాన్ని అధిగమించామని చెప్పుకోవచ్చు. ఇక్కడ మనం గమనించవలసిన విషయమేమంటే మొదటి ప్రణాళిక లక్ష్యాలన్నియు ధరల పెరుగుదల లేకుండా సాధించగలిగాం. ఈ ప్రణాళిక మనముందు వచ్చే ప్రణాళికలన్నింటికి పెద్ద పునాది వేసిందని ప్రణాళిక నిపుణులు వివరించారు.

రెండు, మూడు పంచవర్ష ప్రణాళికలలో జాతీయాదాయ పెరుగుదల రేటు సగటు 5 శాతం ఉండాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నాం. మూడవ ప్రణాళిక చివరిలో 1966-69 మధ్య ప్రణాళికలలో అంతరాయం ఏర్పడింది. ఈ మూడు సంవత్సరాలలో తాత్కాలిక ఆలోచనలతో స్వల్ప లక్ష్యాలతో వార్షిక ప్రణాళికలను అమలుపరిచాం. 1969వ సంవత్స తదుపరి మళ్లీ పంచవర్ష ప్రణాళికలను తిరిగి ప్రవేశపెట్టాం.

నాల్గవ ప్రణాళిక నుంచి ఎనిమిదవ ప్రణాళిక (ఐదవ ప్రణాళిక తప్ప) 5 శాతం కన్నా పైనే పెట్టుకున్న లక్ష్యాలకన్నా వృద్ధి రేటు సాధించడమైనది.

BRAOU

## 24.4.1. తలసరి ఆదాయ పెరుగుదల

అల్పా ఆర్థికాభివృద్ధిని కొలవడానికి తలసరి ఆదాయ పెరుగుదల రేటును ఆధారంగా నిర్ణయించవచ్చు. స్వాతంత్ర్యం అనంతరం 1951 నుంచి ప్రతి పది సంవత్సరాల కాలంలో తలసరి ఆదాయాల పెరుగుదల రేట్లు ఏవిధంగా పెరుగుతుందనేది గమనిద్దాం.

పట్టిక - 2 : తలసరి ఆదాయం పెరుగుదల

| క్రమసంఖ్య | దశకం కాలం | తలసరి ఆదాయంలో పెరుగుదల రేటు (శాతంలో) |
|---|---|---|
| 1. | 1951-61 | 1.8 |
| 2. | 1961-71 | 1.2 |
| 3. | 1971-81 | 0.7 |
| 4. | 1981-91 | 3.0 |

మూలం: CMIE - Report on Indian Economy, Aug, 1994

పై పట్టికలో 1951-1991 ప్రతి పది సంవత్సర కాలమందు తలసరి ఆదాయంలో పెరుగుదల రేటును సూచించును. మొదటి పంచవర్ష ప్రణాళికలో దీర్ఘకాలిక దృక్పథంతో 25 సంవత్సరాల కాలంలో నిజ తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలని తలపెట్టబడినది. కాని దీన్ని సాధించడానికి 40 సంవత్సరాల కాలం పట్టింది. భారతదేశపు తలసరి ఉత్పత్తి వృద్ధిరేటు ఆసియాలో చాలా దేశాలకన్న తక్కువే. అంటే తలసరి ఉత్పత్తి రేటు పాకిస్తాన్‌లో 2.5 శాతం, ఇండోనేషియా 4.4 శాతం, థాయిలాండ్ 4.2 శాతం, కొరియా 7.0 శాతం మరియు చైనా 5.1 శాతం వుండగా భారతదేశపు వృద్ధిరేటు మాత్రం 1.8 శాతంగా చెప్పవచ్చును. కావున మనం ప్రణాళిక లక్ష్యాలను సాధించడం విఫలమయ్యాం. అంతేకాక, ఇతర ఆసియా దేశాలతో పోల్చిచూచిన, ప్రతి అదనపు ఉత్పత్తి యూనిట్‌పై చేసే మూలధనం కూడా భారతదేశం ఎక్కువగా చేస్తున్నది.

1950 నుంచి 1980 వరకు జాతీయాదాయం సగటు వృద్ధిరేటు 3.5 శాతం ఉండగా, 1980వ సంవత్సరము తరువాత ఇది 5 శాతంపైగా పెరుగుతూ వచ్చింది. ఈ కారణంచే భారతదేశ ఆర్థిక వ్యవస్థ అధిక వృద్ధిరేటు సాధించుతూ, ప్రగతి మార్గంలో ప్రయాణిస్తుందని ప్రణాళికా సంఘం ఒకవైపు, మరొకవైపు ఆర్థిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతే కాకుండా 1951-61వ దశాబ్దంలో తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.8 శాతం ఉండగా, క్రమేణా తగ్గుకుంటూ 1971-81 నాటికి ఇది 0.7 శాతంనకు పడిపోయింది. మళ్లీ 1981 నుంచి 1991 వరకు 3.0 శాతంనకు పెరుగుదల ధోరణిని సూపించినది. అదేవిధంగా, మన దేశపు ఆహార ధాన్యాల నిల్వలు ఈ సంవత్సర కాలంలో 23 మిలియన్ టన్నులకు పెరిగినవి. ఈ సూచి సంఖ్యల (Index numbers) ఆధారంగా పరిశీలించిన, మన దేశ ఆర్థిక వ్యవస్థ స్వావలంబన దిశలో పయనించుచున్నదని ప్రణాళికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పయనించు దిశను తెలుసుకోవాలన్నా, ఈ సూచికలను వివిధ రంగాల వారిగా విడివిడిగా పరిశీలించవలెను. అప్పుడే మనం నిజంగా సాధించిన ప్రగతిని అర్థం చేసుకోవడం సాధ్యమౌతుంది.

## 24.4. ప్రణాళికలో ప్రభుత్వరంగ పెట్టుబడుల వ్యయాలు

ఈ నేపథ్యం మొదట మనం ప్రభుత్వరంగపు పెట్టుబడుల వాస్తవాలను పరిశీలిద్దాం. ఈ లక్ష్యాలను సాధించడానికి చాలా పెద్ద మొత్తాలలో పెట్టుబడులను కేటాయించాలని ప్రణాళికా సంఘం తలపెట్టింది.

B R A O U

**పట్టిక - 3 వివిధ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో పెట్టిన పెట్టుబడి వ్యయాలు, వాస్తవ వ్యయాలు**

| ప్రణాళికలు | ప్రణాళిక కాలం | అనుమతించిన వ్యయం | వాస్తవ వ్యయం |
|---|---|---|---|
| మొదటి ప్రణాళిక | 1951-56 | 2,358 | 1,960 |
| రెండవ ప్రణాళిక | 1956-61 | 4,500 | 4,672 |
| మూడవ ప్రణాళిక | 1961-66 | 8,099 | 8,577 |
| వార్షిక ప్రణాళికలు | 1966-69 | 6,757 | 6,625 |
| నాల్గవ ప్రణాళికలు | 1969-74 | 15,902 | 15,779 |
| ఐదవ ప్రణాళిక | 1974-79 | 39,303 | 39,426 |
| వార్షిక ప్రణాళిక | 1979-80 | 12,601 | 12,177 |
| ఆరవ ప్రణాళిక | 1980-85 | 97,500 | 1,09,292 |
| ఏడవ ప్రణాళిక | 1985-90 | 1,80,000 | 2,18,730 |
| వార్షిక ప్రణాళిక | 1990-91 | 1,35,793 | 1,23,121 |
| ఎనిమిదవ ప్రణాళిక | 1992-97 | 4,34,100 | - |

**Source: CMIE Basic Statistics relating to Indian Economy, August 1994, Bombay.**

BRAOU

ఈ పై పట్టికలో ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగంలో పెట్టుబడి వ్యయం, వాస్తవ వ్యయాలను సూచించును.

ప్రభుత్వ రంగంలో ఖర్చుచేయాలని నిర్ణయించిన పెట్టుబడులను దాదాపు వాస్తవంగా వ్యయం చేస్తుంది. ఈ వ్యయపు అంచనాలు వ్యయం చేసిన ఆయా సంవత్సరాలలో ప్రస్తుత ధరలలో అంచనా వేస్తారు. అందుకని కొన్నిసార్లు అంచనా వేసిన వ్యయం కన్నా వాస్తవిక వ్యయం పెరిగిపోవచ్చు. ప్రముఖ అర్థశాస్త్రవేత్త దండేకర్ ప్రకారంగా ''ప్రభుత్వ రంగంలో మనం పెట్టవలసిన ఖర్చు దాదాపుగా అనుకొన్నట్లుగా జరిగినప్పటికీ, ఈ ఖర్చు మాత్రం మూల సంవత్సరపు ధరలలో జరగడంలేదు. ఇది పెరుగుతూ వున్న ప్రస్తుత ధరలో జరుగుతున్నది. కావున ప్రణాళికలలో పెట్టిన పెట్టుబడులు వాస్తవంగా మనం పెట్టుకొన్న లక్ష్యానికి తక్కువేనని అన్నారు. ఈ ఫలితంగా ఆర్థిక ప్రణాళికలలో మనం పెట్టుకొన్న లక్ష్యాలను సాధించలేకపోయాం. భారతదేశం వంటి వెనుకబడిన దేశాలలో ద్రవ్య వనరుల లభ్యత బహు స్వల్పం కావున ఆయా దేశాలలో పెట్టుబడుల కేటాయింపులు అనుకున్న పెట్టుబడులకన్నా తక్కువ జరుగుతూ వుంటాయి. మనం ఖర్చు చేసేటప్పుడూ ధరల పెరుగుదలను లెక్కలోనికి తీసుకోం. నికర పెట్టుబడి చాలా అల్పస్థాయిలో వుండి, చివరకు లక్ష్యాలను సాధించలేకపోతాం. పై పట్టికలో, అనుమతించిన పెట్టుబడికి, వాస్తవంగా జరిగిన పెట్టుబడికి మధ్య కొన్ని ప్రణాళికలో స్వల్ప తేడా కన్పిస్తుంటాయి.

## 24.4.3. వ్యవసాయ రంగం ప్రభుత్వవ్యయం

వ్యవసాయరంగం భారతదేశఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. నేటికి జాతీయాదాయం, 1/3 వంతు, శ్రామికశక్తిలో 2/3 వంతు మంది ఉద్యోగిత వ్యవసాయ రంగంపైనే ఆధారపడి వున్నది. గ్రామీణులలో దాదాపు 80 శాతం పేద

జనాభా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయ రంగం పైననే ఆధారపడి వున్నారు. వ్యవసాయక ఉత్పత్తిని, ఉద్యోగితను పెంచడానికి, వ్యవసాయ రంగంలో మించి పెరిగే జనాభాను ఇతర రంగాలలో మళ్లించడం గ్రామీణ ప్రాంతాలలోని ఆదాయ వ్యత్యాసాలను తగ్గించడానికి వంటి లక్ష్యాలను సాధించాలని ప్రణాళిక ప్రారంభ కాలంలోనే పెట్టుకున్నాం. ఈ లక్ష్యసాధనకై భూసంస్కరణలను, వ్యవసాయ పరపతిని, నూతనసాంకేతిక విజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టాం. ప్రతి ప్రణాళికలోను ప్రాధాన్యతను ఖచ్చితంగా గుర్తించి, వాటికి తగిన వనరులను కేటాయింపులు చేసాం. వివిధ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో కేటాయించిన పెట్టుబడులను ఈ క్రింది పట్టిక సూచించును.

**పట్టిక - 4 : వివిధ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో ప్రభుత్వ వ్యయం (కోట్ల రూపాయలలో)**

| ప్రణాళిక | మొత్తం వ్యయం | వ్యవసాయరంగం నీటిపారుదల | మొత్తం వ్యయంలో వ్యవసాయరంగం |
|---|---|---|---|
| 1) మొదటి ప్రణాళిక | 1,960 | 600 | 81 |
| 2) రెండవ ప్రణాళిక | 4,600 | 950 | 20 |
| 3) మూడవ ప్రణాళిక | 8,600 | 1,750 | 21 |
| 4) నాల్గవ ప్రణాళిక | 15,780 | 3,670 | 23 |
| 5) ఐదవ ప్రణాళిక | 39,430 | 8,740 | 22 |
| 6) ఆరవ ప్రణాళిక | 1,09,290 | 26,130 | 24 |
| 7) ఏడవ ప్రణాళిక | 2,18,730 | 48,100 | 22 |
| 8) ఎనిమిదవ ప్రణాళిక | 4,34,100 | 93,680 | 22 |

మూలం: వివిధ పంచవర్ష ప్రణాళికలు

పై పట్టిక ద్వారా ప్రతి ప్రణాళికలో ద్రవ్యరూపంలో పెట్టుబడి మొత్తాలు క్రమంగా పెరిగినప్పటికి వ్యవసాయ రంగంలో ప్రణాళిక వ్యయం మాత్రం పడిపోయిందని మనంగమనించగలం. మొదటి పంచవర్ష ప్రణాళికలో మొత్తం వ్యయంమందు వ్యవసాయ రంగంలో వ్యయం 31 శాతముండగా నాలుగు, ఆరు ప్రణాళికలలో తప్ప క్రమేణా ఏడు, ఎనిమిది ప్రణాళిక కాలం నాటికి ఇది 22 శాతానికి పడిపోయింది. ఈ పెట్టుబడు ధోరణి ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్య వైఖరిని తెలుపుతుంది. పెట్టుబడులు వ్యవసాయక రంగపు అవసరాల మేరకు పెరగనందున వ్యవసాయ రంగపు పెరుగుదలపై దుష్ప్రభావం పడింది. ఈ క్రింది పట్టికలో ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగపు వృద్ధిరేటులను తెలుసుకొందాం.

**పట్టిక - 5 : ప్రణాళికల కాలమందు వ్యవసాయ రంగపు వృద్ధి రేటు**

| కాలం | వ్యవసాయరంగ వృద్ధిరేటు (శాతం) |
|---|---|
| 1951-1961 | 3.3 |
| 1961-1971 | 2.2 |
| 1971-1981 | 1.7 |
| 1981-1991 | 3.9 |
| 1951-1991 (నాలుగు దశాబ్దాలు) | 2.8 |

Source: CMIE Basic Statistics relating to Indian Economy, Vol.I Aug, 1992 Bombay

BRAOU

మొదటి రెండు ప్రణాళికల కాలంలో అనగా 1951 నుంచి 1961 మధ్య వ్యవసాయ రంగంలో పెరుగుదల రేటు 3.3 శాతం వున్నది. కాని 1961-71 మరియు 1971-81లలో క్రమేణా వ్యవసాయరంగ వృద్ధిరేటు తగ్గింది. ఎందుకంటే సస్యవిప్లవం తరువాత కాలం కావడం గమనార్హం. 1986-91 దశాబ్దంలో తిరిగి వృద్ధిరేటు పుంజుకొని ముందుకు పయనిస్తుంది. మొత్తం నాలుగు దశాబ్దాలలో కలిపి కేవలం 2.8 శాతంగానే వున్నది. వ్యవసాయరంగంతో పాటు ఇతర రంగాలు అభివృద్ధి చెందలేదు. కావున ఎక్కువ జనాభా వ్యవసాయరంగంపైననే ఒత్తిడి ఏర్పడింది. 1981లో ఆర్థిక వ్యవస్థ సాధారణ వృద్ధిరేటు 5 శాతం పైన సాధించడం, వ్యవసాయరంగం వృద్ధిరేటు 3.9 శాతం కావడంతో గత దశాబ్దం కన్నా వ్యవసాయరంగపు పెరుగుదల రేటు మెరుగున పడిందనే వాదన కొంతమంది ఆర్థికవేత్తలు చేశారు. దీనిని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలైన పి.కె. బర్ధాన్, ప్రభాత్ పట్నాయక్‌లు ఖండించారు. ఆచార్య ప్రభాత్ పట్నాయక ప్రకారంగా ''గత నాలుగు దశాబ్దాలలో దాదాపు వ్యవసాయరంగం వృద్ధిరేటులో స్తబ్దత ఏర్పడింది. ఇతని ప్రకారంగా 1970-71, 1977-78, 1983-84 మధ్య వ్యవసాయ రంగంల పెరుగుదల రేటు 2.3 శాతం నుంచి 2.1 శాతానికి వాస్తవంగా తగ్గింది (అనుబంధం-I చూడండి) నూతన సాంకేతిక వ్యూహం అనుసరించిన దరిమిలా కొన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల రేటు సాధించాం. కాని కేవలం వరి, గోధుమ పంటలకే పరిమితమైంది. కాబట్టి ఈ మొత్తాలు వ్యవసాయరంగాపు వృద్ధిరేటు పెరుగుదలకు దారితీయలేదు. ఆహార ధాన్యాల నిల్వలు గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్నవి. ఎందుకంటే పేద ప్రజల ఆదాయాలు అతి తక్కువగా వుండి, వారి కొనుగోలు శక్తి లోపించడం వల్లనూ, వీరి వినియోగస్థాయి అల్పంగా వుండినందున ఈ ఆహార ధాన్యాల నిల్వలు పెరిగినవని ప్రభాత్ పట్నాయక్ వాదన. అందువల్ల భారతదేశం వ్యవసాయరంగంలో స్వయం సమృద్ధి **(Self-Sufficiency)**ను సాధించినదని కొంతమంది చేసే వాదనలు నిజమైనవి కావని ఇతని అభిప్రాయం.

అంతేకాక వ్యవసాయరంగంలో నూతన సాంకేతిక విజ్ఞానం ప్రవేశపెట్టిన తరువాత రెండు వైపరీత్యాలు గ్రామీణ ప్రాంతాలలో చోటుచేసుకున్నవి. అవి

1) వివిధ ప్రాంతాల మధ్య వ్యవసాయరంగ వృద్ధిరేటులలో వ్యత్యాసాలు ఏర్పడడం.

2) వివిధ వర్గాల వ్యవసాయదారుల ఆదాయాలలో వ్యత్యాసాలు ఏర్పడడం.

ఒక అంచనా ప్రకారం బీహార్, తమిళనాడు రాష్ట్రాలలో వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల రేటు సస్యవిప్లవానంతరం ఒక శాతం కన్నా కూడా తక్కువగానుండగా పంజాబ్ వంటి రాష్ట్రాలలో ఆరు శాతం పైగా వృద్ధిరేటు ఉండడం గమనార్హం. గోధుమ, వరి ధాన్యాలు పెరుగుదల రేటు ఎక్కువగానుండగా తృణధాన్యాలు, పప్పుధాన్యాలు **(Pulses)** మరియు కొన్ని నూనెధాన్యాల **(Oil seeds)** ఉత్పత్తి పడిపోయింది. జిల్లాలవారీగా పంటల ఉత్పత్తిలో తారతమ్యాలు పెరిగాయి. మొత్తం 281 జిల్లాలలో (లభ్యమయిన సమాచారం బట్టి) 82 జిల్లాల ఉత్పత్తి వృద్ధిరేటు వార్షికంగా 1.5 శాతం కన్న తక్కువగా వుండగా, 23 జిల్లాలలో పెరుగుదల రేట్లు 5 శాతం కన్నా ఎక్కువగా వుండేనని వైద్యనాథన్ వివరించారు. సస్యవిప్లవం వల్లనూ, కొన్ని ప్రాంతాలలో ధనవంతులైన రైతాంగానికి లాభం చేకూరినప్పటికి, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు ఎంతమాత్రం లాభం చేకూరలేదని ఎన్నో అధ్యయనాలు వాస్తవాలను వెల్లడి చేశాయి. భూసంస్కరణల వంటి సంస్థాపరమైన మార్పులు మొదట సక్రమంగా అమలుపరిచి, భూకమతాలు పంపిణీలో వ్యత్యాసాలను తొలగించనంతవరకు ఆదాయ అసమానతలు గ్రామీణ ప్రాంతాలలో తగ్గించడంగాని, వ్యవసాయ కూలీలకు లాభాన్ని చేకూర్చడం సాధ్యపడదు. కాబట్టి సంస్థాపరమైన మార్పులు, సాంకేతికపరమైన మార్పులు కంటే ముందు వచ్చినచో అసమానతలకు తావుండేది కాదు. కాని మన దేశంలో ప్రవేశపెట్టిన భూసంస్కరణల చట్టాలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయనడంలో సందేహం లేదు.

### 24.4.4. పారిశ్రామికరంగం – ప్రభుత్వ వ్యయం

ఆధునిక పారిశ్రామిక వ్యవస్థ పుట్టుకకు పూర్వం భారతీయ పారిశ్రామిక వ్యవస్థలో వస్తువుత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో ఎంతో ప్రాచుర్యం పొందినవి. మన దేశ అవసరాలను తీర్చడమేకాక, మన దేశంలో తయారైన వస్తువులను విదేశాలకు ఎగుమతి చేసేవారం. ఈ ఎగుమతులలో ప్రధానంగా నూలు, సిల్కు వస్త్రాలు, హస్తకళలతో (Handicrafts) వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో మంచి పేరు తెచ్చుకున్నది. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం రావడం, మన దేశంలో బ్రిటిష్ పాలన ఈ రెండింటి వల్లనూ, భారతీయ పారిశ్రామిక రంగంకు పతన దశ ప్రారంభమైంది. ఈ ప్రక్రియను డేనియల్, ఆలీస్ థోర్నర్ (Danial & Alice Thorner) తమ రచనలలో ''పారిశ్రామిక తిరోగమనం (De-industrialisation)'గా వర్ణించారు. వలస పాలనానంతరం చిన్నాభిన్నమైన దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి మన దేశం ప్రణాళికలలో పరిశ్రమల స్థాపనపముచిత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. జాతీయాదాయంలో పారిశ్రామికరంగపు వాటా 1950-51లో 17.5 శాతముండగా, (అనుబంధం-II) 1981-91 దశాబ్దంలో అది 27.5 శాతానికి పెరిగింది. అయిన ఇది చెప్పుకోదగిన పెరుగుదల మాత్రం కాదు. నాలుగు దశాబ్దాల ప్రణాళిక కాలంలో పారిశ్రామిక రంగం వృద్ధిరేటు నత్తనడకలోనే పరిపెట్టుకొంది. ఇది ఇతర దేశాలతో పోల్చిచూచిన, చాలా తక్కువనేది మనం గమనించవచ్చు (అనుబంధం-III) అభివృద్ధి చెందుతున్న చైనాతో పోల్చినపుడు కూడా మనం ఎంతో వెనుకబడి వున్నామని తెలుస్తున్నది. దీనికి కారణం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు రాకపోవడమే. మన పారిశ్రామిక వ్యవస్థ కొన్ని ముఖ్యమైన మార్పులకు గురైనది.

1) ఫ్యాక్టరీ పరిశ్రమలు - పెద్దతరహా, ఆధునిక పరిశ్రమలు, చిన్నతరహా, కుటీర పరిశ్రమలకంటే ఎక్కువ వేగంలో పెరగడం.

2) చిన్నతరహా పరిశ్రమల రంగంలో గృహ సంబంధ పరిశ్రమలు, హస్తకళల పరిశ్రమలు, స్వదేశీ సాంకేతిక విధానాన్ని ఉపయోగించి ఉత్పత్తిచేసే పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలలో క్షీణించినవి. ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు వీటి స్థానంలో పెరిగినవి.

3) పారిశ్రామిక వ్యవస్థలో వైవిధ్యం ఏర్పడినది. ఈ వైవిధ్యం పెద్ద, చిన్నతరహా పరిశ్రమల రెండింటిలో కూడా జరిగింది.

4) కొద్దిమంది లేదా కొన్ని పారిశ్రామిక కుటుంబాలు ఆస్తులను పెంచుకొన్నారు. ఈ కారణంగా ఆర్థిక కేంద్రీకరణ శక్తి ఏర్పడింది.

BRAOU

**పట్టిక - 6 : పారిశ్రామిక ఉత్పత్తులు - దీర్ఘకాలిక పెరుగుదల రేటు**

| కాలం | మొత్తం | గనులు | పారిశ్రామిక ఉత్పత్తి |
|---|---|---|---|
| 1951-65 | 7.7 | 5.1 | 7.8 |
| 1966-1980 | 4.0 | 3.4 | 3.6 |
| 1981-1989 | 7.7 | 8.4 | 7.3 |

**Source: Central Statistical Organisation. Government of India.**

పై క్రింది పట్టికలో పారిశ్రామిక రంగం వృద్ధిరేటు వివరాలు చూపబడినవి.

**పట్టిక - 8 నిరుద్యోగిత రేట్లు (Un-Principal Status)**

| సంవత్సరం | గ్రామీణ | | మొత్తం | పట్టణ | | మొత్తం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | పురుషులు | స్త్రీలు | | పురుషులు | స్త్రీలు | | గ్రామీణ పట్టణ |
| 1983 | 2.12 | 1.41 | 1.91 | 5.86 | 6.90 | 6.04 | 2.77 |
| 1987-88 | 2.87 | 3.52 | 3.07 | 6.07 | 8.77 | 6.56 | 3.77 |

Source: Planning Commission, Government of India - Employment: Part Trends & Proouperts for 1990, May, 1990 P-5

పై పట్టిక ప్రకారం నిరుద్యోగిత రేటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్త్రీ పురుషులలో పెరుగుతూ వచ్చింది. గ్రామీణ ప్రాంతాలలో 1983 నుంచి 1987-88 మధ్య 1.91 శాతం నుంచి 3.07 శాతానికినూ, పట్టణ ప్రాంతాలలో 6.04 శాతం నుంచి 6.56 శాతానికి పెరిగింది. మొత్తంలో 2.77 శాతం నుంచి 3.77 శాతానికి పెరుగుదలను మనం గమనించగలం. దీనికి కారణం ఉద్యోగిత పెరుగుదల రేటు శ్రామికుల పెరుగుదల రేటు కంటే తక్కువగా వుండటమే. ఉద్యోగిత పెరుగుదల రేటు 1970లో సగటున 2 శాతం, 1980లలో కూడా 2 శాతం ఉన్నది. కాని ఈ మధ్య ఇంకా తగ్గింది. కాని శ్రామికశక్తి మాత్రం వార్షికంగా సగటున 2.5 శాతం పెరుగుతూ వచ్చింది. మనకు అందుబాటులోనున్న సమాచారం ప్రకారంగా (అనుబంధం-IV)లో 1972-73, 1987-88 మధ్య) గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్త్రీ పురుషుల ఉద్యోగిత పెరుగుదల రేటు పడిపోయింది. ఇది అన్ని రంగాలలో కూడా పడిపోయింది. (అనుబంధం-Vలో చూడండి) ప్రధానంగా 2/3 వంతు జనాభాకు ఉద్యోగిత కల్పించే వ్యవసాయక రంగంలో ఉద్యోగిత పెరుగుదల రేటు పైకాలంలో 2.37 శాతం నుంచి 0.65 శాతంనకు పడిపోయిందని తెలుసుకొవలేను. అట్లే, పారిశ్రామిక రంగంలో ఉద్యోగిత పెరుగుదల రేటు 5.10 శాతం నుంచి 2.10 శాతంనకు పడిపోయింది. పై రెండు రంగాలలో పెరుగుదల రేటు పడిపోయినందువల్లనూ, మొత్తం పెరుగుదల రేటు 1977-78 నుంచి 1987-88ల మధ్య 2.82 శాతం నుంచి 1.55 శాతానికి పడిపోయింది. ఈ కారణంగా మన దేశంలో నిరుద్యోగిత స్థాయి ఇంకా అధికంగానే వున్నదని చెప్పవలేను. ఈ క్రింది పట్టికలలో నిరుద్యోగిత అంచనాలను పరిశీలించుదాం.

**పట్టిక - 9 నిరుద్యోగిత అంచనాలు (UPS - April, 1990)**

| ప్రాంతం | స్త్రీలు | పురుషులు | మొత్తం |
|---|---|---|---|
| గ్రామీణ | 4.97 | 2.66 | 7.63 |
| పట్టణ | 4.16 | 1.30 | 5.46 |
| మొత్తం | 9.13 | 3.96 | 13.09 |

Source: Planning Commission, Government of India. Employment Page No.7

పై పట్టికలో నిరుద్యోగుల సంఖ్య 1990 ఏప్రిల్ నాటికి 13.09 మిలియన్లు వున్నదని తెలియజేస్తున్నది. ఈవిధంగా నిరంతం నిరుద్యోగిత పెరుగుతుండడం వల్లనూ, మూడవ ప్రణాళిక కాలంలోనే ప్రభుత్వం కొన్ని ప్రత్యేక ఉపాధి కల్పనా పథకాలను ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ప్రణాళికలలో కూడా మరికొన్ని నూతన పథకాలు ప్రవేశపెట్టినారు. వీటిలో ప్రధానమైన కొన్నింటిని పరిశీలించుదాం. గ్రామీణ పనుల కార్యక్రమం (Rural Employment Programme) క్యాష్

స్కీం ఫర్ ఎంప్లాయిమెంట్, జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకం (NREP), సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (IRDP), భూమిలేని వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పథకం (LREGP) మొదలగునవి.

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనున్న పథకాలే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొన్ని ప్రత్యేక ఉపాధి కల్పనా పథకాలను ఆయా రాష్ట్రాలలో ప్రవేశపెట్టినవి. పై పథకాలన్నియు మన దేశంలోనున్నా నిరుద్యోగిత తీవ్రతను, పరిమాణాన్ని తెలుపుతున్నవేకాని, వీటి అమలువల్ల, నిరుద్యోగిత నిర్మూలనపై స్వల్ప ప్రభావాన్నే చూపించాయని అనేక పరిశోధన ఫలితాలు వెల్లడించుచున్నవి. కావున అందుకే నిరుద్యోగిత సమస్య గూర్చి మనం మరొకసారి పునరాలోచించి, తగు వ్యూహాన్ని రూపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది.

నిరుద్యోగితతో పాటు ముడిపడివున్న సమస్య ఏమంటే పేదరికం, ప్రపంచంలో అన్ని మూడవ ప్రపంచ దేశాలలో ఒక గడ్డు సమస్యగా తయారైంది. అభివృద్ధిని సాధించేదానిపై దృష్టిని సారిస్తే, పేదరికం తానంతట అదే తొలగిపోతుందని మొదటి నుంచి ప్రణాళికకర్తలు భావించారు. అందుకే ఎప్పుడూ జాతీయాదాయాన్ని పెంచాలన్న ధ్యేయంపైనే దృష్టిని కేంద్రీకరించుతూ వచ్చాం. అర్థికాభివృద్ధి సక్రమంగా జరిగిన, ఈ అభివృద్ధి ఫలితాలు క్రమేణా బడుగు వర్గాల వారికి చేకూరడం వల్ల, పేదరికం నిర్మూలన సాధ్యమౌతుందని వీరు భావించారు. దీనినే "Trickle down" వ్యూహం అని అంటాం. కాని మూడవ ప్రణాళిక చివరి నాటికి మన దేశంలో పేదరికం బాగా పెరిగింది. దీన్ని రూపుమాపడానికి ప్రభుత్వం ఎన్నో ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టింది. ఇటీవలి అంచనాల ప్రకారం పేదరికపు స్థాయి మన దేశంలో ఈ క్రింది విధంగా వున్నది.

పట్టిక - 10 దారిద్ర్య రేఖ క్రింది జనాభా శాతం

| ప్రాంతాలు | 1973-74 | 1977-78 | 1983-94 | 1987-88 | 1989-90 |
|---|---|---|---|---|---|
| 1) గ్రామీణ | 54.1 | 51.2 | 40.4 | 33.4 | 28.2 |
| 2) పట్టణ | 41.2 | 38.2 | 28.1 | 20.1 | 19.3 |
| 3) మొత్తం | 51.5 | 48.3 | 37.4 | 29.9 | 25.8 |

**Source: CMIE Basic Statistice relating to the Indian Economy, Aug, 1984**

పేదరికాన్ని సాధారణంగా ఒక కనిష్ఠ జీవన ప్రమాణాన్ని ఆధారంగా తీసుకొని నిర్వచిస్తాం. దీనిని కనిష్ఠ తలసరి వినియోగస్థాయి ఆధారంగా ద్రవ్యరూపంలో కొలుస్తారు. దీని ఆధారంగా మొత్తం జనాభాలో దారిద్ర్యపు రేఖ క్రింది **(Below poverty line)** ఎంత జనాభా మనుగడ సాగిస్తారో తెలుసుకుంటారు. పై పట్టిక ప్రకారంగా 1973-74లో దేశ జనాభాలో పేదరికపురేఖకు దిగువగా 51.5 శాతం జనాభా వుండగా, 1989-90 నాటికి ఇది 25.8 శాతంనకు తగ్గిపోయింది. దీనికారణం ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ పేదరిక నిర్మూలన పథకాల అమలువల్లనే కొంతవరకు ఘన విజయం సాధించగల్గినాం.

దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలించకపోయినప్పటికి, దీనిని తగ్గించడంలో మనం కృతకృత్యులైనామని చెప్పవచ్చు. దీనిపై దాండేకర్, రథ్, మిన్హాస్ వంటి వారు అధ్యయనాలు జరిపారు. ఈ అధ్యయనాలు ప్రభుత్వ విధానికి ప్రాతిపదికలయ్యాయి. కాని ఇంకా సమస్య మాత్రం తీరలేదు. ఆర్థిక వ్యవస్థలో మొత్తంగా అభివృద్ధి జరిగినప్పుడే పేదరికం, నిరుద్యోగం రెండూ కూడా పరిష్కరించబడుతాయి. కాబట్టి ప్రత్యేక కార్యక్రమాలతో పాటుగా ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని అభివృద్ధి పరిచేందుకు సమగ్ర కృషిని మనం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది.

BRAOU

## అనుబంధం-II

### జాతీయాదాయంలో వివిధ రంగాల వాటా (శాతంలో)

| క్రమ సంఖ్య | కాలం | వ్యవసాయక రంగం | పారిశ్రామిక రంగం | సేవల రంగం |
|---|---|---|---|---|
| 1) | 1951-61 | 50.6 | 17.5 | 31.9 |
| 2) | 1961-71 | 45.4 | 21.4 | 33.2 |
| 3) | 1971-81 | 41.2 | 24.0 | 34.8 |
| 4) | 1981-91 | 33.8 | 27.8 | 38.3 |

**Source: CMIE, Basic Statistics Relating to the Indian Economy, August, 1994 Bombay**

## అనుబంధం-III

| క్రమ సంఖ్య | దేశాలు | జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాలు (శాతంలో) | | |
|---|---|---|---|---|
| | | వ్యవసాయరంగం | పారిశ్రామికరంగం | సేవలరంగం |
| 1) | అమెరికా | 2 | 31 | 67 |
| 2) | కెనడా | 3 | 30 | 67 |
| 3) | బెల్జియం | 2 | 31 | 67 |
| 4) | ఇంగ్లాండు | 2 | 36 | 62 |
| 5) | జపాన్ | 3 | 42 | 56 |
| 6) | చైనా | 27 | 42 | 31 |

**Source: World Bank, World Dexelopment Report, 1992**

## అనుబంధం -4

### ఉద్యోగిత పెరుగుదల రేట్లు (శాతంలో)

| | 1972-73 నుంచి 1977-78 | 1983 నుంచి 1987-88 |
|---|---|---|
| గ్రామీణ ప్రాంతం | 2.52 | 1.75 |
| పట్టణ | 4.31 | 4.00 |
| స్త్రీలు | 3.23 | 2.24 |
| పురుషులు | 2.61 | 2.19 |
| మొత్తం | 2.82 | 2.21 |

**Source: Planning Commission, Government of India, Employment, May, 1990 P.1 •**

BRAOU

## అనుబంధం-V

### ఉద్యోగిత పెరుగుదల రేట్లు

| క్రమసంఖ్య | రంగం | 1972-78 | 1987-88 |
|---|---|---|---|
| 1) | వ్యవసాయరంగం | 2.32 | 0.65 |
| 2) | గనులు | 4.68 | 6.16 |
| 3) | పరిశ్రమలు | 5.10 | 2.10 |
| 4) | కట్టడాలు | 1.59 | 13.69 |
| 5) | విద్యుత్, ఇంధనం నీటి సరఫరా | 12.23 | 4.64 |
| 6) | రవాణా, నిల్వలు కమ్యూనికేషన్లు | 4.85 | 2.67 |
| 7) | సేవలు | 3.67 | 2.50 |
| | మొత్తం | 2.82 | 1.55 |

**Source: Planning Commission, Government of India, Employment, May, 1990 P.1**

BRAOU

రచయిత

ఆచార్య ఎన్. లింగమూర్తి

| | | | |
|---|---|---|---|
| భాగం - 13 | : | భూస్వామ్యవ్యవస్థ నుంచి పెట్టుబడిదారి వ్యవస్థకు పరివర్తనం - ఒక చర్చ | 133 |
| భాగం - 14 | : | భారత దేశం - భూస్వామ్యవ్యవస్థ నుంచి పెట్టుబడిదారి వ్యవస్థకు పరిణామం | 139 |
| **ఖండం - IV** | : | **ఆర్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్రదృక్పథం - II** | |
| భాగం - 15 | : | పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం - పెట్టుబడిదారీ అభివృద్ధికి గల మూడు దశలు | |
| భాగం - 16 | : | పెట్టుబడిదారీ అభివృద్ధి చలన సూత్రాలు - మార్క్స్ | |
| భాగం - 17 | : | రాజ్యము - గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానం - హిల్ఫేరింగ్, అస్కార్‌లాంజ్, పాల్‌స్వీజీ | |
| భాగం - 18 | : | సామ్రాజ్యవాద సిద్ధాంతాలు - బుఖారిన్, రోజా లక్సెంబర్గ్ - లెనిన్ - కటాస్కి. | |
| భాగం - 19 | : | పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి - షుంపీటర్ మాక్స్‌వెబర్ | |
| **ఖండం - V** | : | **ఆర్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్రదృక్పథం - III** | |
| భాగం - 20 | : | నవ్య మార్క్సిస్టు దృక్పథం - బెరాన్, ఫ్రాంక్ | |
| భాగం - 21 | : | ప్రపంచవ్యాపిత పెట్టుబడిదారీ ఆర్థిక విధానం | |
| భాగం - 22 | : | భారతదేశ జాతీయ ఆర్థిక చింతన | |
| భాగం - 23 | : | ఆర్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్రదృక్పథం - వలస పాలనలో భారతదేశం | |
| భాగం - 24 | : | ఆర్థికాభివృద్ధి - రాజకీయ అర్థశాస్త్రదృక్పథం - వలస పాలనాంతర పరిణామం | |


BRAOU

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## అర్థశాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ కార్యక్రమం

## మాదిరి పరీక్షా పత్రం

## కోర్సు 3 : రాజకీయ అర్థశాస్త్ర దృక్పథం - అభివృద్ధి

సమయం: 3 గంటలు                                   మార్కులు: 100

### విభాగం - A

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**                    **15 × 4 = 60**

1. వాణిజ్యవాదుల ముఖ్య ఆర్థిక సిద్ధాంతాలను గురించి చర్చించండి

లేదా

వాణిజ్యవాదుల ఆలోచనా స్రవంతికి బలమైన విమర్శగా వచ్చిన ప్రకృతి ధర్మవాదం చర్చించండి?

2. ఆడమ్‌స్మిత్ విలువ, పంపిణీలకు సంబంధించి చేసిన ప్రతిపాదనలను వివరించండి?

లేదా

అభివృద్ధికి సంబంధించిన ఆర్థిక సిద్ధాంతాలను, పరిశీలించండి?

3. ప్రత్యేకంగాను, పరోక్షంగాను రికార్డో విశ్లేషణ చట్రం సోషలిస్టు ఆలోచనా ధోరణి మార్గాన్ని సుగమం చేసిందో చర్చించండి?

లేదా

మార్క్స్ ప్రతిపాదించిన అదనపు విలువ సిద్ధాంతాన్ని వివరించండి?

4. పరివర్తన కాలంలో ఉత్పత్తి విధానాన్ని గురించి భారతదేశంలో కొనసాగుతున్న చర్చ సారాంశం తెలియజేయండి?

లేదా

ఫ్యూడలిజమంటే ఏమి? ఫ్యూడలిజాన్ని వివరించడంలో వున్న రెండు దృక్పథాలను సోదాహరణంగా వివరించండి?

### విభాగం - B

**II. ఈ క్రింది ప్రశ్నలకు, జవాబులు వ్రాయండి.**                    **8 × 5 = 40**

1. పెట్టీ రూపొందించిన వేతన సిద్ధాంత లక్షణాలను వివరించండి?

లేదా

వాణిజ్యవాదం వ్యాప్తికి మత సంబంధమైన పరిస్థితులను వివరించండి?

B R A O U

2. నికర ఉత్పాదన, ఆర్థిక పట్టికలను వివరంగా తెలుపండి?

లేదా

మాల్థస్ ప్రతిపాదించిన జనాభా సిద్ధాంతాన్ని వివరించండి?

3. మార్క్సిస్టు విశ్లేషణలో సరుకుల చలామణి భావన ప్రాముఖ్యాన్ని తెలుపండి?

లేదా

ఉపయోగ విలువకు, వినిమయ విలువకు వున్న తేడాను వివరించడంలో మార్క్సిస్టు ఆలోచనా ధోరణిని వివరించండి?

4. ఆడమ్‌స్మిత్‌పై మార్క్స్ విమర్శను వివరించండి?

లేదా

ఉత్పత్తి విధాన భావనను నిర్వచించండి?

5. ప్యూడలిజం ఒక ఉత్పత్తి విధానంగా వివరించడానికిగల అవకాశాలను వివరించండి?

లేదా

అభివృద్ధి క్రమంలో భారతదేశవ్యవసాయ కార్మికుల ఆర్థిక స్థితిగతులను వివరించండి?

B R A O U

BRAOU